15-2Pg1exHMNWJQE.qxd:15-2Pg1exHMNWJQE.qxd 1/1/02 7:02 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం
fb.com/vaartha Digital

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-2-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 15 పేజీలు: 16 వెల: 8.00

నేతలతో మంత్రి లోకేష్ ఆత్మీయ సమ్మేళనం 2లో
దేశంలో తొలిహైవే ఎమర్జెన్సీ లాండింగ్ 5లో

# ప్రగతి బాటల పద్దు

## అభివృద్ధి, సంక్షేమాల జోడెద్దులతో పరుగు

### ఏ రంగానికి ఎంత?
(రూ.వేల కోట్లు)

అమరావతి నిర్మాణం: 6,000
విద్యుత్ 13,934
రోడ్లు, పోర్టులు, ఎయిర్‌పోర్టులు: 13,546
విబిరామ్‌జీ: 8,365
గృహ నిర్మాణం: 5,451
పరిశ్రమలు: 3,161
స్వచ్ఛభారత్ మిషన్: 1,037
ఎన్టీఆర్ వైద్యసేవ: 4,000
జల్‌జీవన్: 4,000
మేజర్ ఇరిగేషన్: 9,906
అన్నదాత సుఖీభవ: 6,600
పోలవరం ప్రాజెక్టు: 6,105
రాష్ట్రీయ కృషి వికాస్ యోజన: 1,927
ధరల స్థిరీకరణ నిధి: 500
ఎన్టీఆర్‌భరోసా: 27,719
దీపం(2.0): 2,601
స్త్రీశక్తి: 1420
ఉచిత విద్యుత్: 600
సాంఘిక సంక్షేమం: 11,118
ఇంధనశాఖ: 13,934

## 2026-27 రాష్ట్ర మొత్తం బడ్జెట్- రూ.3,32,205 కోట్లు

రెవెన్యూ వ్యయం: రూ.2,56,143 కోట్లు ❖ మూలధనవ్యయం: రూ.53,915 కోట్లు

రెవెన్యూలోటు: రూ. 22,002కోట్లు ❖ ద్రవ్యలోటు: రూ.75,868 కోట్లు

### వివిధ సంక్షేమ పథకాలకు భారీగా కేటాయింపులు జరిపిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ.ఫిబ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విధ్వంసం నుంచి వికాస దిశగా 2024 జూన్‌నుంచి ఏపీ చంద్రబాబు నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం పాలనసాగుతుందని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు.2019-24 మధ్య 10.3శాతం ఆర్థికవృద్ధిని 2024-25లో 11,75శాతానికి పెంచామన్నారు. శాసనసభలో 2026- 27 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారు. వరుసగా మూడోసారి పయ్యావుల బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఒకసారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్, 2 సార్లు పూర్తి స్థాయి బడ్జెట్‌లను మంత్రి ప్రవేశ పెట్టారు. బడ్జెట్‌లో రూ. 3,32,205 కోట్లు అంచనా వ్యయం, రూ.2,56,143 కోట్లు, రెవెన్యూ వ్యయంగా,రూ.53,915 కోట్లు మూలధన వ్యయంగా ప్రతిపాదించారు. రెవెన్యూ లోటుగా రూ.22,002 కోట్లు, ద్రవ్య లోటుగా రూ.75,868 కోట్లు చూపించారు.బడ్జెట్‌లో ఏ రంగాలకుఎంత కేటాయించింది మంత్రి వివరించారు.ఆర్థిక ప్రణాళికను సభకు సమర్పించే క్రమంలో పయ్యావుల ప్రసంగిస్తూ తమ దృష్టిలో బడ్జెట్ అంటే కేవలం పద్దుల ప్రకటన కాదని రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని జోడెద్దుల బండిలా పరుగుల పెట్టించాలనే సంకల్పం లాంటిదని మంత్రి పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వివిధ రకాల చర్యలను బడ్జెట్ లో మంత్రి పయ్యావుల ప్రత్యేకంగా ప్రస్తావించారు. గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన బిల్లుల చెల్లింపులు, కేంద్ర ప్రాయోజిత పథకాలు, ఆర్థిక కార్యాకలాపాల పునరుద్ధరణ చర్యలను మంత్రి బడ్జెట్లో ప్రస్తావించారు. స్థానిక సంస్థలకు బదలాయించిన నిధులు, అధిక రుణాలపై వడ్డీలను తగ్గించేందుకు జరిపిన సంప్రదింపుల వివరాలను బడ్జెట్లో ప్రభుత్వం పొందుపరిచింది. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాన్ని ప్రజలకు తెలియచేయడం కోసమే వివరాలను బడ్జెట్టులో ప్రస్తావించామని ప్రభుత్వం వర్గాలు తెలిపారు. గత ప్రభుత్వం అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపై వడ్డీలు తగ్గించమని వివిధ సంస్థలతో సంప్రదింపులు జరిపామని మంత్రి పయ్యావుల వెల్లడించారు.12.3 శాతంగా ఉన్న వడ్డీని 9 శాతానికి తగ్గించేలా ఆయా ఆర్థిక సంస్థలను ఒప్పించామన్నారు. అధిక వడ్డీలకు తీసుకున్న రుణాల్లో ఇప్పటి వరకు రూ.43,298 కోట్ల మేర రుణాలకు వడ్డీలు తగ్గించాలని >>2



శనివారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రసంగాన్ని పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు



శనివారం అసెంబ్లీలో బడ్జెట్‌ను సమర్పిస్తున్న ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్

## ప్రతి జిల్లాలో సైబర్ క్రైం పోలీస్ స్టేషన్

### మంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ లో పోలీసు శాఖలో తీసుకువచ్చిన ఆధునీకరణ, సంక్షేమ చర్యల గురించి ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటించారు. గత పాలనలో దెబ్బతిన్న పోలీసు వ్యవస్థ గౌరవాన్ని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఈ సందర్భంగా మంచివారు భయపడనప్పుడు చెడు శక్తులు బలహీనమవుతాయి అని అమెరికా మాజీ అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ వ్యాఖ్యను ప్రస్తావించారు. పోలీసుశాఖకు 3000కొత్త వాహనాలను >>2

# సాగుకు చేయూత

రూ.53,752 కోట్లతో వ్యవసాయ, అనుబంధశాఖల బడ్జెట్

వ్యవసాయం: రూ.12,152 కోట్లు
సాగునీటిపారుదల: రూ.14,276 కోట్లు
ఉద్యానశాఖ: రూ.1,123 కోట్లు
మార్కెటింగ్: రూ.515 కోట్లు
పశుసంవర్ధకశాఖ: రూ.1121 కోట్లు
మత్స్యశాఖ: రూ.523 కోట్లు



శనివారం అసెంబ్లీలో వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ.ఫిబ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని ఏపీ వ్యవసాయశాఖా మంత్రి కింజరపు అచ్చెన్ననాయుడు అన్నారు.తద్వారానే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వివరించారు. రైతులను రాజులుగా చేయడమే లక్ష్యంగా రైతన్న మీ కోసంఖి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని అచ్చెన్నాయుడు తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రి టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా వ్యవసాయ రంగాన్ని గుర్తించామన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖల బడ్జెట్ ను రూ.53,752 కోట్ల రూపాయల అంచనాలతో మంత్రి అచ్చెన్నాయుడు శాసన సభలో ప్రవేశపెట్టారు. ఇందులో వ్యవసాయ శాఖకు రూ.12,152 కోట్లు, సాగునీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణకు రూ.14,276 కోట్లు, ఉద్యాన శాఖకు రూ.1,123 కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ.6,600 కోట్లు, మార్కెటింగ్ శాఖకు రూ.515 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.1,121 కోట్లు, మత్స్యశాఖకు రూ.523 కోట్లు కేటాయిస్తున్నట్లు వివరించారు.బడ్జెట్‌లో వ్యవసాయంనీటి భద్రత కేటాయింపులు చేశారు. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.9,906 కోట్లు, అన్నదాత సుఖీభవ రూ.6,600 కోట్లు, పోలవరం రూ.6,105 కోట్లు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన రూ.1,927 కోట్లు, ధరల స్థిరీకరణనిధి రూ.500కోట్లు, మత్స్యకార సేవలో రూ.260 కోట్లు, పంటల బీమా రూ.250 కోట్లు, పీఎం కృషి సించాయి యోజన రూ.190 కోట్లు కేటాయించారు. వీబీ జీ రామ్ జీ రూ.8,365 కోట్లు,గృహనిర్మాణం (పట్టణగ్రామీణ) రూ.5,451 కోట్లు, ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ రూ.4,000 కోట్లు, జల జీవన్ మిషన్ రూ.4,000 కోట్లు, రీ ప్రొడక్టివ్ అండ్ చైల్డ్ హెల్త్ రూ.2,144 కోట్లు, స్వచ్ఛభారత్ మిషన్ రూ.1,037 కోట్లు, నేషనల్ లైవ్లీహుడ్ మిషన్ రూ.955 కోట్లు, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌కు రూ.838 కోట్లు కేటాయించారు. స్వేదంతో భూమిని సేద్యం చేసే ప్రజల జీవనానికి అన్నం ప్రసాదించే రైతన్నలకు వందనాలు అంటూ మంత్రి అచ్చెన్నాయుడు తన ప్రసంగాన్ని ప్రారంభించారు. రైతును రాజుగా నిలబెట్టాలనే సంకల్పంతో వ్యవసాయ, అనుబంధ శాఖలు పని చేస్తున్నట్లు స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర2047 సాధన కోసం వ్యవసాయ రంగానికి సంబంధించి ఫార్మర్స్ అగ్రిటెక్ ప్రధాన సూత్రంగా ఉందని అన్నారు. ఇందులో భాగంగా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అధిక ఆదాయ రంగంగా తీర్చిదిద్దేందుకు కృత్రిమ మేథ, డీప్ టెక్నాలజీ, డ్రోన్లు, రోబోటిక్స్, ఉపగ్రహ ఆధారిత వ్యవస్థలువంటి సాంకేతికతను ఉపయోగించుకుంటామని మంత్రి అచ్చెన్న తెలిపారు.

**రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా పంచసూత్రాల అమలు:** రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా నీటి భద్రత, డిమాం డ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ >>2

## ఎపిపిఎస్సీలో అక్రమాలపై దర్యాప్తునకు సిట్

### చీఫ్‌గా సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యనార్

**విజయవాడ.ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:**వైఎస్సార్సీపీ హయాంలో చేపట్టిన గ్రూప్1 నియామకాల్లో అక్రమాల దర్యాప్తుకు సిట్ ను ఏపీ ప్రభుత్వం నియమించింది.హైకోర్టు ఆదేశాల మేరకు సిట్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఏడీజీ, ఆపై అధికారి నేతృత్వంలో సిట్ నియమించాలని హైకోర్టు ఆదేశాలను ప్రభుత్వానికి జారీ చేసింది. ఈ నెల 11న విచారించి ప్రత్యేక సిట్ నియామకానికి హైకోర్టుఆదేశాలిచ్చింది.దాంతో సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో సిట్‌ను ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.సిట్ సభ్యుడిగా సీఐడీ ఎస్పీ కె.చక్రవర్తి నియామకం అవసరమైతే దర్యాప్తు కోసం ఏ అధికారినైనా తీసు కోవచ్చున్న ప్రభుత్వం మార్చి16 లోగా సిట్ దర్యాప్తు తుది నివేదిక >>2

## 'సీమ' ఉద్యానహబ్‌కు రూ. 30వేల కోట్లు

### గ్రీన్‌ఫీల్డ్ సిటీగా అమరావతి

### క్వాంటం టెక్నాలజీ అభివృద్ధికి ప్రాధాన్యం

**విజయవాడ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ ముఖచిత్రం మార్చింది తామేనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు 30వేలకోట్లు కేటాయించడం పట్ల ఎమ్మెల్యేలంతా సంతోషంగా ఉన్నారని సీఎం అన్నారు. శనివారం సీఎం చంద్రబాబు అసెంబ్లీ లాబీలో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ అమరావతి అభివృద్ధిపైనా, ప్రకాశం, రాయలసీమ అభివృద్ధి మీద కీలక వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రం ఇంకా వైసీపీ పాలనలో వచ్చిన విధ్వంసం నుంచి పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుందన్న చంద్రబాబు.. ప్రస్తుత బడ్జెట్ మెరుగైనది అయినప్పటికీ సమస్యలు ఎన్నో ఉన్నాయని అన్నారు. ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువ అనే వారసత్వ సమస్యను కేంద్ర సహకారంతో మేనేజ్ చేస్తున్నామని తెలిపారు. అమరావతి విషయంలో చంద్రబాబు మాట్లాడుతూ, రెండు, మూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుందని, రాజధానిని జాతీయ రహదారులకు అనుసంధానిస్తున్నామని చెప్పారు. దీంతో రాకపోకలు పెరిగి ఆదా యం వస్తుందని వివరించారు. రాజధాని అమరావతికి పశ్చిమ >>2




# ప్రగతి బాటల పద్దు

>> సంప్రదింపులు జరిపా మన్నారు. సంప్రదింపుల ఫలితంగా ఏడాదికి రూ.327 కోట్ల మేర ఆదా అయిందని తెలిపారు. మరో రూ.1.20 లక్షల కోట్లకు వడ్డీ రేట్లు తగ్గించాలని సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన బిల్లుల్లో రూ.24,811 కోట్లు చెల్లింపులు జరిపామన్నారు. ఆర్థిక కార్యాకలాపాల పునరుద్దరణకు ఇరిగేషన్, రహదారుల పనుల కోసం కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రూ. 37,030 కోట్లు వ్యయం చేశామన్నారు. పంచాయతీలు, మున్సిపాల్టీల బలోపేతం నిమిత్తం ఇప్పటి వరకు ఫైనాన్స్ కమిషన్ నిధులను రూ.3,797 కోట్ల మేర బదలాయించామన్నారు.

**2026-27 ఆర్థిక ప్రణాళికలో కేటాయింపులు**

202627 రాష్ట్ర బడ్జెట్‌లో వివిధ సంక్షేమ పథకాలు, వివిధ కార్యక్రమాలకు నిధులు కేటాయించారు. ఎన్టీఆర్ భరోసా పథకానికి రూ.27,719 కోట్లు, దీపం 2.0 రూ.2,601 కోట్లు, వివిధ వర్గాలకు ఆర్థిక మద్దతుకి రూ.2,320 కోట్లు, స్త్రీశక్తి రూ.1,420 కోట్లు, వీకర్ సెక్షన్లకు సబ్సిడీ, ఉచిత విద్యుత్ రూ.600 కోట్లు, ఆటో డ్రైవర్ల సేవలో రూ.450 కోట్లు, తల్లికి వందనం రూ.9,668 కోట్లు, స్త్రీ, శిశు సంక్షేమం రూ.4,581 కోట్లు, ఉపకారవేతనాలు రూ.3,836 కోట్లు, రూ.సమగ్ర శిక్ష 2,946 కోట్లు, రూ.ఉన్నత విద్య 2,566 కోట్లు కేటాయించారు.

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి రూ.2,161 కోట్లు, మన బడి, మన భవిష్యత్ రూ.1,500 కోట్లు, నైపుణ్యాభివృద్ధి రూ.1,232 కోట్లు, పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా రూ.707 కోట్లు, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర రూ.654 కోట్లు, యువత, క్రీడలకు రూ.438 కోట్లు, వీబీజీ రామ్‌జీకి రూ.8,365 కోట్లు, గృహ నిర్మాణం రూ.5,451 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవ రూ.4,000 కోట్లు, జల్‌జీవన్ మిషన్ రూ.4,000 కోట్లు, స్వచ్ఛభారత్ మిషన్ రూ.1,037 కోట్లు, ఆయుష్మాన్ భారత్ రూ.838 కోట్లు కేటాయించారు. వ్యవసాయం, నీటి భద్రత కేటాయింపులు 202627 రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయంనీటి భద్రత కేటాయింపులు చేశారు. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.9,906 కోట్లు, అన్నదాత సుఖీభవ రూ.6,600 కోట్లు, రూ.పోలవరం 6,105 కోట్లు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన రూ.1,927 కోట్లు, ధరల స్థిరీకరణ నిధి రూ.500 కోట్లు, మత్స్యకార సేవలో రూ.260 కోట్లు, పంటల బీమా రూ.250 కోట్లు, పీఎం కృషి సించాయి యోజన రూ.190 కోట్లు కేటాయించారు.

**మూలధన వ్యయం పెంపు:** మూలధన వ్యయాన్ని గత బడ్జెట్ కంటే ప్రభుత్వం పెంచింది. 2025- 26 రివైజ్డ్ అంచనాల్లో మూలధన వ్యయం 39,497.56 కోట్లు ఉండగా, 202627 బడ్జెట్ అంచనాల్లో మూలధన వ్యయం రూ.53,915.38 కోట్లు పెంచింది. గత ఏడాది కంటే మూలధన వ్యయాన్ని రూ.14,417.82 కోట్ల మేర ప్రభుత్వం పెంచింది. మూలధన వ్యయం పెంచడం ద్వారా ఆస్తుల కల్పనకు ప్రభుత్వం పెద్ద పీట వేసిందని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. మూలధన వ్యయానికి ఎక్కువ కేటాయింపులు జరపలేదని గత ప్రభుత్వంపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయని మూలధన వ్యయం కేటాయింపుల విషయంలో నాటి వైఎస్సార్సీపీ ప్రభుత్వ విధానాన్ని వివిధ సందర్భాల్లో కాగ్ తప్పు పట్టిందని పయ్యావుల వెల్లడించారు.

**పన్నుల ద్వారా ఆదాయం:** 2026- 27 రాష్ట్ర బడ్జెట్‌లో రూపాయి రాక పన్నుల ద్వారా ఆదాయం 38 శాతం, పన్నేతర ఆదాయం - 3 శాతం, బహిరంగ మార్కెట్ రుణాలు - 30 శాతం, కేంద్ర పన్నుల్లో వాటా - 19 శాతం, గ్రాంట్ ఇన్ ఎయిడ్ - 10 శాతం ఉంది. రూపాయి పోక సంక్షేమం - 17 శాతం, విద్య - 11 శాతం, ఆర్థికం - 8 శాతం, పంచయతీరాజ్, గ్రామీణాభివృద్ధి -7 శాతం, వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమం - 6 శాతం, జలవనరులు - 6 శాతం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ - 4 శాతం, విద్యుత్ రంగం - 4 శాతం, వ్యవసాయం, అనుబంధ రంగాలు -4 శాతం, ఇతరాలు (హోం, ఆర్ అండ్ బీ, పరిశ్రమలు) - 15 శాతం, వడ్డీలు, రుణాల చెల్లింపులు - 18 శాతంగా పేర్కొన్నారు.



శనివారం బడ్జెట్ పత్రాలను సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్‌కు అందచేస్తున్న ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్



బడ్జెట్ ప్రతులను చదువుతున్న మంత్రులు, శాసనసభ్యులు

**రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు:** రెవెన్యూ లోటు గణనీయంగా తగ్గింది. 2025 26 రివైజ్డ్ అంచనాల ప్రకారం రెవెన్యూ లోటు రూ.41,118.36 కోట్లు ఉండగా, 202627 బడ్జెట్ అంచనాల ప్రకారం రూ.22,002.50 కోట్లు ఉండనుంది. 202526 రివైజ్డ్ అంచనాల ప్రకారం ద్రవ్యలోటు రూ.80,567.47 కోట్లు ఉంటే, 202627 బడ్జెట్ అంచనాల ప్రకారం ద్రవ్య లోటు రూ.75,868.09 కోట్లు ఉండనుంది. న్నుల ద్వారా ఆదాయం - 38 శాతం, పన్నేతర ఆదాయం - 3 శాతం, బహిరంగ మార్కెట్ రుణాలు - 30 శాతం, కేంద్ర పన్నుల్లో వాటా - 19 శాతం, గ్రాంట్ ఇన్ ఎయిడ్ - 10 శాతం రానుంది. సంక్షేమం ద్వారా 17 శాతం, విద్య - 11 శాతం, ఆర్థికం - 8 శాతం, పంచయతీరాజ్, గ్రామీణాభివృద్ధి - 7 శాతం, వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమం - 6 శాతం, జలవనరులు - 6 శాతం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్ మెంట్ - 4 శాతం, విద్యుత్ రంగం - 4 శాతం, వ్యవసాయం, అనుబంధ రంగాలు - 4 శాతం, ఇతరాలు (హోం, ఆర్ అండ్ బీ, పరిశ్రమలు) - 15 శాతం, వడ్డీలు, రుణాల చెల్లింపులు - 18 శాతం జరుగనున్నాయి.

**ప్రజలకు తెలియాలనే ప్రస్తావించాం**

ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న వివిధ రకాల చర్యలను బడ్జెట్ లో మంత్రి పయ్యావుల ప్రత్యేకంగా ప్రస్తావించారు. గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన బిల్లుల చెల్లింపులు, కేంద్ర ప్రాయోజిత పథకాలు, ఆర్థిక కార్యాకలాపాల పునరుద్దరణ చర్యలను మంత్రి బడ్జెట్లో ప్రస్తావించారు. స్థానిక సంస్థలకు బదలాయించిన నిధులు, అధిక రుణాలపై వడ్డీలను తగ్గించేందుకు జరిపిన సంప్రదింపుల వివరాలను బడ్జెట్లో ప్రభుత్వం పొందుపరిచింది. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాన్ని ప్రజలకు తెలియచేయడం కోసమే వివరాలను బడ్జెట్టులో ప్రస్తావించామని ప్రభుత్వం వర్గాలు తెలిపారు. గత ప్రభుత్వం అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపై వడ్డీలు తగ్గించమని వివిధ సంస్థలతో సంప్రదింపులు జరిపామని మంత్రి పయ్యావుల వెల్లడించారు. 12.3 శాతంగా ఉన్న వడ్డీని 9 శాతానికి తగ్గించేలా ఆయా ఆర్థిక సంస్థలను ఒప్పించామన్నారు. అధిక వడ్డీలకు తీసుకున్న రుణాల్లో ఇప్పటి వరకు రూ.43,298 కోట్ల మేర రుణాలకు వడ్డీలు తగ్గించాలని సంప్రదింపులు జరిపామన్నారు. సంప్రదింపుల ఫలితంగా ఏడాదికి రూ.327 కోట్ల మేర ఆదా అయిందని తెలిపారు. మరో రూ.1.20 లక్షల కోట్లకు వడ్డీ రేట్లు తగ్గించాలని సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన బిల్లుల్లో రూ.24,811 కోట్లు చెల్లింపులు జరిపామన్నారు. ఆర్థిక కార్యాకలాపాల పునరుద్దరణకు ఇరిగేషన్, రహదారుల పనుల కోసం కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రూ.37,030 కోట్లు వ్యయం చేశామన్నారు. పంచాయతీలు, మున్సిపాల్టీల బలోపేతం నిమిత్తం ఇప్పటి వరకు ఫైనాన్స్ కమిషన్ నిధులను రూ.3,797 కోట్ల మేర బదలాయించామన్నారు.

**స్కీంల పునరుద్దరణకు రూ.18,701 కోట్లు ఖర్చు**

గత ప్రభుత్వం నిలిపేసిన కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 85 స్కీంల పునరుద్దరణకు రూ.18,701 కోట్లు ఖర్చు పెట్టామని దీని ఫలితంగా కేంద్రం నుంచి నిధుల విడుదల మరింతగా పెరిగిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పునరుద్దరించడానికి తెచ్చిన వివిధ సంస్కరణలను బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. సాస్కి కింద ఇప్పటి వరకు రూ.6,544 కోట్ల మేర నిధులను వినియోగించుకున్నామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి మరో రూ.1,438 కోట్లు సాస్కి నిధులను వినియోగించుకునే అవకాశం ఉందని అన్నారు.

సంపద సృష్టిలో భాగంగా ఏపీ వెల్త్ ఫండ్ ఏర్పాటును మంత్రి పయ్యావుల ప్రతిపాదించారు. రూ.100 కోట్ల కార్పస్ తో ఏపీ వెల్త్ ఫండ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ వెల్త్ ఫండ్ ద్వారా దేశంలోని వివిధ ప్రాజెక్టుల్లో పెట్టుబడులను ప్రభుత్వం పెట్టనుంది. ఈ మేరకు ఏపీ వెల్త్ ఫండ్ లో భాగస్వాములు కావాల్సిందిగా ప్రైవేట్ ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తున్నట్టు బడ్జెట్‌లో వెల్లడించారు. వివిధ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా రాష్ట్ర ఖజానాకు ఆదాయం చేకూర్చేలా ప్రభుత్వం ప్రణాళికలు చేసింది.

## ఏ రంగానికి ఎంత? (రూ.వేల కోట్లు)

తల్లికి వందనం: 9,668
స్త్రీ, శిశు సంక్షేమం: 4,581
ఉపకార వేతనాలు: 3,836
సమగ్రశిక్ష : 2,946
ఉన్నత విద్య: రూ.2,566
డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం:2,161
మన బడి మన భవిష్యత్: 1,500
నైపుణ్యాభివృద్ధి: 1,232
పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా: 707
సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర: 654
యువత, క్రీడలు: 438
వ్యవసాయ అనుబంధ రంగాలు: 13,598
పంచాయతీరాజ్ శాఖ : 22,942
మున్సిపల్‌శాఖ :14,539
జల వనరుల శాఖ : 18,224
పాఠశాలవిద్యాశాఖ: 32,308
ఇంధనశాఖ: 13,934
సాంఘిక సంక్షేమ శాఖ:11,118
కార్మిక శాఖ: 735
గృహ నిర్మాణశాఖ రూ.6357
హోంశాఖ రూ.9,165
విశాఖ ఆర్థిక ప్రాంతానికి: 28,000
విశాఖ ఆర్థిక ప్రాంతం పరిధిలోకి పది జిల్లాలు



సిఎం చంద్రబాబును కలిసిన శివతత్వ చీరలు ధరించిన మహిళా ప్రజాప్రతినిధులు

**విజయవాడ.ఫిబ్రవరి14,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల వేళ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. రేపటి మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని, కూటమి ప్రభుత్వానికి చెందిన మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు శివతత్వానికి ప్రతీకగా ఉన్న చీరలను ధరించి సభకు హాజరయ్యారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం వీరంతా ముఖ్యమంత్రి చంద్రబాబును ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. శివుని వలే సమస్త ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న చంద్రబాబును వారు ఈ సందర్భంగా అభినందించారు. ఆడబిడ్డలకు ఎప్పుడు అండగా ఉంటానని సీఎంకే రకమైన వస్త్రధారణతో అసెంబ్లీకి విచ్చేసిన మహిళా ప్రజా ప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, ఎస్.సవితతో పాటు ఇతర మహిళా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ మహిళా నేతలు ఈ విధంగా ప్రత్యేకతను చాట దంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం, అసెంబ్లీ లాబీల్లో ఈ మహిళా ప్రజాప్రతినిధులు స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హిందూపురం ఎమ్మెల్యేనందమూరి బాలకృష్ణలను కూడా కలిసి మాట్లాడారు.

## ప్రజలకు సిఎం చంద్రబాబు మహాశివరాత్రి శుభాకాంక్షలు

**విజయవాడ.ఫిబ్రవరి 14,ప్రభాతవార్త ప్రతినిధి:** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు. శ్రీశైల జ్యోతిర్లింగ క్షేత్రం కొలువై ఉన్న పవిత్ర భూమి మన రాష్ట్రం. భక్త సులభుడైన శివుడు ఈ రోజే లింగాకారంలో ఆవిర్భవించాడని శివపురాణం చెబుతోంది. ఈ పర్వదినాన శివారాధనతో మహాశివుని అనుగ్రహం కలిగి అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నాను.

శివార్చన, జాగరణలతో మహా శివరాత్రిని భక్తిశ్రద్ధలతో జరుపుకుందాం. పరమశివుని అనుగ్రహంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నాను.

# రేపు బిల్ గేట్స్ అమరావతి రాక

**విజయవాడ.ఫిబ్రవరి 14,ప్రభాతవార్త ప్రతినిధి:** బిల్ గేట్స్ ఫిబ్రవరి 16న ఆంధ్రప్రదేశ్ కు రానున్నారు. మొదట ఈ పర్యటన ఈనెల 18వ తేదీన ఉంటుందని అందరు భావించినా 2రోజుల ముందుగానే ఆయన రాష్ట్రానికి వస్తున్నారు. గేట్స్ పర్యటన రాష్ట్రంలో ఒక్క రోజే ఉంటుందా? లేక రెండు రోజులు? ఉంటారా? అనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. బిల్ గేట్స్ ఏపీ పర్యటనలో భాగంగా పలు అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగే సమీక్షలో పాల్గొంటారని సమాచారం. రాష్ట్రంలో విద్య, వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలకు తి। పరిజ్ఞానాన్ని అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో బిల్, మెలిండా గేట్స్ ఫౌండేషన్ ఇప్పటికే ఓ ఒప్పందాన్ని సైతం కుదుర్చుకుంది. అదేవిధంగా అత్యుత్తమ సాంకేతికత ద్వారా ప్రజల ఆరోగ్య అంశాలను పర్యవేక్షి ంచేలా ప్రాజెక్టును కూడా చేపట్టింది. అంతేగాక బిల్ గేట్స్ ఫౌండేషన్ చేయూతతో రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేయనుంది. ఇప్పటికే చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇలాంటి విషయాలతో పాటు మరికొన్నివాటిపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగే సమావేశంలో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ చర్చిస్తారని సమాచారం.

అలాగే రాజధాని అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీలో మైక్రోసాఫ్ట్ పెట్టే పెట్టుబడులపైనా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అనంతరం ఫిబ్రవరి 19వ తేదీన దిల్లీలో జరిగే ఎఐ సమిట్‌లో బిల్ గేట్స్ పాల్గొంటారు. సీఎం చంద్రబాబు సైతం ఈ సదస్సుకు హాజరవుతారు.

# ప్రతి జిల్లాలో సైబర్ క్రైం పోలీస్ స్టేషన్

>> త్వరలో అందించనున్నాం. డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాలు వంటి ఆధునిక నేరాలను ఎదుర్కొనేందుకు ప్రతిజిల్లాల ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ ఏర్పాటు. స్మార్ట్ పోలీసింగ్ ల్యాబ్‌ల స్థాపన, కృత్రిమ మేధస్సు ఆధారిత ప్రాజెక్టులు, ఆధునిక కమ్యూనికేషన్, భద్రతా పరికరాలు, సీసీటీవీ, డ్రోన్ వినియోగంతో సాంకేతికంగా దృడమైన పోలీసు వ్యవస్థ నిర్మాణం. కొత్త ఏపీ పోలీసు అకాడమీ స్థాపన కోసం 94 ఎకరాలు కేటాయించాలమని మంత్రి చెప్పారు. నిర్మాణ పనుల ప్రారంభానికి ఈ సంవత్సరంలో రూ.15 కోట్ల కేటాయింపులను ప్రభుత్వం ప్రతిపాదించింది. శ్రీకాకుళం, రాజమంత్రి, ప్రకాశం, చిత్తూరు జిల్లాల్లో 4 కొత్త ఇండియా రిజర్వ్ ఏపీఎస్పీ బెటాలియన్‌లను ప్రారంభించి 3920 పోస్టులను మంజూరు చేశాం. పౌర-పోలీసు నిష్పత్తిని మెరుగుపర్చేందుకు 5757 స్టైపెండరీ కేడెట్ ట్రైనీ కానిస్టేబుళ్లను నియమించాం. శిక్షణ సమయంలో వారికి ఆర్థిక మద్దతుగా నెలవారీ భత్యం రూ.4500 నుంచి 12000కు పెంపు. పోలీసు సిబ్బందికి బకాయి ఉన్న టీఏ, డీఏలు, సెలవు సంబంధిత బకాయిలు, వైద్య రీయింబర్స్‌మెంట్ తదితర చెల్లింపుల కోసం దాదాపు రూ.500 కోట్ల విడుదల. పోలీసు కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకు రూ.20 లక్షల నుంచి రూ.45 లక్షల వరకు ఉచిత బీమా కవరేజీ కల్పించే గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పథక పునరుద్దరణ. గత ఐదేళ్లుగా విస్తరించిన గంజాయి సమస్యకు ప్రత్యేక విభాగం ఈగల్ ద్వారా, డ్రోన్ల వినియోగంతో కట్టడి. మహిళల భద్రత కోసం శక్తి యాప్‌ను తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. దీనిద్వారా 7 నిమిషాల్లోనే స్పందన లభిస్తుంది. వేధింపులకు పాల్పడేవారిపై కఠినచర్యలు ఉంటాయన్నారు.

## 'సీమ' ఉద్యానహబ్‌కు రూ. 30వేల కోట్లు

>> బైపాస్‌వల్ల యాక్సెస్ పెరిగిందని, ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్‌లతో మరింత యాక్సెస్ మెరుగుపడుతుందని సీఎం పేర్కొన్నారు. ఇది అమరావతిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఉంటుంది. ఇది కేవలం రాజధాని నగర అభివృద్ధి మాత్రమే కాదు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కీలకంఖి. అని చంద్రబాబు చెప్పారు. కూటమి ప్రభుత్వం అమరావతిని గ్రీన్‌ఫీల్డ్ సిటీగా తీర్చిదిద్దుతోందని సీఎం తెలిపారు. ఇటీవల క్వాంటం వ్యాలీ భవనాలకు శంకుస్థాపన చేసి, అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా మార్చాలనే లక్ష్యం ప్రకటించామని.. ఇది హైదరాబాద్ ఐటీ రివల్యూషన్‌తో పోల్చదగిన మరో విప్లవం అవుతుందని ఆయన అన్నారు. ప్రపంచంలో టాప్3 క్వాంటం వ్యాలీల్లో అమరావతి ఒకటిగా నిలవాలనేది మన దీర్ఘకాలిక దృష్టి అని చంద్రబాబు తెలిపారు. అదే సమయంలో, రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చడంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరకని రాయలసీమలో ఇప్పుడు దేశంలోనే ఉత్తమ పండ్లు (ముఖ్యంగా దానిమ్మ) పండుతున్నాయని, అప్పుడు తెచ్చిన హంద్రీనీవా ప్రాజెక్టు ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని చెప్పారు. రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం ప్రాంతాలను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు.. 500 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. వచ్చే 23 ఏళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్ ప్రవేశపె ట్టామని సీఎం చంద్రబాబు అన్నారు. వైఎస్సార్సీపీ విధ్వంసం నుంచి కోలుకోవాలంటే ఇంకా సమయం పడుతుందన్నారు. ఇబ్బందులు అధిగమించిఇప్పుడిప్పుడే ట్రాక్‌ఎక్కుతున్నామన్నారు.

## వారం - వర్జ్యం

15-02-2026, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, కృష్ణపక్షం, ధనిష్ఠ కార్తె
త్రయోదశి సా.5.01
ఉత్తరాషాఢ రా.7.44
వర్జ్యం : రా.11.54-1.34
దు.సా.4.36-6.11
శుభసమయం : ఉ.5.30-6.30,సా.6.30-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** మీ పలుకుబడి అన్ని విధాలుగా ఉపయోగించి ఉద్యోగపరమైన ఒత్తిళ్ళను తట్టుకుంటారు. చిరకాల స్వప్నం నెరవేరే సమయం.

**వృషభం:** అధిక శ్రమవలన ఆరోగ్యపరంగా కొద్దిపాటి ఒడిదుడుకులు ఉంటాయి. అన్ని విషయాలలో పురోగతి వుంటుంది.

**మిథునం:** లాభాలు మాత్రం చేతికందవు. సమయం పడుతుంది. సర్దుబాటు చేసే కొద్ది మరికొన్ని పుట్టుకొస్తాయి.

**కర్కాటకం:** ఉద్యోగపరంగా మీస్థాయి తగ్గనున్నదని శత్రువర్గం ప్రచారం అధికం అవుతుంది. ఆర్థికపరమైన ఒత్తిళ్ళు.

**సింహం:** సంతాన పురోగతిపై పునః పరిశీలన చేసి కొన్ని కొత్త నిర్ణయాలు అమలు చేస్తారు. వాహనయోగం.

**కన్య :** కుటుంబ గౌరవానికి హాని ఉండదు. ఎంతో కృషిచేసినా నామమాత్రపు ఫలితాలు సాధిస్తారు. కొత్త మిత్రులు పరిచయమవుతారు.

**తుల :** ఉద్యోగములో కొందరు స్వార్థపరులు మీపై చేసే దుష్ప్రచారము వలన మానసిక ప్రశాంతతను కోల్పోతారు.

**వృశ్చికం:** వాహనముల మరమ్మతులకు గాను అధిక ధనవ్యయము సంభవము. మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** కోర్టు సంబంధమైన వ్యవహారములలో మధ్యవర్తుల సహాయ సహకారములను పొందుతారు.

**మకరం:** వ్యక్తిగత విషయములలో సంయమనము పాటించండి. ఇంటియందు శుభకార్యాలు జరుగుతాయి.

**కుంభం:** ఒక అవకాశం వెతుక్కుంటూ రాగలదు. వ్యాపారాలకు సంబంధించిన ఒప్పందాలు కుదురుతాయి.

**మీనం:** మీ ఆస్తుల సంపూర్ణ వివరాలు మీ సన్నిహితులకు కూడా తెలియకుండా జాగ్రత్తపడతారు. ప్రయాణాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సాగుకు చేయూత

>> ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే పంచసూత్రాల అమలుతో రాష్ట్ర వ్యవసాయానికి కొత్త ఊపిరి పోస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, 62 శాతం జనాభా వ్యవసాయ,అనుబంధ రంగాలపై ఆధారపడిన రాష్ట్రంలో రైతును "రాజు"గా నిలబెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

**ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత:** 202526 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్‌డీపీలో వ్యవసాయ రంగం వాటా 33.20 శాతంతో రూ.5,39,454 కోట్లు సాధించినట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలోని 8,357 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ విధానాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ధరల స్థిరీకరణ నిధి కింద రూ.500 కోట్లు ఈ ఆర్థిక సంవత్సరానికి కేటాయించారు. 2026-27 నాటికి పాలు, మాంసం, గుడ్ల ఉత్పత్తిలో ఏపీని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెడతామని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 50 వేల గోకులాలను నిర్మించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల ద్వారా ఏపీ రూ.21,246 కోట్ల ఆదాయం పొందుతోందని దీన్ని మరింతగా పెంచేందుకు ప్రణాళికలు రూపొందిచామని వివరించారు.

**కర్షకుల అభివృద్ధికి కృషి**

ఆక్వా కల్చర్ అభివృద్ధి, మంచినీటి చేపల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నట్లు మంత్రి అచ్చెన్న చెప్పారు. ఎన్టీఆర్ జలసిరి కింద 2026-27లో రైతులకు ఉచితంగా బోర్లు వేయడంతో పాటు, మోటర్లు పంపిణీ చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారు. నేల, నీరు, రైతు భద్రతే రాష్ట్ర భవిష్యత్తుగా భావిస్తున్నామని ఇదే కోవలో కర్షకుల అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేస్తూ వ్యవసాయ బడ్జెట్‌ను అసెంబ్లీ ముందుంచారు.

# నేతలతో మంత్రి లోకేష్ ఆత్మీయ సమ్మేళనం

**విజయవాడ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయ వ్యాహాలు, అసెంబ్లీ బడ్జెట్ చర్చల బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ.. మంత్రి నారా లోకేష్ ఒక వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా శనివారం మధ్యాహ్నం ఉండవల్లిలోని.. ఆయన నివాసంలో గుంటూరు, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వారి కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం వనభోజనాల తరహాలో అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగింది. రాజకీయ చర్చలకు తావులేకుండా, కేవలం కుటుంబ విషయాలు, పిల్లల చదువులు, వారికి గల క్రీడాభిలాషపై మాట్లాడుకున్నారు. సమావేశానికి వచ్చిన చిన్నపిల్లలతో లోకేష్ సరదాగా కబుర్లు చెబుతూ గడిపారు. చదువు, కెరీర్ ఒక్కటే జీవితం కాదు.. పిల్లలు క్రీడలను కూడా కెరీర్‌గా ఎంచుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలిఖి అని లోకేష్ ఈ సందర్భంగా సూచించారు. తన నియోజకవర్గమైన మంగళగిరిలోని చేనేత కార్మికులకు అండగా నిలిచేందుకు లోకేష్ ప్రతి అవకాశాన్నీ వాడుకుంటున్నారు.



విజయవాడ,గుంటూరు నేతలతో కలిసి భోజనం చేస్తున్న లోకేశ్

ఈ సమావేశానికి వచ్చిన ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా మంగళగిరి చేనేత చీరలను కానుకగా అందజేసి తన నియోజకవర్గ బ్రాండింగ్‌ను చాటుకున్నారు.

## అన్ని రంగాలకు ప్రాధాన్యం: బిటి నాయుడు

**సచివాలయం,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారని ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రివిలేజ్‌కమిటీ చైర్మన్ బి.టి. నాయుడు అన్నారు. బడ్జెట్ సందర్భంగా బిటి నాయుడు మీడియాతో మాట్లాడారు. ప్రధానంగా విద్య, వ్యవసాయ రంగాలకు అత్యధికంగా కేటాయింపులు చేయడం హర్షణీయమన్నారు.

## బడ్జెట్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం

**విజయవాడ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం భేటీ అయ్యింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రతులను సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లను అందజేశారు. 2026-27 వార్షిక బడ్జెట్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

## దర్యాప్తునకు సిట్

>> సమర్పించాలని ప్రభుత్వం ఆదేశం సహకారం అందించాలని హోంశాఖ ముఖ్య కార్య దర్శి, డీజీపీకి ప్రభుత్వం ఆదేశం సిట్‌కు సహకారం అందించాలని అన్ని విభాగాధిపతులకు ప్రభుత్వం ఆదేశం తదుపరి చర్యలు తీసుకోవాలని డీజీపీకి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశాలు జారీ చేసారు.

15-02Pg3exHMNWJQE.qxd OK:15-02Pg3exHMNWJQE.qxd 1/1/02 6:40 AM Page 1



## మద్యం కుంభకోణంలో మరో కేసు నమోదు చేసిన సిఐడి

**విజయవాడ, ఫిబ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణంలో మరో కేసు సీఐడీ నమోదు చేసింది. ఈ కేసు దర్యాప్తు బాధ్యత సిట్‌కు అప్పగించింది. ఈ కేసుపై హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో సూత్ర ధారుల నిగ్గు తేల్చాలని సిట్ ఆదేశించింది. మద్యం రవాణాలో మహా దోపిడీ జరిగిందని కేసు నమోదు ఒక్కో బాక్స్ రవాణా ఛార్జి రూ.13 నుంచి రూ.34కు పెంపు రూ.200 నుంచి రూ.400 కోట్లు కొల్లగొట్టినట్లు అభియోగం టెండర్ దక్కించుకున్న కెసిరెడ్డి బినామీ కంపెనీ 10న కేసు నమోదు చేసిన సీఐడీ ఐపీసీలోని 420, 409, 468, 471, 120(బి) సెక్షన్లతో కేసు నమోదు బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 111, 212, 217, 317 కింద పలువురిపై సీఐడీ కేసు సిట్‌కు విచారణ బాధ్యత అప్పగిస్తూ హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## ప్రభుత్వం తరపున శివయ్యకు పట్టువస్త్రాలు



శివయ్యకు పట్టు వస్త్రాలను అందిస్తున్న మంత్రి ఆనం తదితరులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన భోళాశంకరునికి శనివారం ప్రభుత్వం నుంచి పట్టు వస్త్రాలను రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం నారాయణ రెడ్డి అందించారు. శాసనసభ సమావేశాలు, బడ్జెట్‌సమావేశం ఉన్నా ధార్మికతకు ప్రాధాన్యత ఇచ్చే నారాచంద్రబాబునాయుడు ఆదేశాలతో అందించినట్లు మంత్రి ఆనం నారాయణరెడ్డి వివరించారు. ఆలయం వద్దకు మంత్రి రాగా దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఒ డి.బాపిరెడ్డి ప్రోటోకాల్ ఎఇఒ మోహన్,ఎపిఆర్‌ఓ రవిలు వేదపండితులతో స్వాగతం ఏర్పాటు చేసారు. అక్కడ నుంచి మేళ తాళాలు మంగళవాయిద్యాలతో నాయకులు స్వామి వారికి పట్టు వస్త్రాలను అందించేందుకు కదలిలారు. ఊరేగింపుగా రాగా అలంకార మండపం వద్ద మంత్రి నుంచి ఆలయప్రధానార్చకులు కరుణా కర్ గురుకుల్ పట్టు వస్త్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో అభిషేక ప్రధాన గురుకుల్, డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్ డాక్టర్ అచ్చితా గురుకుల్,నిరంజన్ రాజేష్,సురేష్‌లు తట్టలను తీసుకున్నారు. మంత్రితోపాటు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి దంపతులు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పి సుబ్బరాయుడు,ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్,ధర్మకర్తల మండలి సభ్యులు,తెలుగుదేశం పార్టీనాయకులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## కల్పవృక్ష వాహనంపై కపిలేశ్వరుడు



**తిరుపతి,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి అనుబంధంగా ఉన్న ప్రముఖ శైవాలయం తిరుపతి కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం కపిలేశ్వర స్వామి కల్పవృక్ష వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. స్వామివారికి భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. అనంతరం అర్చకులు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీ సోమస్కందమూర్తి, శ్రీ కామాక్షి అమ్మకి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. రాత్రి అశ్వవాహనంపై ఆదిదేవుడు ఊరేగారు.

## 'తిరుమలగిరి' రాయునకు శోభారాజు సంకీర్తనా సేవ



**తిరుమల,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో అపరభక్తురాలు, గాయని పద్మశ్రీ డాక్టర్ శోభా రాజు బృందం శనివారం సాయంత్రం శ్రీవారిని వేడుకుంటూ ఆలపించిన సంకీర్తనలు భక్తులను భక్తిభావంలో ఓలలాడించింది. రెండవశనివారం సాయంత్రం "సహస్ర దీపాలంకరణ" సేవా కార్యక్రమంలో డాక్టర్ శోభా రాజు బృందం వేంకటేశ్వర స్వామికి సంకీర్తనా కైంకర్యం చేశారు. తొలుతగా "అన్నమయ్య గాయత్రి" మంత్రంతో ప్రారంభించి "సర్వం విష్ణు మయంబను""తిరుమలగిరి రాయా" రెండు అన్నమయ్య కీర్తనలను ఆమె శిష్యులు వాసంతి, సాయి గాయిత్రి తేజస్విని కలిసి ఆలపించారు. కార్యక్రమానికి వాయిద్య సహకారం కీబోర్డ్ కళ్యాణ్, తబలా మంజూ అందించారు. అనంతరం ఆలయ పండితుల ఆశిర్వచనంతో డాక్టర్ శోభారాజుకి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి



**తిరుమల,పిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు సినీప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో సినీనటుడు నరేశ్, సతీమణి పవిత్ర కుటుంబం, నవాబ్ కేఫ్ చిత్రం బృందం నటుడు శివ కందుకూరి, నటి తేజు అశ్విని, దర్శ కుడు ప్రమోద్ హర్షతో కలసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# దేశాభివృద్ధిలో భాగస్వాములుకండి

## విద్యార్థులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు పిలుపు



విద్యార్థులతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, మాజీ మంత్రి. ఎమ్మెల్యే ఘంటా శ్రీనివాసరావు

**విజయవాడ.ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** చట్ట సభలు ఎలా పనిచేస్తాయి? ప్రజా సమస్యలపై చర్చలు ఎలా జరుగుతాయి? అనే అంశాలపై విద్యార్థులు శుక్రవారం అసెంబ్లీలో స్వయంగా వీక్షి ంచారు. సుమారు 200 మంది విద్యార్థులు శాసనసభను సందర్శించి, సభా వ్యవహారాలను ప్రత్యక్షంగా తిలకించారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు, మాజీ మంత్రి. ఎమ్మెల్యే ఘంటా శ్రీనివాస రావు విరామం సమయంలో విద్యార్థుల వద్దకు వెళ్లి వారిని పలకరించారు. ఉన్నత లక్ష్యాలతో చదువుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావా లని వారు ఆకాంక్షి ంచారు అనంతరం వారితో గ్రూప్ ఫోటోలు దిగారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంచుకునేందుకు ఈ పర్యటన ఎంతగానో దోహదపడిందని విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ చొరవ పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విద్యామంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ ప్రేరణతో ఈ బడ్జెట్ సమావేశాలను వీక్షించ డానికివిద్యార్ధులకు అనుమతిని ఇచ్చామని ఏపీ స్పీకరు అయ్యన్న పాత్రుడు వెల్లడించారు, ఈ విషయంలో భారీ స్థాయిలో పాఠశాలల నుంచి స్పందన లభిస్తుం దన్నారు. ఒక్కో స్కూల్ నుంచి 20 మంది విద్యార్దులకు అసెంబ్లీ గ్యాలరీలోకి అనుమతిస్తు న్నట్లు తెలిపారు. వారు అసెంబ్లీ సమావేశాలు పరిశీలించిన తరువాత వారితో తాసు డిప్యూటీ స్పీకరు రఘురామ ఫోటో దిగుతున్నామని వివరించారు. అయితే అంత బాగుందిగాని. పెద్ద అయ్యాక ఏమవుతారని వారిని ప్రశ్నిస్తే రాజకీయ నాయకులు అవుతామంటున్నారని. వారి నుంచి ఫోటీకి సిద్ధంగా ఉండాలని స్పీకరు చలోక్తులు విసిరారు. సీఎం చంద్ర బాబు, డీసీఎం పవన్ కల్యాణ్ పడి,పడి నవ్వారు తరువాత స్పీకరు అసెంబ్లీని 17కి వాయిదా వేసినట్లు వెల్లడించారు.


## సంక్షేమం, ఉపాధి, ఉద్యోగ, పారిశ్రామికీకరణ మహిళాభివృద్ధికి పెద్దపీట

### - హోంమంత్రి వంగలపూడి అనిత

**సచివాలయం,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త :** సంక్షేమం ఉద్యోగ ఉపాధి పారిశ్రామికీకరణ మహిళాభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్రంలో కొనసాగు తుందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శనివారం కౌన్సిల్ చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఆర్థిక బడ్జెట్‌ను మంత్రి అనిత సభలో వివరించారు. ఉదయం 11.30గంటలకు బడ్జెట్ విషయాలను 50నిమిషాల పాటు చదివి వివరాలు వెల్లడించారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ బడ్జెట్‌ను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రవేశపెట్టి బడ్జెట్ సారాంశాన్ని సభ్యులకు వివరించారు. అనంతరం శాసనమండలిని వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు.

# 'అప్పన్న' వాంగ్మూలమే నిజాలు వెల్లడించిందా?

### - ఇడి ఫోకస్ ఆర్థికలావాదేవీలపైనేనా! - ప్రీమియర్ అగ్రిపుడ్స్‌ముడుపులు ఎవరి ఖాతాలో?



**తిరుమల,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** సిబిఐ సిట్ అధికారులు ఇచ్చిన నివేదికల ఆధారంగా తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా కేసులో ఇప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్టుమెంట్ (ఇడి)అప్పన్న వాంగ్మూలమే కీలకంగా ఆధారాలు పట్టించే దిశగా కదులుతున్నారనేది సమాచారం. ఈ వ్యవహారంలో 2022లోనే ప్రీమియర్ అగ్రిపుడ్స్‌నిర్వాహకుల నుండి భారీ మొత్తంలో ముడుపులు అప్పన్న ఖాతాకు చేరాయనేది ప్రస్తుతం సంచలనంగా మారింది. ఇడి ఆ కోణంలో ప్రధానంగా ఆర్థికలావాదేవీలపైనే దృష్టి సారించి ఎవరెవరి ఖాతాల్లోకి నగదు లావాదేవీలు చేరాయనేది తేల్చేపనిలో నిమగ్నమవడంతో దోషుల గుండెల్లో రైళ్ళుపరిగెడుతున్నాయి. ఇంకా ఒక్కోరకంగా కొందరు తమ వాదనలు వినిపిస్తుండటంతో చివరగా ఇడి లెక్కలు తేల్చితే అసలు దోషులు ఎవరనేది గుట్టువీడనుందని టిటిడి వర్గాల్లో జోరుగా చర్చ మొదలైంది. తిరుమల లడ్డూల తయారీకి సంబంధించి నెయ్యిసరఫరాలో 2019 నుండి 2024 సంవత్సరం వరకు భారీగా కుట్రలు జరిగాయనేది ఇప్పటికే సిఐబి సిట్ అధికారులు తేల్చిన ఆధారాలు. అప్పట్లో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఉత్తరప్రదేశ్ ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీ కంపెనీ నెయ్యిసరఫరా చేసేందుకు 2022లో కూడా సిద్దమైందని, అయితే టిటిడికి నెయ్యి సరఫరాచేసే ఆ డైరీ నుండి కిలోకు 25రూపాయలు కమీషన్ ఇవ్వాలని చిన్నఅప్పన్న డిమాండ్ చేసినట్లు సిట్ నివేదికలు. అప్పట్లో ఈ వ్యవహారం బెడిసికొట్టడంతో ఆ డైరీపై అనర్హత వేటువేసేలా అరెస్టయిన జిఎంపై అప్పన్న ఒత్తిడి చేశాడనేది సిట్ కీలకంగా రాబట్టిన సమాచారం. ఆయన ఒత్తిడితోనే బోలేబాబా కాంట్రాక్ట్ రద్దయ్యి నెల్లూరుజిల్లాలోని ప్రీమియర్ అగ్రిపుడ్స్ యాజమాన్యం తెరపైకి వచ్చిందని సమాచారం. దీంతో కిలో నెయ్యి సరఫరాకు 138 రూపాయలు ఎక్కువగా టెండర్ దక్కించుకుని అప్పన్నకు 50లక్షలు రూపాయలు ముడుపులుగా ఇచ్చిందని సిట్ అధికారులు ఆధారాలతో తేల్చారు. 50లక్షలు ఆయన నుండి ఎవరికి చేరిందనేది ఇప్పుడు ఇడి తేల్చాల్సిన సంగతి. ఒక పథకం ప్రకారమే నెయ్యిసరఫరాలో కల్తీకూడా జరిగిందనేది సిట్ ఆధారాలు రాబట్టి నివేదిక అందించింది. టిటిడికి కల్తీనెయ్యి సరఫరా చేసిన పాపంలో 36మంది దోషుల్లో కొందరు పాత్రధారులను అరెస్ట్ చేసిన సిబిఐ సిట్ టిటిడి అధికారులవైపు కూడా నేరాన్ని పేర్కొంది. ఇడి తేల్చే గుట్టుతో సూత్రధారుల్ని వెల్లడించనుందనేది హాట్‌టాఫిక్‌గా ఉంది. 2024లో 10లక్షల కిలోల నెయ్యిసరషరాకు ఏఆర్ డైరీకి 2024 మే 15న ఆర్డర్ ఇచ్చామని, జూన్ 12,20, 25తేదీలతోబాటు జులై 6వతేదీ 4ట్యాంకర్ల కల్తీ నెయ్యి సరఫరా జరిగిందనేది గతంలోనే టిటిడి అధికారులు సిట్‌కు అందించిన సమాచారం. ఈ పాపంలో ఏఆర్ డైరీ ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక) సిఇఒఅపూర్వ వినయ్‌కాంత్‌చావ్డాలతో బాటు కొందరు ఉద్యోగులను అరెస్టుచేసిన విషయం విదితమే. కల్తీనెయ్యికి సహకరించిన సూత్రధారులను తేల్చాలని సిబిఐ ఆదేశించడంతో ఇడి రంగప్రవేశం చేసింది.

## ఎర్రచందనం ముద్దాయిలపై పిడి

**తిరుపతి,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అడవినుండి ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న వారిపై టాస్క్ ఫోర్స్ విభాగం ఉక్కుపాదం మోపుతోంది. ఎర్రచందనం అక్రమ రవాణా కేసుల్లో ముద్దాయిలు కర్నాటక కు చెందిన సయ్యద్ ఫైరోజ్ అనేఫైరోజ్ ఎలియాస్ సయ్యద్ (38), చిత్తూరు జిల్లాకు చెందిన రాజశేఖర్ అనే రాజా బాబు (33)లపై టాస్క్ ఫోర్స్ అధికారులు పీడీ యాక్ట్ అమలు చేశారు. టాస్క్ ఫోర్స్ చీఫ్ లంకెల సుబ్బారాయుడు ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ అధ్వర్యంలో అదనపు ఎస్పీ జె. కులశేఖర్ ఎక్కువ కేసుల్లో ఎర్రచందనం అక్రమ రవాణా వృత్తిగా చేసుకుని, ముఠాగా ఏర్పడి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్ అమలు చేస్తున్నారు. తిరుపతి జిల్లా కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్ ముద్దాయిలపై పీడీ యాక్ట్ అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. వీరిద్దరూ ఎర్రచందనం కొల్లగొట్టడుతూ, వన్య మృగాల చట్టాలను ఉల్లంఘించి నేరాలు చేస్తూ ప్రజాజీవనానికి అటంకం కలిగిస్తున్నట్లు గుర్తించారు. పీడీ యాక్ట్ అమలుతో నిందితులను కడప సెంట్రల్ జైలుకు తరలించారు.

## భవిష్యత్తుపై నమ్మకం పెంచిన బడ్జెట్

### రాష్ట్ర గృహనిర్మాణ మంత్రి పార్థసారథి



**సచివాలయం,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త :** గత ప్రభుత్వం వారసత్వంగా వదిలిపెట్టిన రూ.10లక్షల కోట్ల అప్పుల భారాన్ని అధిగమిస్తూ అభివృద్ధి సంక్షేమం,రైతు భరోసాకు ప్రాధాన్యత ఇచ్చిన 2026-27బడ్జెట్‌ను స్వాగతించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్ సారధ్యంలో ప్రతి సంవత్సరం ఆర్థిక పరిస్థితి మెరుగు పరచుకుంటూ ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం ఈ బడ్జెట్ ద్వారా భవిష్యత్తుపై నమ్మకం కల్పిస్తుందని ఆయన తెలిపారు. ఆర్థిక క్రమశిక్షణ విషయంలో గత వైసీపీ ప్రభుత్వ హాయాంలో 4.41శాతంగా ఉన్న రెవెన్యూ లోటు ఇప్పుడు 1.11శాతానికి తగ్గించడం,ద్రవ్యలోటు 3.84శాతానికి నియంత్రించడం రాష్ట్ర ఆర్థిక పురోగతికి స్పష్టమైన సూచికలని మంత్రి వివరించారు. మూల ధన్య వ్యయం విషయంలో గత ప్రభుత్వం రూ.27,000కోట్లు మాత్రమే ఖర్చు చేయగా,ఈ బడ్జెట్‌లో రూ.48,697కోట్లు ప్రతిపాదించడం రోడ్లు,నీటి పారుదల ప్రాజెక్టులు,పంచాయతీ రాజ్ మరియు ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణానికి పెద్ద ఊతమిస్తుందన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.57,868కోట్లు విలువైన పనులకు పరిపాలన అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. గృహనిర్మాణ రంగానికి రూ.6,250కోట్లుకేటాయించడం ద్వారా ఇల్లులేని ప్రతి పేదవారికి ఇంటి స్థలంతో సహా ఇల్లు నిర్మించే ముఖ్యమంత్రి లక్ష్యం సాకారమవుతోందని మంత్రి పార్థసారధి వివరించారు.



## హంస, శుకవాహనాలపై సోమస్కందమూర్తి, జ్ఞానప్రసూనాంబ

**(శ్రీకాళహస్తి ప్రభాతవార్త)** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం స్వామి అమ్మ వార్లను పురవీధులలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. రోమాంచితమయ్యే వాయిద్యాల మోతతో ఉత్సవాలు సాగాయి. ఉదయం ఆలయంలోని అలంకార మండపం నుంచి స్వామి అమ్మవార్లను చక్కగా ముస్తాబు చేసి ఊరేగింపుకు పంపారు. ఆలయ చైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్, ఇఒ డిబాపిరెడ్డి మొదటి పూజలు జరిపి ఊరేగింపుకు సిద్దం చేసారు. ముందు నందీశ్వరుడు సాగుతుండగా వెనుక ఎలుకవాహనంపై వినాయకుడు, నెమలి వాహనంపై వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం స్వామి రాగా, హంసవాహనంపై సోమస్కంద మూర్తి, చిలుక వాహనంపై దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సారి ఉత్సవాలు ప్రత్యేక వాయిద్యాలతో ఆకట్టుకున్నాయి. అక్కడ నుంచి వాహనాల మండపంలోకి తెచ్చి వాహనాలపై ప్రతిష్టించి పట్టణంలోని తేరువీధి, నెహ్రూవీధి, సినిమా వీధి, నగరివీధి, బజారువీధిల గుండా ఊరేగించారు. ఈ ఉత్సవాలతో ఉభయదారులు, ఉత్సవాల ఇన్‌చార్జి లోకేష్‌బాబు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్స్ వెంకటస్వామి, ఆలయపర్యవేక్షకులు నాగభూషణం యాదవ్, దపేదార్లు రాజ హాజం య్యారు. ఉత్సవం పట్టణంలో సుమారు రెండు గంటల పాటు సాగింది. స్వామి అమ్మవార్లను చూడడానికి భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాల్లో సమయపాలనతో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు.

# ఎపిని ప్రపంచ పర్యాటక కేంద్రంగా మార్చుతాం

### - మీడియా పాయింట్‌లో మంత్రి కందుల దుర్గేష్

### న- పర్యాటక, సాంస్కృతిక రంగాలకు రూ.439 కోట్లు కేటాయింపుపై హర్షం



**విజయవాడ.ఫిబ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని ఆ శాఖా మంత్రి కందుల దుర్గష్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో ప్రవేశపెట్టిన 202627 ఆర్థిక బడ్జెట్ రాష్ట్ర పురోగతికి బాటలు వేసేలా ఉందని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. శనివారం మీడియా పాయింట్‌లో మాట్లాడిన ఆయన, పర్యాటక, సాంస్కృతిక రంగాలకు బడ్జెట్‌లో రూ. 439 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు, వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి అచ్చెన్నాయుడుకు, టెక్నాలజీలో అద్భుతాలు సృష్టించిన మంత్రి నారాలోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఇది సమగ్రమైన బడ్జెట్ అని రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చి పురోగమన దిశలో వెళ్తున్న బడ్జెట్ గా మంత్రి కందుల దుర్గేష్ అభివర్ణించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 202429 నూతన పర్యాటక పాలసీ రావడం, సీఎం, డిప్యూటీ సీఎంలు ప్రత్యేక శ్రద్ధ వహించి పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం ఒక విప్లవాత్మక నిర్ణయమని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. పర్యా టక రంగ ప్రగతికి తాము గడిచిన ఏడాదిన్నర కాలంలో వివిధ రాష్ట్రాల్లో రోడ్ షోలు, రీజినల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లు నిర్వహించి 117 ఎంవో యూల ద్వారా రూ. 20,088 కోట్ల పెట్టుబడు లను ఆకర్షించామన్నారు. తద్వారా సుమారు 1,22,637 ఉద్యోగ అవకా శాలకు మార్గం సుగమం అయ్యిందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా రూ. 6,681 కోట్ల విలువైన ప్రాజెక్టుల పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ బడ్జెట్ గడిచిన ఏడాదిన్న కాలంలో వస్తోన్న విప్లవాత్మక సంస్కరణలకు ఒక రూపం ఇచ్చే బడ్జెట్‌గా అభివర్ణించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ల సహకారం అద్భుతంగా ఉందని.. ఇప్పటికే 8 ప్రాజెక్టులకు రూ. 428 కోట్ల కేంద్ర గ్రాంట్ లభించిందని మంత్రి దుర్గేష్ తెలిపారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో మరిన్ని కేంద్ర ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉందని ధీమా వ్యక్తం చేశారు. పర్యాటకాభివృద్ధికి సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, ఆర్థిక మంత్రి నిర్మల సీతారా మన్‌కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రం లో పర్యాటకులు ఎక్కువ రోజులు బస చేసేలా విశాఖ పట్నం, అరకు, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతి ప్రాంతాల్లో 7 యాంకర్ హబ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. భక్తులు చుట్టుపక్కల ప్రాంతాలను సందర్శించేలా 25కు పైగా థీమాటిక్ సర్క్యూట్‌లను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఏపీని ఒక బ్రాండ్ గా మార్చేందుకు, ఇన్ బౌండ్ టూరిస్ట్ ల సంఖ్య పెంచాలన్న ఉద్దేశంతో విశాఖ ఉత్సవ్, అనకాపల్లి ఉత్సవ్, అరకు ఉత్సవ్, గండికోట ఉత్సవ్, అమరావతి ఆవకాయ్ ఫెస్టివల్ వంట ఏడాది పొడవునా నిర్వహిస్తున్నామన్నారు.

## శ్రీశైలంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

**శ్రీశైలం ప్రాజెక్టు ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మహాశివరాత్రిని పురస్కరించుకుని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఏడవ రోజైన శ్రీస్వామి అమ్మవార్లకు విశేష పూజలు జరిపించారు. తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వర స్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిగాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేశారు. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షరి, నిత్యహవనాలు, రుద్ర హోమం, చండీహోమం, కార్యక్రమాలు శాస్త్రం ప్రకారంగా జరిపించారు. విధముగా ఈ సాయం కాలం ప్రదోష కాల పూజలు, జపానుష్ఠానాలు, రుద్రపారాయణలు, హోమాలు నిర్వహించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం నాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు గజవాహనసేవ జరిపించారు. ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో గజవాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. విశేషంగా అలంకరించిన స్వామి అమ్మవార్లను ఆలయం వెలుపలకు తోడుకొని వచ్చి గంగాధర మండపం నుంచి పురవీధుల్లో వైభవంగా ఊరేగింపు చేశారు.

## ప్రత్యర్థి రాజకీయ పక్షం విమర్శలను అదే రీతిలో తిప్పికొట్టండి : మంత్రి నారా లోకేష్

**విజయవాడ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి:** విపక్ష వైకాపా చేస్తున్న అడ్డగోలు విమర్శలపై ఇక ఆత్మరక్షణ ధోరణి వద్దని ఎదురు దాడి చేద్దామని మంత్రి నారా లోకేశ్ సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీకు సూచించారు. శాసనసభలోని తెదేపా శాసనసభాపక్ష కార్యాలయంలో వారితో లోకేశ్ ఇష్టాగోష్టిగా మాట్లాడారు. శాసనమండలిలో వైకాపా సభ్యుల వ్యవహారశైలి, వారికి మంత్రులు దీటుగా బదులివ్వడాన్ని ప్రస్తావిస్తూ ఈసారి మంత్రుల టీమ్‌వర్క్ బాగుంది. ఇప్పటి వరకు విపక్షం మనపై విమర్శలు చేస్తుంటే డిఫెన్స్ ఆడుతూ వాటికి సమాధానమిస్తున్నాం. ఇకపై గేరుమార్చి మనమే అఫెన్స్ ఆడదాం అని సూచించారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని వైకాపా ఎంత సర్వనాశనం చేసిందన్నది ఎప్పటికప్పుడు ప్రజలకు చెప్పాలన్నారు. ఇందులో మంత్రులు కీలకంగా వ్యవహరించాలన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులు జిల్లాల్లో సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి. జిల్లాల్లో ఎక్కువ సమయం వెచ్చిస్తూ ఎమ్మెల్యేలు, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచాలి అని పేర్కొన్నారు. ఈసారి పార్టీకి ఎక్కువ సమయం కేటాయిన్తున్నాను. ఎన్నివముఖ్యవైన పనులున్నా ఆ విషయంలో రాజీ పడటం లేదు. మంత్రులూ అదే రీతిలో పనిచేయాలి అని సూచించారు. యలమంచిలి నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ బ్లూజెట్‌కు ఈ నెల 28న శంకుస్థాపన చేస్తున్నట్లు లోకేశ్ చెప్పారు.


**AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

AU SMALL FINANCE BANK

A SCHEDULED COMMERCIAL BANK

(ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు)

(CIN: L36911RJ1996PLC011381)

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001

**అనుబంధం IV (నిబంధన 8(1) చూడండి) స్వాధీనతా ప్రకటన**

ఇది ఇలా ఉండగా, క్రింది సంతకందారుడు, AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయినందున క్రింది సంతకందారులు "సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002" క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002తో చదువబడే సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, రిఫరెన్స్ నం.: **CB/SAR/13-2/BB/DEC-2025/01** రుణ ఖాతా నం. **2406262158314262** ప్రకారం రుణగ్రహీత/హామీదారు/తనఖాదారులు **M/s** అభినవ్ ఏజెన్సీస్ దాని యజమాని శ్రీ ఏజెళ్ల మాధవ వర్మ (రుణగ్రహీత) ద్వారా, శ్రీ ఏజెళ్ల మాధవ వర్మ **S/o** శ్రీ అప్పలరాజు ఏజెళ్ల (హామీదారులు/తనఖాదారు) శ్రీమతి ఏజెళ్ల ప్రేమకుమారి **W/o** శ్రీ అప్పలరాజు ఏజెళ్ల (హామీదారు) రుణ ఖాతా నం.**2406262158314262**కు **రూ.93,23,561/- (రూపాయలు తొంభై మూడు లక్షల ఇరవై మూడు వేల ఐదు వందల అరవై ఒకటి మాత్రమే) 29.11.2025** మొత్తంగా కూడుకున్న బకాయి మొత్తం (ప్రిన్సిపల్, వడ్డీ, పెనాల్టీలు మరియు అన్ని ఇతర ఛార్జీలు కలుపుకొని) సదరు నోటీస్ అందిన తేదీ/నోటీస్ యొక్క తేదీ నుండి 60 రోజులలోపుగా పూర్తి చెల్లింపు వరకు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో నోటీసులో పేర్కొనబడిన సొమ్ము తిరిగి చెల్లించవలసినదిగా పిలుపునిస్తూ **01.12.2025** తేదీ గల డిమాండ్ నోటీస్ జారీ చేసారు.

రుణగ్రహీత/తనఖాదారుడు సొమ్ము తిరిగి చెల్లించటంలో విఫలమైనందున **2026 సంవత్సరం యొక్క ఫిబ్రవరి యొక్క ఈ 10వ రోజున** సదరు నిబంధనలు యొక్క నిబంధన 8 తో చదువబడు సదరు చట్టం యొక్క 13(4) సెక్షన్ క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఇక్కడ క్రింద వివరింపబడిన ఆస్తి దిగువ సంతకందారుడు స్వాధీనం చేసుకొన్నట్లు ఋణగ్రహీత/తనఖాదారునకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించడమైనది.

"సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందటానికి లభ్యమయ్యే సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) యొక్క ఏర్పాట్లు గురించి ఋణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది.

రుణగ్రహీత/హామీదారుడు/తనఖాదారుడు ప్రత్యేకంగాను, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదు. మరియు ఆస్తితో ఏమైనా లావాదేవీలు జరిపినట్లయితే రుణ ఖాతా నం. **2406262158314262 రూ. 95,71,503/- (రూపాయలు తొంభై ఐదు లక్షల డెబ్బై ఒక్క వేల ఐదు వందల మూడు మాత్రమే) 09-02-2026** నాటికి మరియు తదుపరి వడ్డీ మరియు దానిపై ఖర్చులు పూర్తి చెల్లింపు వరకు **AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క చార్జ్ లోబడి వుండునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

**స్థిరాస్తుల యొక్క వివరణ**

ఆంధ్రప్రదేశ్, విజయనగరం జిల్లా, కొత్త వలస జాయింట్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం యొక్క పరిధిలో "లియో రిసార్ట్స్" ఫేజ్-2 యొక్క పేరిట ఫైల్ నం.1167/0038/LP/VMRDA/2021 తేది: 02.07.2021 మరియు L.P. No.33/2021/1167/VMRDA/DPMS, వైస్ చైర్మన్ VMRDA యొక్క ప్రొసీడింగ్ ప్రకారం- విజయనగరం జిల్లా, కొత్తవలస సబ్ రిజిస్ట్రార్ పరిధి, లక్కవరపు కోట మండలం, లక్కవరపు కోట తలారి గ్రామం, తలారి గ్రామ పంచాయతీలో సర్వే నం. 100/11Pలో, 253 నం. కలిగిన ప్లాట్, 533.33 చ.గ. లేదా 445.86 చ.మీ. ఖాళీ స్థలం యొక్క ప్లాట్ స్థిరాస్తి యొక్క ప్రస్తుత మరియు భవిష్యత్ కట్టడాలతోసహా, మొత్తం అదంతా. శ్రీ ఏజెళ్ల మాధవ వర్మచే స్వంతం.

**సరిహద్దులు: తూర్పు: కంపెనీ భూమి, పడమర: 40 అ. రోడ్, ఉత్తరం: ప్లాట్ నం.254, దక్షిణం: ప్లాట్ నం.252.**

**తేది : 10.02.2026** సం/- అధీకృత అధికారి

ప్రదేశం : విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్ AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

15-02Pg7exHMNWJQE.qxd:15-02Pg7exHMNWJQE.qxd 1/1/02 7:00 AM Page 1



# రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో అన్ని రంగాలకు ప్రాధాన్యత : ఎమ్మెల్సీ బిటి నాయుడు

**విజయవాడ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్ బీటీ నాయుడు అన్నారు. బడ్జెట్ సందర్భంగా బీటీ నాయుడు మీడియాతో మాట్లాడారు. ప్రధానంగా విద్య, వ్యవసాయ రంగాలకు అత్యధికంగా కేటాయింపులు చేయడం హర్షణీయమన్నారు. బడ్జెట్ లో విద్యారంగానికి 23 వేల 363 కోట్ల రూపాయలు కేటాయించడం మంచి పరిణామమన్నారు. తల్లికి వందనం పథకానికి 9668 కోట్ల రూపాయలు కేటాయించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, ఉన్నతవిద్య, సమగ్ర శిక్షణ, మధ్యాహ్న బోజనం ఫథకానికి అధిక నిధులు కేటాయించారన్నారు. మనబడి మన భవిష్యత్తుకు 1500 కోట్లు కేటాయించి బడులను అభివృద్ధి చేయాలని మంత్రి నారా లోకేష్ నిర్ణయించారని, తద్వారా బడుగు బలహీన వర్గాల పిల్లలు అభివృద్ధి చెందేలా బడ్జెట్ లో విద్యాశాఖకు కేటాయింపులు పెంచారన్నారు. మంత్రి నారా లోకేష్ పట్టుదల , కృషి ఫలితంగానే విద్యాశాఖకు అధిక నిధులు కేటాయింపు సాధ్యమైందని అభిప్రాయపడ్డారు. దేశానికి వెన్నెముక అయిన రైతులకు గత ప్రభుత్వం ఏమీ చేయకుండా నాశనం చేసిందని ఆరోపించిన బీటీ నాయుడు.. రైతును రాజుగా నిలపడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం బడ్జెట్లో అధిక నిధులు కేటాయించిందన్నారు. వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో పెద్దపీట వేసిందని, సాగునీటి ప్రాజెక్టులుకు 9960 కోట్లు , అన్నదాత సుఖీభవ కింద 6600 కోట్లు కేటాయించిందని వివరించారు. రైతుల కోసం ప్రత్యేక బడ్జెట్ రూపొందించి సమర్థంగా అమలు చేస్తోన్నది రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వమేనన్నారు. 3.32 లక్షల కోట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన ప్రభుత్వానికి 5 కోట్ల ప్రజలు అండగా ఉండాలని కోరారు. ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించి,ప్రభుత్వానికి సహాయ సహకారాలు అందించాలని బీటీ నాయుడు కోరారు.

# రామతీర్థంలో శివరాత్రి జాతరకు సర్వం సిద్ధం :అధికారులు

**నెల్లిమర్ల (విజయనగరం జిల్లా ) ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి దేవస్థానం వద్ద ఈ నెల 15వ తేదీ న ఆదివారం శివరాత్రి జరుగునున్నది. ఈ నెల 15వ తేదీ నుంచి రెండు రోజుల పాటు ఈ జాతర జరుగునున్నది. అందుకు అధికారులు ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఉచిత దర్శనంతో పాటు ప్రత్యేక రుసుము క్యూలైన్ ఏర్పాటు చేశారు. రామతీర్థంలో ప్రతి ఏటా జరిగే ఉత్సవాలకు ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒరిస్సా రాష్ట్రం నుంచి సుమారు అధిక సంఖ్యలో భక్తులు తరలి రానున్నారు. శివరాత్రి పర్వదినం నాడు శ్రీరాముడికి పూజలు చేయడం ఇక్కడ సాంప్రదాయం. దేవస్థానం ఆవరణలోనే ఉన్న క్షేత్రపాలకుడు ఉమా సదాశివ స్వామి నీ భక్తులు తొలుత దర్శించుకొని అనంతరం సీతారాములను దర్శించుకుంటారు. మొక్కులు చెల్లించుకుంటారు. శివరాత్రి జాతర తొలిరోజే సుమారు రెండు లక్షల మంది వస్తారని అంచనా. వీరిలో అధిక శాతం భక్తులు రామతీర్థం ఆలయ పరిసరాల్లోనే శివరాత్రి రాత్రంతా జాగరణ చేసి మరుచటి రోజు తిరిగి రామకోనేరులో స్నానమాచరించి సీతారాములను ఉమా సదాశివ స్వామిని మరోసారి దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ప్రధానంగా రామతీర్థం లో జరిగే శివరాత్రి జాతరలో జిల్లాలోని పూసపాటిరేగ, భోగాపురం మండలాలకు చెందిన చెందిన మత్స్యకారులు ప్రధాన భూమిక పోషిస్తారు. రాత్రంతా దివిటీ వెలుగులను ఏర్పాటు చేసుకొని కోలలు అనే పేరుతో నృత్యం చేస్తు జాగరణ చేస్తారు. రెండవ రోజు సాయంత్రం భక్తులు తమ ఇళ్లకు వెను తిరుగుతారు. దీంతో జాతర ముగుస్తుంది. రామతీర్థం జాతరకు వచ్చే భక్తుల కోసం ఏపీఎస్ఆర్టీసీ అధికారులు 40 బస్సులను నడిపేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం రామతీర్థంలో రెండు బస్టాండ్లను కూడా ఏర్పాటు చేశారు. జాతరలో ఎలాంటి అవాంఛను ఈ సంఘటన గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు అయింది. విజయనగరం డిఎస్పి గోవిందరావు పర్యవేక్షణలో భోగాపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి రామకృష్ణ, నెల్లిమర్ల ఎస్ ఐ బి గణేష్ ఆధ్వర్యంలో బందోబస్తు సిద్ధమైంది దేవా దాయ శాఖ పరంగా చీఫ్ ఫెస్టివల్ అధికారిగా నియమితులైన డిప్యూటీ కమిషనర్ శోభారాణి ఆదేశాల మేరకు దేవస్థానం ఈవో వై. శ్రీనివాసరావు ఏర్పాట్లను పకడ్బందీగా చేశారు. క్యూ లైన్ లో ఉన్న భక్తుల కోసం ఉచితంగా వాటర్ ప్యాకెట్లు సరఫరా చేసేందుకు ఏర్పాటు చేశారు. అమ్మకం కోసం లక్షలాది లడ్డూ ప్రసాదాన్ని కూడా సిద్ధం చేశారు. క్యూలైన్లో భక్తుల రద్దీన్ క్రమబద్ధీకరించేందుకు పోలీసులకు సహకరించేందుకు వివిధ కళాశాలలకు చెందిన ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు హాజరు కానున్నారు. భక్తుల కోసం తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. పలు స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా పులిహారను, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేసేందుకు ముందుకు వచ్చారు. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యాన్ని మెరుగు పరిచేందుకు ఎంపీడీవో రామకృష్ణ రాజు, డిప్యూటీ ఎంపీడీవో శంకర్ జగన్నాథం సిబ్బందిని సిద్ధం చేశారు. భక్తుల వైద్య సాయం కోసం సత్తివాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఏర్పాట్లను కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, ఇప్పటికే సందర్శించారు.



# బడ్జెట్ తిరోగమన స్థితిలో ఉంది :సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

విజయవాడ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:రాష్ట్ర బడ్జెట్ (2026 -27) తిరోగమన ఆర్థిక ప్రణాళిక అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. దీనికి సంబంధించి శనివారం శ్రీనివాసరావు ఓ ప్రకటనను విడుదల చేశారు. 202627 రాష్ట్ర బడ్జెట్ రాష్ట్రాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి, సామాజిక న్యాయానికి తోడ్పడే విధంగా లేదని అన్నారు. ముఖ్యమంత్రి చెబుతున్న "వికసిత ఆంధ్రప్రదేశ్" మాటల్లో గొప్పచేతల్లో శూన్యంలాగా ఉందని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ అమల్లో మిగిలిపోయిన మహిళలకు నెలకు రూ.1500, నిరుద్యోగ భృతి గురించి బడ్జెట్ పట్టించుకోలేదని అన్నారు. రూ.75 వేల కోట్లు లోటు పూడ్చుకోడానికి ప్రజలపై అదనపు భారం పడే ప్రమాదం ఉందని చెప్పారు. మొత్తం మీద ఈ బడ్జెట్ తిరోగమనం దిశలో ఉందని స్పష్టం చేశారు. ఈ రెండు సంవత్సరాలలో క్రమంగా ఆదాయం పడిపోతున్నదని శ్రీనివాసరావు వివరించారు. అభివృద్ధి ఉంటే ఆదాయం పెరగాలి.. కానీ రాష్ట్ర స్వంత పన్ను ఆదాయం తగ్గిందంటే అర్థం ప్రజల ఆదాయాలు పడిపోతున్నాయనే అని స్పష్టం చేశారు. కేంద్ర నుండి రావాల్సిన గ్రాంటు, పన్నుల వాటా (జిఎస్టీ) తగ్గిందని, డబుల్ ఇంజన్ సర్కారు భాగోతం దీనితో బట్టబయలవుతున్నదని అన్నారు. పెట్టుబడి వ్యయం బాగా తగ్గింది .. అంటే అభివృద్ధి తిరోగమనంలో ఉందనే అర్థం అని చెప్పారు. పెట్టుబడి పద్దు కింద రూ.98 వేల కోట్లు చూపించగా ఇందులో రూ.76 వేల కోట్లు బహిరంగ మార్కెట్లో తెచ్చే అప్పులేనన్నారు. స్థూల జాతీయోత్పత్తిలో 36 శాతం అప్పులే ఉన్నాయన్నారు. బడ్జెట్లో 18 శాతం వడ్డీలకే సరిపోతున్నదని చెప్పారు. ఈ భారం మొత్తం ప్రజల మీదే పడుతుంది.. కానీ పెట్టుబడి వ్యయం రూ.48,697 కోట్లు కేటాయించారు.. అంటే మిగతా అప్పు మొత్తం ఎక్కడకు పోతున్నదో ప్రభుత్వం వివరణ ఇవ్వాలి అని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అభివృద్ధి చేయడంలో విఫలమై ఆ బాధ్యత పిపిపి పేరుతో ప్రయివేటు రంగంపై నెట్టిందన్నారు. ప్రయివేటు పెట్టుబడులు దేశంలోనే తిరోగమనంలో ఉన్నాయన్నారు. విదేశీ పెట్టుబడులు వెనక్కిపోతున్నాయన్నారు. ఇంటికొక పారిశ్రామికవేత్త నినాదం ఆశాజనకంగా లేకపోగా చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం లేదు అని చెప్పారు. ప్రభుత్వ విధానాలు ఇంటికొక నిరుద్యోగిని సృష్టించాయని అన్నారు. ఆర్థిక మంత్రి ఉపన్యాసం ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా అరచేతిలో వైకుంఠం చూపించారని ఎద్దేవా చేశారు. బడ్జెట్ కేటాయింపుల్లో వ్యవసాయానికి 4 శాతం మాత్రమే కేటాయించి రైతులకు అన్యాయం చేశారని విమర్శించారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి బడ్జెట్ 1 శాతం లోపే ఉందన్నారు. మిగతా అంతా యంత్రాంగం నిర్వహణకే పోతున్నదని చెప్పారు. ఒకవైపు చినీ చెట్లు, అరటి, ఇతర పండ్ల రైతులకు గిట్టుబాటు ధర రాక చెట్లు పీకేస్తుంటే ఉద్యానవన పంటలకు ప్రోత్సహిస్తున్నట్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పంటల భీమాను రైతులకు ఉపయోగకరంగా తీర్చిదిద్దే ఆలోచన కూడా ప్రభుత్వానికి లేదు అని తెలిపారు. ధరల స్థిరీకరణకు రూ.3 వేల కోట్లు అవసరం కాగా రూ.500 కోట్లు మాత్రమే కేటాయించడం వ్యవసాయం పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నిస్తున్నదని అన్నారు. ఇరిగేషన్‌కు దాదాపు పెరుగుదల లేదనీ, కౌలు రైతులను పట్టించుకోలేదు అని చెప్పారు. గ్రామీణాభివృద్ధికి 8.3 శాతం నుండి 7.4 శాతానికి అంటే దాదాపు 1 శాతం తగ్గిందన్నారు. వెనుకబడిన ప్రాంతాల ప్రాజెక్టులకు అదనపు నిధులు కేటాయించలేదని చెప్పారు. ఆ లెక్కన ప్రాజెక్టులన్నీ ఎప్పటికి పూర్తవుతాయో తెలియదు అని అన్నారు. వెలిగొండ, హంద్రీనీవా, వంశధార తదితర ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయడానికి నిధులు పెంచాలని కోరారు. పోలవరం నిర్వాసితులకు ఎంత కేటాయించారో స్పష్టత లేదు అని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు 72 శాతం పూర్తయిందని ఇప్పటిదాకా చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు 60 శాతం మాత్రమే పూర్తయిందని చెప్పడం వారి వాగాడంబరాన్ని బట్టబయలుచేసిందని శ్రీనివాసరావు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. విద్యుత్ రంగానికి రూ.15 వేల కోట్ల నుండి రూ.14 వేల కోట్లకు తగ్గించారని అన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచడానికే బడ్జెట్లో నిధులు కోత పెట్టినట్లు కనిపిస్తున్నదన్నారు. విద్యారంగానికి పెద్ద పీట వేస్తామని ఘనంగా ప్రకటించినా మొత్తం బడ్జెట్లో విద్యకు 10.8 శాతం నుండి 10.5 శాతానికి తగ్గిందని.. ఇప్పటికే 1400 స్కూళ్ళు మూసివేశారని, కొత్తగా స్కూళ్ళు పెట్టలేదనీ, ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిల గురించి ప్రస్తావన లేదు

# ఘనంగా దామోదరం సంజీవయ్య విగ్రహావిష్కరణ

**మడకశిర టౌన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త.** మడకశిర పట్టణం ఆర్డీవో కార్యాలయం సర్కిల్ సమీపంలో భారతదేశంలో మొట్టమొదటి దళిత ముఖ్యమంత్రి సాహిత్య వేత్త దామోదరం సంజీవయ్య 105 వ జన్మదిన సందర్భంగా ఆ మహనీయుని విగ్రహావిష్కరణ మాల సోదరులు ప్రతిష్టించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్ , కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ.మాల డైరెక్టర్ లు ఆంజనేయులు.కమలమ్మ, మాజీ ఎంపీ హర్షకుమార్. బసవ నాగి దేవరాయ గురువు.లతో కలిసి మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ పార్లమెంటు సభ్యుడు హర్ష కుమార్, రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, మాల కార్పొరేషన్ డైరెక్ట్ కమలమ్మ. మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు లు మాట్లాడుతూ: రిజర్వేషన్ లేని ముఖ్యమంత్రి సీటులో అధిరోహించి ముఖ్యమంత్రి కావడం దళిత జాతి ముద్దుబిడ్డ , దామోదరం సంజీవయ్య గారు, ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించే సమయంలో అనేకమైన సంస్కరణలు తీసుకురావడం జరిగింది, కర్నూలు జిల్లాలో పెద్దపాడు గ్రామంలో జన్మించి అఖిలభారత కాంగ్రెస్ రెండుసార్లు అధ్యక్ష బాధ్యతలో నిర్వహించి తను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అవినీతి నిరోధక శాఖను ప్రవేశపెట్టి, కాపు సామాజిక వర్గం కోసం కాపు సమాజానికి రిజర్వేషన్ కల్పించిన మహా నాయకుడు అంబేద్కర్ ఆశయాలను ఆకాంక్షలను కొనసాగిస్తూ బలహీనవర్గాల కోసం కృషి చేసిన మహనీయులు దామోదరం సంజీవయ్య అలాంటి మహనీయుల జీవిత చరిత్రను రాబోవు తరానికి తెలిసే విధంగా విగ్రహాలను ఏర్పాటు చేసి వారు అవలంబించినటువంటి మార్గదర్శకాలను రాబోవు తరాలకు తెలియజేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. అంటరానితనం వివక్షత అణిచివేత వంటి సమయంలో మంచి విద్యావంతులుగా ఎదిగి ఉమ్మడి రాష్ట్ర మంత్రివర్గంలోనూ మరియు దేశ మంత్రివర్గంలోనూ పనిచేసి పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించారన్నారు. మాజీ మంత్రి రఘువీరారెడ్డి మాట్లాడుతూ: ప్రతి మనిషిని ప్రేమించాలి.. ప్రతి మనిషిని గౌరవించాలని అన్నారు.

# సేవా తీర్థ్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోడీకి అభినందనలు: సిఎం చంద్రబాబు

**విజయవాడ.ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:**సేవా తీర్థ్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోడీకి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు.సేవా తీర్థ్ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోడీకి అభినందనలు అంటూ "ఎక్స్" వేదికగా చంద్రబాబు ట్వీట్ చేసారు. సేవా తీర్థ్.. దేశ పాలనా వ్యవస్థలో చారిత్రాత్మక మైలురాయి అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.ఆధునిక దేశం నిర్మాణ దిశగా తీసుకున్న దృఢమైన అడుగు ఇది: చంద్రబాబు వికసిత్ భారత్ లక్ష్య సాధనలో మహత్తర సంకల్పానికి బలమైన పునాది అని చంద్రబాబు అన్నారు.

# సమష్టి కృషితో ప్రజల కలలు సాకారం

## బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ.ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఏపీ బడ్జెట్ రూపొందించామని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తన విత్త పద్దులో పేర్కొన్నారు.అన్ని ప్రాంతాలకు.వర్గాల బడ్జెట్లో ప్రాధాన్యతను ఇచ్చినట్లు వివరించారు.ఎకనమిక్ రీజియన్ కారిడార్ల ద్వారా మూడుప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తామని ప్రకటించారు.సంపద సృష్టి కోసం రూ.వందకోట్ల కార్పస్‌తో ఏపీ వెల్త్ ఫండ్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.. ఆర్థిక క్రమశిక్షణతో, రాష్ట్రాన్ని అగ్రపథంలో నిలుపుతామని హామీ ఇచ్చారు. రూ.3లక్షల 32వేల 205 కోట్ల రూపాయలతో 2026-27 వార్షిక పొద్దు పొడిచింది. రాష్ట్రంలో సంపద సృష్టించే క్రమంలో మూలధన వ్యయాన్ని గతం కంటే ప్రభుత్వం పెంచింది. అదేవిధంగా రాష్ట్ర ఆర్థిక రథం సరైన దశదిశలో వెళ్తోందని, రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. కేంద్రం నుంచి మరిన్ని నిధులు వస్తాయని ఆశిస్తున్నట్లు వివరించారు. క్రమశిక్షణ, సాహసోపేత నిర్ణయాలు, సమష్టి కృషితో ప్రజల కలలు సాకారం చేసేందుకు రేయింబవళ్లు శ్రమిస్తామని ప్రకటించారు. 15శాతం వృద్ధి రేటు సాధించేందుకు ఆర్థిక కార్యకలాపాల్లో మహిళల భాగస్వామ్యం పెంచేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మొత్తం మీద ఈ బడ్జెట్లో బీసీ సంక్షేమానికి ఈ బడ్జెట్లో రూ.51వేల 21కోట్ల రూపాయలను కేటాయిస్తున్నట్లు కేశవ్ ప్రతిపాదించారు.



సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళిని అర్పిస్తున్న సిఎం చంద్రబాబు

# నీట్, ఐఐటీల్లో సీట్లు సాధించేలా ఎస్టీ విద్యార్థులకు శిక్షణ :ముఖ్యమంత్రి చంద్రబాబు

**- ఎస్టీల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.9 వేలకోట్లు కేటాయింపు**

**- సేవాలాల్ స్ఫూర్తితో ఆదివాసీల అభివృద్ధి -సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి కార్యక్రమంలో సిఎం చంద్రబాబు**

**విజయవాడ, ఫిబ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:** నీట్, ఐఐటీల్లో సీట్లు సాధించేలా గురుకులాల్లో ఎస్టీ విద్యార్థులకు శిక్షణ అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లోని విద్యార్థులు చదువుల్లో ముందుంటున్నారని, ఉన్నత కొలువులు సాధించాలనే పట్టుదల వారిలో పెరిగిందన్నారు. భవిష్యత్‌లో ఉన్నత స్థానానికి చేరుకుంటారనడంలో ఎటువంటి సందేహం లేదని అభిప్రాయపడ్డారు. సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తితో గిరిజనుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. రూ.50 లక్షలు కేటాయించి సేవాలాల్ మహరాజ్ జయంతిని రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించుకుంటున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. క్యాంప్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 287వ జయంతి కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ప్రసంగించారు. సేవాలాల్ సిద్ధాంతాలు ఎప్పటికీ ఆదర్శమే..ఉమ్మడి అనంతపురం జిల్లా, గుత్తి మండలం, రామ్‌జీ నాయక్ తండాలో భీమా నాయక్, ధర్మణి మాత దంపతులకు సంత్ శ్రీ సేవాలాల్ జన్మించారు. సేవాలాల్ దూరమై శతాబ్దాలు గడుస్తున్నా బంజారాల గుండెల్లో ఆరాధ్య దైవంగా నిలిచారు. బంజారాలలో సేవాలాల్ చైతన్యాన్ని తీసుకొచ్చారు. ఆయన సిద్ధాంతాలు ఎప్పటికీ ఆదర్శంగా ఉంటాయి. దేశమంతా తిరిగి బంజారాలాను ఒకతాటిపైకి తీసుకొచ్చారు. సేవాలాల్ సేవలను నెమరువేసుకునే బాధ్యత మనందరిపై ఉంది. ఆయన మన రాష్ట్రంలో జన్మించడం మన అదృష్టం. చిన్నతనం నుంచే సేవాలాల్ సామాజిక సేవతో మెలిగారు. ఎవరైనా ఆకలితో ఉంటే ఆయన వద్దనున్న ఆహారాన్ని పక్కవారికి ఇచ్చి ఆకలి తీర్చిన గొప్ప వ్యక్తి. జంతుబలిని వ్యతిరేకించారు. జంతువులను బలివ్వాలనుంటే ముందు నన్ను బలి ఇవ్వండని చెప్పారు. కానీ ఈ రోజుల్లో ఫోటోలకు జంతువులను బలిఇచ్చి హింసను సమర్థించుకునంటున్నార్రు అని సీఎం చంద్రబాబు అన్నారు. గిరిజన బిడ్డల్లో పట్టుదల పెరిగింది..మహిళా సమానత్వం గురించి మనం ఇప్పుడు మాట్లాడుకుంటన్నాం. ఆనాడే స్త్రీ సమానత్వ ఆవశ్యకతను సేవాలాల్ చెప్పారు. తన జీవితాన్ని అరణ్యవాసులు, సంచార జాతులకోసం కేటయించారు. సంచార జీవనం కాకుండా తండాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించారు. సాయం చేయడం, ప్రకృతిని ప్రేమించడంతో పాటు ధర్మాన్ని పాటించాలని హిత బోధ చేశారు. ఆయన అందరికీ ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తారు. అదే విధంగా పేదల కోసం పని చేసిన వ్యక్తి ఎన్టీఆర్. గిరిజన పిల్లలు ఇబ్బందుల్లో ఉన్నారని, వారికి ఉన్నత విద్యను అందించాలని గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారు. ఆ తర్వాత తండాలను అభివృద్ధి చేయాలని ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించాం. గిరిజన ప్రాంతాలు మరింత అభివృద్ధి చేసేందుకు వారి ఉత్పత్తులను ప్రమోట్ చేస్తున్నాం. అరకు కాఫీ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు సాధించింది.

# చీపురుపల్లిలో చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

**చీపురుపల్లి (విజయనగరం జిల్లా ) ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :** ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చీపురుపల్లిలో పర్యటించనున్నట్లు అధికారులకు సమాచారం అందడంతో శనివారం నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవ్ ఆధ్వర్యంలో అధికారుల బృందం చీపురుపల్లిలో విస్తృత పరిశీలనను జరిపారు. ప్రత్యేకించి చీపురుపల్లి పట్టణంలోని ఆంజనేయపురం శివార్లలో గల మదర్ తెరిసా స్కూలు ప్రాంగణమునకు ఎదురుగా గతంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను జేసీ సేతు మాధవన్ ముందస్తుగా పరిశీలించారు. అనంతరం చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి చంద్రబాబు నాయుడు పర్యటనలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ప్రాంగణంలో కార్యక్రమాన్ని నిర్వహించిన కొరకు ఆసుపత్రి అధికారుల బృందంతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ సుధీర్‌తో మాట్లాడుతూ ఆసుపత్రి నుండి వెలువడుతున్న వ్యర్థాలను ఎలా పంపిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. వేస్ట్ మెటీరియల్ ను వాహనాలతో తరలిస్తున్నామంటూ సూపరిండెంట్ వివరించారు. చంద్రబాబు నాయుడు పర్యటనలో భాగంగా ఆసుపత్రి ప్రాంగణంలో చేపట్టనున్న కార్యక్రమాలకు దిశా నిర్దేశాలను ఆయన ఆసుపత్రి అధికారులకు సిబ్బందికి సూచించారు. అనంతరం చీపురుపల్లి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఆయన పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా పాఠశాలను సందర్శించే అవకాశాలు ఉన్నట్లు ఈ నేపథ్యంలో పాఠశాలను పరిశీలించినట్లు అధికారులు తెలియజేశారు. అనంతరం చీపురుపల్లి పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ ను జెసి సేతు మాధవన్ పరిశీలన జరిపారు. అదేవిధంగా చీపురుపల్లి పట్టణ శివారులో గల గద్దె బాబురావు పాలిటెక్నికల్ కళాశాల ప్రాంగణాన్ని జేసి అధికారుల బృందంతో పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఆ ప్రాంగణంలో బహిరంగ సభను ఏర్పాటు చేయుటకు అవసరమైన ఏర్పాట్ల కోసం కోసం అధికారులతో పరిశీలన జరిపారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

# త్రికోటేశ్వరుని జాతరకు సర్వం సిద్ధం

**నరసరావుపేట (పల్నాడుజిల్లా), ఫిబ్రవరి14, ప్రభాతవార్త:** మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని కోటప్పకొండ వద్ద జరగనున్న కోటయ్య జాతరకు సర్వం సిద్ధమైంది. హరహర చేదుకో కోటయ్య.. చేదుకోవయ్యా అంటూ ఆర్తితో భక్తులు పిలవగానే కాళకుటంలాంటి పాపాలను హరించి భక్తులకు దీవెనలిచ్చే ప్రత్యక్ష దైవం దర్శనం కోసం ఇప్పటికే భక్తుల రాక ప్రారంభమైంది. మహాశివరాత్రి పర్వదినాన రాష్ట్రం నలుమూలల నుండి తరలివచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు అధికార యంత్రాంగం చేసిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆయా శాఖల జిల్లా అధికారులు కొండవద్ద మకాం వేసి పర్యవేక్షిస్తున్నారు. కొండ దిగువ భాగాన రోడ్లు, భవనాల శాఖ అధ్వర్యంలో యోగివేమారెడ్డి సత్రం వరకు బ్యారికేట్లు ఏర్పాటుచేశారు. దిగువన సాయిబాబా దేవాలయం ప్రక్కనే ఆర్టీసీ ప్రత్యేక విఐపి బస్సు స్టేషన్ను ఏర్పాటుచేసింది. భక్తులకు మంచినీటిని అందించేందుకు గ్రామీణీ నీటిసరఫరా విభాగం ఏర్పాట్లు పూర్తిచేసింది. విద్యుత్ సౌకర్యంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా విద్యుత్ శాఖాధికారులు ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటుచేశారు. రెవెన్యూ శాఖ ప్రోటోకాల్ పాటిస్తూ జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నతాధికారులకు, ప్రత్యేక శిబిరాలు, విడిది గదులు ఏర్పాటు చేసారు. స్టాల్స్ ఏర్పాటు.. పుణ్యస్నాలకు ప్రత్యేక ఏర్పాట్లు కొండ దిగువ భాగాన ప్రభుత్వ, ప్రైవేటు స్టాల్స్ అధిక సంఖ్యలో ఏర్పాటుచేశారు. తిరునాళ్ళకు తరలివచ్చే వారికోసం ప్రభుత్వ పథకాలు తెలియజేసే విధంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో ప్రచార స్టాల్స్ అధికారులు ఏర్పాటుచేశారు. అదేవిధంగా చెరుకుగడెలు, బొమ్మలు, వివిధ రకాల వస్తువులు. కోడె దూడలప్రదర్శనలు, వివిధ రకాల తిను బండారాలు, స్టాల్స్ నిర్వాహకులు ఏర్పాటుచేశారు. వీటితోపాటు జైయింట్ వీల్ వంటివి కొండ దిగువన ఉంచారు. ఇహ భక్తులకు కొండ దిగువన ఉన్న సాగర్ కాలువ వద్ద పుణ్యస్నాన లు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేసారు. అగ్నిమాపకశాఖ ఫైరింజన్లు కాలువ వద్ద సిద్ధం చేసారు.అదే విధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన లు చోటు చేసుకోకుండా తాత్కలిక నిఘా కేంద్రాలు,పలు ప్రాంతాలతో, కాలువ వద్ద ఏర్పాటు చేసారు. భక్తులను అలరించనున్న పర్యాటక కేంద్రం.. దేవాలయ జీర్ణోద్ధరణతో పాటు , ఘాట్ రోడ్ ఏర్పాటుతో అభివృద్ధి చెందిన త్రికోటేశ్వర దేవాలయంతోపాటు ఘాట్రోడ్డులోని పర్యాటక కేంద్రం భక్తులకు అలరిస్తుంది . స్వామి దేవాలయం వద్ద ఉన్న సాలంకయ్య పేరుతో నిర్మించబడ్డ అభిషేక మండవం, దేవాలయానికి ముందుభాగాన ఉన్న శాంతి యాగశాల, 26 అడుగుల ఎత్తులో ధ్యాన శివుడు, ప్రశాంత పేరుతో ఉన్న ధ్యాన మందిరం ఇక్కడ ప్రత్యేక ఆకర్షనీయం గా ఉన్నాయి.

# ఎపిలో 4.78 లక్షల సికిల్‌సెల్ స్టేటస్ కార్డుల పంపిణీ

**విజయవాడ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పలు గిరిజన ప్రాబల్య ప్రాంతాల్లో సికిల్‌సెల్ వ్యాధి పరీక్షలు నిర్వహించి 4,78,188 మందికి జెనెటిక్ స్టేటస్‌కార్డులు పంపిణీ చేసినట్లు కేంద్ర వైద్యారోగ్యశాఖ సహాయ మంత్రి అనుప్రతియ పటేల్ తెలిపారు. లోక్‌సభలో తేదెపా ఎంపీలు కేశినేని శివనాథ్, బీకే పార్థసారథిలు అడిగిన ప్రశ్నకు ఆమె ఈ మేరకు సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని పాత 26 జిల్లాల్లోని గిరిజన ప్రాబల్య ప్రాంతాల్లో 14.79 లక్షల మందిని పరీక్షించి అందులో 4.78 లక్షల మందికి కార్డులు అందించినట్లు వెల్లడించారు. ఇందులో అత్యధికంగా అల్లూరి సీతారామరాజు జిల్లాల 1.70 లక్షల స్టేటస్‌కార్డులు పంపిణీ చేసినట్లు చెప్పారు. సికిల్‌సెల్ డిసీజ్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ల కోసం విశాఖ కేజీహెచ్, మంగళగిరి ఎయిమ్స్‌లకు రూ.7.64 కోట్లు కేటాయించి, ఇప్పటివరకూ రూ.7.55 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. నమో డ్రోన్ దీదీ కార్యక్రమం కింద ఆంధ్రప్రదేశ్‌లోని 108 మహిళా స్వయం సహాయక సంఘాలకు డ్రోన్లు అందజేసినట్లు కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకూర్ తెలిపారు. అత్యధిక డ్రోన్లు పొందిన రాష్ట్రాల్లో మూడో స్థానంలో ఏపీ నిలిచినట్లు చెప్పారు. శుక్రవారం లోక్‌సభలో ఈ అంశంపై వివిధ పార్టీల సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా 1,094 ఎస్‌హెచ్‌జీలకు డ్రోన్లు పంపిణీచేయగా అందులో కర్ణాటక, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ తొలి మూడు స్థానాలను ఆక్రమించినట్లు చెప్పారు. జనవరి నాటికున్న పరిస్థితుల ప్రకారం రామాయపట్నం పోర్టు మొదటి దశ 76.40%, మచిలీపట్నం పోర్టు మొదటి దశ 51.20 పూర్తయినట్లు కేంద్ర నౌకాయానశాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ తెలిపారు. ఆయన శుక్రవారం రాజ్యసభలో భారాస సభ్యుడు పార్థసారథి రెడ్డి అడిగిన ప్రశ్నకు ఈ మేరకు సమాధానం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం రామాయపట్నం పోర్టు మొదటిదశను 2026 నవంబరు నాటికి పూర్తిచేసి 2027 మార్చినాటికి ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ పోర్టు మొదటిదశ పనులకు తొలుత రూ.4,929.39 కోట్లతో పరిపాలనా అనుమతులు ఇవ్వగా ఇప్పుడు దాన్ని రూ.5,115 కోట్లకు పెంచినట్లు చెప్పారు. అటవీ భూసేకరణ అనుమతులు, సహాయ, పునరావాసం కోసం అవసరమైన భూసేకరణ చేపట్టడం, తుపాన్లులాంటి కారణాలవల్ల రామాయపట్నం పోర్టు నిర్మాణంలో అనేక సవాళ్లు ఎదురైనట్లు ఏపీ ప్రభుత్వం తెలిపిందన్నారు. ఈ పోర్టు మొదటిదశ పూర్తయితే 34 మిలియన్ మెట్రిక్ టన్నుల మేర సరకు రవాణాకు అవకాశం ఏర్పడుతుందన్నారు. మచిలీపట్నం పోర్టులో అయితే 35.12 మిలియన్ మెట్రిక్ టన్నుల మేర రవాణా చేయొచ్చని చెప్పారు. ఈ రెండు పోర్టులతో ఆంధ్రప్రదేశ్‌లో పెద్దఎత్తున ఉపాధి కల్పించడానికి, రాష్ట్రవ్యాప్తంగా సరఫరా గొలుసును బలోపేతం చేయడానికి వీలవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పెండింగ్ కేసులు 0.47 పెరిగినట్లు కేంద్ర మంత్రి అర్జున్‌రామ్ తెలిపారు.

# వెదురు అక్రమ రవాణా

**మక్కువ (పార్వతీపురం మన్యం జిల్లా ) ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మండలంలో వెదురు అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగుతోంది. వెదురు నరకడానికి గిరిజనులకు కొన్ని అనుమతులు ఉన్నప్పటికీ దళారులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుము కూడా చెల్లించకుండా అర్ధ రాత్రులు రవాణాను సాగిస్తున్నారు. అయితే బేస్ క్యాంపు లలో ఉండవలసిన సిబ్బంది ఆ క్యాంపు ప్రాంతంలో సరిగా ఉండకపోవటం వలన కలప రవాణా అక్రమ వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. అరటి పంటకు రైతులకు అవసరమని కొంతమంది చెప్పుకొని దళారులు ఇటు గిరిజనుల వద్ద అటు రైతుల వద్ద సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు బేస్ క్యాంపు లలో సిబ్బందిని నిరంతరం ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అక్రమ తరలింపు లు జరగకుండా చూడాలని పలువురు కోరుకుంటున్నారు.

# ఇంద్రకీలాద్రిపై బడ్జెట్ ప్రతులకు ప్రత్యేక పూజలు

**విజయవాడ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం రాష్ట్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు విజయవాడలోని కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మవారి పాదాలచెంత బడ్జెట్ ప్రతులను ఉంచి, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలత శాస్రోక్తంగా పూజలు చేశారు. అనంతరం వారికి వేద పండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. రాష్ట్రాభివృద్ధిని, ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ రూపొందించిన ఈ బడ్జెట్ నిర్విఘ్నంగా అమలు కావాలని ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ పీయూష్ కుమార్, ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, తదితరులు అమ్మవారిని ప్రార్థించారు.




# పాకల సముద్రంలో బీచ్ ఫెస్టివల్

**ఒంగోలు,ప్రభాతవార్త** సింగరాయకొండ మండలం పాకల సముద్ర తీరం ప్రత్యేక శోభను సంతరించుకుంది. ఈనెల 14, 15 తేదీలలో బీచ్ ఫెస్టివల్ నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో సముద్ర తీరంలో శనివారం సందడి నెలకొంది. హెలీ టూరిజం, స్పీడ్ బోట్ రైడింగ్, ఫుడ్ స్టాల్స్, వివిధ రకాల ఉత్పత్తుల ఎగ్జిబిషన్ స్టాల్స్, శివరాత్రి కళ ఉట్టిపడేలా భారీ సైకత శిల్పాలు రూపొందించి సర్వహంగులతో, సర్వాంగ సుందరంగా చేసిన ఏర్పాట్లను ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర మ్యారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ముప్పవరపు సుచిత్ర, తదితరులు పాల్గొని ప్రారంభించారు. ఎంపీ, రియాజ్, సత్య, సుచిత్ర, మేయర్ హెలికాప్టర్లో ప్రయాణించి సందర్శకులలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయేలా, సందర్శకులకు సరికొత్త అనుభూతి కలిగించేలా ఈ ఉత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దామచర్ల సత్య మాట్లాడుతూ పాకాల బీచ్ కు మెరుగైన రవాణా సదుపాయం కల్పించేలా జాతీయ రహదారి నుంచి నేరుగా నాలుగు కిలో మీటర్లు డబల్ లైన్ రోడ్డు వేసేలా ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ మన సంస్కృతిని ప్రతిబింబించేలా ఈ బీచ్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఆహ్లాదం కోసం ఇతర ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా స్థానికంగా ఉన్న పాకల బీచ్ ను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేస్తామన్నారు.

15-2Pg5.qxd:15-2Pg5.qxd 1/1/02 5:51 AM Page 1



# మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులకు రూ.15వేల కోట్లు

## నాలుగు రాష్ట్రాలలో అమలు

### డీప్‌టెక్, టెక్నాలజీ ఆధారిత ఉత్పత్తిరంగ స్టార్టప్‌ల కోసం రూ.10వేల కోట్లతో కార్పస్

### ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ అనుమతులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** నాలుగు రాష్ట్రాల్లోని 12 జిల్లాలను కవర్‌చేసేవిధంగా కేంద్ర కేబినెట్ రైల్వే మల్టీట్రాకింగ్‌ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఢిల్లీ, హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో సుమారు 389 కిలోమీటర్ల నిడివి కలిగిన మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులు అమలుకు తెస్తోంది. ప్రధాని నరేంద్రమోడి అధ్యక్షతన రిగిన ఈ కేబినెట్ భేటీలో మొత్తం ఈప్రాజెక్టు వ్యయం 18,509 కోట్లుగాను పూర్తి ప్రాజెక్టును 2030-31కల్లా పూర్తిచేయాల్సి ఉంటుందని అంచనావేసారు. 265 లక్షల పనిదినాలను కల్పిస్తాయని, ప్రయాణ సౌలభ్యం, రవాణా వ్యయం, ముడిచమురు భారం తగ్గింపు, కర్బన ఉద్గారాలు తక్కువస్థాయిలోనే ఉండటం సుస్థిర, మరింత మెరుగైన రైల్వే కార్యకలాపాలకు ఈప్రాజెక్టు దోహదంచేస్తుందన్నారు. అదేవిధంగా కేబినెట్ ట్విన్‌ట్యూబ్ టిబిఎంరోడ్డును సముద్రగర్భంలోని టన్నెల్‌లో రెండులేన్ల రోడ్డుకు అనుమతులిలిచ్చింది. బ్రహ్మపుత్ర నదీ వెంబడి రైల్వే మౌలికవనరులను పెంచుతామని అస్సాంలో మొత్తం 33.7 కిలోమీటర్లమేర ఈ ట్విన్‌ట్యూబ్ టిబిఎం రోడ్డుప్రాజెక్టుకు అనుమతి మంజూరుచేస్తున్నట్లుప్రకటించింది. ఇందుకోసం మొత్తం రూ.18,662 కోట్ల వ్యయం అవుతుం దని, అస్సాంఇంజినీరింగ్ నిర్మాణ సంస్థ ఇపిసి పద్ధతిలో నిర్మాణంపూర్తిచేస్తుంది. అదేవి ధంగా గుడెబెల్లూరు నుంచి మహబూబ్‌నగర్‌కు నాలుగులేన్ల రహదారిప్రాజెక్టును చేపడుతోంది. 80.01 కిలోమీటర్ల నిడివికలిగినీప్రాజెక్టు వ్యయం రూ.3175.08 కోట్లు అవుతుందని అంచనావేసారు. హైదరాబాద్ ఫనాజి ఆర్థిక నడవాలో ఈ రహదారి నిర్మాణం ఉంది. ఈ ప్రాజెక్టు వల్ల 14.4లక్షల పనిదినాలు కార్మికులకు లభిస్తాయని, 17.9 లక్షల పరోక్ష ఉపాధి కూడా ఉంటుందని కేంద్రం చెపుతోంది. అలాగే ధమాసియా బిటాడా మోవి నర్సపోర్ మాలోథా సెక్షన్లను కూడా అభివృద్ధిచేస్తోంది. నేషనల్ హైవే 56 పరిధిలోని ఈప్రాంతాల్లో నాలుగులేన్ల ప్రమాణాలతో మొత్తం రూ.4583.64 కోట్లు వ్యయంచేసయనున్నది. అలాగే కేబినెట్ ఘోతి ట్రింబర్ జావ్‌హార్; మానోర్ పాల్ఘర్ ఎక్షన్లను కూడా అభివృద్ధిచేసేందుకు ఆమోదించింది. మొత్తం 154.635 కిలోమీటర్ల నిడివిని రూ.3320.38 కోట్ల వ్యయంతో చేపట్టనున్నట్లు కేంద్రకేబినెట్ సమావేశంలో చర్చించారు. ముంబయినుంచి పూణెవరకూ ఈ ప్రాజెక్టునడుస్తుంది. అలాగే స్టార్టప్ ఇండియా ఫండ్‌ఆఫ్ ఫండ్స్ 2.0కింద వెంచర్‌క్యాపిటల్ సమీకరణకు కూడా కేంద్రం ఆమోదం తెలిపింది. భారత్ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను పరిరక్షించుకోవాలని, రూ.10వేలకోట్ల డీప్‌టెక్, టెక్నాలజీ ఆధారిత ఉత్పత్తిరంగ స్టార్టప్‌లు, సత్వరమే వృద్ధిచెందుతున్న స్టార్టప్ లకు ఈ నిధులసాయం అందుతుంది. ఇందు కోసం రూ.10వేల కోట్ల కార్పస్‌ను కూడా ఏర్పాటు చేసేందుకు కేంద్రకేబినెట్ ఆమోదం తెలిపింది. ఈప్రాజెక్టుల్లో భాగంగానే అసోంలో ఉన్న ప్రధాని వివిధ అభివృద్ధిపనులను ప్రారంభించారు.



## 'డార్క్ ప్రిన్స్' తారిఖ్ రెహమాన్‌కే బంగ్లా పగ్గాలు

**ఢాకా, ఫిబ్రవరి 14:** ఒకప్పుడు విమర్శకుల చేత 'డార్క్ ప్రిన్స్'గా మాటలు పడిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) నేత తారిఖ్ రెహమాన్ ఇప్పుడు బంగ్లా పగ్గాలు చేపట్టబోతున్నారు. మరి ఆయన గెలుపు భారత్‌కు లాభమేనా? బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు జియావుర్ రెహమాన్, మాజీ ప్రధాని ఖాలిదా జియా కుమారుడే తారిఖ్. 2001-2006 మధ్య అధికారంలో ఉన్న సమయంలో రెహమాన్ కీలకంగా వ్యవహరించారు. ఆ సమయంలోనే ఆయనపై అవినీతి కేసులు నమోదయ్యాయి. దీంతో అమెరికా సహా బంగ్లా విపక్షాలు ఆయన్ను 'డార్క్‌ప్రిన్స్'గా అభివర్ణించాయి. హసీనా అధికారంలోకి వచ్చిన తర్వాత రెహమాన్ ఓ కేసులో అరెస్టయి బెయిల్‌పై విడుదలయ్యారు. ఆ తర్వాత అనారోగ్యానికి గురై చికిత్స కోసం 2008లో లండన్ వెళ్లారు. గతేడాది డిసెంబరులో తల్లి ఖాలిదా అనారోగ్యానికి గురవడంతో 17 యేళ్ల తర్వాత మళ్లీ సొంతగడ్డపై అడుగుపెట్టారు. తల్లి మరణానంతరం పార్టీ పగ్గాలు అందుకున్నారు. తాజా ఎన్నికల్లో ఘన విజయాన్ని దక్కిం చుకున్నారు.

**సానుకూలమే కానీ..**

ఇటీవల కాలంలో భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. హసీనా గద్దె దిగడం, మైనారిటీలైన హిందువులపై బంగ్లాదేశ్‌లో దాడులు ఇరు దేశాల బంధాన్ని ఊగిసలాటలో పడేశాయి.

రెండు దేశాల మధ్య గత 18 నెలలుగా ద్వైపాక్షిక సమావేశాలు జరగలేదు. ఈ పరిణామాల వేళ ఎన్నికల్లో రెహమాన్ విజయం కీలకంగా మారింది. గతంలో రెహమాన్ తల్లి ఖాలిదా హయాంలో భారత్‌తో సంబంధాలు అంతంతమాత్రంగానే ఉండేవి. ఇప్పుడు రెహమాన్ నేతృత్వంలో పరిస్థితి మునుపటిలా ఉండకపోవచ్చని భావిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరుకు సహకరిస్తామని, తీస్తా నదీ జలాల సమస్యను పరిష్కరించకుంటామని, హిందూ మైనారిటీలకు రక్షణ కల్పిస్తామని ఎన్నికల ముందు ఆయన హామీ ఇచ్చారు. కాబట్టి దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని భారత్‌తో రెహవాన్ దౌత్య సంబంధాలు నెరిపే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## ఖప్రి బైపాస్‌పై రోడ్డుప్రమాదం: నలుగురు కోబ్రా కమాండోలు దుర్మరణం



**ఛత్తీస్‌గఢ్, ఫిబ్రవరి 14:** ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 201వ కోబ్రా బెటాలియన్‌కు చెందిన నలుగురు కమాండోలు ప్రాణాలు కోల్పోయారు. మరో కమాండో ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ధమ్తరి జిల్లాలోని ఖప్రి బైపాస్‌పై శనివారం ఆగి ఉన్న ఒక ట్రక్కును కోబ్రా కమాండోలు ప్రయాణిస్తున్న కారు ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. అర్జుని పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కమాండోలు జగదల్‌పూర్ నుంచి కారులో తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన కారు ఆగి ఉన్న ట్రక్కును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు కారు ముందు భాగం ట్రక్కు కిందకు దూసుకెళ్లి నుజ్జునుజ్జయింది. సమాచారం అందుకున్న పోలీసులు, సహాయక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని, గ్యాస్ కట్టర్ల సహాయంతో కారులో చిక్కుకున్న వారిని బయటకు తీశాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు కమాండోలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రాణాలు విడిచారు. తీవ్రంగా గాయపడిన మరో కమాండోను ధమ్తరి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

ఈ ఘటనపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి 'ఎక్స్' వేదికగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర హోంమంత్రి విజయ్ శర్మ కూడా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## త్వరలో ఇరాన్ పాలనలో మార్పులు: ట్రంప్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** అమెరికా-ఇరాన్ మధ్య కొనసాగుతోన్న ఉద్రిక్తతల నేపథ్యంలో యుఎస్ సైన్యం ఇప్పటికే ఇరాన్‌ను చుట్టుముట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై సైనిక చర్య అంశాన్ని పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. ఆ దేశంలోని పాలనలో మార్పు జరగడం వల్లే అక్కడి పరిస్థితులు చక్కదిద్దుకుంటాయని అదే ఉత్తమమైన విషయమని అభిప్రాయపడ్డారు. త్వరలోనే అది కూడా జరిగే అవకాశం ఉన్నట్లు తెలిపారు. 47 యేళ్లుగా చర్చల పేరుతో వారు మాట్లాడుతూనే ఉన్నారని ఈలోగా ఎంతో మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని ట్రంప్ అన్నారు. ఇకపై ఈ విషయంలో ఆలస్యం చేయదలచుకోలేదని పేర్కొన్నారు. అయితే నూతన పాలకులను ఇరాన్ ప్రజలే ఎన్నుకుంటారన్నారు. అణు ఒప్పందంపై ప్రస్తుతం ఇరాన్‌తో జరుగు తోన్న చర్చలు విజయవంతమవుతాయని తాను భావిస్తున్నానని కానీ అవి విఫలమైన రోజు ఇరాన్ చరిత్రలో ఓ చెడు రోజుగా నిలిచిపో తుందని ట్రంప్ పేర్కొన్నారు. టెహ్రాన్‌తో చర్చలు కొనసాగించాలని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు సూచించినట్లు తెలిపారు. అగ్రరాజ్యానికి చెందిన యుద్ధ విమానవాహక నౌకలను ఇరాన్ వైపు తరలివస్తున్న సమయంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడంతో ఏక్షణాన ఏం జరుగుతుందోనని పశ్చిమాసియా దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

**ఆందోళనలు కొనసాగించండి : యువరాజు రెజా పహ్లవి:** ఇరాన్‌లో నిరసనలు మరింత తీవ్రం చేయాలని ప్రవాసంలో తలదాచుకున్న ఆ దేశ యువరాజు రెజా పహ్లవి ప్రజలకు పిలుపునిచ్చారు. నిరసనకారులపై ఇటీవల ప్రభుత్వం చేపట్టిన అణచివేత చర్యలకు వ్యతిరేకంగా ప్రజలంతా వీధుల్లోకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయాలన్నారు. ఇరాన్ ప్రజలకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సహా ప్రపంచ దేశాలు అండగా ఉంటాయని పేర్కొన్నారు.

### కూలిపడిన నిర్మాణంలోని మెట్రో పిల్లర్

## ఒకరు మృతి, నలుగురికి గాయాలు



**ముంబయి, ఫిబ్రవరి 14:** మహారాష్ట్ర రాజధాని ముంబై నగరంలో దారుణం జరిగింది. నిర్మాణంలో ఉన్న ఒక మెట్రో పిల్లర్ కూలింది. ఈ ఘనటలో ఒకరు మరణించగా, నలుగురు గాయపడ్డట్లు ప్రాథమిక సమాచారం. స్థానిక ములుండ్ ప్రాంతంలోని, ఎల్బీఎస్ రోడ్, జాన్సన్ అండ్ జాన్సన్ ఫ్యాక్టరీ వద్ద నిర్మాణంలో ఉన్న మెట్రో పిల్లర్ శనివారం మధ్యాహ్నం 12.20 గంటల సమయంలో కూలిపోయింది. కూలిన మెట్రో పిల్లర్ రోడ్డుపై వెళ్తున్న ఒక ఆటో రిక్షా, ఒక కారుపై పడింది. దీంతో ఈ వాహనాల్లోని ఒకరు మరణించగా, మరో నలుగురు గాయపడ్డారు. వాహనాలు ధ్వంసమయ్యాయి. ఘటనపై సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది, పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ముంబై మెట్రోపాలిటన్ రీజన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎంఎంఆర్డీయే) అధికారులు, బీఎంసీ అధికారులు, మెట్రో అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. గాయపడ్డవారికి పూర్తిస్థాయి వైద్య సహాయం అందిస్తామని అధికారులు ప్రకటించారు.

## రాహుల్‌తో రైతు సంఘాల నేతల భేటీ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 14:** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పలు రైతు సంఘాల నేతలను కలిశారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత అయిన ఆయన పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో రైతు నేతలతో భేటీ అయ్యారు. భారత్, అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందాలపై చర్చించారు. ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుఖ్‌పాల్ ఎస్ ఖైరా, హర్యానాకు చెందిన భారతీయ కిసాన్ మజ్దూర్ యూనియన్ నేత అశోక్ బల్హారా, బీకేయూ క్రాంతికారి నేత బల్దేవ్ ఎస్ జిరా, ప్రోగ్రెసివ్ ఫార్మర్స్ ఫ్రంట్‌కు చెందిన ఆర్ నందకుమార్ తదితరులు రాహుల్ గాంధీని కలిసిన వారిలో ఉన్నారు. భారత్, అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందాలపై రైతు సంఘాల నేతలతో రాహుల్ గాంధీ చర్చించారు. మరోవైపు రైతు సంఘాల నేతలతో రాహుల్ గాంధీ సమావేశంపై బీజేపీ స్పందించింది. ఇది కల్పిత,కృతిమ భేటీఅని విమర్శించింది.

రాహుల్ గాంధీ ఆరోపణలు నిరాధారమని, భారత రైతు లను తప్పుదారి పట్టించే ప్రయత్నమని కేంద్ర మంత్రి పియూష్ గోయల్ ఆరోపించారు.

## బంగ్లాదేశ్ ఎన్నికల్లో విజేతలుగా ముగ్గురు హిందూ ఎంపిలు



**ఢాకా, ఫిబ్రవరి 14:** బంగ్లాదేశ్ పార్లమెంటుకు జరి గిన సార్వత్రిక ఎన్నికల్లో ఆరుగురు హిందూమైనార్టీలు పోటీచేస్తే వారిలో నలుగురు గెలిచారు. వారిలో ముగ్గురు హిందువులు గెలిచారు. దీంతో ఆ పార్టీ మైనార్టీలకు కూడా ప్రాధాన్యం ఇచ్చినట్లైంది. బంగ్లాదేశ్ పార్లమెంట్‌లో హిందువులకు ప్రాతినిధ్యం దక్కింది. 13వ పార్లమెంటరీ ఎన్నికల్లో బీఎన్‌పీ, మిత్ర పక్షాలతో కలిసి 209 సీట్లలో విజయం సాధించింది. తారిఖ్ రహమాన్ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుంది. బీఎన్‌పీ తరఫున ఢాకా3 స్థానం నుంచి హిందువు, సీనియర్ లీడర్ అయిన గయేశ్వర్ చంద్ర రాయ్ విజయం సాధించారు. ఆయనకు 99,163 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి, జమాత్ పార్టీ అభ్యర్థి ఎండీ షాహినూర్ ఇస్లాంకు 83,264 ఓట్లు వచ్చాయి. ఈయన గతంలో బీఎన్‌పీ తరఫున కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. మరో హిందువు, బీఎన్‌పీ వైస్ ఛైర్మన్ నితాయ్ రాయ్ చౌదురి మగుర2 స్థానం నుంచి భారీ మెజారిటీతో గెలిచారు. ఆయనకు 147,896 ఓట్లు రాగా, సమీప ప్రత్యర్థి, జమాత్ పార్టీ అభ్యర్థి ముస్తాహిద్ బిల్లాకు 117,018 ఓట్లు వచ్చాయి. రంగమతి అనే మరో స్థానం నుంచి అడ్వకేట్ అయిన దీపెన్ దేవాన్ అనే హిందూ అభ్యర్థి 31,222 ఓట్లతో గెలుపొందారు. ఆయన తన సమీప ఇండిపెండెంట్ అభ్యర్థి పహేల్ చక్మాపై గెలిచారు. చక్మాకు 21,544 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఇలా గయేశ్వర్ చంద్ర రాయ్, నితాయ్ రాయ్ చౌదురి, దీపెన్ దేవాన్ అనే ముగ్గురు హిందువులు బంగ్లాదేశ్ పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. ఈ ముగ్గురూ బీఎన్‌పీ నుంచే గెలవడం విశేషం. ఇక ప్రతిపక్షానికే పరిమితమైన జమాతే ఇస్లామీ పార్టీ మొత్తం సీట్లలో ఒకే హిందువును అభ్యర్థిగా నిలిపింది. క్రిష్ణ నంది అనే హిందువు ఖుల్నా1 స్థానం నుంచి పోటీ చేయగా, బీఎన్‌పీ అభ్యర్థి అమీర్ ఎజాజ్ ఖాన్ చేతిలో ఓడిపోయారు. బంగ్లా ఎన్నికల్లో వివిధ పార్టీలు, స్వతంత్రులు మొత్తం కలిపి 79 మంది పోటీ చేశారు.

## ఉరిశిక్షపడిన ముగ్గురు నేతలు ఎంపిలుగా విజయం



**ఢాకా, ఫిబ్రవరి 14:** బంగ్లాదేశ్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఎన్నికల్లో ఒకప్పుడు ఉరిశిక్ష పడి, ఆ తర్వాత నిర్దోషులుగా విడుదలైన ముగ్గురు వివాదాస్పద నేతలు ఎంపీలుగా గెలవడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. బీఎన్‌పీకి చెందిన లుత్ఫుజ్జమాన్ బాబర్, అబ్దుస్ సలాం పింటూ, జమాత్‌ఎ ఇస్లామీ నేత ఏటీఎం అజహరుల్ ఇస్లాం తాజాగా జరిగిన ఎన్నికల్లో భారీ మెజారిటీలతో గెలుపొందారు. 2004లో అప్పటి ప్రధాని షేక్ హసీనా లక్ష్యంగా జరిగిన గ్రెనేడ్ దాడి కేసులో బాబర్, పింటూలకు మరణశిక్ష పడగా, 1971 విమోచన యుద్ధ సమయంలో 1200 మంది బంగ్లాదేశీయుల మరణాలకు కారణమయ్యాడన్న ఆరోపణలు ఎదుర్కొన్న అజహరుల్ ఇస్లాంకు కూడా ఉరిశిక్ష విధించారు. అయితే, 2024 ఆగస్టులో షేక్ హసీనా ప్రభుత్వం ప్రజాందోళనలతో కూలిపోయిన తర్వాత నోబెల్ బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఆ తర్వాత జరిగిన న్యాయ ప్రక్రియలో హైకోర్టు, సుప్రీం కోర్టులు వేర్వేరు కేసుల్లో వీరిని నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పులిచ్చాయి.

# సంక్షిప్తంగా..

## సరిహద్దుల్లో హెరాయిన్ జారవిడిచిన పాక్ డ్రోన్లు



**కథువా, ఫిబ్రవరి 14:** భారత్‌పాకిస్థాన్ సరిహద్దుల్లోని ఆర్‌ఎస్ పురా సెక్టార్ ప్రాంతంలో రూ.40 కోట్లకు పైగా విలువైన 6.5 కిలోల హెరాయిన్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పాకిస్థాన్ నుంచి వచ్చిన డ్రోన్ వీటిని జారవిడిచినట్లు అనుమానిస్తున్నారు. రాత్రివేళల్లో అనుమానిత డ్రోన్ కదలికలను స్థానికులు గుర్తించి అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆ డ్రోన్ ఏదో పదార్థాన్ని జారవిడిచినట్లు స్థానికులు వారికి తెలిపారు. దీంతో పోలీసులు బీఎస్‌ఎఫ్ దళాలతో కలిసి ఆ ప్రాంతంలో తనిఖీలు చేశారు. స్థానిక పొలాల్లో పెద్ద ఎత్తున హెరాయిన్‌ను గుర్తించారు. దాని మొత్తం విలువ రూ.40 కోట్లకు పైగా ఉంటుందని భావిస్తున్నారు. దీనిపై కేసునమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## వైద్యవిద్యలో సీటుకోసం తానే వాదనలు వినిపించి గెలిచిన విద్యార్థి



**జబల్‌పూర్, ఫిబ్రవరి 14:** వైద్య విద్యలో ప్రవేశం కోసం రెండుసార్లు నీట్ పరీక్షలో అర్హత సాధించినా, ప్రభుత్వ విధానపరమైన లోపం కారణంగా సీటు కోల్పోయిన ఓ విద్యార్థి దేశ అత్యున్నత న్యాయస్థానంలో స్వయంగా వాదనలు వినిపించి చారిత్రాత్మక విజయం సాధించాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన 19 ఏళ్ల అథర్వ చతుర్వేది పోరాటానికి స్పందించిన సుప్రీంకోర్టు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తనకున్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించి అతనికి ప్రొవిజనల్ ఎంబీబీఎస్ అడ్మిషన్ ఇవ్వాలని ఆదేశించింది. జబల్‌పూర్‌కు చెందిన అథర్వ చతుర్వేది ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఇడబ్ల్యుఎస్) కోటా కింద రెండుసార్లు నీట్‌లో మంచి మార్కులు సాధించాడు. అయితే, మధ్యప్రదేశ్ ప్రభుత్వం ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను అమలు చేయకపోవడంతో అతడికి అడ్మిషన్ లభించలేదు. దీనిపై తొలుత హైకోర్టును ఆశ్రయించినా ఫలితం లేకపోవడంతో, సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్సెల్పీ) దాఖలు చేశాడు. మంగళవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు అథర్వ ఆన్‌లైన్‌లో తన వాదనలను స్వయంగా వినిపించాడు. రాష్ట్ర ప్రభుత్వ విధాన లోపం వల్ల అర్హత ఉన్న విద్యార్థికి అన్యాయం జరగకూడదని స్పష్టం చేసిన ధర్మాసనం కేవలం 10 నిమిషాల్లోనే అతడికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ప్రైవేట్ కాలేజీలు రిజర్వేషన్ విధానాన్ని పాటించకపోతే, వాటికి తాళాలు వేయండి అని ఈ సందర్భంగా సీజేఐ ఘాటుగా వ్యాఖ్యానించారు. వారం రోజుల్లోగా 2025-26 విద్యా సంవత్సరానికి అథర్వకు ప్రొవిజనల్ అడ్మిషన్ కల్పించాలని నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్‌ఎంసి), మధ్యప్రదేశ్ ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. అయితే, ఈడబ్ల్యూఎస్ కోటా కింద ఫీజుల నిర్మాణంపై ఇంకా స్పష్టత లేకపోవడంతో, అథర్వ కుటుంబానికి ఆర్థికపరమైన ఆందోళనలు కొనసాగుతున్నాయి.

## ఐటి కొలువులకు ముప్పు తెస్తున్న కృత్రిమమేధ

**ముంబయి, ఫిబ్రవరి 14:** భారత ఐటీ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) పెను మార్పులకు కారణమవుతోంది. ఒకవైపు ఉత్పాదకత పెంచడానికి కంపెనీలు ఏఐని వేగంగా అమలు చేస్తుంటే, మరోవైపు సంప్రదాయ ఉద్యోగాలకు ముప్పు ఏర్పడుతోంది. ఈ ఏడాది ఏఐ ఆటోమేషన్ కారణంగా 10,000 మందికి పైగా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని తాజా అంచనాలు హెచ్చరిస్తున్నాయి. ఏఐ టూల్స్ వాడకంపై నైపుణ్యం పెంచుకోవాలని, లేదంటే పోటీలో వెనుకబడిపోతారని గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు తమ ఉద్యోగులకు స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నాయి. పనితీరు సమీక్షల్లో కూడా ఏఐ వినియోగాన్ని ఒక కొలమానంగా పరిగణిస్తున్నట్టుతెలుస్తోంది. ఏఐ వల్ల ఉత్పాదకత పెరుగుతుండటంతో, తక్కువ మంది సిబ్బందితో ఎక్కువ పని చేయగలుగుతున్నామని కంపెనీలు భావిస్తున్నాయి.

## మోడీ విదేశీ టూర్ల ఖర్చు రూ.762కోట్లు

### లోక్‌సభలో వెల్లడించిన విదేశాంగశాఖ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** ప్రధాని నరేంద్ర మోదీ గత పదేళ్లలో అంటే 2015 నుంచి 2025 వరకు ప్రధాని మోదీ విదేశీ టూర్ల కోసం సుమారు 762 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిసింది. కేంద్ర విదేశాంగ శాఖ ఈ విషయాన్ని శుక్రవారం లోక్‌సభలో వెల్లడించింది. దీనిపై ఆ శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది. ప్రధాని విదేశీ టూర్లకు అయిన ఖర్చు వివరాలను ఆ సమాధానంలో చెప్పింది. ప్రధాని మోదీతో పాటు వెళ్లిన ప్రతినిధుల సమాచారాన్ని కూడా రిలీజ్ చేసింది. ప్రతి ఏడాది విదేశీ ట్రిప్‌లకు అయిన ఖర్చులో తేడా కనిపించింది. 2020లో కోవిడ్ వల్ల ఆంక్షల కారణంగా ప్రధాని మోదీ ఎక్కువగా విదేశీ టూర్లకు వెళ్లలేదు. కానీ 2021 నుంచి మళ్లీ విదేశీ పర్యటనలకు అయ్యే ఖర్చు పెరుగుతూ పోయింది. 2024 నుంచి సగటున ఏడాది ఖర్చు వందకోట్లు దాటింది. 2025లో సుమారు 175 కోట్లు విదేశీ పర్యటనలకు ఖర్చు అయినట్లు తెలుస్తోంది. యూరోప్, అమెరికా, ఆఫ్రికా, ఈస్ట్ ఆసియా లాంటి ప్రదేశాలకు వెళ్లడం వల్ల ప్రధాని ట్రిప్ ఖర్చులుపెరిగాయి. విదేశీ పర్యటనల సమయంలో ప్రధానిని ఆదేశం ఓ అతిథిగా ఆహ్వానిస్తుంది. ఆదేశమే ఆతిథ్యం ఖర్చులు భరిస్తుంది. అయితేభారతీయ ప్రతినిధులకు, భద్రతా ఏర్పాట్లకు, మీడియా బృందానికి, లాజిస్టిక్ సపోర్టు ఖర్చులన్నీ ఇండియానే భరించాల్సి ఉంటుంది.

## సమస్తిపూర్‌లో పకడ్వా వివాహ్ సంచలనం



**సమస్తిపూర్; ఫిబ్రవరి 14:** బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లాలో పకడ్వా వివాహ్ (వరుడిని కిడ్నాప్ చేసి చేసే పెళ్లి) మరోసారి కలకలం రేపింది. పోలీసు ఉద్యోగానికి సిద్ధమవుతున్న నితీశ్ కుమార్ (22) అనే యువకుడిని అపహరించి, మత్తు మందు ఇచ్చి బలవంతంగా పెళ్లి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. బాధితుడు రహస్యంగా తీసిన వీడియో వైరల్ కావడంతో, పోలీసులు అతడిని రక్షించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. పటోరి పోలీస్ స్టేషన్ పరిధిలోని జోడి పోఖర్ గ్రామ నివాసి అయిన నితీశ్ కుమార్, ఫిబ్రవరి 7న లైబ్రరీకి వెళ్తుండగా కిడ్నాప్‌కు గురయ్యాడు. అనంతరం అతడికి మత్తు మందు ఇచ్చి, మొర్వా గ్రామంలోని ఓ ఆలయంలో లక్ష్మీ కుమారి అనే యువతితో బలవంతంగా పెళ్లి జరిపించారు. బందీగా ఉన్న సమయంలో నితీశ్ తీసిన వీడియో అతడి కుటుంబ సభ్యులకు చేరడంతో, వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## అమెరికాలో కర్ణాటక విద్యార్థి అదృశ్యం



**బెంగళూరు, ఫిబ్రవరి 14:** అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న మరో భారతీయ విద్యార్థి అదృశ్యం కావడం ఆందోళన కలిగిస్తోంది. కాలిఫోర్నియాలోని ప్రతిష్ఠాత్మక బర్కిలీ విశ్వవిద్యాలయంలో (యూసీ బర్కిలీ) చదువుతున్న సాకేత్ శ్రీనివాసయ్య (22) అనే విద్యార్థి కనిపించకుండా పోయాడు. కర్ణాటకకు చెందిన సాకేత్, ఈ నెల 10వ తేదీ నుంచి కనిపించడం లేదని స్థానిక అధికారులు తెలిపారు. ఐఐటీమద్రాస్‌లో బీటెక్ పూర్తి చేసిన సాకేత్, ప్రస్తుతం యూసీ బర్కిలీలో కెమికల్ ఇంజనీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ చేస్తున్నాడు. బర్కిలీ పోలీసులు అతడిని మిస్సింగ్ పర్సన్‌గా ప్రకటించి, గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ ఘటనపై శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది.స్థానిక అధికారులతోనూ నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని ఒక ప్రకటనలో తెలిపింది.

# దేశంలోని తొలి హైవే ఎమర్జెన్సీ ల్యాండింగ్ సౌకర్యం



**గువాహతి, ఫిబ్రవరి 14:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం అసోం పర్యటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. డిబ్రుగఢ్‌లోని దేశంలో మొట్టమొదటి హైవే ఎమర్జెన్సీ ల్యాం డింగ్ ఫెసిలిటీ (ఇఎల్‌ఎఫ్)ను ప్రధాని మోడీ ప్రారంభించారు. వైమానికదళ సైనిక రవాణా విమానం (సి-130జె సూపర్ హెర్క్యులస్)ను సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఎగువ అసోంలోని ఒక హైవే స్ట్రిప్‌లో నిర్మించిన ఈ సౌకర్యం, అత్యవసర పరిస్థితుల్లో యుద్ధ విమానాలు, రవాణా విమానాలు, హెలికాప్టర్లకు ప్రత్యా మ్నాయ ల్యాండింగ్ సైట్‌గా రక్షణ శాఖ ఉపయోగించనుంది. ఈ అత్యవసర ల్యాండింగ్ సౌకర్యం ఈశాన్య భారతదేశం రక్షణ, వ్యూహాత్మక సంసిద్ధలతో ఒక ముఖ్యమైన దశగా పరిగణిస్తున్నారు. అత్యవసర ల్యాండింగ్ సౌకర్యం అనేది సాధారణంగా వాహనాలకు సేవలందించే హైవే స్ట్రిప్. కానీ అవసరమైతే విమానాల ల్యాండింగ్, టేకాఫ్ కోసం రన్‌వేగా మార్చవచ్చు. దిబ్రూగఢ్ ఇఎల్‌ఎఫ్ ఎగువ అసోంలోఉంది. ఇది భారతదేశం-చైనా సరిహద్దుకు చాలా దగ్గరగా ఉంటుంది. చైనాతో ఉన్న ఎల్‌ఎసి కేవలం 240కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ నేపథ్యంలోనే మోరన్‌లో అత్యవసర ల్యాండింగ్‌సౌకర్యం (ఇఎల్‌ఎఫ్)ను, రూ. 5,500 కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టులను ప్రధాని మోడీ ప్రారంభించారు. దాబువా ఎయిర్‌ఫీల్డ్‌లో ప్రధానికి అసోంగవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, ముఖ్య మంత్రి హిమంత బిశ్వశర్మ స్వాగతం పలికారు.

## ఖలిస్తానీ వేర్పాటువాది పన్నున్ హత్యకు కుట్ర నిజమే

**మన్‌హాట్టన్, ఫిబ్రవరి 14:** అమెరికాలో ఖలిస్థానీ వేర్పాటువాది గుర్ పత్వంత్ సింగ్ పన్నూన్ హత్యకు కుట్ర పన్నిన కేసులో ప్రధాన నిందితుడు, భారత జాతీయుడైన నిఖిల్ గుప్తా (54) తన నేరాన్ని అంగీకరించాడు. న్యూయార్క్‌లోని మన్‌హాట్టన్ ఫెడరల్ కోర్టులో జరిగిన విచారణలో ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం పన్నూన్‌ను హత్య చేసేందుకు నిఖిల్ గుప్తా లక్ష డాలర్లకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. 15,000 డాలర్లు అడ్వాన్స్‌గా కూడా చెల్లించాడు. గుప్తా సంప్రదించిన వ్యక్తి అమెరికా అధికారులకు సమాచారం అందించే వ్యక్తి కాగా, హంతకుడిగా నటించింది ఓ అండర్ కవర్ ఏజెంట్ కావడంతో ఈ కుట్ర భగ్నమైంది.

15-2Pg6exHMNWJQE.qxd:15-2Pg6exHMNWJQE.qxd 1/1/02 6:20 AM Page 1



# టిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో నీలాద్రిలైన్స్ విజయం



**తిరుమల,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** నాలుగు తరాలు ఒకచోట కలిసి అందరూ కలుద్దాం...తీపిజ్ఞాపకాలను పంచుకుంటాం అనే సంకల్పంతో తిరుమల స్థానికులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన టిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో నీలాద్రిలైన్స్ జట్టు విజయం సాధించింది. తిరుపతిలోని తుమ్మలగుంట మైదానంలో మూడురోజులు జరిగిన ఈ పోటీల్లో 14జట్లు పాల్గొన్నాయి. శనివారం మధ్యాహ్నం తిరుమల ప్రీమియర్‌లీగ్ క్రికెట్ పోటీల ముగింపులో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు పాల్గొని విజేతలకు జ్ఞాపికలు అందజేశారు. ఆర్గనైజర్ టీమ్‌కు ఎస్పీ సుబ్బరాయుడు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నీలాద్రిలైన్స్ టీమ్‌ను అభినందించి జ్ఞాపికలు అందజేశారు. ఇలాంటి ఆటవిడుపు తిరుమల వాసుల్లో మరింత ఐక్యతను చాటుతుందన్నారు. మొదటి విజేతకు 25వేల రూపాయలు, రెండవవిజేతకు 10వేలు అందజేశారు. తిరుమలకు చెందిన జెఆర్‌ఫ్యాన్సీ అధినేత రవితేజ విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, శ్రీధర్ వర్మ, కెఎం చంద్ర, ఆవుల బాలసుబ్రమణ్యం, రాజు యాదవ్ పాల్గొన్నారు.

# నేడు శివరాత్రి - భక్తుల కైవల్యానికి మార్గం

**(శ్రీకాళహస్తి ప్రభాతవార్త)** భారతదేశంలోని శైవారామాలు భక్తితో శివ..శివా అంటూ ముక్తిని, మోక్షాన్ని, కైవల్యాన్ని కోరుకొనే శివరాత్రి. దక్షిణభారతదేశంలోని పంచ భూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. కైలాసనాథుడు వీభూధీశుడు అంటారు. అయితే శ్రీకాళహస్తిలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుడు కోటీశ్వరుడు. ఆది దేవుని రాజసాన్ని నంది వాహనంపై తిలకించి భక్త కోటి పులకించిపోయే పర్వదినం. నాగాలను తలపాగాలుగా చుట్టి శరీరం నుండి నాగాలను ఆభరణాలుగా అలంకరించుకొని కైలాసనాథుడు శ్రీకాళహస్తీశ్వరాలయంలో కన్ను జిగేలు మనే తిరుఆభరణాల్ని ధరించి భక్తులకు దర్శనమిచ్చే పర్వదినం. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు ఆలయంలో మహాశివరాత్రి జన జాగరణకు సర్వం సిద్ధం చేశారు. భక్తజనవల్లభుడు శివుడు నంది వాహనంపై దేవేరి జ్ఞానప్రసూనాంబ దేవి సింహవాహనంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చే పర్వదినం కోసం ఎదురు చూశారు. ఆదివారం మహాశివరాత్రి పర్వదినం శివయ్య దర్శనానికి విచ్చేసే భక్తులకు శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయాధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు. గతం కన్నా ఈ ఏడాది భక్తుల సంఖ్య పెరగవచుననే అంచనాలతో అధికారులు ఏర్పాట్లు చేశారు. సామాన్య భక్తులకు సైతం సుదర్శన భాగ్యం కల్పించేందుకు మహాలఘుదర్శనాన్ని ఖరారు చేశారు. సాధారణంగా ఈ ఆలయంలో విఐపిలకు అర్థమండప దర్శనం అనుమతించేవారు.కానీ రద్దీ దృష్ట్యాఆ దర్శనాలు కూడా రద్దు చేశారు. చక్కటి క్యూలైన్లు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామి అమ్మవార్లను దర్శించుకొనేందుకు వీలు కల్పించారు. ఎక్కడా అడ్డదారి దర్శనాలు లేకుండా క్యూ లైనను ఇంజనీరింగ్ అధికారులు రూపకల్పన చేశారు. వేకువ జామున నుంచే భక్తులకు దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. దూర ప్రాంతాల నుండి స్థానికంగా వున్న భక్తులు వచ్చినప్పుడు ఒక్కసారిగా లోపలికి అనుమతించకుండా అక్కడక్కడా కంపార్ట్‌మెంట్ల లాగా ఏర్పాటు చేసుకొని తొక్కిసలాట, తోపులాట లేకుండా అనుమతించాలని అధికారులు నిర్ణయించారు. సాధారణ క్యూలైన్లతో పాటు విఐపి భక్తులకు మరో క్యూలైన్‌ను ఏర్పాటు చేశారు. ప్రోటోకాల్ ప్రకారం విఐపిల దర్శనానికి ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది విఐపిల వాహనాలకు ప్రత్యేక పార్కింగ్‌ను అలాగే అర్చకులు సిబ్బంది వాహనాలకు మరో చోట పార్కింగ్ సదుపాయం కల్పించారు. సన్నిధివీది, దిగువ సన్నిధివీధుల్లో అవకాశం కల్పించారు. సుమారు రెండులక్షల మంది భక్తులు హాజరుకావచ్చునని అంచనాలతో అన్నపూర్ణా నిలయంలో భోజన వసతి ఏర్పాటు చేశారు. అలాగే భక్తులందరికీ ప్రసాదాలను అందుబాటులో వుంచారు ఏకాదశ రుద్రాభిషేకాలు. స్వయంభువుగా వెలసిన వాయులింగేశ్వరునికి మహాశివరాత్రిని పురస్కరించుకొని ఏకాదశ రుద్రాభిషేకాలు చేయడం ఇక్కడి ఆలయ సంప్రదాయం. మహాశివరాత్రి పర్వదినాన ఉదయం నుండి రాత్రి వరకు పదికాలాల్లో అభిషేకాలను నిర్వహిస్తారు.

# బలహీనతలు తగ్గించుకుని.. బలాలపై దృష్టి సారించాలి

## న- ఎస్ఆర్ఎం స్నాతకోత్సవంలో కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్

## - డి ఆర్ డి ఒ చైర్మన్ డాక్టర్ ఎస్ వీ కామత్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం

**మంగళగిరి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త** బలహీనతలను తగ్గించుకుని యువత బలాలపై దృష్టి సారిస్తే అన్నింటా విజయం సొంతమవుతుందన కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి ఆర్జున్ రామ్ మేగ్వాల్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో జరిగిన ప్రత్యేక స్నాతకోత్సవ కార్యక్రమానికి కేంద్రమంత్రి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కృత్రిను మేథ వినయోగంలో సవాళ్లు ఉన్నప్పటికీ ఆ సాంకేతికతను మరింత అభివృద్ధి చేసి సమాజానికి ఉపయుక్తంగా మలుచుకునే ప్రయత్నం చేయాలన్నారు. ప్రస్తుతం మనం నాలుగో తరం పారిశ్రామిక విధానంలో ఉన్నామనీ, ప్రధాని మోదీ ఆశించిన ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయ వ్యవస్థలోనూ కృత్రిమ మేధ వాడకంపై పరిశీలన జరుగుతుందని మంత్రి అర్జున్ రామ్ పేర్కొన్నారు. గౌరవ అతిథిగా హాజరైన డీఆర్ డీ వో చైర్మన్ డాక్టర్ ఎస్ వీ కామత్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ విజయం వెనుక సాంకేతికత వినియోగం ఎంతో ఉందన్నారు. దేశ రక్షణలో భాగంగా డీఆర్డీవో నూతన పరిశోధనలకు పెద్ద పీట వేస్తుందన్నారు. యూనివర్సిటీ వ్యవస్థాపక కులపతి డాక్టర్ టీఆర్ పారి వేందర్ మాట్లాడుతూ కేవలం ఎనిమిదేళ్ల కాలంలోనే యూనివర్సిటీ మల్టీ డిసిప్లేన్ యూనివర్సిటీ గా గుర్తింపు తెచ్చుకోవడం హర్షణీయమన్నారు. రానున్న రోజుల్లో యూనివర్సిటీని అన్ని విధాలా అభివృద్ధి పరుస్తామన్నారు. యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ పి సత్యనారాయణన్ మాట్లాడుతూ భారత రక్షణ రంగంలో కీలకమైన వ్యక్తిగా గుర్తింపు పొంది ఎన్నో సేవలందించిన డీఆర్డీవో చైర్మన్ డాక్టర్ కామత్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం సంతోషకరంగా ఉందన్నారు.

త్వరలో యూనివర్సిటీలో డిఫెన్స్ ఇంజనీరింగ్ను ప్రారంభిస్తున్నాన్నారు.

ఈ సందర్భంగా యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ యూనివర్సిటీ సాధించిన ప్రగతిని, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను వివరించారు.

ఈ సందర్భంగా ఏడుగురు రీసెర్చ్ స్కాలర్లకు పిహెచ్డ్ డిగ్రీలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎం ట్రస్టీ మెంబర్ మణిమంగై, రీసెర్చ్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య డి నారాయణరావు, రిజిస్ట్రార్ ప్రేమ్ కుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ షీలా సింగ్, డాక్టర్ వినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ ఒకరు మృతి,మరొకరి పరిస్థితి విషమం

**బిట్రగుంట (నెల్లూరు), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** బోగోలు మండలం కప్పరాల తిప్ప బోగోలు మధ్య శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. బిట్రగుంట ఏఎస్ఐ కోటేశ్వరరావు కథనం మేరకు కప్పరాలతిప్ప కు చెందిన కుంచాల సాల్మన్, మనోహర్ అఖిల్ తో కలిసి బోగోలు నుండి కప్పరాలతిప్పకు బుల్లెట్ వాహనంపై వస్తున్నాడు. అదే క్రమంలో విశ్వనాథరావుపేట కు చెందిన జస్టిస్ ఫ్రాన్సిస్ ప్రైవేట్ ఫ్యాక్టరీలో విధులు ముగించుకుని విశ్వనాథరావుపేటకు వస్తుండగా ఎదురెదురుగా రెండు మోటార్ సైకిల్ ఢీకొని కుంచాల సాల్మన్(23) మృతి చెందగా జస్టిస్ ఫ్రాన్సిస్ కు తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనం ద్వారా కావలి ఏరియా వైద్య శాలకు తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో నెల్లూరులోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించినట్లు ఏఎస్ఐ తెలిపారు. ఈ క్రమంలో అఖిల్,మనోహర్ స్వల్ప గాయాలతో బయటపడ్డ పేర్కొన్నారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నెల్లూరును దోమలరహిత నగరంగా చేయడమే లక్ష్యం

## - మంత్రి నారాయణ

**నెల్లూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు నగరంలోని 47 వ ములుముడి బస్టాండ్ సెంటర్ హనుమాయమ్మ సందు మరియు 48వ డివిజన్‌లలో మంత్రి నారాయణ శనివారం రాత్రి పర్యటించి, రోడ్డు మరియు ఉయ్యాల కాలువ ఆధునీకరణ పనులను పరిశీలించారు. అభివృద్ధికి పాటుపడుతున్న మంత్రికి స్థానికులు బ్రహ్మరథం పట్టారు .ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ నెల్లూరును దోమలరహిత నగరంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, 2017లో ఎదురైన ముంపు ముప్పు పునరావృతం కాకుండా రూ. 50 కోట్లతో 8 ప్రధాన కాలువల పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఎవరికీ ఇబ్బంది కలగకుండా డిజైన్లలో మార్పులు చేశామని, ఒకవేళ ఎవరికైనా ఇబ్బంది కలిగితే ప్రత్యామ్నాయం చూపిస్తామని హామీ ఇచ్చారు .నగర అభివృద్ధికి ఆక్రమణదారులు సహకరించాలని కోరారు. ఖజానా ఖాళీగా ఉన్నా అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్.

# అభివృద్ధి కూటమిసర్కార్‌కే సాధ్యం

## దేవాదాయ మంత్రి ఆనం నారాయణరెడ్డి



శివం టు శివం రోడ్డును ప్రారంభించిన మంత్రి ఆనం నారాయణ రెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** అభివృద్ధి పారదర్శకత,జవాబుదారి తనం ఒక్కకూటమి ప్రభుత్వానికే సాధ్యమని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి అన్నారు.శనివారం శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నాయుడుపేట-రేణిగుంట జాతీయ రహదారి నుంచి సరాసరి శ్రీకాళహస్తీశ్వరాలయానికి చేరేందుకు వీలుగా అలాగే పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేదుకు రూ.27కోట్లతో నిర్మించిన శివం టు శివం రోడ్డును మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యువ నాయకుడు బొజ్జల సుధీర్‌రెడ్డి శ్రీకాళహస్తి అభివృద్ధితో పాటు ఆలయాభివృద్ధిని లక్ష్యంగాపని చేస్తున్నారన్నారు. గత శివరాత్రి సందర్భంగా తాము చెప్పిన హామీలను అమలు చేసామన్నారు. ముఖ్యంగా గిరి ప్రదక్షిణ రోడ్డును పూర్తి చేసి ఉపముఖ్యమంత్రి కొణిదల పలన్ కళ్యాణ్ ప్రారంబించారన్నారు.నేడు తాను శివం టు శివం రోడ్డును ప్రారంభించానన్నారు. ఇక శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి సుధీర్‌రెడ్డి పట్టుదల పని చేస్తున్నారని మంత్రి వివరించారు. నేడు శివం టు శివం రోడ్డు మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి కల అని దానిని ఆయన తనయుడు సుదీర్‌రెడ్డి పూర్తి చేయటం అభినందించదగ్గ విషయం అన్నారు.అంతేకాక శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవాదాయశాఖ నిధుల కేటాయింపుకు వెనుకాడటం లేదని మంత్రి ఆనం నారాయణ రెడ్డి అన్నారు.ఈ నేపథ్యంలో గిరి ప్రదక్షిణ రోడ్డు ఇంకా 5కిలో మీటర్లు ఉందని అది మున్సిపల్ పరిధిలో ఉందని మంత్రి వివరించారు.కాగా భక్తుల సదుపాయాలకు సంబంధించి దేవాదాయశాఖ నిధుల విడుదలకు వెనుకాడటం లేదని మంత్రి ఆనం నారాయణరెడ్డి వివరించారు.ఈ రోడ్డు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కల అన్నారు.

# కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని తిరుచ్చి ఉత్సవం

**రాపూరు (నెల్లూరు), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం సాయంత్రం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి తిరుచ్చి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం, గోపూజ,పూలాంగి సేవ నిర్వహించారు.ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేదపండితులు,వేద మంత్రోచ్ఛరణలతో స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్,సిబ్బంది పులగల నరసింహా, వెంకట సుబ్బయ్య, పెంచల స్వామి, కోండల రావు,హరీష్, తదితరులు పర్యవేక్షించారు.స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, అర్చక స్వాములు మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.




# తిరుపతి 'రుయా'లో గుండెవ్యాధుల చికిత్స కేంద్రం వెంటనే తెరవాలి

## - నిరుపేదల గుండెకు ప్రమాదం

## - కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతా ఆందోళన

**తిరుపతి,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** మెడికల్‌హబ్‌గా రూపుదిద్దుకుంటున్న తిరుపతి నగరంలో రాయలసీమ జిల్లాలకే తలమానికంగా ఉన్న రుయా ఆస్పత్రిలో గుండెవ్యాధుల(కార్డియాలజీ)విభాగం వెంటనే ప్రారంభించాలని కేంద్ర మాజీమంత్రి, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ చింతామోహన్ డిమాండ్ చేశారు. తిరుపతి పుణ్యక్షేత్రంలో పేదల ఆస్పత్రి రుయాలో కార్డియాలజీ విభాగం మూతబడిందన్నారు. నిరుపేదల గుండెకు ప్రమాదం వచ్చిందని, గుండె జబ్బులతో పేదలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రుయాలో గుండె జబ్బుల విభాగాన్ని ప్రారంభించామని, డాక్టర్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలో వందల మంది నిరుపేద రోగులు రుయా ఆసుపత్రిలో గుండె జబ్బులను బాగు చేసుకుని వెళ్లారన్నారు. తిరుపతి రుయాలో కార్డియాలజీ విభాగం మూతబడటంపై శనివారం ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ఆస్పత్రి ముందు నిరసన తెలిపారు. వైసిపి నేత అంబటి రాంబాబుకు ఏదో జరిగిందని జగన్ పరుగెత్తుకెళ్లాడని,తిరుపతి రుయా ఆస్పత్రిలో నిరుపేద రోగులకు జరుగుతున్న అన్యాయం గురించి జగన్ మాట్లాడడం లేదని విమర్శించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారని,ముఖ్యమంత్రిగా రుయా ఆసుపత్రికి ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. అలిపిరి దగ్గర వెయ్యి పడకల ఆసుపత్రి భవనం ఖాళీగా ఉందని, ఆ భవనాన్ని రుయా ఆసుపత్రికి టిటిడి ఇవ్వాలని తెలిపారు. స్మార్ట్ మీటర్లు పెట్టకముందు ఏడు వేల రూపాయలు కరెంటు బిల్లు వచ్చేదని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో ఇప్పుడు 70 వేల రూపాయలు కరెంటు చార్జీలు వస్తోందని తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని, పాత విధానాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ నాయకులు రవి, రావణ్, ముని శోభ, సమీఉల్లా తెలిపారు.

# ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి : ఐక్య వేదిక డిమాండ్

**విజయవాడ, ఫిబ్రవరి14, ప్రభాతవార్త :** ఐక్యవేదిక సభ్య సంఘాల సమావేశం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యాలయం, విద్యాధరపురం, విజయవాడలో శనివారం జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో గతంలో ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసిన సమస్యలు వాటి పరిష్కారాలపై చర్చించారు. 12వ సిఆర్‌సి గడువు పూర్తి అయ్యి 30 నెలలు దాటినా ఇంకా కమీషన్ ను వేయకపోవడం పట్ల ఐక్యవేదిక చైర్మన్ కెఆర్ సూర్యనారాయణ అసంతృప్తి వ్యక్తం చేస్తూ వెంటనే విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో త్రిసభ్య కమీషన్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలపై విధానపరమైన నిర్ణయాన్ని రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించాలని ప్రభుత్వ బకాయిలకు ప్రత్యామ్నాయంగా భూమిని కేటాయించాలని తద్వారా అటు ప్రభుత్వానికి ఇటు ఉద్యోగులకు మంచి జరుగుతుందన్నారు. ఉద్యోగులకు ఇళ్ళ స్థలాలు కేటాయించడం ద్వారా గృహనిర్మాణ కార్మికులకు పూర్తిస్థాయిలో పని దొరుకుతుందవి, తద్వారా ఉద్యోగులు, గృహనిర్మాణ కార్మికులు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. రివైజ్డ్ పెన్షన్ రూల్స్ 2026 డ్రాఫ్ట్ ప్రధానంగా సమావేశంలో చర్చించారు. డ్రాఫ్ట్ రూల్పై ఉద్యోగుల ఆందోళన అర్థం చేసుకున్నామని, పై డ్రాఫ్ట్ రూల్స్ను మరొక్కసారి పరిశీలించి ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రయోజనకరంగా ఉండేలా ప్రాతినిధ్యం చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఐక్యవేదిక తరపున ఇచ్చిన ప్రధాన డిమాండ్లు సిపిఎస్./జిపిఎస్ రద్దు ఓ.సి.ఎస్. పునరుద్ధరణ, 12వ సి.ఆర్.సి. సత్వర అమలు సకాలంలో డి.ఎ.ల చెల్లింపు, ఎన్.ఎమ్.ఆర్. కంటింజెంట్ / కాంట్రాక్ట్ / ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, పెన్షనర్లకు ఎడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ అమలు, మెరుగైన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇళ్ళస్థలాల కేటాయింపు, టీచర్స్ యూనిఫైడ్ సర్వీస్ రూల్స్ సమస్యకి శాశ్వత పరిష్కారం మెరుగైన విద్యావ్యవస్థ ఏర్పాటుకు చట్టబద్ధ చర్యలు పై చర్చ జరిగింది. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల పనిభారంతో ఉద్యోగులు చనిపోవడంపై సభ్యసంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఉద్యోగ, ఉపాధ్యాయులపై పనిభారాన్ని తగ్గించాలని, అధికారులు ఉద్యోగులను ఒత్తిడికి గురిచేయకుండా తగు మార్గదర్శకాలు ప్రభుత్వం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తదుపరి ఐక్యవేదిక సమావేశం మార్చి రెండవ వారంలో ఏర్పాటు చేసి ఉద్యోగుల సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చించి తదుపరి కార్యాచరణను ప్రకటిద్దామని తీర్మానించారు. ఈ అంశాలపై సమస్య పరిష్కార మార్గాలపై ఒక అర్థవంతమైన చర్చల ద్వారా సత్వర పరిష్కారానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ జనరల్ బాజీపఠాన్, మాగంటి శ్రీనివాసరావు, ఎ.పి.జి.ఇ.ఎ. ప్రధానకార్యదర్శి ఎమ్. రమేష్ కుమార్, ఉపాధ్యక్షులు కేదారేశ్వరరావు, వెంకటేశ్వరరెడ్డి, కరిమి రాజేశ్వరరావు, పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి. రామచంద్రారెడ్డి, కె.వి. రమణ, సభ్యసంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అప్పు ఎంత ఉందో చెప్పలేదు, పాత పద్దు చదివారు

## - వైసిపి నేత బుగ్గన రాజేంద్రనాథ్

**విజయవాడ.ఫిబ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ 2026-27 బడ్జెట్ చట్టసభలో విప్పిన అబద్దాల చిట్టా అని ఏపీ మాజీ ఆర్థికమంత్రి,వైసిపి నేత బుగ్గన రాజేంద్రనాథ్ తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ఈ బడ్జెట్ ద్వారా ఏ రంగాన్ని కూటమి అభివృది చేస్తుందో చెప్పాలన్నారు.ఏపీ శాసనసభలో శనివారం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై వైసీపీ నేత, రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ స్పీచ్ లో అన్నీ అబద్ధాలే చెప్పారని విమర్శించారు. అసెంబ్లీలో అబద్ధాలు చెప్పడం పెద్ద నేరమని అన్నారు. ఈ బడ్జెట్ లో కొత్తదనం ఏమీ లేదని... గత బడ్జెట్ బుక్ ను మళ్లీ చదివినట్టే ఉందని చెప్పారు. రాష్ట్ర అప్పు ఎంత ఉందో చెప్పలేదని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో 9 శాతం వృద్ధి సాధించామని బుగ్గన చెప్పారు. లక్ష 35 వేల మంది యువతకు ఉపాధి కల్పించామని తెలిపారు. మొత్తం 10,032 విలేజ్ క్లినిక్ లను ఏర్పాటు చేశామని చెప్పారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం రూ. 3,700 కోట్లు ఖర్చు పెట్టామని తెలిపారు. 10,775 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు.

# ప్రభుత్వం అభివృద్ధి పట్ల చూపుతున్న నిబద్ధతకు నిదర్శనం బడ్జెట్ : మంత్రి నాదెండ్ల మనోహార్

**విజయవాడ.ఫిబ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లో 202627 ఆర్థిక సంవత్సరానికి రూ.3,32,205 కోట్లతో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మూడోసారి ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ గాడి తప్పిన వ్యవస్థను ఆర్థిక సంక్షోభం నుంచి పురోగతి వైపు, విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపించే విధంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మూలధన వ్యయం విషయంలో గత సంవత్సరం రూ.39,498 కోట్ల నుండి 16 శాతం పెంచి రూ.53,917 కోట్లకు చేర్చడం ప్రభుత్వం అభివృద్ధి పట్ల చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమని నాదెండ్ల మనోహర్ తెలిపారు.అదేవిధంగా పన్నుల ద్వారా రెవెన్యూ వసూళ్ళు గత సంవత్సరం రూ.98,025 కోట్ల నుండి రూ.1,25,846 కోట్లకు పెరగడం రాష్ట్ర ఆర్థిక పునరుద్ధరణలో జరుగుతున్న నిరంతర కృషికి రుజువని ఆయన అన్నారు. సంక్షేమ రంగంలో సూపర్ సిక్స్ పథకాలకు ఎటువంటి రాజీ లేకుండా నిధులు కేటాయించడం, ముఖ్యంగా దీపం పథకం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వంటి కార్యక్రమాలను నిరంతరాయంగా అమలు చేస్తున్న తీరు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రూ.10,950 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లోనే 93 శాతం మంది రైతులకు నేరుగా చెల్లింపులు జరపడం భారత దేశంలో ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శవంతంగా నిలిపిందని ఆయన వివరించారు. అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.57,000 కోట్లతో 98 ప్రాజెక్టులు వేగంగా సాగుతున్నాయని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో 60 శాతం పురోగతి సాధించి గోదావరి పుష్కరాల నాటికి జాతికి అంకితం చేయనున్నారని నాదెండ్ల మనోహార్ తెలిపారు. నీతి ఆయోగ్ సహకారంతో మూడు ఎకనామిక్ గ్రోత్ కారిడార్లు ఏర్పాటు చేయడం, రాయలసీమలో దేశంలోనే తొలిసారి హార్టికల్చర్ హబ్ స్థాపించడం రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మిలుపైన అడుగులని ఆయన అన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారానికి దోహదపడే ప్రత్యేకమైన సావరిన్ వెల్త్ ఫండ్‌ని రూ.100 కోట్లతో ప్రారంభించడం భారతదేశంలో ఇదే తొలిసారని, ఇది పారిశ్రామికవేత్తలు మరియు పెట్టుబడిదారులకు విశ్వాసం కల్పించే చారిత్రాత్మక నిర్ణయమని ఆయన ప్రశంసించారు. డేటా లేక్ ఏర్పాటు ద్వారా 36 శాఖల నుండి 900 సేవలను మీసేవ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందించడం స్పీడ్ ఆఫ్ గవర్నెన్స్ నినాదాన్ని ఆచరణలో చూపిస్తోందని అన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ సిఎం దామోదరం సంజీవయ్యకు జగన్ నివాళి

**విజయవాడ, ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యకు జగన్ నివాళిని అర్పించారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి శనివారం.ఈ సందర్భంగా ఆయనకు వైసీపీ అధినేత జగన్ నివాళులు అర్పించారు. "ఎక్స్" వేదికగా జగన్ స్పందిస్తూ... అణగారిన వర్గాల ఆశలకు ప్రతీకగా నిలిచిన నాయకుడు, దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య గారు అని కొనియాడారు. పేదల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని కితాబునిచ్చారు. ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ ఆయన జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు.

# ఆర్టీసీ హౌస్‌లో దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు

**సచివాలయం,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్ర రెండో ముఖ్యమంత్రి,దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా,అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా విలువైన సేవలందించిన సౌమ్యులు,నిజాయితీపరుడు,పేదల పెన్నిది దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు శనివారం ఏపిఎస్ఆర్టీసీ ప్రధాన కార్యాలయం,ఆర్టీసీ హౌస్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.ఎస్.బ్రహ్మనందరెడ్డి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.అప్పలరాజు లు జ్యోతి ప్రజ్వలన గావించి,దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.అనంతరం బ్రహ్మనందరెడ్డి మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య తెలుగు రాష్ట్ర ప్రజలకు,దేశానికి ఆయన అందించిన సేవల గురించి మాట్లాడారు.డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్ జి.పాణి చక్రతేజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వేడుకలు స్టేట్ ఫెస్టివల్‌గా జరుపుకునే క్రమంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.ఎస్.బ్రహ్మనందరెడ్డి

తోపాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.అప్పల రాజు,బాలస్వామి, డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజర్ జయశంకర్, డిప్యూటీ సీఎంఈ మధు,పర్సనల్ ఆఫీసర్లు కిషోర్,ఏ.మాణిక్యం,సెక్యూరిటీ తదితర ఉన్నతాధికారులు, అధికారులు,సూపర్‌వైజర్లు,వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు,ఉద్యోగులు పలువురు హాజరయ్యారు.

# బడ్జెట్‌లో బిసిలకు న్యాయం జరిగింది - మంత్రి సవిత

## సిఎం చంద్రబాబుకు ధన్యవాదాలు

**విజయవాడ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి:** బీసీల అభ్యున్నతి పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి మరోసారి రుజువైందని, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వెనుకబడిన వర్గాల సంక్షేమానికి చరిత్రలో కనీవినీ ఎరుగని కేటాయింపులు చేశారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆనందం వ్యక్తంచేశారు. మూడు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రవేశ పెట్టిన మూడు బడ్జెట్లోనూ నిధుల కేటాయింపులు పెంచుకుంటూ వెళుతున్నామన్నారు. నూతన బడ్జెట్‌లో ఆదరణ 3.0 పథకానికి మరో రూ.1000 కోట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తంచేశారు. 2026-27 బడ్జెట్‌లో రూ.51,021 లక్షల కోట్లు బీసీ సంక్షేమానికి కేటాయించినదుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి పయ్యావులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆమె మాట్లాడారు.బిసిల పట్ల చంద్రబాబుకు ఉన్న అభిమానానికి బడ్జెట్ నిదర్శనమన్నారు.

# పేదల పక్షపాత బడ్జెట్ :మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రవేశపెట్టిన మూడవ బడ్జెట్ పేదలు, రైతులు, మహిళలు, బీసీ, ఎస్టీ వర్గాలను కేంద్రంగా చేసుకుని వారి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, జలవనరులు, రహదారులు మరియు మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించిన ఈ బడ్జెట్‌ను ఆయన మీడియా పాయింట్ వద్ద ప్రశంసించారు. ఆర్థిక క్రమశిక్షణ విషయంలో 2024-25లో 5.11 శాతంగా ఉన్న ద్రవ్యలోటును 4.57 శాతానికి తగ్గించిన ప్రభుత్వం ఇప్పుడు దాన్ని మరింత తగ్గించి 3.84 శాతానికి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకోవడం ఆర్థిక నిర్వహణలో పరిపక్వతకు నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా రెవెన్యూ లోటును 2.33 శాతం నుండి 1.88 శాతానికి తగ్గించాలని నిర్దేశించుకోవడం రాష్ట్ర ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతుందని ఆయన వివరించారు.ఈ సమావేశంలో బిజెపి శాసనసభా పక్షనేత కుమార్ రాజు పాల్గొన్నారు.



# సీఎం నారా చంద్రబాబు నాయుడుని కలిసిన కర్రి సాయికృష్ణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ శనివారం మర్యాదపూర్వంగా కలిశారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న ముఖ్యమంత్రి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని తన జన్మదిన సందర్భంగా కలసి ఆశీర్వచనం తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని ముఖ్యమంత్రికి తెలియజేశారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తూ, ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతామని కర్రి సాయికృష్ణ ముఖ్యమంత్రి కి వివరించారు.

## విశాఖలో 'ఎస్సీజీఎస్'కు సాదర స్వాగతం

# నేవీ నౌకకు తూర్పు నావికాదళం సెల్యూట్



విశాఖపట్నం, ఫిబ్రవరి14, ప్రభాతవార్త

విశాఖ వేదికగా ఈ నెల 15 నుంచి నిర్వహించనున్న 'ఐ ఎఫ్ ఆర్' (ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ/మిలాన్ -2026)కు చురుగ్గాఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం ఎస్సీజీఎస్' విశాఖ చేరుకుంది. దీంతో నేవీ దళాలు స్వాగతం పలికారు. ఈ వేడుకలకు దేశ, విదేశాలకు చెందిన ప్రతినిధులతో పాటు భారత రాష్ట్రపతి కూడా విచ్చేయనున్నారు. అంతేకాకుండా పదుల సంఖ్యలో ఇప్పటికే యుద్ధ విమానాలు చేరుకున్నాయి.

# నేడు మహాశివరాత్రి

## ఏర్పాట్లు పూర్తిచేసిన ఆలయ వర్గాలు
## -శోభాయమానంగా అలంకరించిన ఆలయాలు



విశాఖపట్నం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయ వర్గాలు ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రముఖ శైవ క్షేత్రాల్లో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రతి ఏడాది మా దిరిగా బీచ్‌లో టి.సుబ్బిరామిరెడ్డి ఆధ్వర్యంలో శివరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నారు.

**భద్రతా ఏర్పాట్లు...**

పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాల ఏర్పాటు, భక్తుల రద్దీ నియంత్రణ

**సౌకర్యాలు**

తాగునీరు, వసతి, మరుగుదొడ్లు, వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేశారు. మహా శివరాత్రి వేడుకలకు శివాలయాలకు భక్తులు అధిక వచ్చే అవకాశం ఉండడంతో ఆలయ వర్గాలు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ఏర్పాట్లు చేశారు.

# యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఖాతాదారుల సమావేశం




విశాఖపట్నం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ కార్యాలయంలో ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. శాంతనుకుమార్ దాస్, డిఎం డి డిపార్ట్మెంట్ సెంట్రల్ ఆఫీస్, విశాఖపట్టణం జోనల్ హెడ్ డాక్టర్ హెచ్ టి. వాసప్ప అధ్యక్షతన విశాఖపట్టణం రీజినల్ హెడ్ సింహాచలం ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ రీజినల్ ఆఫీస్ నందు ఖాతాదారుల సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా శాంతనుకుమార్ దాస్ పాల్గొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో ఎం.ఎస్.ఎం.ఇ పాత్ర యొక్క ప్రాధాన్యతను తెలియచేశారు. ఉపాధి అవకాశాలు కల్పించడంలో వారి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సమావేశానికి పలు బ్రాంచిల నుండి విచ్చేసిన యూనియన్ బ్యాంక్ ఎం ఎస్ ఎం ఈ,, రిటైల్ ఖాతాదారులకు 130 కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేశారు. విశాఖపట్టణం జోనల్ హెడ్ డాక్టర్ హెచ్ టి. వాసప్ప ఖాతాదారులకు యూనియన్ బ్యాంక్ యొక్క వివిధ ప్రొడక్ట్స్ సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి పలువురు యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్లు ముఖ్యంగా అధిక సంఖ్యలో ఎం ఎస్ ఎం ఈ ఖాతాదారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఖాతాదారులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు సూచనలు ఇచ్చారు.

# ఏయూ అతిథి అధ్యాపకుల పోరుబాట



విశాఖపట్నం, ఫిబ్రవరి14 ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని అతిథి అధ్యాపకులు పోరుబాట పట్టారు. ఆంధ్ర.కళాపరిషత్తులోని రిజిస్టర్ ఆఫీస్ వద్ద వారంతా సమావేశమై యూనివర్సిటీఅధికారులతో చర్చలు జరిపారు కానీ అది విఫలం కావడంతో, ఉద్యమానికి సిద్ధపడ్డారు. ముఖ్యంగా నెలవారి జీతాలు, అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్ట్ గా పదోన్నతి, నిబంధన ప్రకారం గంటకు 1500 లేదా నెలకి 50 వేల రూపాయలు జీతంగా నిర్ణయించాలని వారంతా కోరుతున్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ఆంధ్ర యూనివర్సిటీ అతిథి ఉద్యోగుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించే విధంగా ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలోని శాసనసభ్యులను కోరినట్టు అతిథి ఆధ్యాపకులు డాక్టర్ ఎం సురేష్ మేనన్ శనివారం మీడియాకు తెలిపారు. దాస్, అతిథి అధ్యాపకులు డాక్టర్ శేషు, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ శిరీష్, మురళి, నారాయణ, పవన్, ఫణి దేవదానం మాథ్యూస్, గిరీష్ దుర్గాప్రసాద్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దుర్గాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ సతీమణి





8లో

## ప్రసాదాలు బాగున్నాయా..
# ఎక్కడైనా ఇబ్బంది పడ్డారా..

### క్షేత్రస్థాయి పరిశీలనలో సింహాచలం ఈవో వెంకట్రావు



సింహాచలం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

దర్శనం ఎలా అయింది..! ప్రసాదాలు బాగున్నాయా..! ఎక్కడైనా ఇబ్బంది పడ్డారా..! అంటూ సింహాచలం దేవస్థానం ఈవో వెంకటరావు భక్తులను ఆరా తీశారు. రెవెన్యూ శాఖ నుంచి వచ్చిన డిప్యూటీ కలెక్టర్ వెంకట్రావు దేవస్థానం పరిస్థితులను అవగాహన చేసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం సింహగిరిపై అన్ని విభాగాలను తిరుగుతూ సాయంత్రం విభాగాధిపతులతో సమావేశమై ఎప్పటికప్పుడు పరిస్థితిని తెలుసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే రెండవ శనివారం సెలవు దినం కావడంతో సింహాచలేశుని దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. దర్శనానికి వస్తున్న భక్తులను ఈవో కలిసి మాట్లాడారు. దర్శనం చేసుకొని వస్తున్న భక్తులను దర్శనం ఎలా జరిగిందంటూ అడిగి తెలుసుకున్నారు. ప్రసాదాలు, అన్న ప్రసాదం వితరణ దగ్గరకు వెళ్లి ఎలా ఉన్నాయంటూ.. భక్తులను ఆరా తీశారు. ఎక్కడైనా ఇబ్బంది పడ్డారా..! అంటూ.. అడిగారు. మొహమాటం వద్దు నిజంగా చెప్పండి పొరపాటు ఉంటే సరిదిద్దుకుంటాం.. సలహాలిస్తే తీసుకుంటాం అంటూ భక్తులను పలుమార్లు అడిగారు! అన్నిచోట్ల భక్తుల నుండి సానుకూల స్పందన రావడంతో ఆనందం వ్యక్తం చేశారు. నిత్య అన్నప్రసాద భవనం వద్ద భక్తులు భారీగా ఉండడంతో ఈవో అధికారులతో మాట్లాడారు. సెంట్రల్ స్టోర్, ప్రసాదాల తయారీని వేరే చోటకి మార్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేయాలని సూచించారు. అన్నదాన భవనం పై అంతస్తు లో కూడా భక్తులకు అన్న ప్రసాదం అందించే ఏర్పాట్లు చురుగ్గా జరిగేటట్టు చూడాలని అధికారులకు ఆదేశించారు. లడ్డు, పులిహోర ప్రసాదాన్ని రుచి చూశారు. దేవాలయ సూపరిండెంట్ ప్రతిరోజు ప్రసాదం తయారీ వద్దకు వచ్చి రుచి చూసి సూచనలు సలహాలు ఇవ్వాలని ఆదేశించారు. రిజిస్టర్ లో సంతకం కూడా పెట్టాలని చెప్పారు. అన్న ప్రసాదం ఆరగిస్తున్న భక్తులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యం మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. సిసి టీవీలు పనిచేస్తున్న తీరును పరిశీలించారు.

**వీఐపీ దర్శనానికి ఒక విధానాన్ని ఏర్పాటు చేసుకోండి..**

క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా పిఆర్ కార్యాలయం వద్ద భక్తులు రద్దీని చూసిన ఈవో అక్కడ పరిస్థితి పై అధికారులతో మాట్లాడారు. పి ఆర్ ఓ కార్యాలయం నుండి దర్శనానికి పంపించే భక్తుల కోసం ఒక విధానాన్ని ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. విభాగాధిపతులు ప్రతిరోజు వారి పరిధిలోని పనులను చక్కదిద్దాలని లోటుపాట్లను గమనించి తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఈఓతో పాటు ఏఈఓలు కె. తిరుమలేశ్వరరావు, వి.బి.వి.రమణమూర్తి, సూపరింటెండెంట్లు పాలూరి నర్సింగరావు, త్రిమూర్తులు, డిప్యూటీ ఇంజనీర్ రామరాజు తదితరులు ఉన్నారు.

## ఐఎఫ్ఆర్‌లో భాగంగా
# నావికాదళం ముందస్తు విన్యాసాలు



8లో

# గీతం బిజినెస్ స్కూల్‌కు అంతర్జాతీయ అవార్డు




విశాఖపట్నం, ఫిబ్రవరి14 ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు ప్రతిష్టాత్మకమైన బెస్ట్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ అవార్డు లభించింది. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన గ్లోబల్ అక్రిడిటేషన్ సంస్థ అసోసియేషన్ ఆఫ్ ఎమ్‌బిఎ మరియు బిజినెస్ గ్రాడ్యుయేట్స్ (బిజిఎ) సంయుక్తంగా గీతం బిజినెస్ స్కూల్‌కు ఈ అవార్డును ప్రకటించాయి. ప్రపంచ వ్యాప్తంగా 75 కి పైగా దేశాలలో వందలాది బిజినెస్ స్కూల్స్ భాగస్వామ్యులుగా ఉన్న అసోసియేషన్ ఆఫ్ ఎమ్‌బిఎ 2026 సంవత్సరానికి గాను గీతంలో ఎంబిఎ సహ వివిధ వాణిజ్య విద్యా కోర్సులను అందిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు ప్రకటించడం గర్వకారణం అని డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు తెలిపారు. గీతం విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందే విద్యార్థులకు చదువుతో పాటు వ్యాపారవేత్తలుగా ఎదగడానికి అవసరమైన విధంగా కోర్సులను రూపకల్పన చేయడం, స్టార్టప్‌ల ఏర్పాటు, వ్యాపార వాణిజ్యాలలో ఎదగడానికి మార్గదర్శకం చేయడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ అవార్డును ప్రకటించారని ఆయన తెలిపారు. 2019 సంవత్సరంలో ఏర్పాటైన వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ (విడిసి) ద్వారా 1000 మందికి పైగా యువతను ప్రభావితం చేయడంతో పాటు 300కు పైగా స్టార్టప్‌లకు మద్దతు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. తరగతి గది విద్యతో పాటు జీవితంలో స్థిరపడేలా, వ్యాపారవేత్తలుగా ఎదగడానికి తాము బిజినెస్ స్కూల్ ద్వారా శిక్షణ ఇస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ అవార్డు గీతం అధ్యాపకులు, విద్యార్థులు, మరియు పూర్వ విద్యార్థుల సమిష్టి కృషి ఫలితం అని ఆయన పేర్కొన్నారు.

## దుర్గాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ సతీమణి

విశాఖపట్నం, ఫిబ్రవరి14 ప్రభాతవార్త

పూర్ణా మార్కెట్ లో కొలువైన శ్రీ శ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారిని దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ సతీమణి పద్మజ అమ్మవారిని శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదములు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన రథోత్సవమును కొబ్బరికాయ కొట్టి, ఊరేగింపు ప్రారంభించారు. కార్యక్రమంలో మాట్లాడుతూ అమ్మవారి దయతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక వార్డు అధ్యక్షులు, కూటమినేతలు ,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా మై టీడీపీ యాప్ శిక్షణా కార్యక్రమం



విశాఖపట్నం, ఫిబ్రవరి14 ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధిలోని 5రోష్ట్ర.వార్డులో టీడీపీ అధ్యక్షులు సనపల వరప్రసాద్ ఆధ్వర్యం విజయవంతంగా మై టీడీపీ యాప్ శిక్షణా కార్యక్రమం కార్యకర్తలకు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో 5రోష్ట్ర టీడీపీ కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, వార్డు అధ్యక్షులు సనపల వరప్రసాద్ మై టీడీపీ యాప్ వినియోగం పట్ల కార్యకర్తలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్గేలా శిక్షణ ఇస్తూ యాప్ ప్రాధాన్యత ఆవశ్యకత కార్యకర్తలకు వివరించారు, మై టీడీపీ యాప్‌లో టీడీపీ సంస్థాగత అధికారిక కార్యక్రమాలు అప్డేట్స్ అందుబాటులో ఉంటాయని, వార్డు స్థాయిలో పార్టీ తరుపున నిర్వహించిన కార్యక్రమాలు యాప్ లో ప్రతి ఒక్కరు పొందుపరచాలని, అత్యంత ఆధునికంగా రూపొందించిన మై టీడీపీ యాప్ వల్ల ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి అని 5రోష్ట్ర వార్డు టీడీపీ అధ్యక్షులు సనపల వరప్రసాద్ స్పష్టం చేశారు.

## విశాఖ హార్బర్ ఏసిపిగా చిట్టిబాబు బాధ్యతల స్వీకారం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నగర హార్బర్ ఏసిపిగా ఐ. చిట్టిబాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. హార్బర్ ఏసిపి కార్యాలయంలో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రాత బాగ్చి ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. 1991 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన ఐ. చిట్టిబాబు గతంలో నగరంలో పలు కీలక బాధ్యతలు నిర్వర్తించారు. సిటీ స్పెషల్ బ్రాంచ్‌లో ఏసిపిగా సేవలందించిన ఆయన, టాస్క్ ఫోర్స్ ఏసిపిగా, ఎస్‌బి ఏసిపిగా కూడా పనిచేసి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. బదిలీపై హార్బర్ ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన ఐ. చిట్టిబాబు తన పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.

## తొలి దళిత ముఖ్యమంత్రి సంజీవయ్యకు ఘన నివాళులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి, తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు దామోదరం సంజీవయ్య జయంతిని శనివారం నగర పోలీసు కమిషనరేట్‌లో ఘనంగా నిర్వహించారు. నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రాత బాగ్చి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించి స్వయంకృషితో దేశ రాజకీయాల్లో ధ్రువతారగా వెలిగిన సంజీవయ్య జీవితం ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా యువతకు ఆదర్శనీయమని పేర్కొన్నారు.కేవలం 38 ఏళ్ల పిన్న వయసులోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా, దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన హయాంలో తీసుకువచ్చిన సంస్కరణలు నేటికీ ఆదర్శప్రాయమని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభ్యుదయానికి విశేష కృషి చేశారని కొనియాడారు. భూసంస్కరణల విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు విప్లవాత్మకమైనవని, రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల విస్తరణకు ప్రాధాన్యత నిచ్చారని చెప్పారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన కాలంలో కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలు తీసుకువచ్చారని గుర్తుచేశారు. రెండు పర్యాయాలు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేసి, పదవిని బాధ్యతగా భావించి నిజాయితీగా సేవ చేసిన నిస్వార్థ రాజకీయ నాయకుడని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల వారికి న్యాయం చేకూరాలనే తపనతో పనిచేసిన సంజీవయ్య స్ఫూర్తితో పోలీస్ యంత్రాంగం కూడా సామాన్యులకు, అణగారిన వర్గాలకు భరోసాగా ఉండాలని సీపీ బాగ్చి పిలుపునిచ్చారు.

## విశాఖలో చోరీల మోత..!

### తీర్థయాత్రకు వెళ్లిన వేళ.. రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లో దొంగల దోపిడీ -తాళాలు పగులగొట్టి భారీ చోరీ -21 తులాల బంగారం, రూ.6 లక్షల నగదు అపహరణ -దొంగల బెడద పెరుగుతుందా?

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



తీర్థయాత్రకు వెళ్లి భక్తి భావంతో తిరిగి వచ్చిన కుటుంబానికి ఇంటి ముందున్న పగిలిన తాళాలు షాక్‌కు గురిచేశాయి. నగరంలోని మధురవాడ శివశక్తి నగర్ రోడ్డులోని వివేకానంద కాలనీలో రిటైర్డ్ లైన్‌మెన్ ఇంట్లో భారీ చోరీ చోటుచేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. వివరాలు ఇలా ఉన్నాయి.. విశ్రాంత లైన్‌మెన్ బొడ్డేటి అప్పలరాజు (62) ఈనెల 2న కుటుంబ సభ్యులతో కలిసి తీర్థయాత్రలకు వెళ్లారు. శనివారం ఉదయం ఇంటికి చేరుకోగా తలుపుల తాళాలు పగులగొట్టినట్లు కనిపించాయి. లోపలికి వెళ్లి చూడగా బీరువాలో భద్రపరిచిన సుమారు 21 తులాల బంగారం, రూ.6 లక్షల నగదు కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు తెలిసింది. దీంతో పీఎంపాలెం క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు..సమాచారం అందుకున్న పీఎం పాలెం క్రైమ్ సీఐ బి.ఎస్.ఎస్. ప్రకాష్ పర్యవేక్షణలో ఎస్ఐ సూర్యప్రకాష్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్ వేలిముద్రలు సేకరించింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

### నగరంలో పెరుగుతున్న చోరీలు

ఇటీవలి కాలంలో విశాఖ నగరంలో ఇళ్లను టార్గెట్ చేస్తూ దొంగలు చెలరేగిపోతున్నారని పలు ప్రాంతాల నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా యజమానులు బయటకు వెళ్లిన ఇళ్లను గమనించి తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. గేటెడ్ కమ్యూనిటీల్లో సైతం ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటుండటంతో ప్రజలు భద్రతపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

### గస్తీ పెంపు అవసరం

రాత్రి వేళల్లో పోలీసు గస్తీ పెంచాలని, కాలనీల్లో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి చేయాలని స్థానికులు కోరుతున్నారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వరుస చోరీలపై ప్రత్యేక దృష్టి సారించాలని అభ్యర్థిస్తున్నారు.నగరంలో పెరుగుతున్న ఇలాంటి ఘటనలు ప్రజల్లో భయాందోళనలకు దారితీస్తుండగా, పోలీసులు సమగ్ర కార్యాచరణతో ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ఐఎఫ్ఆర్‌లో భాగంగా నావికాదళం ముందస్తు విన్యాసాలు





(ప్రభాతవార్త-విశాఖపట్నం)

ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ(ఐఎఫ్ఆర్)లో భాగంగా సాగరతీరంలో నావికాదళం ముందస్తు విన్యాసాలు చేపట్టింది. 17వ తేదీ నుంచి రెండు రోజులు పాటు విశాఖలో జరగనున్న ఐఎఫ్ఆర్‌కు ముందస్తుగా తూర్పు నావికాదళం ముందస్తు సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా సాగరతీరంలో రిహార్సల్స్ చేపట్టింది. ఈ రిహార్సల్స్‌ను శనివారం సాయంత్రం ఆర్కే బీచ్‌కు వచ్చిన సందర్శకులు, పర్యాటకులు తిలకించారు. పలువుర్ని ఈ రిహార్సల్స్ అబ్బురపరిచింది.

# జర్నలిస్టుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికే చలో విజయవాడ

### ఉచిత విద్య.. వైద్యం . పెన్షన్ -సదుపాయాలు కల్పించాల్సిందే -అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించండి



విశాఖపట్నం, ఫిబ్రవరి14 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన అపరిష్కృత సమస్యలు పరిష్కారం కోసమే చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు తెలిపారు. శనివారం డాబాగార్డెన్స్ వైజాగ్ జర్నలిస్ట్ ఫోరమ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన పాత్రికేయులు సమావేశంలో ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు.. గత రెండు ప్రభుత్వాల హయాంలో కూడా ఇళ్ల స్థలాలు.. ఇళ్ల కోసం దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.. అలాగే జర్నలిస్టులు పిల్లలకు ఉచిత విద్యను అందించాలని జర్నలిస్టులకు ఉచిత వైద్యము అందించాలని కోరుతున్నామన్నారు.. ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు పెద్ద ఎత్తున భూములు.. రాయితీలు ఇస్తున్నందున తద్వారా జర్నలిస్టులకు వారి నుంచి విద్య వైద్యం విషయాల్లో సహాయం చేయాలి అన్నారు.. ఇతర రాష్ట్రాల్లో పెన్షన్ పథకం అమలవుతున్న ఆంధ్రప్రదేశ్లో అమలకు నోచుకోలేదన్నారు.. ఇప్పటికే కొన్ని సందర్భాల్లో ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి తదితర మంత్రులకు జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రాలు అందజేశామన్నారు.. చాలావరకు సుదీర్ఘకాలం నుంచి పరిష్కా రం కావాల్సి ఉందన్నారు.. అందువల్ల మార్చి తొలి వారంలో చలో విజయవాడ కార్యక్రమాన్ని భారీగా నిర్వహించి అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సభ నిర్వహిస్తామన్నారు . ఈ సభకు సమాచార పౌర సంబంధాల.. కార్మిక శాఖ మంత్రులను ఆహ్వానించడం జరుగుతుంది అన్నారు.. చలో విజయవాడ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభిస్తుందని అందులో భాగంగా ఉత్తరాంధ్రలో సన్నాహక సమావేశాలు నిర్వహించడం పూర్తి చేసామన్నారు.. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి (ఎన్ఏజే) ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు.. విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ లు మాట్లాడుతూ శ్రీకాకుళం.. విజయనగరం పార్వతీపురం.. అల్లూరి. అనకాపల్లి . విశాఖ జిల్లాల్లో నిర్వహించిన సమావేశాలు పూర్తిగా విజయవంతమైనట్లు చెప్పారు.. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమే తమ యూనియన్ ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.. ఇటీవల విశాఖ జిల్లాలో నిర్వహించిన ఫెడరేషన్ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభించింది అన్నారు.. అనంతరం ఆంజనేయులు.. గంట్ల శ్రీనుబాబు లను ఘనంగా సత్కరించారు సమావేశంలో విశాఖ జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాస్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఏ. సాంబశివరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఈశ్వరరావు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వెంకటేష్,కార్యదర్శి ఖాదర్, ఏపీబీజేపీ అధ్యక్షులు భాషా, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఇ. ఈశ్వరరావు, కార్యదర్శి కె. మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్, కార్యదర్శి శ్రీనివాస్‌తో పాటు పెద్ద ఎత్తున కార్యవర్గ సభ్యులు జర్నలిస్టులు పాల్గొన్నారు

CHANGE OF NAME

*I, **Bharath Kumar Pereddi** s/o late Govindarajulu. Resident of D.No 131/1, Ram Nagar, Near Railway Station, Yelamanchili Municipality, Anakapalli District. Now I changed my name from **Pereddy Bharath Kumar** To **Bharath Kumar Pereddi** as per Aadhar Card. Henceforth I will be called as **Bharath Kumar Pereddi** for all purposes

# డిడి సదాశివరావు సేవలు ప్రశంసనీయం

### ఘనంగా సత్కరించిన వర్కింగ్ జర్నలిస్టులో ఫెడరేషన్ -ప్రభుత్వ నిబంధనల మేరకు సంపూర్ణ సహకారం



విశాఖపట్నం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

విశాఖ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా సేవలందిస్తున్న సదాశివరావు సేవలు ప్రశంసనీయమని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు.. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు (ఎన్ఏజే) లు కొనియాడారు.. శనివారం డిపిఆర్ఓ కార్యాలయంలో సదాశివరావును పలువురు వర్కింగ్ జర్నలిస్టులతో కలిసి ఫెడరేషన్ నేతలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లాలో ఇప్పటికే జారీ చేసిన అక్రిడేషన్లు.. అలాగే ప్రస్తుతం జిల్లా అధికార యంత్రాంగం ద్వారా నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు వంటి వివరాలను వీరు అడిగి తెలుసుకున్నారు.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో సహకరించాలని డిడిని ఫెడరేషన్ నేతలు కోరారు.. ఈ సందర్భంగా డిడి సదాశివరావు మాట్లాడుతూ తాను ఇప్పటికే ఎన్నో జిల్లాల్లో పనిచేయడం జరిగిందని అయితే ప్రభుత్వ నిబంధనల మేరకు తమ వంతు అన్ని విషయాల్లో సహకారం ఉంటుందన్నారు.. జిల్లాలో జర్నలిస్టులు సహకారం కూడా బాగుందని డిడి సదాశివరావు ఆకాంక్షించారు. ఈ ఈ సందర్భంగా డిడి సదాశివరావును ఘనంగా సత్కరించారు.. కార్యక్రమంలో ఏపీఆర్ఓ కిషోర్.. ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ .. ప్రధానకార్యదర్శి జి. శ్రీనివాస రావు.., డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఏ. సాంబశివరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. రవికుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఈశ్వరరావు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వెంకటేష్,కార్యదర్శి ఖాదర్, ఏపీబీజేపీ అధ్యక్షులు భాషా, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఇ. ఈశ్వరరావు, కార్యదర్శి కె. మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్, కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, **MOHAMMAD MUNTAJ** W/O MOHAMMAD SERAJ previously called MOHAMMAD MUNTAJ BEGUM R/O 10-124, SAIRAM COLONY, KOMMADI, MADHURAWADA, VIZAG now changed my name from MOHAMMAD MUNTAJ BEGUM to MOHAMMAD MUNTAJ. Henceforth I will be called as **MOHAMMAD MUNTAJ** for all purposes.

(Ro.No.43327)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**లాసన్స్ బే కాలనీ బ్రాంచ్ (68600)**
(గ్రౌండ్ ఫ్లోర్, బొత్స హేమ ప్లాజా, పెదవాల్తేర్, ఎల్‌బి కాలనీ, విశాఖపట్నం-17
ఫోన్: 91375 68600, ఇ-మెయిల్: ubin0568601@unionbankofindia.bank.in

APPENDIX IV [రూల్ - 8(1)] **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తుల కొరకు)

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నంకు** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 2002 యొక్క 54) మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) నిబంధనల 2002 లోని నిబంధన 3తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న ఋణగ్రహీత / హామీదారు / సహ-ఋణగ్రహీతలకు నోటీసులో తెలిపిన బకాయి నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించమని కోరుతూ ఈ దిగువ తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది. సదరు బకాయి మొత్తాన్ని ఋణగ్రహీత/ హామీదారు /సహ-ఋణగ్రహీతలు చెల్లించనందు వలన క్రింద వివరించిన ఆస్తిని సదరు నిబంధనలులోని నిబంధన 8 తో చదువుకొనే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని **09.02.2026 తేదీన** క్రింది సంతకందారుడు లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీత / హామీదారు / సహ-ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది. ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించగలరు. సదరు ఆస్తులతో ఎవ్వరూ ఎలాంటి వ్యవహారం చేయరాదని మరియు ఒక వేళ ఎవ్వరైనా సదరు ఆస్తులతో వ్యవహారం చేసినచో ఋణగ్రహీత / హామీదారు / సహ-ఋణగ్రహీతలు చెల్లించాల్సిన బకాయి మొత్తం మరియు దానిపై గల వడ్డీ మొత్తాలకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లాసన్స్ బే కాలనీ బ్రాంచ్** వారి ఛార్జీకి లోబడి ఉండునని ముఖ్యంగా ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీతలకు మరియు ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

క్రింది తెలిపిన అందరి ఋణగ్రహీతలు తనఖా పెట్టిన ఆస్తి యొక్క కామన్ షెడ్యూల్-ఎ : విశాఖపట్నం జిల్లా రిజిస్ట్రేషన్, విశాఖపట్నం, చిన్నముషిడివాడ సబ్ రిజిస్ట్రేషన్, విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధి, ఆదర్శ గ్రామం, పెదవాల్తేర్, సర్వే నెం.127/P నందు మొత్తం విస్తీర్ణం 0.52 ఎకరాల భూమి.

**ఋణగ్రహీతలు, బకాయి, డిమాండ్ నోటీసు & స్వాధీనత నోటీసు తేదీలు మరియు ఆస్తుల వివరాలు**

1. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి సింగంపల్లి వెంకట లక్ష్మి, భర్త : సింగంపల్లి భాస్కర్ రావు. చెల్లించవలసిన మొత్తం బకాయి : రూ. 3,33,555/- (అక్షరాల మూడు లక్షల ముప్పై మూడు వేల ఐదు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే) + URI మరియు ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి చెల్లించవలెను.
డిమాండ్ నోటీసు తేది : 02.08.2025 — స్వాధీనత నోటీసు తేది : 09.02.2026
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-బి : పెదవాల్తేర్, ఆదర్శ గ్రామం, PMAY (U) - వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం. 127/P నందు మొత్తం బ్లాక్ ఏరియా 353.63 చ॥గ॥లులోని అవిభాజ్యపు వాటా భూమి 19 చ॥గ॥లుతో బ్లాక్ నెం.B-2 లోని ఒక ఫ్లాట్ 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని అనుపాత వాటాతో కలిపి) మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.FF-6, సమీప డోర్ నెం.5-5-87. B2 బ్లాక్ హద్దులు : ఉత్తరం : డోర్ నెం.15-11, దక్షిణం : డోర్ నెం.15-11, తూర్పు : డోర్ నెం.15-3, పడమర : డోర్ నెం.15-3. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.FF-6 యొక్క హద్దులు : ఉత్తరం : శూన్యాకాశం, దక్షిణం : ఫ్లాట్ నెం.FF-5, తూర్పు : శూన్యాకాశం, పడమర : శూన్యాకాశం.
(విశాఖపట్నం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, డాక్యుమెంట్ నెం: 6090/2022, తేదీ: 06.06.2022 ప్రకారం శ్రీమతి సింగంపల్లి వెంకట లక్ష్మి, భర్త : సింగంపల్లి భాస్కర్ రావు పేరున కలదు)
2. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి రావర్తి కుమారి, భర్త : రావర్తి నూకమ్మ. చెల్లించవలసిన మొత్తం బకాయి : రూ. 3,84,116/- (అక్షరాల మూడు లక్షల ఎనభై నాలుగు వేల నూట పదహారు రూపాయలు మాత్రమే) + URI మరియు ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి చెల్లించవలెను.
డిమాండ్ నోటీసు తేది : 02.08.2025 — స్వాధీనత నోటీసు తేది : 09.02.2026
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-బి : పెదవాల్తేర్, ఆదర్శ గ్రామం, PMAY (U) - వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం. 127/P నందు మొత్తం బ్లాక్ ఏరియా 353.63 చ॥గ॥లులోని అవిభాజ్యపు వాటా భూమి 19 చ॥గ॥లుతో బ్లాక్ నెం.B-2 లోని ఒక ఫ్లాట్ 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని అనుపాత వాటాతో కలిపి) రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.SF-4, సమీప డోర్ నెం.5-5-87. B2 బ్లాక్ హద్దులు : ఉత్తరం : డోర్ నెం.15-11, దక్షిణం : డోర్ నెం.15-11, తూర్పు : డోర్ నెం.15-3, పడమర : డోర్ నెం.15-3. రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.SF-4 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.SF-5, దక్షిణం : మెట్లు, తూర్పు : శూన్యాకాశం, పడమర : శూన్యాకాశం.
(విశాఖపట్నం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, డాక్యుమెంట్ నెం: 5910/2022, తేదీ: 01.06.2022 ప్రకారం శ్రీమతి రావర్తి కుమారి, భర్త : రావర్తి నూకమ్మ పేరున కలదు)
3. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి తేజామూర్తుల విజయలక్ష్మి, భర్త : తేజమూర్తుల రామారావు. చెల్లించవలసిన మొత్తం బకాయి : రూ. 3,93,359/- (అక్షరాల మూడు లక్షల తొంభై మూడు వేల మూడు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + URI మరియు ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి చెల్లించవలెను.
డిమాండ్ నోటీసు తేది : 02.08.2025 — స్వాధీనత నోటీసు తేది : 09.02.2026
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-బి : పెదవాల్తేర్, ఆదర్శ గ్రామం, PMAY (U) - వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం. 127/P నందు మొత్తం బ్లాక్ ఏరియా 353.63 చ॥గ॥లులోని అవిభాజ్యపు వాటా భూమి 19 చ॥గ॥లుతో బ్లాక్ నెం.B-1 లోని ఒక ఫ్లాట్ 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని అనుపాత వాటాతో కలిపి) మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.FF-1, సమీప డోర్ నెం.5-5-87. B1 బ్లాక్ హద్దులు : ఉత్తరం : డోర్ నెం.15-11, దక్షిణం : డోర్ నెం.15-11, తూర్పు : డోర్ నెం.15-3, పడమర : డోర్ నెం.15-3. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.FF-1 యొక్క హద్దులు : ఉత్తరం : FF-2, దక్షిణం : శూన్యాకాశం, తూర్పు : శూన్యాకాశం, పడమర : శూన్యాకాశం.
(విశాఖపట్నం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, డాక్యుమెంట్ నెం: 5275/2022, తేదీ: 18.05.2022 ప్రకారం శ్రీమతి తేజామూర్తుల విజయలక్ష్మి, భర్త : తేజమూర్తుల రామారావు పేరున కలదు)
4. ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీ ఒలిశెట్టి మునలయ్య, తండ్రి : ఒలిశెట్టి కామయ్య. చెల్లించవలసిన మొత్తం బకాయి : రూ. 3,92,209/- (అక్షరాల మూడు లక్షల తొంభై రెండు వేల రెండు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే) + URI మరియు ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి చెల్లించవలెను.
డిమాండ్ నోటీసు తేది : 02.08.2025 — స్వాధీనత నోటీసు తేది : 09.02.2026
స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-బి : పెదవాల్తేర్, ఆదర్శ గ్రామం, PMAY (U) - వైఎస్ఆర్ జగనన్న నగర్ యొక్క సర్వే నెం. 127/P నందు మొత్తం బ్లాక్ ఏరియా 353.63 చ॥గ॥లులోని అవిభాజ్యపు వాటా భూమి 19 చ॥గ॥లుతో బ్లాక్ నెం.B-3 లోని ఒక ఫ్లాట్ 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని అనుపాత వాటాతో కలిపి) మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.TF-4, సమీప డోర్ నెం.5-5-87. B3 బ్లాక్ హద్దులు : ఉత్తరం : డోర్ నెం.15-11, దక్షిణం : డోర్ నెం.15-11, తూర్పు : డోర్ నెం.15-3, పడమర : డోర్ నెం.15-3. మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.TF-4 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.TF-5, దక్షిణం : మెట్లు, తూర్పు : శూన్యాకాశం, పడమర : శూన్యాకాశం.
(విశాఖపట్నం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, డాక్యుమెంట్ నెం: 5914/2022, తేదీ: 01-06-2022 ప్రకారం శ్రీ ఒలిశెట్టి మునలయ్య, తండ్రి : ఒలిశెట్టి కామయ్య పేరున కలదు)

తేది: 09.02.2026, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# రోడ్డుపై మురుగు నీటి సమస్యకు పరిష్కారం

ఆనందపురం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మండలంలోని వెల్లంకి గ్రామం సమీపంలోని నేషనల్ హైవే సర్వీస్ రోడ్ లో మురుగు నీరు నిల్వ ఉండకుండా అధికారులు చర్యలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా మురుగు నీరు రోడ్డు మీదకు చేరడంతో పాదాచారులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం శనివారం ఆ పరిసరాలను పరిశీలించారు. మురుగు నీరు రోడ్డుపై నిలిచి పోవడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. నీరు డ్రెయిన్ లోకి వెళ్లడానికి అడ్డుగా ఉన్న చెత్త, చెదారాలను జేసీబీతో తొలగించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొంటామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్వో జి.శ్రీనుబాబు, నేషనల్ హైవేస్ ఇంజనీరు అబ్దుల్ కరీం, ఇరిగేషన్ ఏఈ విజయ్, నారాయణ విద్యాసంస్థల ప్రతినిధి హనుమంతరావు, చైతన్య విద్యాసంస్థల ప్రతినిధి కె.వి.రమణ, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాత్రాజు అప్పారావు, కె. శ్రీకాంత్ రాజు, అచ్చిబాబు, అప్పల రాము, మూర్తి, మడక శీను, కె. శ్రీనివాసరావు, కాకర సురేష్, పోతిన గోవింద్, పాలవలస అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.





# సాగర్‌నగర్‌లో విషాదం..!

## - పరంజి విరిగి యువకుడు మృతి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సాగర్‌నగర్‌లో నిర్మాణంలో ఉన్న భవనంలో పరంజి విరిగి పడి యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వాంబేకాలనికి చెందిన కోలా రాజు (30) కారు డ్రైవింగ్‌తో పాటు విద్యుత్ పనులు చేస్తుంటాడు. సాగర్‌నగర్‌లో నాలుగు అంతస్థుల భవనంలో విద్యుత్ పనులు నిర్వహిస్తున్న సమయంలో ఆయన పరంజిపై నిలబడి పనిచేస్తుండగా అకస్మాత్తుగా పరంజి విరిగిపోయింది. దీంతో ఆయన నాలుగో అంతస్తు పై నుంచి కిందపడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. భవన నిర్మాణ పనుల్లో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల భద్రతపై నిర్మాణదారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నారు.

# ఆరిలోవ మహిళ హత్య కేసులో దర్యాప్తు ముమ్మరం

## - వేషధారణ మార్చిన నిందితుడి కోసం నగరవ్యాప్తంగా గాలింపు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఆరిలోవ కనకదుర్గానగర్‌లో మహిళ హత్య కేసులో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. లక్ష్మి (45)ను గొంతు నులిమి హత్య చేసి బంగారం, నగదు దోచుకెళ్లిన నిందితుడి కోసం ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి.ఈ నెల 11న ఉదయం 10 నుంచి 11 గంటల మధ్య జరిగిన ఈ ఘటనలో నిందితుడు ముందుగా ప్రాంతాన్ని రెక్కీ చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. టోపీ, మాస్క్ ధరించి ఇంట్లోకి ప్రవేశించిన దుండగుడు ఒంటరిగా ఉన్న లక్ష్మిపై దాడి చేసి హత్య చేసి, ఆమె ఒంటిపై ఉన్న 8 తులాల బంగారం, బీరువాలోని రూ.5 లక్షల నగదును దోచుకుని పరారయ్యాడు.

### సీసీ కెమెరాల్లో కీలక ఆధారాలు

ఇంటి పరిసరాల్లోని సీసీ కెమెరాల్లో నిందితుడి కదలికలు రికార్డయ్యాయి. ఒక కెమెరాలో టోపీ, మాస్క్ ధరించి ఇంట్లోకి వెళ్తున్న దృశ్యాలు కనిపించగా, మరోచోట అనుమానాస్పదంగా సంచరిస్తూ చేతిలో గుడ్డ సంచి పట్టుకున్న వ్యక్తి దృశ్యాలు నమోదయ్యాయి. నేరానికి ముందు ఒక వేషం, తర్వాత మరో వేషం మార్చి తప్పించుకునే ప్రయత్నం చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు.

### విస్తృత గాలింపు

ద్వారకా సబ్‌డివిజన్ క్రైమ్ పోలీసులు, సీసీఎస్ బృందాలు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టాయి. ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్‌తో పాటు నగరంలోని ప్రధాన కూడళ్లలోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. నగరాన్ని వీడి వెళ్లే మార్గాలపై కూడా నిఘా పెంచారు.ఇటీవల ఇదే తరహా నేరాలకు పాల్పడిన పాత నేరస్తుల కదలికలపై కూడా సమాచారం సేకరిస్తున్నారు. స్థానికుల ప్రమేయమా? లేక ఇతర జిల్లాలు, పక్క రాష్ట్రాలకు చెందిన ముఠా పని చేశారా? అనే కోణాల్లో విచారణ కొనసాగుతోంది.పట్టపగలు ఒంటరి మహిళ హత్య జరగడం నగరంలో భయాందోళన కలిగిస్తోంది. నిందితుడిని త్వరితగతిన పట్టుకుని కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# ఆర్ వి పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కిట్స్ పంపిణీ



పద్మనాభం, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:

మండలంలో ఆర్ వి పురం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నాంది ఫౌండేషన్ ప్రతినిధులు శనివారం విద్యా సామగ్రితో కూడిన కిట్లను అందజేసారు. పాఠశాలలో ఆరువ తరగతి నుండి తొమ్మిది వరకు చదువుతున్న 105 మంది విద్యార్థులకు బూట్లు, సాక్సులు, పుస్తకం, కలంలు, పదునాలుగు శానిటరీ సామగ్రితో కూడిన కిట్టును అందజేసారు.అలాగే శిక్షణ పొందిన 14 మంది వాలంటీర్లుకు కూడా కట్లు కూడా అందజేసారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎం విజినిగిరి శంకరరావు, ఎస్ఎంసి చైర్మెన్ బి సూరప్పడు,ఉపాధ్యాయులు కృష్ణారావు,నాయకులు మరగడ అప్పారావు, ఫౌండేషన్ ప్రతినిధులు ఎం సీత, సౌజన్య పాల్గొన్నారు.

# విశాఖ బీచ్‌లు కాంతివంతం..!

## పోలీసుల చేతిలో పరిశుభ్రతలో కొత్త దశ - స్వయంగా బీచ్ లో చెత్తను తొలగించిన సీపీ శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పర్యాటక ప్రాంతాల్లో ప్రజల చైతన్యం లేకుండా పరిశుభ్రత సాధ్యం కాదనీ విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు.శనివారం ఉదయం బీచ్ రోడ్డులో ఆయన స్వయంగా చెత్త తొలగిస్తూ, పరిశుభ్రత చొరవకు నిదర్శనం చూపారు. ఈ కార్యక్రమంలో వైఎంసిఏ, ఎంజీఎం పార్కు సమీపంలో సిటీ పోలీసు సిబ్బంది కూడా పాల్గొని, బీచ్‌లను ఆకర్షణీయంగా, పరిశుభ్రంగా ఉంచడానికి స్ఫూర్తి నింపారు.ఈ సందర్భంగా సీపీ బాగ్చి మాట్లాడుతూ, "బీచ్‌లను ప్లాస్టిక్ రహితంగా ఉంచడం ప్రతి బాధ్యతాయుత పౌరుని ఫరితం . పర్యాటక ప్రాంతాల పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమే" అని తెలిపారు.విశాఖలో జరగబోయే ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ సందర్భంగా విదేశీయులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు వీఐపీలు రాబోతున్నందున, మన విశాఖను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని చెప్పారు. పోలీసుల ఈ ప్రయత్నం కేవలం నగర శుభ్రతను మాత్రమే కాకుండా, విశాఖ బీచ్‌ల పర్యాటక ఆకర్షణను పెంచే కార్యక్రమాలలో ఒక ముఖ్యమైన అడుగు అని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

### స్వచ్ఛ విశాఖ దిశగా...

ఈ క్రమంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి వ్యక్తిగతంగా రంగంలోకి దిగి, చెత్త తొలగించడం ప్రజలకు ఒక స్ఫూర్తిదాయక నిదర్శనం అయ్యింది. నగరంలో జరిగే బీచ్ క్లీనింగ్ కార్యక్రమాలు, ప్రజల చైతన్యంతో కలిసి విశాఖను మరింత ఆకర్షణీయంగా, పరిశుభ్రంగా మార్చడంలో కీలకంగా నిలవనున్నాయి.

# ఘనంగా శ్రీ త్యాగరాజ స్వామి వారి ఆరాధనోత్సవం



విశాఖపట్నం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

దేవాదాయ ధర్మాదాయశాఖ శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఆస్థాన నాదస్వర డోలు కళాకారుల బృందం సారధ్యంలో అంబికా బాగ్ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో గల కళ్యాణ మండపంలో ఘనంగా శ్రీ త్యాగరాజ స్వామి వారి ఆరాధన ఉత్సవం ప్రారంభమైంది ఈ కార్యక్రమాన్ని ఆలయ ఈవో కే శోభారాణి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు అనంతరం ఆమె ప్రసంగిస్తూ వాగ్గేయకారులైన శ్రీ త్యాగరాజ స్వామివారి సంకీర్తనలు గానం చేయడం ద్వారా పరమాత్ముని కటాక్షం లభిస్తుంది అని అన్నారు . శ్రీ త్యాగరాజ స్వామి వారి ఆరాధన ఉత్సవాన్ని నిర్వహిస్తున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఆస్థాన నాదస్వర డోలు కళాకారుల బృందాన్ని అభినందించారు . తదుపరి ఐ వివెల్ శాస్త్రి సంగీత సమితి వ్యవస్థాపకులు ఆ కొండి వెంకటరావు వారి శిష్య బృందంచే పంచరత్న సేవ గాత్ర కచేరి రూపంలో జరిగింది . ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ స్వాగతో పన్యాసంతో ప్రారంభమైన ఈ సంగీత సభలో దేవస్థానం డి ఈ సిహెచ్వి రమణ , ఏఈ సూరిబాబు , ఆలయ అర్చకులు , వేద పండితులు, శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఆస్థాన నాదస్వర డోలు విద్వాంసుల బృందం పి దయాకర్ , ఏ తిరుపతిరావు , కే జనార్ధన రావు , పి చిన్నారావు , ఏ సత్యం , వి తౌడు , ఎస్ రమేష్ , బివి రమణ , సిహెచ్ సాయికుమార్ , టి ఆదినారాయణ , సిహెచ్ వాసు , సంగీత కళాకారులు కళాభిమానులు పాల్గొన్నారు

# ఏయూలో ముగిసిన 'భారతీయ జ్ఞాన వ్యవస్థ' శిక్షణ

## -అనసూయ దేవికి అభినందనలు

గాజువాక,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆరు రోజుల పాటు జరిగిన 'భారతీయ జ్ఞాన వ్యవస్థ' జాతీయ స్థాయి శిక్షణా కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఉన్నత విద్యలో ప్రాచీన భారతీయ తత్వశాస్త్రం, సాంప్రదాయ జ్ఞానాన్ని పాఠ్యాంశాలుగా రూపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల సీనియర్ అధ్యాపకురాలు వై. అనసూయదేవి పాల్గొని విజయవంతంగా శిక్షణ పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య జి.పి. రాజశేఖర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. సింహాచలం, సెయింట్ ఆన్స్ ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి ఆమెను అభినందించారు.

# సిమ్ కార్డులు కేవైసీ లేకుండా ఇవ్వకండి - పెందుర్తి పోలీసుల హెచ్చరిక

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని మొబైల్ షాపులు మరియు రిటైల్ సెంటర్స్‌కు సరైన గుర్తింపు ధృవీకరణ (కేవైసీ) లేకుండా సిమ్ కార్డులు జారీ చేయవద్దని పెందుర్తి ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ తెలిపారు, ధృవీకరణ లేకుండా సిమ్ కార్డులు జారీ చేయడం సైబర్ నేరాలు, మోసాలు ఇతర చట్ట విరుద్ధ కార్యకలాపాలకు అవకాశాలను పెంచుతుందన్నారు. ప్రజల భద్రత కోసం ఈ అవగాహన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అటువంటి కేంద్రాలు ప్రభుత్వ నిర్దేశిత కేవైసీ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. వినియోగదారుల నుండి ఆధార్, ఓటర్ ఐడి, డ్రైవింగ్ లైసెన్స్ వంటి గుర్తింపు పత్రాలను పరిశీలించిన తర్వాత మాత్రమే సిమ్ కార్డులు జారీ చేయాలన్నారు. సరైన ధృవీకరణ లేకుండా సిమ్ కార్డులు జారీ చేస్తే, సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామనీ హెచ్చరించారు.పోలీసు శాఖ ప్రజలను, తమ వ్యక్తిగత వివరాలను అనవసరంగా ఎవరికీ ఇవ్వకుండా జాగ్రత్త వహించాలనీ, అనుమానాస్పద కార్యకలాపాలను గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# మహా కుంభాభిషేకం ఏర్పాట్లను పరిశీలించిన టిఎస్సార్

విశాఖపట్నం, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:



కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో 15న ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా ఆర్కే బీచ్ వద్ద జరగనున్న 41వ మహా కుంభాభిషేకానికి సంబంధించి ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ప్రతి ఏటా టిఎస్ఆర్ తన సొంత నిధులతో నిర్వహిస్తున్న ఈ మహా కుంభాభిషేకం సందర్భంగా కోటి ఎనిమిది లక్షల శివలింగాలకు అభిషేకాలు చేస్తారు. శనివారం సాయంత్రం వేదిక వద్ద ఏర్పాటు చేసిన శివలింగం వద్ద కొబ్బరికాయ కొట్టి సుబ్బరామిరెడ్డి పూజ చేశారు. మహా కుంభాభిషేకం సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చేసిన ఏర్పాట్లను టిఎస్ఆర్ పరిశీలించారు.

# డంపింగ్ యార్డ్ తక్షణమే తొలగించండి

## -16 గ్రామాల ప్రజలు 'వంటా-వార్పుతో నిరసన



గాజువాక,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త

జీవీఎంసీ 76వ వార్డు రామచంద్ర నగర్ గ్రామ సమీపంలోని డంపింగ్ యార్డ్‌ను తక్షణమే తరలించాలని డిమాండ్ చేస్తూ గత 7 రోజులుగా ప్రజల పోరాటం కొనసాగుతోంది. రాత్రి పగలు తేడా లేకుండా డంపింగ్ యార్డ్ గేటు వద్దే 16 గ్రామాల ప్రజలు, మహిళలు భారీగా నిరసన తెలుపుతున్నారు. ఐఎన్టీయూసీ నాయకులు మంత్రి రాజశేఖర్ ఈ పోరాటానికి మద్దతు తెలిపారు. 6 రోజులుగా మహిళలు ధర్నా చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమని విమర్శించారు. 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు వంటా-వార్పు కార్యక్రమాన్ని ప్రారంభించి, తాను ప్రజల పక్షానే ఉంటానని స్పష్టం చేశారు. ఆర్డీవో చర్చలు జరిపినప్పటికీ, తరలింపుపై స్పష్టమైన హామీ రాలేదు. దీంతో హామీ వచ్చే వరకు గేటు వద్దే 24 గంటల పహారా కొనసాగిస్తామని గ్రామస్థులు తెగేసి చెప్పారు. డంపింగ్ యార్డ్ వల్ల ఆరోగ్యం పాడవుతోందని, తక్షణమే స్పందించకపోతే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని గ్రామ కమిటీ ప్రతినిధులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పితాని భాస్కర్, వైద నారాయణరావు, రమణ, సత్యనారాయణ, 16 గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

# వాకర్స్ ఇంటర్నేషనల్ కొత్త కేబినెట్‌లో వంశీ చింతలపాటి

## యువతను సాధనలో నడిపించే "యూత్ చైర్ పర్సన్"గా నియామకం

(విశాఖపట్నం - ప్రభాత వార్త)



వాకర్స్ ఇంటర్నేషనల్ న్యూ కేబినెట్-2026లో వంశీ చింతలపాటి కృష్ణ వర్మను "యూత్ చైర్ పర్సన్"గా ఎన్నికించినట్లు ఆ సంస్థ ప్రకటించింది. 1986లో స్వర్గీయ సుంకర ఆళ్వార్ దాస్ స్థాపించిన వాకర్స్ ఇంటర్నేషనల్ 3.25 లక్షలకు పైగా సభ్యులు, 1650 శాఖలతో దేశ-విదేశాల్లో విస్తరించి, సామాజిక సేవలో ప్రసిద్ధి చెందింది.వంశీ 2018లో 'యూనివర్సల్ యూత్ వాకర్స్ క్లబ్' అధ్యక్షుడిగా ప్రారంభించి, 2019లో 'సర్వీసెస్ డైరెక్టర్', 2020లో 'జోనల్ చైర్మన్', 2022 నుంచి 'యూత్ చైర్ పర్సన్'గా సేవలందిస్తూ, అనేక సామాజిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వర్తించారు.వంశీ నేతృత్వంలోని 'యూనివర్సల్ యూత్' బృందాలు పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, సముద్ర తీరాల నుండి ప్లాస్టిక్ తొలగింపు, వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, "దిశ యాప్" అవగాహనా సదస్సులు వంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ, యువతను సామాజిక సేవకు ప్రేరేపిస్తున్నారు.వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డా. పి. రవిరాజు, పూర్వ అధ్యక్షులు డా. ఎస్. పి. రవీంద్ర, డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ ఆర్. మహేష్ తదితరులు వంశీకి అభినందనలు తెలిపారు.

# వైకాపా డ్రామాలను ఎండగట్టండి

## -నెయ్యి కల్తీ నిజమని 'సిట్' చెప్పినా బుకాయింపులా? -గాజువాక టీడీపీ సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్

గాజువాక, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త :



తప్పులు చేయడం, ఆపై బుకాయించడం వైకాపా నాయకులకు అలవాటుగా మారిందని తెలుగుదేశం పార్టీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ విమర్శించారు. శనివారం గాజువాక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో నెయ్యి కల్తీ జరిగిందని 'సిట్' నిర్ధారించినా, వైకాపా నేతలు ఇంకా డ్రామాలు ఆడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. వివేకా హత్య కేసు నుంచి నేటి వరకు ఆ పార్టీ అనుసరిస్తున్న తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలతో దూసుకుపోతుంటే, ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైకాపా సాగిస్తున్న ఈ 'పాపాలను' ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీఎన్టీయూసీ ఉపాధ్యక్షులు విల్లా రామ్మోహన్, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, అంజిబాబు, మనపురం గణపతి, ఎస్కే రహిమాన్, దొడ్డి సత్యారావు, కర్రీ దేశీంద్ర, కోరుకొండ పద్మ, ముద్రగడ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# బాటా శ్రీనివాస్‌ని పరామర్శించిన కేఎన్ఆర్




గాజువాక,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త

బీజేపీ మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గాజువాకకు చెందిన సీనియర్ నాయకులు బాటా శ్రీనివాసరావు రెండు రోజుల క్రితం గాజువాకలో రోడ్డు దాటుతుండగా ఆటో డీకొట్టడంతో క్రింద పడిపోయారు.ఈ ప్రమాదంలో పక్కటెముకలు గాయపడ్డాయి. విశాఖ సెవెన్ హిల్స్ హాస్పిటల్‌లో చేరి చికిత్స పొందుతున్నారు. వారిని బిజెపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక నియోజకవర్గం ఇంచార్జ్ కరణం̅ండ్డి నరసింగరావు, నాయకులు గూటూరు శంకరరావు, నాగేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ నిరంతరం పార్టీ కోసం కష్టపడి పని చేస్తూ,పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న బాటా శ్రీనుకి ఇలా ప్రమాదం జరగడం చాలా బాధాకరమని అన్నారు. వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు.అనంతరం డాక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# అమర జవాన్లకు ఘన నివాళి

## -గాజువాకలో భారీ జాతీయ పతాకంతో ర్యాలీ

గాజువాక, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త



దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ల త్యాగాలను స్మరిస్తూ జయభారత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "ఐ స్టాండ్ ఫర్ ది నేషన్ " కార్యక్రమం ఘనంగా జరిగింది. 'బ్లాక్ డే' సందర్భంగా వివిధ కళాశాలల విద్యార్థులు భారీ జాతీయ పతాకంతో గాజువాకలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్గిల్ యుద్ధంలో చేయి కోల్పోయిన వీర జవాన్ సుభాన్ షేక్ హాజరై యువతలో దేశభక్తిని నింపారు. అమరవీరుల స్మారకార్థం జెండా ఆవిష్కరించి, రెండు నిమిషాల మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. జవాన్ల త్యాగాల వల్లే మనం స్వేచ్ఛగా ఉన్నామని, అయితే నివాళి అర్పిస్తున్న సమయంలో కొందరు పౌరులు తమ పనుల్లో బిజీగా ఉంటూ గౌరవం ప్రకటించకపోవడం బాధాకరమని సుభాన్ షేక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ సుందర్ నేతాని, డాక్టర్ జీటీవీ రమేష్, చైతన్య కళాశాల ప్రిన్సిపల్ చంద్రమహాలక్ష్మి, అదిల్, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అమర వీరుల త్యాగాలను ఎప్పటికీ మరవలేమని నిర్వాహకులు స్పష్టం చేశారు.

# జిల్లా వైకాపా 'యాత' విభాగం అధ్యక్షుడిగా అండీబోయిన అప్పారావు



గాజువాక,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధ విభాగాల కమిటీలో భాగంగా.. 72వ వార్డు వినాయక నగర్‌కు చెందిన అండీబోయిన అప్పారావును జిల్లా యాత విభాగం అధ్యక్షుడిగా నియమించారు. అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు పార్టీ ప్రతినిధులు తెలిపారు.తన నియామకానికి సహకరించిన జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు కేకే రాజుకు, మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి, గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డికి అప్పారావు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో యాత విభాగం బలోపేతానికి, కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని ఆయన పేర్కొన్నారు. తనను నమ్మి బాధ్యతలు అప్పగించినందుకు పార్టీకి, తనకు అండగా నిలిచిన కార్యకర్తలకు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అప్పారావు నియామకం పట్ల స్థానిక నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# జై జవాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమర్ జవాన్లకు నివాళులు

ఆనందపురం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



జై జవాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్ లో ఆత్మహుతి బాంబు దాడిలో వీరమరణం పొందిన 40 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ పోలీస్ లను స్మరించుకుంటూ ఆనందపురం గ్రామంలో శనివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అమర జవాన్ లకు జోహార్ అంటూ నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం సిఐ సిహెచ్. వాసునాయుడు, ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ పప్పల పాపారావు, జై జవాన్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను, ట్రెజరర్ కుప్ప రామలక్ష్మి, సెక్రెటరీ కొట్టాడ రెడ్డి బాబు, కుప్ప గురువులు, శ్రీను, నరసింహమూర్తి పైడినాయుడు పాల్గొన్నారు.

# 16న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో ప్రతిష్టాత్మకంగా ఐ.ఎఫ్.ఆర్, మిలాన్, ఐయాన్స్-కాన్ క్లేవ్ ఆఫ్ చీఫ్స్ నిర్వహణ నేపథ్యంలో, ఫిబ్రవరి 16న నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరగాల్సిన "పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం" (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమం రద్దు చేయబడింది.పోలీస్ అధికారులు ఫిర్యాదుదారులను ఈ విషయాన్ని గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అందుచేత, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమం 16 న జరగబోదని అధికారులు వెల్లడించారు.

# ఏపీని గ్లోబల్ టూరిజం హబ్‌గా మార్చే దిశగా అడుగులు

## నేషనల్ ట్రావెల్ మార్ట్ విజయవంతంగా ముగియడంపై ఆనందం వ్యక్తం చేసిన మంత్రి కందుల దుర్గేష్



విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ (ఏడీటీవోఐ) సంయుక్తంగా విశాఖపట్నం వి కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఫిబ్రవరి 13,14 తేదీల్లో నిర్వహించిన నేషనల్ ట్రావెల్ మార్ట్ 2026 దిగ్విజయంగా ముగిసింది. ఈ క్రమంలో రెండవ రోజు పర్యాటక రంగ అభివృద్ధిపై అత్యంత కీలకమైన ప్యానెల్ చర్చలతో ఉత్సాహంగా సాగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం, అరకు, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతి వంటి 7 ప్రధాన యాంకర్ హబ్‌లను కేంద్రంగా చేసుకుని రాష్ట్ర పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు అవసరమైన ప్రణాళికలను ఆవిష్కరించారు. మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలతో ప్రధానంగా శక్తి పీఠాలు, ఆధ్యాత్మిక పర్యాటకంపై జరిగిన చర్చల్లో శ్రీశైలం వంటి ఆధ్యాత్మిక కేంద్రాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. పర్యాటక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ మరియు ఏడీటీవోఐ ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ టూరిజం విజన్ 2047పై రోడ్‌మ్యాప్‌ను ప్రవేశపెట్టారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం ద్వారా పెట్టుబడులను ఆకర్షించడం, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను పర్యాటక సేవలలో అనుసంధానం చేయడం వంటివి ఇందులో కీలకాంశాలు. ఆంధ్రప్రదేశ్‌ను డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు (డెస్టినేషన్ వివాహాలు) కేరాఫ్ అడ్రస్‌గా మార్చేందుకు "వెడ్ ఇన్ ఆంధ్ర" క్యాంపెయిన్ మరియు ఆంధ్ర వెడ్డింగ్ మార్ట్ వంటి వినూత్న కార్యక్రమాలను చేపట్టనున్నారు. త్వరలోనే ఏపీని ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని మంత్రి కందుల దుర్గేష్ శనివారం పేర్కొన్నారు.నేషనల్ ట్రావెల్ మార్ట్ విజయవంతంగా ముగియడంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్ లో ఏపీలోని పర్యాటక అందాలను దేశ, విదేశీ పర్యాటకులకు పరిచయం చేసే అంశంపై దృష్టి పెడతామని తెలిపారు.

# రోడ్డుపై మురుగు నీటి సమస్యకు పరిష్కారం

ఆనందపురం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:



మండలంలోని వెల్లంకి గ్రామం సమీపంలోని నేషనల్ హైవే సర్వీస్ రోడ్ లో మురుగు నీరు నిల్వ ఉండకుండా అధికారులు చర్యలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా మురుగు నీరు రోడ్డు మీదకు చేరడంతో పాదాచారులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం శనివారం ఆ పరిసరాలను పరిశీలించారు. మురుగు నీరు రోడ్డుపై నిలిచి పోవడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. నీరు డ్రైయిన్ లోకి వెళ్లడానికి అడ్డుగా ఉన్న చెత్త, చెదారాలను జేసీబీతో తొలగించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొంటామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్వో జి.శ్రీనుబాబు, నేషనల్ హైవేస్ ఇంజనీరు అబ్దుల్ కరీం, ఇరిగేషన్ ఏఈ విజయ్, నారాయణ విద్యాసంస్థల ప్రతినిధి హనుమంతరావు, చైతన్య విద్యాసంస్థల ప్రతినిధి కె.వి.రమణ, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాట్రాజు అప్పారావు, కె. శ్రీకాంత్ రాజు, అచ్చిబాబు, అప్పల రాము, మూర్తి, మడక శీను, కె. శ్రీనివాసరావు, కాకర సురేష్, పోతిన గోవింద్, పాలవలస అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పరవళ్లు తొక్కుతున్న 90వార్డు



విశాఖపట్నం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:

విమాన్ నగర్ కమ్యూనిటీ హాల్ నుండి విమాన్ నగర్ జంక్షన్ వరకు తారు రోడ్డు నిర్మాణము నిమిత్తం జీవీఎంసీ నిధులు సుమారు 48.50 లక్షల రూపాయలతో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గణబాబు సలహా సూచనల మేర 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణచే శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో వర్క్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, విమాన్ నగర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్, నాగు, బ్రహ్మేశ్వర రావు, సత్యం, శ్రీనివాస్ చౌదరి, గణేష్, రమేష్, విష్ణు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు నరవ పైడిరాజు, పోతల సతీష్, శ్రీనివాస్, హరి కృష్ణ, గోపాల రావు, మురళి, కూటమి నాయకులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 90వార్డ్ని ఇంత సుందరంగా తీర్చుదిదడుతున్న కార్పొరేటర్ బొమ్మిడి రమణకి కాలనీ వాసుల ఆనందంతో చెప్పట్లతో హర్షధ్వానాలు తెలియజేసినారు.

# భీమిలి జోన్ లో ఎల్ఆర్ఎస్ మంజూరు స్థలాలను పరిశీలించిన కమిషనర్

విశాఖపట్నం ,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



జీవీఎంసీ పరిధిలో గల అనధికారిక లేఔట్లలో ఎల్ఆర్ఎస్ పథకంలో స్థల యజమానులు దరఖాస్తు చేసిన స్థలాల యొక్క పూర్తి వివరాలను పరిశీలించి అనుమతుల మంజూరు ప్రక్రియ జరపాలని జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శనివారం ఆయన భీమిలి జోన్ లో సంగివలస అనిట్స్ కాలేజ్ సమీపంలో , బోయపాలెం చిలుకూరి గార్డెన్ లేఔట్ సమీపంలో కాపులుపాడ విలేజ్ నందు వేసిన అనధికారిక లేఅవుట్లలో ఎల్ఆర్ఎస్ అనుమతుల కొరకు దరఖాస్తు చేసిన స్థలాలను జీవీఎంసీ డిప్యూటీ సిటీ ప్లానర్ కె. వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ యు .రామకృష్ణ లతో కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ ముందుగా సంగివలస గ్రామంలో సర్వేనెంబర్ 70 / 6 లో అనధికారిక లేఔట్ నందు ఒక స్థలాన్ని , అలాగే బోయపాలెం చిలుకూరి గార్డెన్ లేఔట్ సమీపంలో గల కాపులుప్పాడ గ్రామం సర్వేనెంబర్ 137 / 3బి,3సి లో వేసిన అనధికారిక లేఔట్ లో ఎల్ఆర్ఎస్ అనుమతుల కొరకు దరఖాస్తు చేసిన రెండు స్థలాలను పరిశీలించి సంబంధిత వివరాలపై ఆరా తీసి డిసిపి ని అడిగి తెలుసుకున్నారు. ఎల్ఆర్ఎస్ పథకం గడువు ముగిసేలోగా వచ్చిన దరఖాస్తులను వెంటనే పూర్తిగా పరిశీలించాలని అలాగే అనధికారిక లే అవుట్ లలో వేసిన స్థలాలకు సంబంధించి అంతర్గత రోడ్లు మిగిలిన రోడ్లకు అనుసంధానం పై క్షుణ్ణంగా పరిశీలించి ఆయా దరఖాస్తులను త్వరితగతిన ఎల్ఆర్ఎస్ అనుమతుల మంజూరు ప్రక్రియ జరపాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు కమిషనర్ ఆదేశించారు .

vsp - 11_vsp - 11.qxd 2/15/2026 12:35 AM Page 1






# భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి: కలెక్టర్

(రాంబిల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త)
శివరాత్రి ఉత్సవాలకు పంచదారల ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ఎండోమెంట్ అధికారులకు ఆదేశించారు, పంచదారల పుణ్యక్షేత్రాన్ని శనివారం ఆమె సందర్శించారు, పుణ్య దారాల వద్ద క్షేత్రపాలకుడు శ్రీ ఉమా ధర్మ లింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు ఏర్పాటు చేసిన క్యూలైన్ల ను పరిశీలించారు, ఆలయానికి భారీగా తరలివచ్చే భక్తుల కోసం కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఎండోమెంట్ సహాయ కమిషనర్ సుధారాణి ఈవో తేజ కలెక్టర్ కు వివరించారు, భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని అందుకు తగ్గట్టు చర్యలు తీసుకోవాలని సూచించారు, ఆలయ ప్రాంగణంలో రెండు రోజులుగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నామని ఎంపీడీవో జై మాధవి, ఈవో చెప్పారు, అనంతరం కలెక్టర్ ఆలయంలోకి వెళ్లి పూజలు నిర్వహించి ప్రసాదములు స్వీకరించారు,కలెక్టర్ వెంట డిఆర్డిఏ పిడి సచిదేవి, డిఎల్డిఓ మంజుల వాణి, స్థానిక తహసిల్దారు ఏ. శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో బివిఎస్ రాజు తదితరులు ఉన్నారు.



## ఎస్.పి.బాలు మధురగీతాల పుస్తకం ఆవిష్కరణ

అనకాపల్లి రూరల్ ఫిబ్రవరి 14 :(ప్రభాతవార్త)
ప్రపంచ చలనచిత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్పీ బాలసుబ్రమణ్యం మధుర గీతాల పుస్తకాన్ని అనకాపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు బివి సత్యవతి శనివారం ఆమె కార్యాలయంలో ఆవిష్కరించారు. అనకాపల్లికి చెందిన విశ్రాంత డ్రాయింగ్ ఉపాధ్యాయులు, రాష్ట్ర ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డు గ్రహీత కోట సూర్యనారాయణ శాస్త్రి అవిరళ కృషితో ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం గానం చేసిన 48 వేల పాటలలో ఆణిముత్యాల్లాంటి 567 తెలుగు సినీ మధురగీతాలను ఎంపిక చేసి ముద్రణ చేయించారు. ఈ పుస్తకాన్ని శనివారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనకాపల్లి వాసి, రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు, రిటైర్డ్ డ్రాయింగ్ టీచర్ కోట సూర్యనారాయణ శాస్త్రి ప్రముఖ తెలుగు సినీ గాయకులు బాల సుబ్రహ్మణ్యం అభిమానిగా, వారు తెలుగు సినీ రంగానికి అందించిన విశేష సేవలకు గుర్తుగా ప్రజల మెచ్చిన మధుర గీతాలను సూర్యనారాయణ శాస్త్రి మాష్టారు ముద్రణ గావించడం ఎంతో గొప్ప విషయమని అభినందించారు.ఈ సందర్భంగా ఆమెను దుశ్శాలువా, పూల బొకేలను బాలు మధురగీతా లపుస్తకాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ సోషల్ సర్వీస్ కల్చరల్ అసోసియేషన్, అధ్యక్షులు ఘంటసాల గాయకుడు బల్ల నాగభూషణం, రొబ్బి మల్లేశ్వరరావు, బొడ్డు సోమరాజు, వెంకట రమణ మూర్తి, బెన్నాబత్తుల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



## సంజీవయ్య చిత్రపటానికి ఘన నివాళి అర్పించిన కలెక్టర్ విజయ్ కృష్ణన్

అనకాపల్లి ఫిబ్రవరి 14 :(ప్రభాతవార్త)
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105వ జయంతి వేడుకలు శనివారం కలెక్టర్ కార్యాలయంలో జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ సంజీవయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదన రెవెన్యూ అధికారి వై శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం

కశింకోట ,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త;
మండల కేంద్రమైన కసింకోటలో శనివారం శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ గౌరీ పరమేశ్వరులను కసింకోట గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. గ్రామంలో భారీ ఎత్తున విద్యుత్ అలంకరణ, విద్యుత్ తోరణాలు ఏర్పాటు చేశారు. రాత్రికి పలు స్టేజ్ ప్రోగ్రాములు, నేలవేషములు, కోలాటాలు, తోడ పెద్ద సేవలో, భజనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీల గోవింద సత్యనారాయణ, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ అచ్యుత దంపతులు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు, జిల్లా బిజెపి అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు,జనసేన పార్టీ ఇన్చార్జ్ భీమశెట్టి రామ్ కి తదితరులు శ్రీ గౌరీ పరమేశ్వరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరిని ఉత్సవ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి జ్ఞాపకాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు వేగి గోపికృష్ణ, కాండ్రేగుల సతీష్ కుమార్, వేగి దొరబాబు, పెంటకోట సుబ్బలక్ష్మి రాము, ఆడారి నర్సింగరావు, వేగి రామకోటి పాల్గొన్నారు. అనకాపల్లి డిఎస్పి ఎం శ్రావణి ఆదేశాల మేరకు కశింకోట సీఐ అల్లు స్వామి నాయుడు, ఎస్సైలు కే లక్ష్మణరావు, పి. మనోజ్ కుమార్, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.



## ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ ముందస్తు ఏర్పాట్లు..

- ఆరా తీస్తున్న రాష్ట హోం మంత్రి "అనిత"!

(నక్కపల్లి, ప్రభాతవార్త)
ఉత్తరాంధ్ర జిల్లాల భక్తుల కొంగుబంగారం ఉపమాక వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ ఉత్సవాలు ఈనెల 27వ తేదీన ప్రారంభం కానున్న సందర్భంగా ఉత్సవ ఏర్పాటుకు సంబంధించి ముందస్తుగా సిద్ధమవుతున్నారు. ఉపమాక వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రివర్యులు వంగలపూడి అనిత అసెంబ్లీ సమావేశాల్లో ఉన్నప్పటికీ ప్రతిరోజు అటు ఆలయ అధికారులతో ఇటు కూటమి నాయకులతో మాట్లాడుతూ ఆరా తీస్తున్నారు. రాష్ట్ర హోమ్ మంత్రి అనిత ఆదేశాల మేరకు అటు ఆలయ అధికారులు ఇటు కూటమి నాయకులు ముందస్తు ఏర్పాట్లపై చర్యలు మొదలుపెట్టారు. ఈ మేరకు శనివారం భక్తుల స్నానాల నిమిత్తం పుష్కరిణి సుభ్రపరిచి, జల్లు స్నానం ఏర్పాటు చేయడం, ఆలయం ముందు భాగంలో గతంలో కంటే పెద్దదైన జర్మన్ షెడ్ నిర్మించి క్యూ లైన్ లో ఉన్నటువంటి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడడం, మాడవీధులు శుభ్రపరచడం, కళ్యాణంరోజు మధ్యాహ్నం పెద్ద ఎత్తున జరిగే అన్నదాన కార్యక్రమానికి సంబంధించి పక్కాగా టెంట్లు ఏర్పాటు చేయడం, భారీ ఎత్తున ఆలయం తో పాటు జాతీయ రహదారి వరకు విద్యుత్ అలంకరణ, ఆలయానికి పుష్పాలంకరణ చేపట్టడం, ముఖ్యంగా మహిళా భక్తుల కోసం తాత్కాలిక టాయిలెట్స్ ఏర్పాటు చేసే విషయమై పూర్తిస్థాయిలో పరిశీలన చేశారు. ఈ మేరకు టీటీడీ ఏఈ శివరామరాజు కు పైన ఏర్పాటు చేసే ఏర్పాట్లు విషయమై పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి దగ్గరుండి చూపించి చర్చించారు. ఆయనతోపాటు ఏర్పాట్లు విషయమై గ్రామ సర్పంచ్ ప్రగడ వీరబాబు, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి శ్రీనివాసరావు, కొంకిపూడి దొరబాబు, టిడిపి యూత్ నాయకులు కొప్పిశెట్టి వాసు, తోలేటి శ్రీనివాస్, కాంట్రాక్టర్లు ఉన్నారు .



## దార్ల రవి అద్భుత రూపాలు.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)
మండలంలోని చిన్నదొడ్డిగళ్ళు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి మహా శివరాత్రి సందర్భంగా చెక్కపై రెండు శివలింగాలు మధ్యలో శివుని రూపాన్ని చెక్కాడు. ఇది తయారు చేయడానికి రెండు గంటల సమయం పట్టిందని దార్ల రవి శనివారం తెలిపారు.




## ఉర్దూ పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు

చోడవరం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:
చోడవరం ద్వారకానగర్లో ముస్లింలు నూతనంగా నిర్మించిన ఉర్దూ పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చోడవరంలో గల ద్వారకా నగర్ ను ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతామని చెప్పారు. అలాగే ఉర్దూ పాఠశాల అభివృద్ధికి కావలసిన సహాయ సహకారాలు కూడా అందిస్తామని పిల్లలు ఉర్దూ నేర్చుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ఉర్దూ నేర్చుకునేందుకు వీలుగా ఉండే పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈ పాఠశాలను నిర్మించిన ముస్లిం సోదరులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ, విశాఖపట్నం, చోడవరం, వడ్డాది, రావికమతం, గుల్లిపల్లి, కేజే పురం, ముస్లిం ప్రతినిధులు షేక్ మక్బూల్ అహ్మద్, షేక్ మున్నీర్ భాష, షేక్ ఆఫీస్ అఫ్జల్, షేక్ అలీ, షేక్ మేరా బి, షేక్ జాకీర్, షేక్ లాలు, షేక్ మీరాబాయి, షేక్ అబ్దుల్లా, షేక్ అబ్దుల్ రహమాన్, షేక్ అసిన్, షేక్ రెహమాన్, షేక్ దావీద్, షేక్ హుస్సేన్, షేక్ మోతి, షేక్ శ్రీను, వార్డ్ మెంబర్ టి శ్రీను, టిడిపి పట్టణ అధ్యక్షులు చిన్న, జనసేన పిఎసిఎస్ అధ్యక్షులు మోలి నాయుడు, యువ నాయకుడు నడు సుధాకర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## కార్యకర్తలకు అండగా వైఎస్ఆర్సిపిమాజీ మంత్రి గుడివాడ

చోడవరం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:
వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని మాజీ మంత్రి, చోడవరం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ చెప్పారు. ఇటీవల కాలంలో చోడవరం నియోజకవర్గంలో పలు వైఎస్ఆర్సిపి కుటుంబాలు కష్టాల్లో ఉన్న సంగతిని తెలుసుకున్న ఆయన శనివారం స్థానిక నాయకులతో కలిసి వారి కుటుంబాలను పరామర్శించే ఓదార్చారు. వారికి ఓదార్పును భరోసాను ఇచ్చారు. అంబటి రాంబాబు అక్రమ అరెస్టులు నిరసనగా సంఘీభావం తెలిపేందుకు వెళుతుండగా మార్గమధ్యంలో జరిగిన కారు యాక్సిడెంట్ లో సీనియర్ కార్యకర్త సత్య రావు కి స్వల్ప గాయాలు కావడంతో ఖండేపల్లి గ్రామం వెళ్ళి ఆయన్ని పరామర్శించారు.అలాగే చందు రాంబాబు వంటి కార్యక్రమానికి కూడా వెళ్లి వారిని పరామర్శించి ఓదార్చరు. ఈ సందర్భంగా మాజీమంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటాదని అధైర్యం చెందవద్దని చెప్పారు.ఈయనతో పాటు పార్టీ నాయకులు దేవరపల్లి సత్య, ఏడువాక సత్యారావు,నెప్రూూ తదితరులు పాల్గొన్నారు.



## నూకాంబికను దర్శించుకున్న జాయింట్ కలెక్టర్

అనకాపల్లి ఫిబ్రవరి 14 :(ప్రభాతవార్త)
ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారికి దేవస్థానంలో శనివారం నూతన జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు అమ్మవారి చిత్రపటం ప్రసాదం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యళ్ళశ్రీధర్, జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, కిషన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు జరగడం శంకర్రావు, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాండ్రేగుల రాజారావు ,మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి, యర్రవరపు సంతోష్ కుమారి భక్తులు పాల్గొన్నారు



## శివరాత్రికి సర్వం సిద్ధం శివాలయం వద్ద ఏర్పాట్లు పూర్తి

చోడవరం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:
మహాశివరాత్రి పర్వదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు చోడవరం మండలంలో అన్నిచోట్ల ఏర్పాట్లు చేశారు. చోడవరంలో వేంచేసి ఉన్న అతి పురాతన గంగ సహిత శ్రీ గౌరీశ్వర స్వామి వారి సన్నిధిలో ఇప్పటికే శివరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుగా ఆదివారం పెద్ద ఎత్తున ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉదయం నుంచి రాత్రి వరకు స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించనున్నారు. అలాగే అర్ధరాత్రి లింగోద్భవ అభిషేకాలు కూడా చేపడుతారు. ఈనెల 18 వరకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు. అలాగే చోడవరం మండలం వెంకన్నపాలెం లో గల శివాలయంతో పాటు మండలంలో వివిధ గ్రామాల గల శివాలయాల్లో కూడా శివరాత్రి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చోడవరం శివాలయంలో భక్తుల సౌకర్యార్థం వాసవి క్లబ్, వనిత క్లబ్ వారు భక్తులకు ఉచితంగా ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇటు దేవదాయ శాఖ అధికారులు, అటు పోలీసు వారు కూడా ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గా గూడూరు సురేష్ వ్యవహరిస్తుండగా, కార్య నిర్వహణ అధికారి ఎస్ వి సత్యనారాయణ మూర్తి పర్యవేక్షణ జరుపుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు గౌరవ అధ్యక్షునిగా, విజయనగరం రాజవంశీయులు, గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు ఆలయ ధర్మకర్తగా వ్యవహరిస్తున్నారు.

## శివాలయం వద్ద బందోబస్తు ఏర్పాటు చేసాం : సీఐ "మురళి"


(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)
శివరాత్రి సందర్భంగా మండలంలోని ఉపమాక గ్రామంలో ఉన్న శివాలయం వద్ద ఏర్పాటు చేశామని అందుకు సంబంధించి సీఐ మురళి శనివారం ఆ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆలయ నిర్వహకులతో మాట్లాడారు. ఆలయంలోకి ప్రవేశించే మొదటి దూరం దర్శనం అనంతరం తిరిగి బయటకు వచ్చే ద్వారం ఉన్నాయి ఇదే కాకుండా మూడో ద్వారం గుండా వెళ్లేటట్లు ఏర్పాట్లు చేసామని ఆలయ నిర్వహకులు తెలిపారు. దర్శనానికి వచ్చే వృద్ధులు మహిళలకు సహాయ సహకారాలు అందించేందుకు మహిళా పోలీస్ సిబ్బంది తోపాటు గ్రామ మహిళ సేవక్ సిబ్బంది కూడా అందుబాటులో ఉంటారని వివరించారు. ఆలయం వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు సహకరించాలని కోరారు



## నేడు లక్ష్మణమ్మ తల్లి తీర్థ మహోత్సవం

- వేలాది సంఖ్యలో తరలి రానున్న భక్తులు

అనకాపల్లి ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త)
విశాఖ ఉమ్మడి జిల్లాలో ప్రఖ్యాతిగాంచిన అనకాపల్లి మండలం వెంకిపాలెం గ్రామంలో కొలువై ఉన్న బాల పేరంటాలు శ్రీ లక్ష్మణమ్మ తల్లి 48వ తీర్థ మహోత్సవం శివరాత్రి పర్వదినాన ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ నిర్వాహకులు అప్పల సోమ నాయుడు తెలియజేశారు. సాధారణ రోజుల్లో సైతం గ్రామ దేవతగా కొలుస్తున్న వెంకుపాలెం గ్రామ ప్రజలు అమ్మవారి సన్నిధిలో ప్రతిరోజు లక్ష్మణమ్మ నీ నామం బ్రహ్మానందం.. నీ నామ విన్నవారికి పరమానందం.. నీ పలుకులు విన్నవారికి నిత్యానందం.. అను మృదు మధుర నామాలతో గ్రామస్తులు భజన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. ప్రతి ఏడాది మహాశివరాత్రి పర్వదిన రోజున అమ్మవారి తీర్థ మహోత్సవం మూడు రోజులు పాటు ఘనంగా నిర్వహిస్తారు. ఈ అమ్మవారు మహిమగల తల్లిగా, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా విశాఖ ఉమ్మడి జిల్లాల్లో ప్రాచుర్యం పొందడంతో శివరాత్రి రోజున జిల్లా నలుమూలల నుండి వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. ప్రధానంగా సంతానం కలగని వారు అమ్మవారిని వేడుకుంటే సంతానం కలుగుతుందని ఉమ్మడి జిల్లాల ప్రజలకు గట్టి నమ్మకం. మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్న సమారాధన జరుగుతుంది. ఈ సందర్భంగా సాంప్రదాయ పద్ధతిలో క్రీడలను ప్రోత్సహించాలని లక్ష్యంతో పలు క్రీడా పోటీలు, ముగ్గుల పోటీలు, అమ్మవారి గుడి వద్ద దీపారాధన, పలు సంస్కృతి కార్యక్రమాలు, బాణాసంచా వెలిగించినట్లు ఆలయ నిర్వహకులు అప్పలస్వామి నాయుడు తెలిపారు.



## మహా శివరాత్రికి శివాలయాలు ముస్తాబు

అనకాపల్లి ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త)
మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అనకాపల్లి పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న శివాలయాలను ఆలయ నిర్వాహకులు ముస్తాబు చేశారు. ఇప్పటికే ఆలయాలను విద్యుత్తు లైటింగ్ తో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. స్థానిక గవరపాలెం లో కొలువై ఉన్న శ్రీ బోగలింగేశ్వర స్వామి ఆలయం, కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న నీలకంఠేశ్వర స్వామి ఆలయం, వేల్పుల వీధి లో ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం, శారదా నది తీరాన ఉన్న ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం ఇలా తదితర ప్రాంతాల్లో ఉన్న శివాలయాల్లో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. శివునికి పంచామృతాభిషేకాలు, పాలాభిషేకం, విభూది అభిషేకాలు, రుద్రాభిషేకాలు తదితర పూజలు జరగనున్నాయి. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.



## రాజకీయాల్లో కొత్త వరవడి సృష్టించిన నారా లోకేష్

- మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్

అనకాపల్లి ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త)
దేశంలోనే వినూత్నమైన కొత్త వరవడితో శాసనసభ సమావేశాలు జరుగుతున్నప్పుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి విద్య ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ శాసనసభ్యుల కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశంలో ఏర్పాటు చేసి వారి వారి కుటుంబ సభ్యులు వివరాలు తెలుసుకోవడం వారి నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై ఒక రిపోర్టును శాసనసభ్యులకు అందజేయడం నారా లోకేష్ కే చెల్లిందని మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాన్ని భారతదేశంలో ప్రధాని మోడీ పార్లమెంటు సమావేశాలు జరిగినప్పుడు పార్లమెంటు సభ్యులు తో కలిసి విందు సమావేశాల్లో పాల్గొనేవారిని, దాన్ని ఆదర్శంగా తీసుకొని లోకేష్ మొట్టమొదటిసారిగా ప్రయోగాత్మంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. శాసనసభ్యుల కుటుంబ సభ్యులకు ఏనాడూ ఇటువంటి అవకాశాలు కలగలేదని, వారి కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ఉంటూ పిల్లల భవిష్యత్తు ఆలోచన వారితో పంచుకోవడం, వారి కుటుంబంలో ఆనందంతో పాటు ఇటువంటి అవకాశాలు కూడా ఉంటాయని వారికి ఆలోచన కలిగించిన వ్యక్తి నారా లోకేష్ అని నాగ జగదీష్ అన్నారు. లోకేష్ భవిష్యత్తు రాజకీయల కు మార్గదర్శకంగా ఉంటుందని నాగ జగదీష్ ఆశాభావం వ్యక్తపరిచారు



## మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన పంచదార్ల పుణ్యక్షేత్రం


(రాంబిల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త)
రాంబిల్లి మండలం పంచదారల పుణ్యక్షేత్రం మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబయింది, అనకాపల్లి జిల్లాలో చారిత్రక ఆలయంగా ప్రసిద్ధి చెందిన ఈ పుణ్యక్షేత్రం కి జిల్లా నలుమూలల నుంచి ఇక్కడికి భారీగా భక్తులు రావచ్చని అంచనాతో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు, ఆలయ ప్రాంగణంలో రాత్రికి జాగరణ ఉండే భక్తులకు దృష్టిలో పెట్టుకుని విద్యుత్ దీపాలు అమర్చారు, క్షేత్రపాలకుడు శ్రీ ఉమా ధర్మ లింగేశ్వర స్వామి ఆలయాని కి రంగులు, విద్యుత్తు దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు, రాధా మాధవ స్వామి ఆలయ ప్రాంగణంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే ఆకాశ ధార, భూగర్భ దార ల వద్ద మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు, ఆకాశ పుణ్యాదారల వద్ద ఆలయ ప్రాంగణంలో దర్శనమిచ్చే శివలింగాల పరిసరాలను శుభ్రపరిచారు, ఆలయ ఈవో కె. ఎస్. తేజ పురోహితులు ఆలయంలో శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చేశారు, ఆదివారం మహాశివరాత్రి ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు రావచ్చన అంచనాతో ఏర్పాట్లు పూర్తి చేశారు, ప్రసాదాలు, తాగునీరు, వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఈవో చెప్పారు, ఆలయానికి వచ్చే భక్తులు గాజువాక ఎలమంచిలి ప్రధాన రహదారిలో ధారాభోగాపురం వద్ద బస్సులు, ఆటోలు దిగి సుమారు అర కిలోమీటర్ దూరం నడుచుకొని పుణ్యక్షేత్రానికి చేరుకోవచ్చు, కొన్ని చిన్న వాహనాలు నేరుగా ఆలయం వరకు వెళ్తాయి, మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు జరుగుతాయని ఈవో చెప్పారు, పుణ్యక్షేత్రానికి తరలివచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిఐ సిహెచ్. నర్సింగరావు చెప్పారు, ముస్తాబైన శివాలయాలు మండలంలో లాలంకోడూరు, దిమిలి, వెల్చూరు, కట్టుబోలు, గోకివాడ గ్రామాల్లో శివాలయాలు ఉత్సవాలకు ముస్తాబు అయ్యాయి, గోకివాడ లో బయటపడ్డ శివలింగం వద్ద దశాబ్ద కాలంగా నిర్వాహకులు పిన్నమరాజు చంటి రాజు, పిన్నమరాజు కిషోర్ రాజు ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఆలయాల వద్ద అన్నసమారాధన కు ఏర్పాటులు చేశారు, ఆలయాల కు తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు, కొత్తపట్నం లో ఆదివారం జరిగే శివాలయ తీర్థ ఉత్సవాలకు మరియు సముద్ర స్నానాలకు ఏర్పాట్లు పూర్తి చేశారు.





## వీరమరణం పొందిన సైనికులకు ఘన నివాళులు...

ఎలమంచిలి ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:
మున్సిపాలిటీ పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్, యంగ్ రైడర్స్ యూత్ ఆధ్వర్యంలో దేశ సరిహద్దులు ఫిబ్రవరి 14,2019 సంవత్సరంలో పుల్వామా దాడిలో వీర మరణం పొందిన సైనికుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ పుష్పాంజలు ఘటించారు. ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ మహారాజ్, యంగ్ రైడర్స్ యూత్, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## శివరాత్రి పూజలకు సిద్ధమైన నీలకంటేశ్వరస్వామి

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



మహాశివరాత్రి ఉత్సవాలకు చికిలింత పంచాయితీ కరుదేవపాలెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ కామాక్షి సమేత నీలకంటేశ్వరస్వామి సిద్ధమైనదని, ఆలయ కమిటీ, గ్రామస్తులు తెలిపారు. 2024 సం. నిర్మించిన ఈ ఆలయం వద్ద ప్రతీ ఏడాది మహాశివరాత్రి రోజున పంచాయితీలో అన్ని గ్రామాలు నుండి భక్తులు వచ్చి నీలకంటేశ్వరస్వామిని దర్శించుకొని పూజలను చేస్తారు. చికిలింత, కొండలింగంపర్తి, పెదగర్రంగి, మద్దిబందల, దుర్గానగర్, వెంకటనగర్, లోతావారివీధి, ఇతర గ్రామాలు నుండి భక్తులు వస్తారని గ్రామస్తులు తెలిపారు.

## పేలిన ఆర్టీసీ బస్సు రెండు టైర్లు

### - డ్రైవర్ చాకచక్యంతో తప్పిన ప్రమాదం




**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

ఆర్టీసీ బస్సుకు రెండు టైర్లు పేలడం డ్రైవర్ చాకచక్యంగా ప్రయాణికులను కాపాడారు. వివరాలు ఇలా ఉన్నాయి రాజమండ్రి ఆర్టీసీ డిపో నుండి అదే డిపోకు చెందిన ఏ. పి. 39 యు. ఎన్. 2286 నెంబర్ గల బస్సు నర్సీపట్నంకు ఉదయం బయలు దేరింది. ఏలేశ్వరం మండలం జె. అన్నవరం గ్రామం వద్ద ఒక టైరు పేలిపోయింది. ఇంకో టైరు రాజవొమ్మంగి మండలం బోర్నగూడెం వద్ద పేలిపోవడంతో డ్రైవర్ చాకచక్యంగా 120 మంది ప్రయాణికులను అక్కడ దింపి బస్సు ను జడ్డంగి వరకూ తీసుకొని వచ్చారు. ప్రయాణికులను వేరొక బస్సులో పంపించారు. ఏలేశ్వరం వద్ద రమణయ్య పేట నుండి జె. అన్నవరం వరకూ ఆర్. అండ్ బి రహదారి వల్ల ఈ సమస్య ఏర్పడిందని ప్రయాణికులు తెలిపారు.

## ఎమ్మెల్యే చొరవతో విద్యుత్ ట్రాన్స్ పార్మర్ ఏర్పాటు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి కృషితో జడ్డంగి గ్రామంలో 100 కె. వి. సామర్థం గల నూతన విద్యుత్ ట్రాన్స్ పార్మర్ ను 13 తేదీన విద్యుత్ ఏ. ఇ కె. అబ్బాయిదొర పర్యవేక్షణలో సిబ్బంది ఏర్పాటు చేశారు. జడ్డంగి మార్కెట్ సమీపంలో 63 కె. వి. కెపాసిటీ గల నూతన విద్యుత్ ట్రాన్స్ పార్మర్ వల్ల ఈ పరిధిలో 100 విద్యుత్ వినియోగదారుల తరుచూ విద్యుత్ అంతరాయం ఇబ్బందులు పడుతున్న విషయంపై ఎమ్మెల్యే శిరీషాదేవి విద్యుత్ ఉన్నత అధికారులతో మాట్లాడి నూతన ట్రాన్స్ పార్మర్ ను ఏర్పాటు చేయించడంపై ప్రజలు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏ. ఇ. కె. అబ్బాయిదొర, జె. ఇ. శివకిరణ్, ఎల్. ఐ రమణ, లైన్ మెన్ రాజేష్, జె. ఎల్ యంలు శ్రీనివాస్ దొర, ప్రకాష్, రాఘవరెడ్డి విధులను నిర్వహించారు.

## రాజవొమ్మంగి శివాలయం వద్ద పూర్తయిన ఉత్సవ ఏర్పాట్లు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 14, ప్రభాత వార్త**



రాజవొమ్మంగి లో గల అతి పురాతన శివాలయం శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 15న మహా శివరాత్రి పర్వదినాన్ని పూజలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, ఏ. పి.ఐ.సి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. ఆలయానికి చేరుకోవడానికి మెట్లు మార్గం ప్రక్క నుండి కొండపైకి మోటార్ సైకిళ్లు, ఆటోలు తదితర వాహనాలు వెళ్ళటానికి సిసి రోడ్డు నిర్మాణం జరిగిందని రాజవొమ్మంగి సర్పంచ్ రమణి, ఎపి ఐసిసి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజవొమ్మంగిలో కొండ పై వెలసిన శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి రోజున అర్ధరాత్రి వేకువజామున నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, జరుగుతాయన్నారు. స్వామి వారి దర్శనార్ధం ఎటు వంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసామన్నారు. ఉదయం 11 గం.ల నుంచి ఆలయం ఆవరణలో అన్నసమారాధన నిర్వహణ కలదని చెప్పారు. సాయంత్రం 6గం. నుంచి స్వామి వారికి అమ్మవారికి కళ్యాణం ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసామని మన్నారు. కమిటీ సభ్యులు కూడా ఏర్పాట్లను మస్తున్నారని పెద్దిరాజు అన్నారు.

## వైభవంగా మత్స్యగుండం శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్ల పూర్తి

**హుకుంపేట,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త**





అంగరంగ వైభవంగా శ్రీ మత్స్య లింగేశ్వర స్వామి ఉత్సవ ఏర్పాట్లు. భక్తులకు అసౌకర్యం కలగకుండా నిర్వహణ ఏర్పాట్లు ఉండాలని జిల్లా కలెక్టర్,ఏ ఎస్ దినేష్ కుమార్, ఐంద్రిల జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజా ఆదేశాలు మేరకు జిల్లా అధికారుల సమన్వయతో స్వామి వారి దర్శనానికి ఏర్పాట్లు పూర్తి చేసామని ఇంచార్జ్ రెవెన్యూ డివిజన్ అధికారి, స్పెషల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏం వి ఎస్ లోకేశ్వరరావు తెలిపారు. జిల్లాకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్, తహసీల్దార్, హుకుంపేట సి.ఐ పోలీస్ శాఖ, లీఐటీడీ, ఎక్సైజ్ అధికారులు, ఆలయ కమిటీసభ్యులు,ప్రతినిధులు పాల్గొని మొదటిరోజు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసింది

**వి.ఆర్.పురం,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త**




ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని, వైసిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి.సత్తిబాబు, ఆర్.టి.ఎ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు.సత్యనారాయణలు ఆరోపించారు. శనివారం మండల కేంద్రం రేఖపల్లిలోని మాదిరెడ్డి.సత్తిబాబు నివాస గృహంలో, చిన్నమట్టపల్లి సర్పంచ్, వైసిపి సీనియర్ నేత పిట్టా.రామారావు అధ్యక్షతన ఆ పార్టీ మండల కమిటి సమావేశం జరిగింది. ఎమ్మెల్సీ అనంతబాబు, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి.ధనలక్ష్మి సూచనల మేరకు, ఆ పార్టీ కేంద్ర కార్యాలయం తాడేపల్లి నుంచి రాష్ట్ర పార్టీ పంపించిన పార్టీ ప్రధాన బాధ్యులు, పార్టీ అనుబంధ ప్రజా సంఘాల నాయకుల పేర్లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ గ్రీవెన్స్ అధ్యక్షులు ముత్యాల మురళి,జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలు, కోటం.జయరాజు, బందం.రాజు, వడ్డాణపు.చినరాజారావు, రేవు.బాలరాజు, గూటాల.ముత్యారావు, రేఖపల్లి ఎస్ సి కాలని యూత్ సభ్యులు రిషి రాజేంద్ర, రవీంద్ర, ముత్యాల.జైరాజు, సున్నం.రాజు, పండా.బుచ్చిరాజు, గుంపెనపల్లి.వీరయ్య, గుజ్జా.రాజేశ్వరి, గుంపెనపల్లి.చైతన్య, ముత్యాల.సుమన్, ఆసు.లక్ష్మణ్, సోడి.రాజుబాబు, సోడె.చిరంజీవి, గణిత్రి.రామకృష్ణ, కడుపు.సాయి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ అతిథి గృహం నిర్మాణానికి శంకుస్థాపన..

### - రూ.25 లక్షలు మంజూరు చేసిన జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర

**ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 14, (ప్రభాతవార్త)**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో జిల్లా పరిషత్తు అతిథి గృహం నిర్మాణానికి జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర శనివారం శంకుస్థాపన చేశారు. కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులు ప్రారంభించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఎంతో కాలంగా ఇక్కడకు వచ్చే అతిథుల కోసం, అధికారుల సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం కోసం ప్రత్యేకంగా ఓ భవనం ఉండాలని అదే జిల్లా పరిషత్ లో భాగమై ఉంటే బాగుంటుందని తన ఆలోచనలకు ఈరోజు అంకురార్పణ జరిగిందన్నారు. జిల్లా పరిషత్ పాత ప్రాంగణంలోనే నిర్మాణం చేపట్టాలని దీని కోసం ప్రత్యేకంగా రూ.25 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ అతిథి గృహం నిర్మాణం జరిగితే ఇక్కడకు వచ్చేవారు ఎంతోమంది అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఉపయోగపడుతుందన్నారు. పర్యాటకంగా ముంచంగిపుట్టు వచ్చే పర్యాటకులకు ఈ భవనం అద్దెకిచ్చి జిల్లా పరిషత్తు ఆదాయం కూడా పెంచుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. తాను జిల్లా పరిషత్ చైర్పర్సన్ గా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి ఈరోజు వరకు



ప్రజల అవసరాల మేరకు ప్రాధాన్యత క్రమంలో తన నిధులను కేటాయించడం జరుగుతుందన్నారు. తాను కేటాయిస్తున్న ప్రతి రూపాయి మోలిక వసతుల కల్పన కోసమే ఎక్కువ నిధులు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆంధ్రప్రదేశ్ లో సచివాలయాలతో సహా అన్ని చోట్ల మోలిక వసుతుల కల్పన కోసమే ప్రభుత్వం నిరంతరం కృషి చేసిందన్నారు. జడ్పీ గెస్ట్ హౌస్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేలా చూడాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భాగ్యవతి, కించాయపుట్టు పంచాయితీ సర్పంచ్ సుభాష్, సుజన కోట సర్పంచ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంగడ.రమేష్, ఏనుగురాయి పంచాయతీ సర్పంచ్ నర్సింగరావు, జోలాపుట్ ఎంపిటిసి కమల, సుజన కోట ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాంగి పద్మా రెడ్డి, సీనియర్ నాయకులు, జి. సన్యాసిరావు, రాజారావు, అర్జున్, జయదేవ్, రాంప్రసాద్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత. యువజన విభాగం జిల్లా నేత జెవివిఎన్ మూర్తి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ అరబీరు జగబంధు, తిరుపతిరావు, బుద్ధ, రిటైర్డ్ టీచర్ ప్రసాద్ రావు పడాల్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా మన్యంలో శివాలయాలు ముస్తాబు

### - ఆలయాలు వద్ద భారీ ఏర్పాట్లు

**పాడేరు,ఫిబ్రవరి14,. ప్రభాతవార్త:**



మహాశివరాత్రి సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న శివాలయాలు భక్తుల పూజలు అందుకోవడానికి ముస్తాబు అయ్యాయి. శివాలయాలు నిర్వాహకులు ఆలయాలను ప్రత్యేక రంగులతో,విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా అలంకరించారు. ఉత్తరాంధ్ర జిల్లాల ప్రముఖ పుణ్యక్షేత్రం మత్స్య గుండం మహాశివరాత్రి సందర్భంగా భక్తుల దర్శనార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. అలాగే జిల్లా కేంద్రం పాడేరు గిరి క్షేత్రం శ్రీ ఉమానీలకంటేశ్వర ఆలయాన్ని ప్రత్యేక రంగులతో అలంకరించి విద్యుత్ దీపాలతో ఆకర్షణీయంగా భక్తుల సౌకర్యార్థం శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చేసారు. అలాగే పాత పాడేరు స్వయంభూ శ్రీ గౌరీ నీలకంటేశ్వర స్వామి వారి ఆలయాన్ని ప్రత్యేక రంగులతో శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు చేసారు. అలాగే జిల్లా కలెక్టర్ బంగ్లా ఎదురుగా ఉన్న శ్రీ త్రిలింగేశ్వర స్వామి వారి ఆలయాన్ని శివరాత్రి ఉత్సవాలకు ప్రత్యేకంగా ముస్తాబు చేసారు. కిందంగి కొలుపుట్ట ఆలయంలో ప్రత్యేకంగా ఉత్సవాలకు ముస్తాబు చేసారు. అలాగే సంగోడి శివాలయం లో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేసారు. మహాశివరాత్రి ఉత్సవాలకు మన్యంలో ఉన్న శివాలయాలు ముస్తాబు కావడంతో ఎక్కడా ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ ఆలయాలు నిర్వాహకులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. నేడు మహాశివరాత్రి సందర్భంగా భక్తుల పూజలు అందుకోవడానికి పరమేశ్వరులు సిద్ధంగా ఉండటంతో శివాలయాలు శివనామ స్మరణతో మారుమ్రోగనున్నాయి

## యువతకు వాలీబాల్ కిట్ పంపిణీ చేసిన దుమంతి

**కొయ్యూరు ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**



క్రీడలు మానసిక ఆరోగ్యాన్ని, శారీరక దృఢత్వాన్ని కలిగించడమే కాక, యువత మధ్య సంబంధ బాంధవ్యాలను పెంపొంది స్తుందని దాత, రెవెన్యూ శాఖ అధికారి సుమంత్ సత్య నారాయణ అభిప్రాయపడ్డారు. శనివారం మండలంలోని చింతవానిపాలెం గ్రామ యువతకు వాలీబాల్, నెట్ పంపిణీ చేసిన దుమంతి సత్యనారాయణ అటుపై ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల వలన క్రమశిక్షణ, ఆరోగ్యం, ఐక్యత, శరీర ధారుడ్యం కలుగుతుందని అంతేకాకుండా సమాజంలో మంచి గుర్తింపు కూడా వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుమంతి రామకృష్ణ, చింతవానిపాలెం గ్రామస్తులు ఎంపీటీసీ కూనిశెట్టి మల్లి ఖార్జున్ మరియు యువత పాల్గొని క్రీడా సామాగ్రి యే కాకుండా గ్రామ పిల్లలకు స్టడీ మెటీరియల్ కూడా పంపిణీ చేస్తున్న దుమంతి సత్యనారాయణను అభినందించారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన కొయ్యూరు శివాలయం

**కొయ్యూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



మండలంలోని కొయ్యూరు గ్రామంలో అతి పురాతన ఆలయమైన శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి ఆలయం ఈ నెల 15న మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు సిద్ధం చేశారు. 15వ తేదీ తెల్లవారుజామున 3 గంటల నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు, మహాభిషేకాలు ప్రారంభమవు తాయని, అనంతరం భక్తులకు దర్శన ఏర్పాట్లు ఉంటాయని,ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా మహాశివరాత్రి ఉత్సవాలను మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శనేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం చుట్టుపక్కల గ్రామాల నుంచి అనేక మంది భక్తులు హాజరవుతుంటారని, ఈసారి శివరాత్రికి ముందు రోజు శని త్రయోదశి రావడం మరింత ప్రత్యేకతను సంతరించుకుందని పేర్కొన్నారు. మహాశివరాత్రి రోజు ఉదయం అభిషేకాలు, దర్శనాల అనంతరం భక్తులకు భారీ ఎత్తున అన్నసంతర్పణ, ప్రసాద వితరణ కార్యక్రమాలు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు కమిటీ వెల్లడించింది. అలాగే భజనలు, కోలాటం కార్యక్రమాలు మూడు రోజులు జరుగుతాయని. శివరాత్రి సాయంత్రం స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించబడుతుందన్నారు. మండలంలో అతిపెద్ద శివాలయంగా పేరుగాంచిన ఈ ఆలయానికి వేలాదిమంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు కమిటీ పేర్కొంది. ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులందరూ క్రమశిక్షణ పాటించి సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## పుల్వామా దాడిలో అమరవీరులైన వీర జవాన్లకు నివాళులు..!

**కూనవరం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



పోలవరం జిల్లా కూనవరం మండలం టేకులబోరు గ్రామంలో విక్టోరియా మాంటిస్సోరి హైస్కూల్ ప్రిన్సిపాల్ విక్కి సింగ్, వైస్ ప్రిన్సిపాల్ రూబీ సింగ్, ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14 బ్లాక్ డే ప్రకటించిన నేపథ్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పుల్వామా దాడిలో అమరవీరులైన వీర జవాన్లకు ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పిస్తూ టేకుల బోరు నుండి కూనవరం వరకు ర్యాలీ నిర్వహించారు. పాఠశాలలో వీర జవానుల యొక్క గొప్పతనాన్ని చాటి చెబుతూ డాక్టర్ విక్టోరియా సింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఒక స్కిట్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విక్కి సింగ్, వైస్ ప్రిన్సిపాల్ రూబీ సింగ్‌లు మాట్లాడారు. అనంతరం విద్యార్థులు పలు ఉపన్యాసాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైసిపి అనుబంధ విద్యార్థి విభాగం అధ్యక్షులుగా బొడ్డు.జ్ఞానేశ్వర్

**వి.ఆర్.పురం,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త**



వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం మండల అధ్యక్షులుగా బొడ్డు.జ్ఞానేశ్వర్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం వైసిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి.సత్తిబాబు, ఆ పార్టీ ఆర్.టి.ఐ విభాగం జిల్లా నాయకులు బొడ్డు.సత్యనారాయణ లు జ్ఞానేశ్వర్ నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ మాట్లాడారు. తనపై నమ్మకం, విశ్వాసంతో పార్టీ కల్పించిన పదవికి న్యాయం చేస్తానన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అనంత బాబు, రంపచోడవరం కో.ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తానన్నారు.

## అంగరంగ వైభవంగా శివలింగం ప్రతిష్ట

### - ముఖ్య అతిథిగా హాజరై నరాష్ట జానపద కళలు. సృజనాత్మక అకాడమీ చైర్మన్ డా. గంగులయ్య దంపతులు

**పాడేరు,ఫిబ్రవరి14, ప్రభాతవార్త:**



పాడేరు మండలం. కిండంగి. పంచాయితీ. కిండంగి గ్రామంలో పురాతనంగా వెలిసి ఉన్న. పురాతనమై నటు వంటి కోలుపుట్ట లో అంగరంగ వైభవంగా శివలింగం ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. శివలింగ ప్రతిష్టలో ముఖ్య అతిథిగా. రాష్ట్ర జానపద కళలు. సృజనాత్మక అకాడమీ. పాడేరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ డా!! వంపూరు.గంగులయ్య గ్రామస్తులతో కలిసి శుభ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నిర్వహించటం మంచి శుభ పరిమాణం ఇంతటి శుభకార్యములో భాగస్వాములు చేసినందుకు. గ్రామస్తులందరికీ ధన్యవాదములు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో . జిసిసి డైరెక్టర్ టీడీపీ. బొర్రా నాగరాజు.(సర్పంచ్. శ్రీ లక్ష్మి విశ్వనాధ్. దంపతులు) (రమణమూర్తి రత్నకుమారి దంపతులు ఎంపీపీ) కూడ. సత్యనారాయణ (మాస్టర్) (ఎస్.సూర్యనారాయణ వెంకటలక్ష్మి దంపతులు మాజీ సర్పంచ్)కూడా నూకరాజు. కూడా.మల్లు రాజుసతీష్ కుమార్ జగదీష్.భూపాల్ జనసేన పార్టీ నాయకులు. వెంకటరమణ చిరంజీవి మాణిక్యం. ప్రతాప్(వైస్ ప్రెసిడెంట్) జ్ఞానవతి కూడా. సింహాచలం, కూడా.చిరంజీవి, పాంగి. వాసు.అఖిల్ కుమార్, శర్బా. నాగరాజు.చలం అరుణ్ కుమార్, పాంగి.సింహాచలం. కూడా అప్పలరాజు,. మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## మహాశివరాత్రి సందర్భంగా పాడేరు నుంచి ప్రత్యేక బస్సులు

**పాడేరు,ఫిబ్రవరి14, ప్రభాతవార్త**



ఏపీఎస్ఆర్టీసీ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డిపో నుండి మత్స్య గుండం జాతర కు ఈనెల తేదీ 15 తేదీ నుంచి 16 తేదీలలో 20 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నామనీ పాడేరు ఆర్టీసీ డిపో మేనేజర్ పి.శ్రీనివాస్ పేర్కొన్నారు. గత సంవత్సరం లాగానే టిక్కెట్ ధర పాడేరు నుండి మత్స్యగుండమునకు 30 రూపాయలు మరియు పాడేరు నుండి మఠం జంక్షన్ కు 20 రూపాయలు నిర్ణయించడం జరిగుందన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం ఈ యొక్క స్పెషల్ బస్సులకు కూడా వర్తింప చేస్తునాన్నని కావున మహిళ ప్రయాణికులు ఈ యొక్క బస్సులలో ప్రయాణించే సౌకర్యం ఉంది.కావునా మహిళలు తప్పనిసరిగా ఆధార్ కార్డును లేదా రేషన్ కార్డును వెంట తెచ్చుకోవాలని ఆ యొక్క కార్డులను కండక్టర్లకు చూపించి స్త్రీ శక్తి టిక్కెట్ పొందవచ్చు అని డిఎం సూచించారు. ప్రయాణికులను కంట్రోల్ చేయుటకు తాత్కాలిక బస్సు పాయింట్లను మరియు కంట్రోలర్స్ను పాడేరు నందు పాత బస్టాండ్ వద్ద మరియు మెయిన్ బస్ స్టాండ్ బయట ఐటీడీఏకు ఎదురుగా మరియు మత్స్యగుండం లో ప్రత్యేక తాత్కాలిక బస్సు షెల్టరు బస్సులు పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిఉందన్నారు. కావున భక్తులు ఈ యొక్క అవకాశం వినియోగించుకోవలసిందిగా డిఎం శ్రీనివాస్ కోరారు.

## జిల్లా స్థాయి చెస్ పోటీలకు ఈ నెల 17న ఎంపికలు

### - క్రీడాకారులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి:

**పాడేరు,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 17వ తేదీన క్రీడల ఎంపికలు నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు నిర్వహించనున్నా మని అల్లూరి జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్మోహన్ రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో శాఫ్ లీగ్స్ చదరంగ జిల్లా స్థాయి క్రిడల ఏంపికలు జరుగుతుందని ఆయన తెలిపారు. క్రీడల పట్ల ఆసక్తి, ప్రతిభ గల విద్యార్థినీ విద్యార్థులు చదరంగం (చెస్) పోటీలకు 17.న ఉదయం 9.గంటల నుండి పాడేరు గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గ్రౌండ్ నందు ఈ క్రిడల ఎంపికలో పాల్గొన వచ్చని ఆయన అన్నారు.13,15 మరియు 17 సంవత్సరాల వయస్సు కలిగి ఆశక్తి గల ఉత్సహ వంతులు అల్లూరి జిల్లా కు సంబందించిన విద్యార్థిని విద్యార్థులు మాత్రమే పాల్గొనాలని ఆయన స్పష్టం చేశారు.ఇతర జిల్లాకు సంబందించిన వారికీ అనుమతించబడ దని ఆయన అన్నారు. ఎంపికలో పాల్గొనే వారు తప్పనిసరిగా ముందుగానే ఆన్‌లైన్ ద్వారా పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ జిల్లా స్థాయి పోటీలలో కనబరిచిన (గెలిపొందిన)వారికీ రాష్ట్ర స్థాయి శాఫ్ లీగ్ చదరంగ పోటీలలో జిల్లా తరుపున పాల్గొంటారన్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా నమోదు చేసుకోవాలి. ఇందుకు సంబందించిన వివరాలు సంప్రదించుటకు మొబైల్ నంబర్లు 6303193400 మరియు 9000274225 ను సంప్రదించాలని ఆయన సూచించారు.

## వాలీబాల్ జాతీయ స్థాయి పోటీలకు అల్లూరి జిల్లా విద్యార్థి ఎంపిక

**పాడేరు,ఫిబ్రవరి13, ప్రభాతవార్త**





అల్లూరి జిల్లా నుండి స్పోర్ట్స్ ఆదారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం అనకాపల్లిలో జరిగిన రాష్ట్ర వాలీబాల్ జట్టు ఎంపికలో అల్లూరి జిల్లా, జి.మాడుగుల మండలం నుర్మతి బాలికల ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న మినుముల దేవకుమారి రాష్ట్ర జట్టుకు ఎంపిక య్యింది. ఈనెల 16 నుండి అమరావతిలో జరుగనున్న ప్రత్యేక శిక్షణలో పాల్గొని, 23వ తేదీ నుండి పశ్చిమ బెంగాల్ కలకత్తాలో జరుగనున్న జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో మినుముల దేవకుమారి ప్రాతినిధ్యం వహించనుంది. ఈ నేపథ్యంలో పాడేరు ఏ.టీ.డబ్ల్యూ.ఓ అఖిల జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్ర జట్టుకు ఎంపికైన మినుముల దేవకుమారిని, శిక్షకులను అభినందించారు.

## అన్న జ్ఞాపకార్థం.. తమ్ముడి వితరణ..!

**కొయ్యూరు ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**



అన్న జ్ఞాపకార్థం తమ్ముడు సేవా కార్యక్రమం నిర్వహించిన అరుదైన సంఘటన ఇది. మండలంలోని కంటారం గ్రామానికి చెందిన క్రీ.శే. గాడి పాత్రునాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా అతని తమ్ముడు, మండల వైసీపీనేత గాడి సత్యనారాయణ, అలాగే తమ్ముడి కుమారులు గాడి మురళి, నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ప్రజల సౌకర్యార్థం కంటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రామాలయం, రాజులు బాబు గుడి, సచివాలయంలతో పాటు, బి.కొత్తూరు గ్రామానికి సిమెంటు కుర్చీలు వితరణగా అందించారు. అన్నయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా తమ్ముడు సేవా కార్యక్రమం చేపట్టడంపై పలువురు అభినందిస్తున్నారు.

ong-8_ong-8.qxd 2/15/2026 12:35 AM Page 1



## సర్వం సిద్ధమైన దారమఠం ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

**గొలుగొండ ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



మహాశివరాత్రి ఉత్సవాలకు శ్రీ ఉమా ధార్ మల్లేశ్వర స్వామి ఆలయం దారమఠం సర్వాంగ సుందరంగా సిద్ధమైంది. ఆదివారం సోమవారం మంగళవారం మూడు రోజులు నిర్వహించే శివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు అధికారులు, నిర్వాహకులు తెలిపారు. భారీ విద్యుత్ అలంకరణతో ఆలయ ప్రాంగణం ఆలయం జలపాతాలు వద్ద వెలుగొందుతున్నాయి. భారీగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు సిద్ధం చేసినట్లు తెలిపారు. అలాగే ఆర్టీసీ భక్తులకు సరిపడా బస్సులను నడిపేందుకు ఇప్పటికే ట్రైన్ రన్ కూడా నిర్వహించారు. మండల పరిషత్ రెవిన్యూ పోలీస్ శివరాత్రి ఏర్పాట్లు నిమగ్నమై సర్వం సిద్ధంగా ఉంచారు. తాగునీరు వైద్య సదుపాయం సహాయక చర్యలు ఎమర్జెన్సీ సేవలు అన్ని శాఖల సమన్వయంతో సిద్ధం చేసినట్లు ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు తెలిపారు. భక్తులకు ఆలయం వద్ద కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కూడా ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. శివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులు తలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రదేశాల్లోనే వాటిని విడవాలని సూచించారు. దార మల్లేశ్వర స్వామి అనుగ్రహం కటాక్షం పొందేందుకు వేలాదిగా తరలివచ్చే భక్తులు అప్రమత్తంగా వ్యవహరించి తోటి భక్తులతో ఉండాలని కోరారు. అధికారులు ఆలయ అధికారులు నిర్వాహకులు అన్ని విధాల భక్తులకు అండదండగా ఉంటారని ఎక్కడ అసౌకర్యం కలిగిన తక్షణమే తెలియజేయాలని అన్నారు. క్యూలైన్లు దర్శనం అన్ని క్రమబద్ధంగా జరిగేందుకు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భక్తులు సహకరించి భక్తిశ్రద్ధలతో ఉమా ధార మల్లేశ్వర స్వామిని కొలుచుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ పి రామారావు, నిర్వాహకులు గెడ్డం ఆనంద్, గెడ్డం నా



## నూకతాత పండగ సక్రమంగా జరిగేటట్లు సహకరించండి : సీఐ "మురళి"

**(నక్కపల్లి ప్రభాతవార్త)**



అత్యంత ప్రతిష్టాత్మకంగా మత్స్యకారుల కులదైవం అయిన నూకతాత పండగ సందర్భంగా భక్తులందరూ సక్రమంగా జరిగేటట్లు పోలీసులకు సహకరించాలని సిఐ జూరెడ్డి మురళి కోరారు. మహాశివరాత్రి పురస్కరించుకొని అత్యంత వైభవంగా జరిగే నూకతాత పండుగ విషయమై సిఐ మురళి గ్రామ ఉత్సవ నిర్వహణ హ కమిటీ తోపాటు గ్రామస్తులతో మాట్లాడారు 16 17 తేదీల్లో జరిగే నూకతాత పండుగ సందర్భంగా గ్రామ పూజారి ఊరేగింపు కొనసాగే నాలుగు కిలోమీటర్లు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని అందుకు అందరూ సహకరించాలని సూచించారు. పండగ నేపథ్యంలో భారీగా కాల్ చెయ్ మందు గుండు సామగ్రి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతూ వాహన పార్కింగ్ సంబంధించి దారి మళ్లింపు పైన గ్రామస్తులతో మాట్లాడారు. ఈ పండుగ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు వస్తారన్న ఉద్దేశ్యము తో పోలీసు నిబంధనలు కఠినంగా ఉంటాయని సహకరించాలని కోరారు. మండల స్థాయి అధికారులతో పాటు వైద్య సిబ్బంది, ఫైర్ సిబ్బంది తో సిఐ మాట్లాడారు. ప్రధానంగా సముద్ర స్థానాల విషయంలో పలు హెచ్చరికలు జారీ చేశారు. ఇందు కు సంబంధించి తీరంలో గజ ఈతగాలను కూడా సిద్ధం చేశామని అటువంటి అవసరం లేకుండా లోతు ప్రదేశాలకు వెళ్లకుండా ప్రజలు సహకరించాలని ఈ మేరకు సీఐ కోరారు. ఆయనతోపాటు ఎస్సై సన్నీ బాబు తదితరులు ఉన్నారు.

## దళితుల ఆశలకు ద్రోహం చేసిన వైసీపీ ప్రభుత్వం


**(రాంబిల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త)**



రాంబిల్లి మండలం పంచదారల గ్రామంలో దళిత రైతుల భూములను గత వైసిపి ప్రభుత్వం దోచుకుందని కూటమి నాయకులు ధ్వజమెత్తారు, దళిత రైతులు ఆందోళన చేస్తున్న దీక్ష శిబిరం వద్దకు వెళ్లి వైసీపీ నాయకులు ఎలమంచిలి నియోజకవర్గ ఇంచార్జ్ కరణం ధర్మశ్రీ పరామర్శించడానికి వెళ్లి కూటమి నాయకులపై ఏనిపోని అబద్దాలు మాట్లాడుతున్నారని అన్నారు, మమ్ములను మా నాయకుడును స్థానిక శాసనసభ్యుడు సుందరపు విజయ కుమార్ పై దుష్ప్రచారం చేయడంపై మండిపడ్డారు, పంచదారల సర్వేనెంబర్ 2 లో గత ప్రభుత్వం లో ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి ఆక్రమంగా గ్రావెల్ తవ్వి వ్యవసాయానికి పనికిరాకుండా చేయడం వలన డి పట్టా భూముల్లో స్థానిక వైసీపీ కార్యకర్తలు ప్రైవేట్ లేఅవుట్లుగా వేసి అమ్ముకునేలా చేయడం వల్ల క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చిన అధికారులకు ఈ విషయం తెలిసి దళితుల డిపట్టాలు రిజ్యూమ్ ( రద్దు)చేశారు, తప్పు ఇందులో ఎవరి ప్రమేయం లేదని విలేకర్ల సమావేశంలో టిడిపి మాజీ ఎంపీపీ పినపంతవాద వెంకటేశ్వరరావు (దినుబాబు) అన్నారు, మీ ప్రభుత్వంలో భోగాపురం గ్రామంలో సర్వే నంబర్ 315, 316, 317 భూములను నివాసానికి పనికి రావని తెలిసి కూడా పునరావాసానికి కేటాయించారని అన్నారు, అందుకే రద్దు చేసిన సర్వే నెంబర్ 2 లో గల భూమిని సీతపాలెం, కృష్ణం పాలెం గ్రామాల పునరావాసానికి ప్రభుత్వం కేటాయించిందని అన్నారు, మీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు చోడవరం నియోజకవర్గంలో భూములను కబ్జా చేసినప్పుడు మీ పార్టీలో జరిగిన రచ్చను అప్పుడే మర్చిపోయారా అని గుర్తు చేశారు, దళితుల గురించి ప్రేమ వలక బోస్తున్న మీరు రాంబిల్లి మండలంలో దళితుల భూములను ఎవరు కాజేసి అనుభవిస్తున్నారో, ఎవరు దళితులను మోసగించారో చర్చకు మీరు సిద్ధమా అని అన్నారు, మా కూటమి ప్రభుత్వం లో వారి సంక్షేమం, అభివృద్ధి చూసి ఓర్వ లేక మీరు మీ నాయకులు ఇష్టం వచ్చిన అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు, మా నాయకుడు సుందరపు విజయ కుమార్ దళిత రైతులకు అన్యాయం చేయబోరని, నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్చార్జ్ కందుకూరు ప్రసాద్, సాగునీటి సంఘం అధ్యక్షుడు ఉమ్మడి సూరిబాబు, హై స్కూల్ కమిటీ చైర్మన్ మరువు రెడ్డి సూరి ప్రారావు పాల్గొన్నారు.

## శివ జాగరణకు వేళాయే...

**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త )**



శివరాత్రి పురస్కరించుకొని మండలంలో పలు శివాలయాలు ఉత్సవాలకు ముస్తాబయ్యాయి.ఎస్ రాయవరం శివాలయం బుర్లేశ్వర స్వామి సర్వసిద్ధి లింగేశ్వర స్వామి. పెద్ద ఉప్పలం బ్రహ్మణ లింగేశ్వర స్వామి.దార్లపూడి వరహాలింగేశ్వర స్వామి. వేమగిరి కాశీ విశ్వేశ్వర స్వామి ఉమా లింగేశ్వర స్వామి పెద్ద గుమ్మలూరు ఉమాలింగేశ్వర స్వామి.పలు ఆలయాలు శివరాత్రి ఉత్సవాలకు ఆలయాలు ముస్తాబయ్యాయి ఆదివారం రుద్రాభిషేకములు జాగరణ అనంతరసోమవారం ఉదయం సముద్ర ని పుణ్య స్నానాలు ఆచరిస్తారు. ఆదివారం ఉదయం నుంచి భక్తులతో శివాలయంలో ప్రత్యేక పూజలు లింగోద్భవన కాలంఅనంతరం రుద్రాభిషేకములు రుద్రహోమములు శివాలయంలో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని జాగరణచేస్తారు.

## సాయి మెరైన్ కంపెనీలో సోషల్ యాక్టివిటీస్ రూరల్ డెవలప్మెంట్ వారి అవగాహన కార్యక్రమం


**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త )**



మండలం లో శనివారం రేవు పోలవరం సాయి మెరిన్ కంపెనీ సోషల్ యాక్టివిటీస్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో సాయి మెరైన్ ఎక్స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ టు గుడివాడ వారి సౌజన్యంతో మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఎలమంచిలి వారి సహకారంతో ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వర్కర్స్ కి పోష్ యాక్ట్ 2013 మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటర్నల్ కమ్యూనిటీ యొక్క పనితీరుపై డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ అనకాపల్లి సార్వ్ వారిచే పనివేళలో మహిళలపై సంభవించు లైంగిక వేధింపులు, నివారణ చర్యలు సంబంధించిన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్యానెల్ లాయర్ ఎం ఎల్ ఎస్ ఏ ఎలమంచిలి కోర్టు టి .సూరిబాబు, పేరా లీగల్ వాలంటీర్స్, ఫ్యాక్టరీ మేనేజ్మెంట్ మరియు హెచ్ ఆర్ మేనేజర్ అశోక్ పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పని కల్పించండి. సిపిఎం నేత అప్పలరాజు

**(ఎస్ రాయవరం ఫిబ్రవరి 14 ప్రభాతవార్త)**



ఎస్.రాయవరం మండలలో ధర్మవరం అగ్రహారం గ్రామానికి చెందిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ఉపాధి కూలీల తరుపున శనివారం ఏపీవో ఎరకయ్య కు వినతి అందజేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ ధర్మవరం అగ్రహారం గ్రామంలో ఉపాధి కూలీలకు పని కల్పించాలని కోరుతూ ధర్మవరం అగ్రహారం గ్రామంలో గల వ్యవసాయ పనులు లేక పోవడం చేత, ఆదాయం లేక పస్తులతో జీవిస్తున్నారు, వేంటనే వ్యవసాయ కూలీల యొక్క పరిస్థితిని, పేదరికాన్ని అర్థం చేసుకొని వ్యవసాయ కూలీలకు వెంటనే ఉపాధి పనులు కల్పించి ఆదుకోవాలని అయన కోరారు.

## అన్ని రంగాలకి అనుకూలంగా ఏర్పాటు చేసిన బడ్జెట్ : జనసేన రాష్ట్ర నేత "బోడపాటి '

**'(నక్కపల్లి, ప్రభాతవార్త )**



రాష్ట్ర శాసనసభ లో శనివారం ప్రవేశపెట్టిన 2026 27 ఆర్థిక బడ్జెట్ స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి అడుగులు వేస్తూ అన్ని వర్గాలకు అనుకూలంగా తయారుచేసిన బడ్జెట్ అని ఇటువంటి బడ్జెట్ ఎన్నడు చూడలేదని అది ఒక్క విజినరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కే చెందిందని జనసేన రాష్ట్ర కార్యదర్శి ,సివిల్ సప్లై కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బోడపాటి శివ దత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,రాష్ట్ర విద్యామంత్రి నారా లోకేష్ల ఆశయం 2047 నాటికి అన్ని రంగాల్లోనూ రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి సాధించాలనే ఏకైక లక్ష్యంతో ఈ బడ్జెట్ కు బాటలు వేశారని అన్నారు. సుమారు మూడులక్షల 32వేల 205 కోట్ల రూపాయల బడ్జెట్ అన్ని శాఖలకు కేటాయించడం సంతోషదాయకమని, దానితోపాటు ప్రధానమైన విద్య వ్యవసాయ పంచాయతీ రాజ్ రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పించడం మరింత అభివృద్ధికి బాటలు వేసినట్లు కనిపిస్తుందని అన్నారు. ఇది ఒక భాగం అయితే రానున్న మూడు సంవత్సరాల్లో విద్యుత్ చార్జీలు పెంచేది లేదని శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర బడ్జెట్ తోపాటు వ్యవసాయంగా బడ్జెట్ ను ప్రవేశపెట్టడం పట్ల ఆర్థిక మంత్రి కేశవులు ,వ్యవసాయ మంత్రి అచ్చం నాయుడు లకు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా ముగిసిన ఐదవ దివ్యాంగుల రాష్ట్ర స్థాయి పోటీలు.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త )**





విశాఖపట్నం కేంద్రంగా గోపాల్ పట్నంలో మూడు రోజులు పాటు జరిగిన రాష్ట్రస్థాయి దివ్యాంగుల పురుషులు మహిళలు వాలీబాల్ పోటీలు ఘనంగా ముగిసాయి. ఈ పోటీలకు రాష్ట్రంలోని 18 జిల్లాల నుంచి సుమారు 225 పురుషులు 20 మంది మహిళా క్రీడాకారులు పారా వాలీబాల్ స్టేట్ మీట్ లో పాల్గొన్నారు. మూడు రోజులు పాటు నిర్వహించిన పోటీల్లో విజేతలుగా తొలి మూడు స్థానాలను విజయనగరం, అనకాపల్లి , బాపట్ల జిల్లాలు కైవసం చేసుకున్నాయి. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన వారితోపాటు మహిళా విజేతలను పారా వాలీబాల్ అసోసియేషన్ తరఫున, ఫిబ్రవరి 25 నుండి 28 వరకు జరగనున్న మీరట్, ఉత్తరప్రదేశ్ 14వ నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలకు పంపించడం జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షులు బోడపాటి శివదత్ తెలిపారు. 5వ సిట్టింగ్ పారా వాలీబాల్ స్టేట్ మీట్ ను విజయవంతంగా నడిపించినందుకు అసోసియేషన్ సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. 5వ పారా సిట్టింగ్ వాలీబాల్ స్టేట్ మీట్ ముగింపు కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా డిసిసిబి ఛైర్మన్ కోన తాతారావు , విఎమ్ ఆర్ డి ఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ , డిప్యూటీ మేయర్ దల్లి గోవిందు రాజు , విశాఖ పశ్చిమ జనసేన నాయకులు బెహరా భాస్కర్ , డైరెక్టర్ రాజా , టిడిపి విశాఖ పస్చిమ నాయకులు టిడిపి యువనేత మోర్య సింహ, కార్పోరేటర్ సాధిక్ , ప్రముఖ వ్యాపారవేత్త ఆంజనేయ రెడ్డి , పాయకరావుపేట టిడిపి నాయకులు వ్యాపారవేత్త ఇందుకూరి రవి వర్మ , జనసేన నాయకురాలు విశాఖ మార్కెటింగ్ డైరక్టర్ లతా వర్మ , నరేంద్ర రాష్ట్ర కార్యదర్శి రామస్వామి నాయకులు మాట్లాడుతూ ఇటువంటి పోటీలు విశాఖపట్నంలో జరగడం సంతోషిదాకమని జాతీయస్థాయిలో రాణించాలని పిలుపునిచ్చారు .

## వైభవంగా సత్యన్నారాయణ స్వామి ఉంజల్ సేవ

**అనకాపల్లి.పిబ్రవరి14: ప్రభాత వార్త)**



అనకాపల్లి లో ప్రసిద్ధి చెందిన దేవాదాయ ధర్మదాయ శాఖ సుంకరమెట్ట శ్రీ సూర్యనారాయణ సత్యనారాయణ స్వామి వారి దేవాలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి 2 వ ఊంజల సేవ కార్యక్రమం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ భీమరశెట్టి రామ్కి పాల్గొన్నారు... ఈ సందర్భంగా కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ పూజారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి, వేద ఆశీర్వచనం చేశారు.. కమిటీ సభ్యులు సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు.. ప్రతి నెల రెండవ శనివారం ఈ కార్యక్రమం జరుపుతున్నామని ఆలయ చైర్మన్ తెలిపారు... ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ భీమర్శెట్టి రాంకీ గ మాట్లాడుతూ ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేయడం ద్వారా ప్రజలకు మంచి జరుగుతుందని , దేవాలయం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మురళిని సత్కరించారు. ఆలయ ఈవో మురళి, దేవస్థాన చైర్మన్ బొడ్డేడ మురళి, ఆలయ ధర్మకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు, కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## అంగరంగ వైభవంగా మహాశివరాత్రి మహోఉత్సవాలు

**పాడేరు,ఫిబ్రవరి14, ప్రభాతవార్త:**







పాడేరు గిరి కైలాస క్షేత్రంలోఅంగరంగ వైభవంగా మహాశివరాత్రి మహో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవరోజు పార్వతీ పరమేశ్వరులు ఉత్సవ విగ్రహాలు పల్లకీ ఊరేగింపు ఉత్స్నవ శనివారం సాయంత్రం ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు సిహెచ్ రమాదేవి,ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం,ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు ఆధ్యాత్మిక సేవా బృంద సభ్యులు ముకుందరావు,కొండలరావు,శివరాత్రి శ్రీనివాస్,కొమ్మోజి వెంకటరమణ, పర్యవేక్షణలో ఘనంగా పార్వతీ పరమేశ్వరులు ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు వివిధ కళాకారుల నృత్య ప్రదర్శనలో మేళతాళాలతో ఘనంగా ఊరేగింపు కార్యక్రమం పాడేరు పట్టణంలో నిర్వహించారు.ఈ పల్లకీ ఊరేగింపు కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల సీతారామ శాస్త్రి,పాడేరు వైస్ ఏంపీపి గంగపూజారి శివకు మార్, పాడేరు ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు, కమిటీ సభ్యులు శివరాత్రి శ్రీనివాస్ కుమార్,కొమ్మోజి వెంకటరమణ,బొడ్డు ముకుందరావు,సిద్దినాతి కొండలరావు, యాదగిరి శ్రీనివాసరావు, కొట్టగుల్లి పోతురాజు, బాబురావు, ఆధ్యాత్మిక బృంద సభ్యులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరా ద్వారా నేరాలను పర్యవేక్షించిన పోలీసులు.!

**(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)**



నక్కపల్లి సర్కిల్ పరిధిలో సీఐ జూరెడ్డి మురళి ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరా ద్వారా మండలంలోని ఉపమాక నుంచి జానకయ్య పేట వరకు నేరాలు విషయంలో పర్యవేక్షించారు. ఆ సమయం లో ఇద్దరు వ్యక్తులు బహిరంగంగా మద్యం తాగుతున్నట్లు గుర్తించారు. గుర్తించిన ఇరువురు వ్యక్తులపై చర్య తీసుకోవడం జరుగుతుందని సీఐ మురళి శనివారం తెలిపారు.

## మహాదేవుడు ఆలయంలో మహాశివరాత్రి వేడుకలకు సన్నాహాలు

**అడ్డతీగల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



అడ్డతీగల మండలం తిమ్మాపురం గ్రామ శివారులో ఉన్న మడేరు వాగు వద్ద మహాదేవుడు దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పూజలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సంగం శ్రీకాంత్ తెలిపారు.ఆలయానికి వచ్చిన భక్తులు మోటార్ సైకిళ్ళు, ఆటోలు తదితర వాహనాలు పోలీసు లు కమిటీ వారు కేటాయించిన ప్రదేశాల్లో పెట్టుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ మహాదేవుడు ఆలయంలో మహాశివరాత్రి రోజున అర్చకులచే వేకువజామున నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, జరుగుతాయన్నారు. స్నాన ఘట్టాలు ఏర్పాట్లు, స్వామి వారి దర్శనార్థం ఎటు వంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసామన్నారు. ఉదయం 11 గం.ల నుంచి ఆలయం ఆవరణలో అన్నసమారాధన నిర్వహణ కలదని చెప్పారు. రాత్రికి గోవిందా గోవింద కార్యక్రమం. ఆర్కెస్ట్రా. బాణసంచా కాల్చడం వంటి ఏర్పాట్లు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేస్తున్నారని శ్రీకాంత్ తెలిపారు.

## హుదూద్ తుఫాన్‌కు మరమ్మతుకు గురైన చెక్ డ్యామ్‌ను బాగుచేయండి

### - మహ ప్రభో... గిరి రైతులు విన్నపం.

**డుంబ్రిగుడ,: ఫిబ్రవరి: 14: (ప్రభాతవార్త)**



మండలంలోని కితలంగి పంచాయతీలోని పాడి గ్రామంలోని అప్పటి సర్పంచ్ వంతల. సద్దు చొరవతో 2011 లో చెక్ డ్యామ్ ను నిర్మించడం జరిగిందని, 2014లో సంభవించిన హుదూద్ కారణంగా చెక్ డ్యాం కాల్వ మరమ్మతుకు గురైందని ఆ గ్రామ రైతు వయ్యాబారికి చిన లక్ష్మణుడు తెలిపారు. అయితే 2023లో పాడేరు ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారికి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేయడం జరిగిందని ఎం.జి. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ద్వారా ఎస్.ఎం.ఐ ఇంజనీరింగ్ అధికార్లు మరమ్మతు నిమిత్తం రూ 9.75 లక్షలు మంజూరు చేసారని కాని ఇప్పటివరకు అధికార్లు పట్టించుకోలేదని ఈ చెక్ డ్యాం వల్ల పాడి, దేవలం గ్రామాల్లో ఉన్న 105 ఎకరాల పంట పొలాలకు నీరు ఉపయోగపడేదని ప్రస్తుతం చెక్ డ్యాం మరమ్మతు చేయక పోవడం వల్ల రైతులకు సాగినేరు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గత ఏడాది కితలంగి ప్రస్తుత సర్పంచ్ స్వయంగా మరమ్మతులు చేస్తానిని హామీ ఇచ్చి ఇప్పటివరకు పట్టించుకోలేదని చెప్పారు. అదే విధంగా అరకు ఎస్.ఎం.ఐ ఇంజనీరింగ్ అధికారులను అడిగితే సరైన స్పష్టత ఇవ్వటం లేదని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ అధికారిణి దృష్టి సారించి రైతులకు సాగునీరు అందించే విధంగా తోడ్పాటు నివ్వగలరని రైతులు కోరుతున్నారు.స్థి...

## నక్కి గాట్టి రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి

### - ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్

**డుంబ్రిగుడ: ఫిబ్రవరి: 14: (ప్రభాతవార్త)**



మండలంలోని రంగిలి సింగి పంచాయతీ వాకపల్లి రోడ్డు జంక్షన్ నుంచి ఒరిస్సా సరిహాసద్దు వరకు రోడ్డు పనులు ప్రారంభించాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి. సూర్యనారాయణ మాట్లాడుతూ వాకపల్లి జంక్షన్ నుంచి ఒరిస్సా పాదువ.మీదగా సుమారు కీల్లో మీటరు దూరం వరకు రోడ్డు మంజూరు చేయాలి.ఆంధ్ర.ఒరిస్సా సరిహద్దు ప్రాంతాల్లో ప్రజలు నిత్యం భయాంకరమైన్న రాళ్ల తో ఏర్పాడి నమట్టి రోడ్డు పై ప్రయాణం చెయ్యవలసిన పరిస్థితి నెలకొందని తక్షణమే కూటమి ప్రభుత్వం స్పందించి వాకపల్లి జంక్షన్ నుంచి ఒరిస్సా సరిహద్దు వరకు రోడ్డు మంజూరు చేసి .నిధుల కేటాయించి నిర్మాణ పనులు చేయాలనీ ప్రభుత్వ నికి ఆయన కోరారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. ఆ పంచాయతీ ఉప సర్పంచ్ కొర్ర.దాసుబాబు. ఆ గ్రామ గిరిజనులుపి. డొంబు.పి.మోహన్ దాస్.వి..కేశవ్ పంచాయతీ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా గ్రామ సర్వేయర్స్ యూనియన్ ఎన్నికలు

### : అధ్యక్షులుగా అడపా స్వామినాయుడు ఎన్నిక:

**పాడేరు,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



విలేజ్ సర్వేయర్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యం లో అల్లూరి జిల్లా గ్రామ సర్వేయర్స్ యూనియన్ ఎన్నికలును జిల్లా ఎలక్షన్ ఆఫీసర్ లకే బాలంనాయిడు,అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ జన్ని బాలకృష్ణ ఆధ్వర్యం లో పాడేరు లో శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆడిటోరియం నందు నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికలలో 11 మండలాల గ్రామ సర్వేర్లు పెద్ద మొత్తంలో పాల్గొని ఎన్నికలను విజయవంతం చేసారన్నారు. ఈ ఎన్నికల సమావేశం లో గత కార్యక్రమాలపై సమీక్ష మరియు ప్రస్తుత గ్రామ సర్వేయర్ల సమస్యలు,గ్రామ సర్వేయర్స్ కు ప్రభుత్వ హామీలుమరియు పలు అంశాలపై పెద్దఎత్తున చర్చలు నిర్వహించాలన్నారు. .అనంతరం నిర్వహించిన ఎన్నికలలో ఇద్దరు అధ్యక్ష పదవికి పోటీపడగా, కార్యదర్శి పదవికి ఇద్దరు మరియు సహాయకార్యదర్శి పదవి కి ఇద్దరు పోటీ వాడటం తో పాటుగా కోశాధికారి పదవికి కూడా ఇద్దరు పోటీపడటం జరిగిందని అన్నారు.ఈ ఎన్నికల్లో అధ్యక్షత పదవికు 7 ఓట్ల మెజారిటీతో అడపా స్వామినాయుడు గెలుపొందగా కార్యదర్శి పదవి 13 ఓట్లతో పి.మణికంఠ గెలుపొందారు. సహాయ కార్యదర్శి 69 ఓట్ల మెజారిటీ తో యం. ఏలీయా గెలుపొందారు. కోశాధికారి పదవి 11 ఓట్ల మెజారిటీ తో ఎస్.రాజేష్ గెలుపొందారు. సలహాదారులుగా టమికే శివ శంకర్ బాబు,ఉపాధ్యక్షులు శివరాజ్ కుమార్,స్పోర్ట్స్ మరియు కల్చరల్ కార్యదర్శి దెబుగున్న,ఆర్గనైజింగ్ కార్యదర్శి బాలరాజునాయుడు,మహిళ కార్యదర్శి సుజాత,లీగల్ అండ్ డిస్ప్లినరీ కార్యదర్శి చంటి బాబు, వెల్ఫేర్ కార్యదర్శి వీరయ్య,కమ్యూనికేషన్ మరియు ఐటి సెక్రటరీ చంద్ర శేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగిందన్నారు. ఈ ఎన్నికలు ఎటువంటి ప్రలోభాలకు రాగద్వేషాలు లేకుండా ఎటువంటి రాజకీయ ప్రలోభాలకు తావు ఇవ్వకుండా స్వతహాగా గ్రామ సర్వేయర్స్ స్వచ్ఛందం గా పాల్గొని తమ విలువైన ఓట్లను వినియోగించుకొని ఎన్నుకోబడటం జరిగిందన్నారు.

## ప్రభుత్వం గిరిజనుల అటవి సంపద తునికాకు టెండర్లను పిలవాలి : సిపిఎం

**వి.ఆర్.పురం,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త**

ప్రభుత్వం ఎజన్సిలోని గిరిజనుల అటవి సంపద తునికాకు (బీడి ఆకు) ప్రూనింగ్ (మండకొట్టుడు) పనుల టెండర్లను తక్షణమే నిర్వహించాలని, సిపిఎం పోలవరం జిల్లా కార్యాదర్శి బొప్పిన.కిరణ్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని రామవరం గ్రామంలో వడ్లాది.రమేష్ అధ్యక్షతన సిపిఎం జిల్లా కార్యవర్గ అత్యవసర సమావేశం జరిగింది. సమావేశంలో కిరణ్ పాల్గొని మాట్లాడారు. తరతరాలుగా గిరిజనులకు ఆర్థిక వనరుగా ఉన్న తునికాకు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. దీంతో గిరిజనులు ప్రకృతి నుండి తమకు లభించే రూ.కోట్లాది రూపాయల సంపదను కోల్పోవాల్సి వస్తుందని ఆయన వాపోయారు. ప్రభుత్వం తక్షణమే తునికాకు టెండర్లు పిలిచి, ప్రూనింగ్ పనులు చేపట్టాలని ఆయన కోరారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం.రాజులు, వల్లపు.వెంకట్, జిల్లా కమిటీ సభ్యులు మేకల.నాగేశ్వరరావు, సోయం. చినబాబు, పాయం.సీతారామయ్య, పులి .సంతోష్ కుమార్, బాబు.బొర్రయ్య, మండల నాయకులు పంకు.సత్తిబాబు, కారం.సుందరయ్య, పోడియం.లక్ష్మణ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### - జడ్జి మురళీ గంగాధరరావు

**చింతూరు ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**



చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రంపచోడవరం జిల్లా జడ్జి యం. మురళీ గంగాధర్ రావు పేర్కొన్నారు. చింతూరులోని గిరిజన బాలిక ఉన్నత పాఠశాలలో శనివారం సాయంత్రం వివిధ చట్టాలపై అవగాహన కల్పించడానికి మండల న్యాయ సేవాధికార సంస్థ ఏర్పాటు చేసిన న్యాయ సదస్సులో ముఖ్యఅతిథిగా అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడు తూ ముఖ్యంగా బాల్య వివాహాలు, ఫోక్సో చట్టం, అక్షరాస్యత, బాల కార్మిక వ్యవస్థ, గృహహింస తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చింతూరు ఎస్సై రమేష్, మండల న్యాయ సేవాధికార సంస్థ న్యాయవాదులు ఇల్లా చిన్నారెడ్డి, మడివి రవితేజ, ధర్ముల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఒడిషాలో రోడ్డు ప్రమాదం

### సారిపల్లికి చెందిన డ్రైవర్ శ్రీనివాసరావు మృతి -పదిమంది యాత్రికులకు గాయాలు -విషాదంగా మారిన తీర్థయాత్ర



నెల్లిమర్ల ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

ఒడిశాలోని బాలాసోర్ జిల్లాలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదం విజయనగరం జిల్లాలో విషాదం నింపింది. నెల్లిమర్ల మండలం సారిపల్లి గ్రామం నుంచి కాశీ యాత్రకు బయలుదేరిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు బాలాసోర్ - భద్రక్ రోడ్డులో వంతెనను ఢీకొనడంతో బస్సు డ్రైవర్, సరిపల్లి గ్రామానికి చెందిన నడిపే న శ్రీనివాసరావు అక్కడికక్కడే మృతి చెందాడు. బస్సులో ప్రయాణిస్తున్న 40 మందిలో పదిమందికి తీవ్ర గాయాలై సమీప ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. సారిపల్లి కి చెందిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఈనెల 2వ తేదీన 40 మంది యాత్రికులతో కాశి బయలుదేరి వెళ్ళింది. కాశీలోని కాశీ విశ్వేశ్వర స్వామి దర్శనం ముగించుకొని కలకత్తా నుంచి పూరి ఆలయానికి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. బస్సులో విజయనగరం, సారిపల్లి, కొండవెలగాడ, పారసాం గ్రామాలకు చెందిన భక్తులు ఉన్నట్లు సమాచారం. సంఘటన వార్తను తెలియగానే సారిపల్లి నుంచి సుమారు పదిమంది మృతుని బంధువులు, బస్సు యజమాని బంధువులు ఇక్కడి నుంచి బయలుదేరి వెళ్లారు. బస్సు ముందు భాగం పూర్తిగా పాడవడంతో యాత్రికులను ఇక్కడకు తీసుకువచ్చేందుకు ప్రత్యామ్నాయ బస్సును ఏర్పాటు చేశారు. బాలాసోర్ జిల్లా కంతవాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సారిపల్లిలో విషాదం. ఒడిస్సాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సారి పల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ నడిపేన శ్రీనివాసరావు (58) దుర్మరణం చెందడంతో ఆయన కుటుంబంలోనూ, గ్రామంలోనూ తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. శ్రీనివాసరావు కుమారుడు పురుషోత్తమరావు కూడా 8 నెలల క్రితం కాశీ యాత్రకు వెళ్లిన బస్సులో డ్రైవర్గా పనిచేస్తూ, రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. అప్పుడు కుమారుడు, ఇప్పుడు తండ్రి ఒకే రీతిలో కాశి యాత్ర సమయంలో రోడ్డు ప్రమాదాల్లో దుర్మరణం చెందడం యాధృచ్ఛికమే అయినప్పటికీ ఆ కుటుంబానికి తీరని శోకం మిగిల్చింది. మృతుడు నడిపేన శ్రీనివాసరావు పెద్ద కుమారుడు హరీష్ జిల్లాలోని భోగాపురం పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ప్రమాదంలో శ్రీనివాసరావు మృతి చెందడం పట్ల గ్రామ పెద్దలు, గ్రామస్తులు, బంధువులు సంతాపం వ్యక్తం చేశారు.

## గరివిడిలో వైభవంగా మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహణ

### శివరాత్రి ఉత్సవాలుకి ముస్తాబైన రతన్ చంద్ నగర్

గరివిడి ఫిబ్రవరి,14 ప్రభాత వార్త



గరివిడి పట్టణ పరిధిలో గల రతన చంద్ నగర్ స్థల సముదా యంలో విశ్వభారత్ సేవా ట్రస్ట్, రీ యూనియన్ ఆఫ్ గరివిడి సంయుక్త ఆధ్వర్యంలో మహా శివరాత్రి మహోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విశ్వ భారత్ ట్రస్ట్, రీ యూనియన్ ఆఫ్ గరివిడి ప్రతినిధులు వెల్లడించారు. ఈ సందర్భంగా గరివిడి రీ యూనియన్ ప్రధాన కార్యదర్శి, సీనియర్ కార్మిక నాయకులు ముదునూరు జగన్నాధరాజు ,సభ్యులు తో కలసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు .గరివిడి లో గతం లో ఎప్పుడూ నిర్వహించని రీతిలో మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు .ద్వాదశ లింగ ప్రతిష్ఠాపన,మహా లింగ ప్రతిష్ఠాపన,అష్టోత్తర నిమీశతీ లింగ స్థాపన,,సహస్ర కలశ స్థాపన,రుద్ర హోమం,నవగ్రహ హోమం, ఆవాహిత సమస్తదేవతాహోమాలు,పార్వతీ పరమేశ్వర కల్యాణం, షష్టి పూర్తి ఉత్సవాలు, మహాలింగార్చన, మహా రుద్రాభిషేకం, సహస్ర జ్యోతిర్లింగార్చన,కోటి పత్తి దీపార్చన కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నామని జగన్నాధరాజు తెలిపారు.సమీప ప్రాంత ప్రజానీకం, వేలాదిమంది భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొంటారని ఇప్పటికే జిల్లా అంతటా ప్రచారాన్ని నిర్వహించామన్నారు. ఈ ప్రాంతంలో గల వివిధ రంగాల్లో నిష్ణాతులైన ప్రముఖులకు, ప్రజాప్రతినిధులు కు, అధికారులు కి ఆహ్వానం పలికామన్నారు. విశ్వ భారత్ సేవా ట్రస్ట్ అధినేత బలివాడ రమేష్ ఈ మహా క్రతువు లో భాగస్వామిగా ఉన్నారన్నారు. గత ఐదు ఏళ్ళు గా విశాఖపట్నంలో విశ్వభారత్ సేవాట్రస్ట్ మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించే అనుభవం తో గరివిడి లో ఈ ఏడాది భారీ స్థాయిలో నిర్వహించేందుకు సన్నద్ధం అవడం ముదావహం అని ఆయన అన్నారు. సువిశాల ప్రాంగణంలో భారీ గా శివరాత్రి ఉత్సవాలు నిర్వహణ ఏర్పాట్లు ఇప్పటికే రతన్ చంద్ నగర్ వేదికగా పూర్తి చేసుకొంది. విద్యుత్ దీపాలంకరణ తో శోభాయమానంగా ఉత్సవ ప్రాంగణం రూపుదిద్దుకోవడం తో భక్తులు ఏర్పాట్లు ని తిలకిస్తూ ఆనందాన్ని పొందుతున్నారు. ఈ సమావేశంలో రీ యూనియన్ గరివిడి, విశ్వ భారత్ సేవా ట్రస్ట్ ప్రతినిధులు కంబాల శివ, బొంపల్లి వెంకట రావు, సాగి భాస్కర రాజు, బొద్దేపల్లి ప్రసన్న కుమార్, సి హెచ్ కృష్ణారావు,రాంబట్ల సుబ్బారావు,కింతాడ రవి విజయ ప్రసాద్, కుప్పిలి చంద్ర మౌళి పట్నాయక్, కానూరి గోవింద్, చిలుకోటి సన్యాసి రావు,సూరప్పుడు తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడిని జయించండి.... విజయాలు సాధించండి..

### ప్రముఖ సైకాలజిస్ట్, మోటివేషనల్ స్పీకర్ మిరియాల



చీపురుపల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త.

విద్యార్థులు పరీక్షా సమయంలో ఒత్తిడిని జయించి విజయాన్ని సాధించాలని ప్రముఖ సైకాలజిస్ట్ మోటివేషనల్ స్పీకర్ మిరియాల కృష్ణారావు విద్యార్థులకు వివరించారు. రానున్న పరీక్షలలో విజయాన్ని సాధించండి అనే అంశంపై శ్రీనివాస జూనియర్ కళాశాలలో శనివారం నాడు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి సూచనలు చేశారు. విద్యార్థులకు అవసరమైన లైఫ్ స్కిల్స్, స్టడీ టెక్నిక్స్ తో పాటు మెమొరీ టెక్నిక్స్, రీడింగ్ టెక్నిక్స్, వంటి అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. పరీక్షల ముందు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా తీసుకోవలసిన ఆహారం, పాటించవలసిన విషయాలతో పాటుగా ఒత్తిడి అనిపిస్తే ఎటువంటి టెక్నిక్లు పాటించాలి ఎలా ఎదుర్కోవాలి అనే విషయాలను ప్రయోగాత్మకంగా ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏ డి ఎం ఎస్ వి. ప్రసాద్ మాట్లాడుతూ పరీక్షల ముందు ఎటువంటి ఒత్తిడికి గురి కావద్దని,ఏకాగ్రత కోల్పోవద్దని , మొబైల్స్ కు ,టీవీ కి దూరంగా ఉండాలని తల్లిదండ్రుల కష్టాలను గుర్తించుకొని వారి కలలను నిజం చేయడానికి కష్టపడుతూ ఉన్నత స్థానానికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ సుబ్రహ్మణ్యం అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు..

## మీ ఇద్దరూ అన్నదమ్ములు బహిరంగ చర్చకు కలిసి రండి

బొబ్బిలి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



మీరు నాలుగు సార్లు చేశారు నేను నాలుగు సార్లు చేశాను ఎవరు ఎంత అభివృద్ధి పనులు చేశారో బహిరంగంగా తేల్చుకుందాం రండి అని మాజీ ఎమ్మెల్యే ఎస్ వి చినఅప్పలనాయుడు సవాల్ విసిరారు. అయ్యా నేను నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గానికి ఏ అభివృద్ధి చేశాను. మీ అన్న మీరు ఈ ప్రాంతానికి ఎంత అభివృద్ధి చేశారో బహిరంగ చర్చకు రావాలని మాజీ ఎమ్మెల్యే ఎస్ వెంకట చిన్న అప్పలనాయుడు విలేకరుల సమావేశంలో సవాల్ విసిరారు. ట్రెండ్ సెట్ చేయాలంటే ఎప్పుడు వేస్తారో చెప్పండి నాకు ఎవరైనా ఎంత అభివృద్ధి చేశారో అబద్దాల మాటలు నాకు అర్థం రాదు నాకు ఈ ప్రాంత ప్రజలకు చేయవలసిన అభివృద్ధి పనులు చేయడంలో నేను ఏనాడు వెనుకంజ వేయలేదని మీరు అధికారంలో ఉన్న సమయంలో ఏ ఏ అభివృద్ధి పనులు మా నియోజకవర్గానికి చేశారో బహిరంగ తేల్చుకుందాం రండి అని మాజీ ఎమ్మెల్యే సవాల్ విసిరారు. అయ్యా అబద్ధాలాడడంలో మన ఎమ్మెల్యే అబద్ధాన్ని పదే పది సార్లు ప్రజల ముందు చెప్పడంలో ఎమ్మెల్యే ముందు వరసలో ఉంటారని మాజీ ఎమ్మెల్యే అన్నారు. ఎత్తిపోతల పథకం ఎక్కడ జరుగుతుందని ఏ ప్రాంతంలో జరుగుతుందో తెలియని మన ఎమ్మెల్యే అని అమాయకంగా చెప్పారో అవివేకం చెప్పారో నాకు అర్థం కాలేదని ఆయన అన్నారు. శివడవలస ఎత్తిపోతల పథకం అని పదే పదే సార్లు చెప్పుతున్నారు ప్రజలు మన నాయన అంతా నిజమే నని చెబుతున్నారని నమ్ముతారు తప్ప ఎల అబద్ధాలు చెప్పాలని ఎవరు ఆలోచించరు కదా అని మాజీ ఎమ్మెల్యే అన్నారు. తెర్లాం మండలం లోచర్ల ఎత్తిపోతల పథకం బొబ్బిలి మండలం రాముడివలస ఎత్తిపోతల పథకానికి తన అన్న ఆర్వీ సుజే కృష్ణ రంగారావు పిరిడి గ్రామం తోటపల్లి కాలువ అక్కడనుంచి శంకుస్థాపన చేసిన సమయంలోనే ... అని తెలుసుకోవాలని అన్నారు. ఈ రెండు పథకాలు పరిపాలన ఆమోదం పొంది రైతులకు న్యాయం జరిగితే నేను ఒక దెబ్బ పెట్టగా ఒక సామాన్య వ్యక్తిగా బహిరంగంగా బొబ్బిలి ఎమ్మెల్యే రంగారావు కు ఘన సన్మానం జరిపిస్తానని సవాల్ విసిరారు. నాయకుడు ముఖ్య లక్షణం ప్రజలకు సేవ చేయడమే ప్రజలు మన సేవలను గుర్తిస్తారు కానీ మనమిచ్చే స్థాయిలను గుర్తించరని ఆయన హెచ్చరించారు. మీరైనా నేనైనా ప్రజల సేవ చేసే ప్రజల యొక్క మనసులను పొందినప్పుడే ప్రజల ఆదరణ పొందగలమని అన్నారు. అవన్నీ తెలుసుకోకుండా చాకులు చూపించి వదిలిపెట్టడంలో మీరు కృతనిశ్చయి ... ప్రజలని అది మీకు రాజకీయంగానా పనికిరాదని హెచ్చరించారు. రాజకీయాల్లో గెలుపు వాటములు జగమెరిగిన సత్యం బొబ్బిలిలో ప్రధాన సమస్యలపై మీరు గాని మీ అన్నగారు గాని ఏ సమస్యలపై దాఖలాలు ఉన్నాయని నిరూపించండి ఏ టైం మీరు చెప్తే ఆ టైం కు బహిరంగ నేను హాజరవుతాను దమ్ముంటే హాజరుకండని అని బహిరంగ చర్చకు రావాలని పదేపదే సవాల్ విసిరారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీకృష్ణ రావు, తమ్మిరెడ్డి దామోదర్ రావు, రామభద్రపురం ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య పరికరాలు అందజేత



మెరకముడిదాం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

12-2-2026 న (గురువారం )నాడు ఫ్యాన్ ఇండియా సి ఎ న్ ఆర్ కార్యక్రమం లో భాగం గా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆపరేషన్ సర్కిల్, డబ్ల్యు ఏ ఆర్ ఈ గ్రూప్ తో కలసి గర్భాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన మౌలిక సదుపాయాల నిమిత్తం వైద్య పరికరాలు అందజేసినందుకు డాక్టర్ . అనిల్ రామ్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేసేరు. ఈ వైద్య పరికరాలతో పేద ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని తెలియజేశారు. అవేర్ కోఆర్డినేటర్ కె. కృష్ణ, పీహెచ్సీ వైద్యాధికారి ఎ. అనిల్ రామ్ కుమార్ రెడ్డి, డాక్టర్. ఎ. అజయకుమార్, ఎం పి హెచ్ ఈ ఓ. ఎ. మురళీకృష్ణ,స్టాఫ్ నర్స్ ఎ. అన్నపూర్ణ, పి. హెచ్. ఎన్. ఎ. విరాధా బాయ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కూటమి ప్రభుత్వంపై సవాల్ విసిరే నైతిక హక్కు వైయస్సార్సీపికి లేదని ఎమ్మెల్యే



బొబ్బిలి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే అప్పలనాయుడు ప్రస్తుత ఎమ్మెల్యే ఆర్వీఎస్ కేకే రంగారావు పు కూటమి ప్రభుత్వంపై సవాల్ విసిరే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే లేదని బేబీ నాయన ధ్వజమెత్తారు. శనివారం ఎమ్మెల్యే ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ వాడారు లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వహణ అద్భుతంగా జరుగుతున్నప్పుడు లోచర్ల చెడవలస గ్రామాల్లో ఎందుకు జరగదని అన్నారు పరిపాలన చేతకాని నాయకులు పార్టీ కి కుంటి సాకులు వెతుక్కుంటూ ఎలా ప్రచారాలు చేసుకుంటున్నారు అన్నారు. లోచర్ల చెవుడవలసిన ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి మన ప్రాంత రైతులకు సాగునీరు అందిస్తాను తోటపల్లి కాలువకు సంబంధించి నిధులు మంజూరు చేయించి చిట్టచివర ఉన్న భూములకు సైతం సాగునీరు అందించేలా కృషి చేస్తానన్నారు పారాది వంతెన నిర్మాణం పూర్తి చేసి కొన్ని సంవత్సరాలుగా ప్రజలు పడుతున్న ఇబ్బందులకు నా వంతు పూర్తిస్థాయిలో పరిష్కారం చూపిస్తానని ఆయన అన్నారు తాను చేసే అభివృద్ధిని మాజీ ఎమ్మెల్యే చూడలేక మానసికంగా ఒత్తిడి గురవుతున్నారు అనిపిస్తుంది అన్నారు లోచర్ల ఆమిటి దేవూపల్లి చెవుడవలస పిరిడి ముత్తా వలస కమ్మ వలస ముఖ్యంగా పక్కి గ్రామంలో ఉన్న ఎగువ ప్రాంతాలకు కూడా సాగునీరు అందించే విధంగా నేను చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎమ్మెల్యే స్టిక్కర్ల విషయమే తాను ఎవరి పేరు చెప్పలేదని మీరు ఎందుకు అలా ఉలిక్కిపడతారని అన్నారు తాను కానీ తన అన్న గారు కానీ ఏనాడు అధికార దుర్వినియోగం చేయలేదని అన్నారు ఎమ్మెల్యే స్టిక్కర్లను పెట్టుకోలేదని నియోజకవర్గ ప్రజలు ఎవరు ఎలాంటి వారు తెలుసుకుంటారని మాజీ ఎమ్మెల్యే పై తీవ్రస్థాయిలో బేబీ నాయన ధ్వజమెత్తారు.

## నేడు భారీ అన్నసమారాధన

మెరకముడిదాం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త



మండలంలో మేజర్ పంచాయతీ గర్భాం శ్రీ రాజ రాజేశ్వరి ఆలయం ఆవరణలో మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా భారీ అన్నసమారాధన చేపట్టనున్నట్లు శివాలయ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అదేవిధంగా శివాలయం ఆర్చ్ నిర్మాణానికి మెటీరియల్ తో పాటు విరాళాలు అందజేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకున్నట్లు సభ్యులు తెలిపారు. ఈ శివాలయ ఆర్చ్ నిర్మాణానికి రెండు లక్షల 17వేల రూపాయల పైచిలుకు నగదుగా, ట్రాక్టర్ చిప్స్‌తో పాటు 90 సిమెంట్ బస్తాలు వితరణగా వచ్చాయని సభ్యులు తెలిపారు. చుట్టూ పరిసర గ్రామాల్లో అత్యంత పురాతనమైన దేవాలయం కావడంతో భక్తులు తాకిడి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

## కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరీ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంత రోడ్లుకు శంకుస్థాపన

### -మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరడాన నారాయణస్వామి



గరుగుబిల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

మండల పరిధిలో గల ఉద్దవోలు, లఖనపురం,మరుపెంట గ్రామలో నేడు మండల పార్టీ అధ్యక్షులు మరడాన నారాయణ స్వామి ఆధ్వర్యంలో పలు రోడ్ల శంకుస్థాపన జరిగింది వివరాలలోకి వెళ్తే ఉద్దవోలు నుండి గరుగుబిల్లి గ్రామముకు 3 కోట్లు, మారుపెంట నుంచి సాంబన్న వలస గ్రామంకు కోటి 60 లక్షలు, అలాగే లఖనపురం నుండి గదబ వలస కోటి 30 లక్షలు వ్యయంతో రోడ్లుకు శంకుస్థాపన చేసితిరి.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరడాన తవిటినాయుడు, ఎంపీపీ ఉరిటి రామారావు, మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి ధనుంజయ రావు, నీటిసంగ వైస్ ఛైర్మన్ కండెనా బలరాం నాయుడు,రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు), అరకు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి ద్వారపు రెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు), రావివలస ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్, ముదిలిబాబు విజయవాంకుసం, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారీ జి.గౌరీ శంకర్ తదితరులు హాజరుకానున్నారు.

## మంత్రి చొరవతో మిర్తివలస గోగాడ వలస గ్రామాలకు లింక్ రోడ్ నిర్మాణ పనులు

పాచిపెంట ఫిబ్రవరి 14 ప్రభాతవార్త




మండలంలో మిర్తివలస పంచాయతీ సమీప నుండి గోదాడవలస గ్రామాలకు వెళ్లే సుమారుగా రెండు కిలో మీటర్లు బీటీ రోడ్ నిర్మాణంకు జాతీయ ఉపాధి పథకం నిధులు రెండు కోట్ల రూపాయలు వ్యయముతో రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈనిర్మాణం పనులను మండల టిడిపి అధ్యక్షులు యుగంధర్, మండల ప్రధాన కార్యదర్శి శనివారం పరిశీలించారు. ఈ రోడ్డు నిర్మాణం మిర్తివలస సర్పంచ్ ప్రతినిధి కొత్తల పోలీనాయుడు మరియు కోటికి పెంట పంచాయతీ కొత్తవలస గ్రామానికి చెందిన మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మతల బలరాం మంత్రి సంధ్యారాణి దృష్టికి తీసుకువెళ్లి ఈ లింకు రోడ్ నిర్మాణం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని పై రెండు గ్రామాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ నిర్మాణంకి నిధులు మంజూరయ్యవని తెలిపారు. రోడ్ నిర్మాణం వలన రైతులకు ఎంతో ఉపయోగ పడుతుందని రోడ్డు ఉన్న రైతులు పంటలు పండించిన పంటలకు ఇంటికి తీసుకు రావడానికి రవాణా సదుపాయం ఏర్పడిందని ఇలా రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## కూటమి ప్రభుత్వ బడ్జెట్ భేష్,...జనసేన నేత గురాన అయ్యలు

విజయనగరం, ఫిబ్రవరి 14 ( ప్రభాతవార్త ప్రతినిధి )

సంక్షేమం, మౌలిక వసతులు, ప్రాంతీయ సమతుల అభివృద్ధి లక్ష్యంగా శాసన సభలో బడ్జెట్ ప్రవేశపెట్టారని జనసేన నేత గురాన అయ్యలు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజామోదయోగ్యమైనదని ప్రశంసించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.3,32,205 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం చంద్రబాబు విజన్ కు నిదర్శనమన్నారు. శాసనసభలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ సంతృప్తికరంగా ఉందన్నారు కాగితాలకే పరిమితం కాకుండా... క్షేత్ర స్థాయిలో సంక్షేమాన్ని అమలు చేయడమే లక్ష్యంగా బడ్జెట్ రూపొందించారన్నారు. ఏపీ ప్రజల ఆశలను నెరవేర్చే బడ్జెట్ అన్నారు రైతుల కోసం భారీగా కేటాయింపులు చేసారన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల కోసం ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించారన్నారు. బడ్జెట్‌లో సంక్షేమం, విద్య, వైద్యం, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అందులో భాగంగా పాఠశాల విద్య రూ.32,308 కోట్లు, వైద్య శాఖ రూ.19,306 కోట్లు, వ్యవసాయ శాఖ రూ.11,745 కోట్లు, సాంఘిక సంక్షేమం రూ.11,118 కోట్లు, బీసీ సంక్షేమం రూ.23,650 కోట్లు, ఇంధన శాఖ రూ.13,934 కోట్లు, పంచాయతీరాజ్ శాఖ రూ.22,941 కోట్లు, జలవనరులు రూ.18,223 కోట్లు గా కేటాయించారన్నారు. అలాగే పెన్షన్ల పెంపు కోసం బడ్జెట్ లో ఎన్టీఆర్ భరోసా - రూ.27,719 కోట్లు కేటాయించారన్నారు. స్త్రీశక్తి పథకం కోసం రూ.1,420 కోట్లు కేటాయించారన్నారు. ఈ బడ్జెట్ అన్ని వర్గాలకు వెన్నుదన్నుగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.


## నైపుణ్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందేందుకు సాంకేతిక సదస్సులు దోహదం



గరివిడి ఫిబ్రవరి,14 ప్రభాతవార్త

సాంకేతిక సదస్సులు విద్యార్థుల నైపుణ్యత,నాయకత్వ లక్షణాలు పెంపొందేందుకు దోహదికారిగా నిలుస్తాయని శ్రీకాకుళం బి ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాజశేఖర్ అన్నారు. గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల లో రెండు రోజులు పాటు జరిగిన ప్రగ్యాన్--2కె26 జాతీయ సాంకేతిక సదస్సు శనివారం ముగిసింది. సదస్సు ముగుంపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక సమాజానికి విద్యార్థులే రూప శిల్పులు గా నిలుస్తారని అయన పేర్కొన్నారు. పవర్ పాయింట్ ప్రెజంటేషన్,ప్రాజెక్ట్ ప్రదర్శనలు,సాంకేతిక పోటీలు, నిష్ణాతుల ఉపన్యాసాలు విద్యార్థుల విజ్ఞాన వికాసానికి ఉపయుక్తంగా నిలుస్తాయని ఆయన అన్నారు. సదస్సు లను విద్యార్థులు సద్వినియోగ పరచుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాల భాస్కర రావు, శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.నారాయణ రావు,పాలిటెక్నిక్ కళాశాల సి ఎస్ సి విభాగాదిపతి డి.మురళి కృష్ణ,విజయనగరం జె ఎన్ టి యూ ట్రిపుల్ ఈ విభాగాధిపతి డాక్టర్ ఏ.పద్మజ,పాల్గొని పలు సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన అంశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ, పరిపాలనా ధికారి గరికపాటి అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.సాంకేతిక సదస్సు లో పాల్గొన్న విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్ లను పంపిణీ చేశారు.

## రెవిన్యూ చట్టాలపై అవగాహన కల్పించిన జిల్లా జడ్జి



కురుపాం,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త.

రెవిన్యూ చట్టాలపై రెవెన్యూ సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్ దామోదరరావు అన్నారు శనివారం కురుపాం కోర్టు పరిధిలో గల గుమ్మ లక్ష్మీపురంలో రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో రెవెన్యూ అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రతి శనివారం ఈ కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. రెవిన్యూ కి సంబంధించిన 21 చట్టాలపై న్యాయమూర్తి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది మురళీకృష్ణ అధ్యక్షత వహించగా తాసిల్దార్ శేఖర్ , సర్కిల్ ఇన్స్పెక్టర్ హరి ,యస్ ఐ శివ కుమార్.ఎంపీడీవో ,బొబ్బిలి పార్వతీపురం కురుపాం కోర్టు నుండి 11 మంది సీనియర్ జూనియర్ న్యాయవాదులు హాజరయ్యారు. సీనియర్ న్యాయవాది పి మోహన మురళీకృష్ణఅధ్యక్షత వ్యవహరించగా న్యాయవాదులు, బరాటం చంద్రమౌళి, గొర్లి వెంకటరమణ, ఏ లక్ష్మీగజపతి ,పీ ఆర్ లక్ష్మి, నిఖిల్, రెవెన్యూ సంబంధించిన పలు చట్టాలపై కార్యక్రమానికి హాజరైె విఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు మహిళా పోలీసులకు అవగాహన కల్పించారు .లోక అదాలత్ నెంబరు గౌతారి వెంకట్రావు . పారా లీగల్ వాలంటీర్ కోటేశ్వరరావు, కోర్టు ఉద్యోగి పాలకొల్లు శ్రీనివాసరావు రెవిన్యూ సిబ్బంది, కార్యదర్శిలు సచివాలయం పోలీసులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాజీ డిసీఎం పుష్పశ్రీవాణి ఎస్టీకేస్ డిస్మిస్ కాలేదు : అడ్వకేట్ రేగు



సాలూరు ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మాజీ డిప్యూటీ సీఎం కురుపాం ఎక్స్ ఎమ్మెల్యే పాముల. పుష్పాశ్రీవాణి ఎస్టీ అని ఇంతవరకు ఏ కోర్టు తీర్పు ఇవ్వలేదని కాకపోతే నిన్న సుప్రీమ్ కోర్ట్ తన కేసు డిస్పోజ్ చేసిందని తన సోషల్ మీడియా ఇన్స్టాగ్రామ్ లో స్టేట్మెంట్ ఇవ్వడం హాస్యాస్పదమని అడ్వకేట్ రేగు. మహేశ్వరావు తెలిపారు.శనివారం ఉదయం కోటవీధి లో ఉన్న ఆయన ఆఫీస్ లో విలేకరులతో మాట్లాడుతు మాజీ మంత్రి పుష్మా శ్రీవాణి కి డిస్పోజ్ కి ఇంకా డిస్మిస్ కి తేడా తెలియకపోవడం చాలా ఆశ్చర్యమన్నారు. అలాగే గతంలో 2014 ఇంకా 2019లో పుష్ప శ్రీవాణి ఎస్టీ కాదని ఎలక్షన్ ఫిటీషన్ వేయడం జరిగిందని స్పష్టం చేశారు.ఆ తరువాత దీనిపై విచారణ జరుగుతుందన్నా రు.కాకపోతే మొన్న ఈనెల 12వ తేదీన సుప్రీమ్ కోర్టు లో ఉన్న తనపై ఉన్న ఎస్టీ కాదన్న కేసుపై పుష్ప శ్రీవాణి స్పందిస్తూ తన ఎస్టీ కాదన్న కేసును సుప్రీమ్ కోర్టు డిస్మోస్ చేశారని చెప్పారని కాకపోతే ఆ కేసు డిస్పోస్ అయ్యింది కాని డిస్మిస్ చేయలేదని క్లారిటీ ఇచ్చారు. ఇప్పటికీ హై కోర్టులో ఈమెపై ఎస్టీ కాదన్నా కేసు విచారణ జరుగుతుందన్నారు.గతంలో పుష్ప శ్రీవాణి ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎంగా ఉన్నప్పుడు ఆమె తాత తల్లిదండ్రులు ఎస్టీ కాదని రికార్డులు కె. ఎల్.పురం పీఓ దగ్గర సబ్మిట్ చేయడం జరిగిందన్నారు. అలాగే అప్పట్లో వైసీపీ గవర్నమెంట్ ఉన్నందున పుష్ప శ్రీవాణి కేసును ఆమె విచారణ చేపట్టడంతో ఈకేసు పక్కదోవ పట్టిందని విమర్శించారు.అందుకే నేను హైకోర్టులో ఛాలెంజ్ చేస్తూ వేసిన రిట్ ఫీటీషన్ నెంబర్ 94/75/2020 ప్రస్తుతం విచారణ దశలోఉంద న్నారు. అందువలన ఆమె ఎస్టీ అని ఏ కోర్టు విచారణలో తీర్పు ఇవ్వలేదని అడ్వకేట్ రేగు.మహేష్ స్పష్టం చేశారు.

## పెదమానాపురంలోపశువుల శాల దగ్ధం

దత్తిరాజేరు ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



మండల పరిధిలో గల పెదమానాపురం గ్రామంలో మార్పిన అప్పలనాయుడు పశువుల శాల కాలి బూడిదయ్యింది శనివారం సాయంత్రం పశువులు సాల్లో మంటలు రావడంతోఈ ప్రమాదం చోటు చేసుకుంది పశువులు మేతకు తోలుకెళ్లడంతో పశువులకి ఎటువంటి ప్రమాదం జరగలేదని బాధితుడు తెలిపాడు సాల పక్కనే పెద్దగడ్డి కుప్ప తోపాటు ఆరు క్వింటాళ్లు ధాన్యం బస్తాలు నాలుగు ట్రాక్టర్ టైర్లు కూడా కాలిపోయాయన్నారు మంటలు బయటకు వ్యాపించకుండా స్థానికులు వెంటనే . గజపతినగరం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం తెలియజేయగా వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు తినడానికి దాచుకున్న ధాన్యం మంటల్లో బూడిద అయ్యేని బాధితులు లబోదిబోమని కన్నీరు పరవంతమయ్యాడు ప్రమాదం జరిగిన విషయం తెలియగానే స్థానికజడ్పిటిసి సభ్యురాలు రౌతు రాజేశ్వరి సంఘటన స్థలానికి చేరుకొనిబాధితుని పరామర్శించి మనో ధైర్యం కల్పించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.

## ఎం వి జి ఆర్ కళాశాలలో ముగిసిన ఆన్లైన్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

విజయనగరం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

ఎమ్‌వీజీఆర్ కళాశాల లో యాంత్రిక ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "బ్యాటరీ థర్మల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్: డిజైన్, ఆప్టిమైజేషన్,ఎంఎల్ సాంకేతికతలు" అనే అంశంపై ఆరు రోజుల పాటు జరిగిన ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ విజయవంతంగా శనివారం ముగిసింది. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 9న కళాశాల ప్రిన్సిపాల్ డా. వై. ఎం. సి. శేఖర్ ప్రారంభించగా, కన్వీనర్ యాంత్రిక ఇంజినీరింగ్ విభాగాధిపతి డా. కల్లా ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ ఎఫ్‌డీపీ లో రీచార్జబుల్ బ్యాటరీల సమర్థవంతమైన ఉష్ణ నియంత్రణలో జరిగిన తాజా అభివృద్ధులు, రూపకల్పన విధానాలు, ఆప్టిమైజేషన్ పద్ధతులు, కృత్రిమ మేధస్సు/మెషిన్ లెర్నింగ్ సాంకేతికతల సమన్వయం ద్వారా నూతన తరం శక్తి వ్యవస్థల అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. అకా దమిక్ పరిశ్రమ రంగాలకు చెందిన ప్రముఖ నిపుణులు పాల్గొన్నారు. డా. ముత్యా గౌడ్ వెంపల్లి (రెనాల్ట్ నిస్సాన్), డా. అథ్కురి సాయి సకేత చంద్ర (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కాలికట్), డా. నరేష్ యర్రమసెట్టి (సర్దార్ వల్లభభాయి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సూరత్), డా. నందకిషోర్ పి.వి.ఆర్. (రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కేరళ), డా. ఆర్. భాను ప్రకాశ్ (న్యూ స్పేస్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీస్), మరియు డా. ఎస్. జనకిరామన్ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇండోర్) తమ అనుభవాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకున్నారు. ఈ సెషన్లు కలిపి ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక శక్తి నిల్వ వ్యవస్థలు, పోర్టబుల్ ఎలక్ట్రానిక్ పరికరాల భద్రత, సామర్థ్యం, దీర్ఘకాలికతలో బ్యాటరీ ఉష్ణ నిర్వహణ కీలక పాత్రను స్పష్టంచేశాయి. కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్, కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతికతల సమన్వయం ద్వారా వేగవంతమైన రూపకల్పన, తక్కువ అభివృద్ధి వ్యయం, పరిశ్రమ ఉత్పాదకత పెంపు సాధ్యమని వివరించబడింది. ఈ ఎఫ్‌డీపీ సుస్థిర శక్తి సాంకేతికతల అభివృద్ధికి, కార్బన్ ఉద్గారాల తగ్గింపుకు ముఖ్యమైన దోహదం చేసింది. సుమారు 900 మంది నమోదు చేసుకోగా, దేశ వ్యాప్తంగా వివిధ విద్యాసంస్థల నుండి 600 మందికి పైగా అధ్యాపకులు, పరిశోధకులు చురుకుగా పాల్గొన్నారు.

## సి. ఎం. సహాయ నిధి చెక్కుల అందజేత

భోగాపురం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త

నియోజకవర్గంలోని ఐదుగురు బాధితులకు ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 5 చెక్కుల ద్వారా మొత్తం రూ.3,06,635 ఆర్థిక సహాయం చెక్కులను ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, టిడిపి నియోజకవర్గ ఇంచార్జి కర్రోతు బంగార్రాజు శనివారం మండలం లోని పోలిపల్లి లోని తన స్వగృహం వద్ద బాధితులకు అందించారు. భోగాపురం మండలం పోలిపల్లి గ్రామానికి చెందిన మామిడి అప్పలనరసయ్యమ్మకు 1,49,051 రూపాయిల చెక్కు,పూసపాటిరేగ మండలం చింతపల్లి గ్రామానికి చెందిన కొమర హరిబాబు రూ.37,300ల చెక్కు, మైలపల్లి శ్రీను రూ.41,084 ల చెక్కు, భోగాపురం మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన రిక్క మౌనిక కు రూ.23,400ల చెక్కు,డెంకాడ మండలం బొడ్డవలస గ్రామానికి చెందిన ధనియాల అప్పలనాయుడు కు రూ.55,800ల చెక్కు ను బంగార్రాజు తన చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో భోగాపురం, పూసపాటిరేగ మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ , మహంతి శంకర్రావు ,పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఆకిరి ప్రసాద్ ,రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం , తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కర్రోతు రాజు ,జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు రౌతు స్వామినాయుడు ,ఏ ఎం సి డైరెక్టర్ గరి వెంకటరమణ , తెలుగురైతు అధ్యక్షులు రీసు రమణ ,లీగల్ సెల్ అధ్యక్షులు గరికిన చిన్నారాములు చందక కృష్ణ, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఇండియన్ బ్యాంక్

ఎల్‌టిబి బ్రాంచ్, విజయనగరం
క్రింది అంతస్తు, పిఎస్ఎన్ ఎస్టేట్స్, లోయర్ ట్యాంక్ బండ్ రోడ్డు, విజయనగరం-535002 ఆంధ్రప్రదేశ్.

(Appendix IV) **స్వాధీనత ప్రకటన**

రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్,** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ సబ్బిశెట్టి గున్నేశ్వరరావు** గారు మా యొక్క **ఎల్‌టిబి రోడ్డు బ్రాంచ్, విజయనగరం** నకు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.22,17,540/-** (అక్షరాల ఇరవై రెండు లక్షల పదిహేడు వేల అయిదు వందల నలభై రూపాయలు మాత్రమే) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.08-12-2025న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.11-02-2026న** దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియచేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.10.02.2026** నాటికి **రూ.21,84,145/-** (అక్షరాల ఇరవై ఒక లక్షల ఎనభై నాలుగు వేల నూట నలభై అయిదు రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**SARFAESI** చట్టం యొక్క సెక్షన్ 13(8) యొక్క నిబంధనలను మరియు సెక్యూరిటీలపై మీ విమోచన హక్కులను పరిష్కరించే నియమాలను మేము మీ దృష్టికి తీసుకువస్తాము.

స్థిరాస్తి వివరములు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ సృష్టించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరాలు ఇక్కడ పేర్కొనబడ్డాయి: **తనఖా ఆస్తులు:** విజయనగరం జిల్లా, విజయనగరం ఎస్ఆర్ఓ, విజయనగరం మున్సిపాలిటీ, విజయనగరం 1వ బిట్, ఎంఎస్ఎన్ కాలనీ, సర్వే నెం.143/2, ప్లాటు నెం.6 & 7బి, డోర్ నెం.20-20-1 నుండి 195 లేన్‌లోని మొత్తం 851 చ॥గు॥లలో 28 చ॥గు॥లు (23.52 చ॥మీ॥లు) అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటాతో గల స్థలం అందు "వారిజ ఎన్‌క్లేవ్" అనే పేరున గల ఆర్‌సిసి స్లాబ్ భవనం, క్రింది అంతస్తులోని 980 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా) బిల్టప్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.జి.ఎఫ్-4. **మొత్తం అపార్ట్‌మెంట్‌కు హద్దులు: తూర్పు:** ప్లాటు నెం.8, **దక్షిణం** : 33 అ॥ల వెడల్పు లేఅవుట్ రోడ్డు, **పడమర** : ఖాళీ స్థలం మరియు 33 అ॥ల వెడల్పు లేఅవుట్ రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం.3 & 4. **ఫ్లాట్ నెం.జి.ఎఫ్-4కు హద్దులు: తూర్పు:** క్రింది అంతస్తులోని ఫ్లాట్ నెం.జి.ఎఫ్-5, **దక్షిణం** : కామన్ కారిడార్, **పడమర** : క్రింది అంతస్తులోని ఫ్లాట్ నెం.జి.ఎఫ్-2, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై.

**ఆస్తికి యజమాని : శ్రీ సబ్బిశెట్టి గున్నేశ్వరరావు**

తేది : 11-02-2026
ప్రదేశం : విజయనగరం

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్, ఎల్‌టిబిరోడ్డు బ్రాంచ్

15-2 pg 9.2ff.qxd:15-2 pg 9.2ff.qxd 1/1/02 6:07 AM Page 1



# ఉపవాసం చేసే విధానం..

మహాశివరాత్రి రోజున చాలామంది భక్తులు నిర్జల ఉపవాసం, ఫలాహారం ఉపవాసం, లేదా ఒకపూట భోజనం విధానాల్లో వ్రతం చేస్తారు. శివరాత్రి రోజున పండ్లు తినడం అంటే ఉపవాస నియమాన్ని ఉల్లంఘించడం కాదు. ఇది: శరీరానికి తేలికైన ఆహారం ఇవ్వడం. మనస్సు ధ్యానంలో నిలుపుకోవడం, శివతత్తంపై ఆలోచన చేయడం. ఈ రోజున ముఖ్యంగా జాగరణ, జపం, ధ్యానం ముఖ్య మైనవి. సులభంగా జీర్ణమయ్యే పండ్లు తీసుకోవాలి:అరటి పండు,ఆపిల్ సపోటా దానిమ్మ, కొబ్బరి నీరు ఎక్కువగా తినకుండా, తక్కువ మోతాదులో తీసుకోవాలి. పాలు, మజ్జిగ, తేనె కలిపిన గోరువెచ్చని నీరు, పంచామృతం తీసుకోవచ్చు. శివరాత్రి మరుసటి రోజు .. మహాశివరాత్రి రోజున చాలామంది భక్తులు ఉపవాసం (వ్రతం) చేస్తారు. ఉపవాసాన్ని సరైన విధంగా ముగించడం (పారణ) కూడా అంతే ముఖ్యమైనది. శివరాత్రి రాత్రంతా జాగరణ చేసి, మరుసటి రోజు ఉదయం బ్రహ్మ ముహూర్తం తర్వాత లేదా చతుర్దశి తిథి ముగిసిన తరువాత, పంచాంగం ప్రకారం శుభ సమయాన్ని చూసి ఉపవాసం వదలాలి. ఉపవాసం తర్వాత ఒక్కసారిగా గట్టిగా తినకూడదు. మొదట: గోరువెచ్చని నీరు లేదా పాలుపండ్లు (బనానా, ఆపిల్ వంటి సులభంగా జీర్ణమయ్యేవి)తర్వాత అన్నం, సాధారణ సాత్వికాహారం ఉల్లిపాయ, వెల్లుల్లి లేని వంటకాలు తీసుకోవడం మంచిది.

పూర్తిగా నిరాహార దీక్ష చేస్తే, ఉపవాసం తర్వాత తేలికపాటి ఆహారం తీసుకోండి. మధుమేహం, బీపీ ఉన్నవారు వైద్యుల సలహాతో ఉపవాసం చేయాలి. అస్వస్థతగా అనిపిస్తే వెంటనే ఉపవాసం విరమించాలి. శివరాత్రి ఉపవాసం శరీర శుద్ధి మాత్రమే కాదు, మనస్సు, ఆత్మశుద్ధి కోసం కూడా.

భక్తి, నియమం, ధ్యానం ద్వారా శివుని అనుగ్రహం పొందడమే దీని ముఖ్య ఉద్దేశం. ◆

# చిలకడ దుంప హల్వా

**శివరాత్రి ఫలహారం కోసం చిలకడ దుంప(రత్నపురిగడ్డ)తో సులభమైన తీపి వంటకం**

చిలకడదుంపలను ఉడకబెట్టి, తొక్క తీసి, ముక్కలుగా చేసి, బెల్లంపాకం, యాలకుల పొడి, నెయ్యితో కలిపి చిలకడదుంప హల్వా లేదా బెల్లం అపానవలు చేసుకోవచ్చు. ఇవి శీఘ్ర శక్తిని ఇస్తాయి.

చిలకడదుంప స్వీట్/హల్వా

**తయారు చేసే విధానం**

కావలసిన పదార్థాలు

చిలకడదుంపలు-2; బెల్లం:1/2 కప్పు; నెయ్యి-2 టేబుల్ స్పూన్లు; యాలకుడి పొడి-కొద్దిగా.

తయారు చేసే విధానం



చిలకడదుంపలను బాగా కడిగి, ప్రెషర్ కుక్కర్‌లో మెత్తగా ఉడకబెట్టాలి. ఉడికిన దుంపల తొక్కతీసి, ముక్కలు చేసుకోవాలి లేదా మెత్తగా మ్యాష్ చేసుకోవాలి. పాన్‌లో నెయ్యివేసి, మెత్తగా చేసిన దుంపలను రెండు నిమిషాలు వేయించాలి. తురిమిన బెల్లం వేసి కరిగి దుంపలకు పట్టే వరకు మంటపై ఉడికించాలి. చివరగా యాలకుడి పొడి చల్లుకుంటే రుచికరమైన హల్వా సిద్ధం.

# మహాశివరాత్రి మహాత్యం

శివరాత్రినాడు అర్ధరాత్రి సమయంలో లింగరూపంలో ఆవిర్భవించిన శివుని దివ్య రూపం కోటి కాంతులతో ప్రజ్వప్రజ్వరిల్లు తుం ది. లింగోద్భవం సమయంలో శివారాధనకు అత్యంత ప్రాధాన్యతనివ్వడం జరిగింది. శుభకరమైన శివరాత్రి రోజున శివపార్వతులు కైలాసంలో ఆనంద తాండవం చేసే శుభ సమయాన కోరిన కో రికలు నెరవేరతాయని భక్తులు నమ్ముతారు. ఈ రోజున పవిత్ర స్నానాలు, అభిషేకాలు, ఉపవాసం ఉంటూ జాగారం చేస్తే ఆ పరమేశ్వరుని అనుగ్రహం కలుగుతుందని భక్తుల నమ్మకం. శివరాత్రి రోజున అనుక్షణం 'ఓం నమశ్శివాయ' అనే శివపంచాక్షరి మంత్రాన్ని పటిస్తూ, మనసును పవిత్రంగా ప్రశాంప్రశాంతంగా ఉంచుకోవాలి. 'ఓం నమశ్శివాయ' ఈ పంచాక్షరీ మంత్రం పరబ్రహ్మబ్రహ్మమయం . ఈ మంత్ర మహిమ గురించి ఈశ్వరుడే స్వయంగా చెప్పాడని మన పురాణాలు చెబుతున్నాయి. ఈ మంత్రం పలికినవారికి ఎంత ఫలం కలుగుతుందో, విన్న వారికి కూడా అంతే ఫలితం కలుగుతుందని, తెలిసీతెలియక చేసిన పాపాలు, దోషాలు తొలగిపోయి సుఖాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.





పార్వ తీదేవి స్వేదం నుండి వుద్భవించిన బిల్వ వృక్షాలు శివునికి ఎంతో ప్రీతికరమైనవి. అను గ్రహగ్ర ప్రదాప్రదాత, మం గళ స్వరూపుడయిన పరమేశ్వరుడులో పురుషుడి శక్తి సగం, అయన సతీమణి పార్వతీదేవి స్త్రీ శక్తి సగం సమ్మేళతంగా ఉంటుంది. సమస్త చరాచర ప్రపంప్రపంచం శక్తిరూపంతోనే ఏర్పడింది కాబట్టి, శక్తి రూ పం లేకుండా శివుడు ఏమీ చేయలేడు. అందుకే స్త్రీ పురుషుడు కలిసి ఒకే రూపంగా ఏర్పడితేనే ఎదైనా సా ధ్య మవుతుందనే విషయాన్ని మనకు తెలియచేయడానికి శివుడు అర్ధనారీశ్వర రూపాన్ని ధరించాడు. ఒకరు ఎక్కు వ, మరొకరు తక్కువ కాదని స్త్రీ, పురుషులిద్దరూ సమానమేనని తెలియజెప్పాడు. ఈ పర్వదినాన పార్వతీ పరమేశ్వరులకు కళ్యాణం జరిపించడం ఆచారం. శివార్చన, ఉపవాసం, జాగారం శివరాత్రినాడు చేయాల్సి న ముఖ్యమైన మూడు విధులు. భక్తి శ్రద్ధశ్రద్ధలతో నిర్మలమైన మనస్సుతో శివతత్వా న్ని అర్థం చేసుకొంటే మనిషిలో మా నవత్వం పరిమళిస్తుంది. ఈ శివరాత్రి పర్వ దినాన ప్రజప్రలందరికి పరమేశ్వరుడు అనుగ్రహంగ్ర హం లభించాలని కోరుకుందాం . - కాయల నాగేంద్ర

**శివనామం**

రామకోటి కోటిసార్లు శ్రీరామ అని రాస్తే ఎంతో పుణ్యమని, మోక్షం లభిస్తుందని విష్ణు భక్తులు, శివకేశవులను సమానంగా చూసేవారు నమ్ముతారు. శైవులు కైవల్యాన్ని పొందడానికి రామకోటికి బదులుగా శివకోటిని రాస్తారు. రామనామం తరిం పజేసేదని, కాశీలో మరణించే వారి చెవిలో శివుడు ఆ తారక మంత్రాన్ని వినిపిస్తాడని చెబుతూ ఉంటారు. ఆ రామనామానికి ఎటువంటి శక్తి ఉందో శివ నామానికి కూ డా అంత మహిమ ఉందంటారు. శివనామం అంటే ఒక్క"శివ అనే నామం ఒక్కటే కాదు. శివునికి చాలా నామా లున్నాయి. వాటిల్లో దేనిని ఉచ్చరించినా పాపాలు నశిస్తా యని చెబుతారు. సామాన్య పాపాలే"కాదు మహాపాపాలు కూడా నశిస్తాయంటారు. శివనామ మహిమ అంత గొప్ప ది. నిశ్చలమైన మనస్సుతో దేవదేవుడైన పరమేశ్వరుడిని స్తుతిస్తూ, స్మరించే వారికి ఎలాంటి ఆపదలు రావని, తన భక్తుల రక్షణ ఆయనే చూసుకుం టాడని భక్తుల విశ్వాసం.

# జ్యోతిర్లింగాల్లో శ్రీశైలం విశిష్టత

తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ శైవక్షేత్రాల్లో నంద్యాల జిల్లాలోని శ్రీశైలం క్షేత్రం పరమపవిత్రంగా భావిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోని నల్లమల కొండల మధ్య ఉన్న ఒక ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, ఇక్కడ శివుడు మల్లికార్జునుడిగా, పార్వతి దేవి భ్రమరాంబికగా పూజలందుకుంటారు, ఇది 12 జ్యోతిర్లింగాలలో ఒకటి, 18 శక్తిపీఠాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది, దక్షి ణ కాశీగా పిలువబడే ఈ క్షేత్రం, నదీ తీరంలో, పులి సంరక్షణ కేంద్రంలో ఉంది, ఇక్కడ శ్రీశైల డ్యామ్, పాతాళగంగ, అక్కమహాదేవి గుహలు వంటివి ప్రధాన ఆకర్షణలు, భక్తులకు ఇక్కడ స్పర్శ దర్శనం లభిస్తుంది. శ్రీరాముడు, ఆదిశంకరాచార్యులు సందర్శించిన క్షేత్రం, నరసింహ సరస్వతీ స్వామివారు ఇక్కడ అవతారాన్ని ముగించారు. నల్లమల కొండలలో, కృష్ణా నది ఒడ్డున పులుల సంరక్షణ కేంద్రం మధ్యలో ఉంది. కృష్ణా నదిపై నిర్మించిన పెద్ద డ్యామ్ శ్రీశైలం ప్రాజెక్ట్, పాతాళగంగ, అక్కమహాదేవి గుహలు, సాక్షి గణపతి వంటివి భక్తులకు కనువిందు కలిగిస్తాయి. ప్రస్తుతం శివరాత్రి ఉత్సవాలు జరుగుతుండటంతో పెద్ద సంఖ్యలో భక్తులు ఇక్కడికి చేరుకుంటారు. కనుచూపుమేరలో ఎక్కడ చూసినా మల్లయ్య నామస్మరణమే ప్రజ్వరిల్లుతుంది. హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తజనం సాగి వస్తుంది. అష్టాదశ శక్తి పీఠం ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సాంప్రదాయబద్ధంగా శ్రీకారం చుట్టారు. ప్రతిరోజు శ్రీ స్వామి అమ్మవార్లకు శాస్త్రంగా పూజలు నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా వాహన సేవలలో భాగంగా శ్రీ స్వామి అమ్మవార్లకు పుష్పాలతో ముస్తాబు చేసి ఆలయం వెలుపలకు తోడుకొని వచ్చి అంగరంగ వైభవంగా భక్త జన సందోహం నడుమ గ్రామోత్సవం జరపడం జరుగుతుంది.శ్రీ స్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాలను కనువిందు చేసే విధంగా పుష్పాలతో ముస్తాబు చేస్తారు. మల్లన్న క్షేత్రం విద్యుత్ కాంతుల నడుమ శోభాయమానంగా ఉంది. శ్రీశైల క్షేత్రంలో యాగశాల ప్రవేశం చేసి రాత్రి వేళలో బేరీ పూజ, బేరీ తండానం, సకల దేవతా ఆహ్వాన పూర్వక ధ్వజారోహణ ఆవిష్కరణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంత సేవలతో బ్రహ్మోత్సవాలు ముగియడం జరుగుతుంది. ఇలా కైలాసమైన శ్రీగిరి క్షేత్రం నడకదారి మార్గాలన్నీ భక్తుల కోలాహలంతో కనువిందు చేస్తాయి. ఈ నడక దారులు దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు వైద్య శిబిరాలు, ఉచిత మంచినీరు, తదితర సౌకర్యాలను ఏర్పాటు చేస్తాయి. భక్తులు నట్టడివి మెట్ల మార్గాన మల్లన్నను స్మరించుకుంటూ కైలాస ద్వారం వద్దకు చేరుకుంటారు. భక్తాదులకు సకల సౌకర్యాలను ఏర్పాటు చేసి దర్శన భాగ్యం కల్పించడానికి దేవస్థానం అన్ని చర్యలు తీసుకుంది.



శివమాలలో వచ్చిన స్వాములు శివదీక్ష శిబిరాలకు చేరుకొని ఇరుముడిని సమర్పిస్తున్నారు. శివ స్వాములకు తగిన సమయంలో దర్శనం కల్పిస్తూ ఉండడం జరుగుతుంది. ఈ క్రమంలోనే మరికొందరు భక్తులు పాతాళ గంగకు చేరుకొని పుణ్యస్నానాలు ఆచరించి మ్రొక్కులను తీర్చుకుంటారు. దర్శనం క్యూలైన్‌లన్నీ భక్త జనసంద్రముతో కీటకిటలాడు తాయి. భక్తుల సౌకర్యార్థం క్షేత్రంలో ఉచితంగా బస్సులు ఉంటాయి. ప్రతిరోజు పలు సాంస్కృతిక కార్యక్రమాలను దేవస్థానం నిర్వహిస్తుంది. ◻

# అరవొద్దు.. అలగొద్దు..

పిల్లల మీద అజమాయిషీ చెల్లాయించాలనుకోవడం, తాము చెప్పింది చెప్పినట్లుగా చేయాలనుకోవడం కరెక్ట్ కాదు. ప్రస్తుతమున్న జీవనశైలిలో పిల్లలపై అరిచినా, కేకలు వేసినా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నది. ఇప్పటి తల్లిదండ్రులకు పిల్లల పెంపకం రేసులా మారింది. దీనికి కారణాలు చాలానే ఉన్నాయి. తమ పిల్లలు అందరికన్నా తెలివిగా ఉండాలని, సూపర్‌కిడ్‌గా ఎదగాలనే తాపత్రయంతో పేరెంటింగ్ పట్టాలు తప్పుతున్నది. ఈ క్రమంలో ప్రతి ఇంట్లోనూ అరిచే తల్లిదండ్రులు, అలిగే పిల్లలు కనిపిస్తున్నారు. ఈ తరహా పేరెంటింగ్ వల్ల పిల్లలపై ఒత్తిడి పెరుగుతుందని నిపుణుల మాట. దీనికి పరిష్కారమే 'మైండ్‌ఫుల్ పేరెంటింగ్'. ఈ విధానం ఒత్తిడిని దూరం చేసి, ప్రశాంతతను, అనుబంధాన్ని పెంచుతుంది. ఉన్నది ఉన్నట్టుగానే స్వీకరించడం అలవాటు చేయడమే ఇందులోని కిటుకు.



పిల్లలతో మాట్లాడే టప్పుడు, ఆడుకునేటప్పుడు పూర్తిగా అక్కడే ఉండటం, అంటే వారితో సింక్ అయిపోవాలి. ప్రతి చిన్న విషయానికీ జడ్జ్ చేయకుండా, వారి భావాలను అర్థం చేసుకోవడమే మైండ్ ఫుల్ పేరెంటింగ్. దీంతో పిల్లలు చెప్ప కుండానే తల్లిదండ్రుల దారిలోకి వస్తారు. పేరెంట్స్ కూడా ప్రశాంతంగా ఉంటారు.హోంవర్క్ విషయంలో కాని, తినడం విషయంలో కాని పడుకోవడం విషయంలో ఇలా ఏ విషయంలోనైనా పిల్లలను గట్టిగా అనడం తగ్గించుకోవాలి. చెప్పే పదతిలో చెబితేనే ఫలితం ఉంటుందని గ్రహించాలి. ◻

**చెలి చిట్కా**

జీలకర్ర, సోంపు, ధని యాలు సమపాళ్లలో కలిపి దోరగా వేయించి మెత్తగా పొడి చేసుకోవాలి. చిటికెడంత పొడిని భోజనం చేసిన తరువాత తీసుకుని నీళ్ల తాగితే గ్యాస్ సమస్య ఉండదు. ఉపవాసం ఉన్న వాళ్ల భోజనం చేసిన తరువాత ఈ విధంగా చేస్తే ఉబ్బరంగా అనిపించదు.


# 'ఏమో ఏమో ఇది' ఆకట్టుకుంటున్న గ్లింప్స్





**రోషన్** మేకా, ప్రీతి ముకుందన్ జంటగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ సినిమా టైటిల్, గ్లింప్స్ విడుదల దర్శకుడు డా. శైలేష్ కొలను, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నాగవంశీ సరికొత్త రొమాంటిక్ కామెడీ సినిమా కోసం చేతులు కలిపారు. రోషన్ మేకా, ప్రీతి ముకుందన్ జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి 'ఏమో ఏమో ఇది' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ప్రేమికుల దినోత్సవం కానుకగా టైటిల్‌తో పాటు గ్లింప్స్‌ను ఆవిష్కరించారు."ఏమో ఏమో ఇది" అనే టైటిల్ వినగానే ఉల్లాసమైన ప్రేమ భావనలు మనసులో మెదులుతున్నాయి. చిత్ర ప్రకటన సందర్భంగా విడుదల చేసిన గ్లింప్స్ తల్లి-కొడుకుల మధ్య సరదా సంభాషణతో ప్రారంభమవుతుంది. గ్లింప్స్‌లో కథానాయిక తన ప్లేలిస్ట్‌లోని అలనాటి క్లాసిక్ పాటను ఆస్వాదిస్తూ కనిపిస్తుంది. ఆ సన్నివేశం ద్వారా ఆమె లోతైన భావోద్వేగ అనుబంధాన్ని, ప్రేమను ఎంతో అందంగా ఆవిష్కరించారు. బ్లాక్‌బస్టర్ హిట్ యూనివర్స్‌తో గుర్తింపు పొందిన దర్శకుడు శైలేష్ కొలను, ఏమో ఏమో ఇది ద్వారా పూర్తిగా కొత్త జానర్‌లో అడుగుపెడుతున్నారు. అభయ్ పాత్రలో రోషన్ మేకా నటిస్తున్నారు. తొలి చిత్రం 'పెళ్లి సందడి' ద్వారా ఆకట్టుకున్న ఆయన, ఇటీవల 'ఛాంపియన్' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు ఈ 'ఏమో ఏమో ఇది' చిత్రంలో నేటిజెన్ తరం ప్రేమను ఆవిష్కరించే పక్కింటి అబ్బాయి తరహా ఆకర్షణీయమైన పాత్రలో రోషన్ కనిపించనున్నారు. అపూర్వ పాత్రలో ప్రీతి ముకుందన్ కనిపించనున్నారు. గ్లింప్స్‌లోనే ఆమె ఉత్సాహభరితమైన స్క్రీన్ ప్రెజెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అపూర్వ పాత్రలో సరికొత్తగా కనిపిస్తూ తెలుగు ప్రేక్షకుల హృదయాలను దోచుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రానికి హేషామ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందిస్తుండటం అదనపు ఆకర్షణ. అలాగే ఛాయాగ్రాహకుడు వంశీ పచ్చిపులుసు అందించిన అందమైన, హాయిగా కనిపించే విజువల్స్.. ఆహ్లాదకరమైన ప్రేమ వాతావరణాన్ని మరింత అందంగా తీర్చిదిద్దాయి. నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్యలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఈ సినిమా రూపొందుతోంది. 2026 దసరా కానుకగా

# 'హే భగవాన్' హృదయానికి హత్తుకుంటుంది
## -ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి



హేభగవాన్ ఎలాంటి సినిమా?ఖచ్చితంగా ఆయన కెరీర్‌లో ఇది బిగ్గెస్ట్ కమర్షియల్ హిట్‌గానిలుస్తుంది. ఈసినిమా ఆయన కెరీర్‌లో మైలురాయిగా నిలుస్తుంది. హేభగవాన్.. ఎంటర్‌టైన్‌మెంట్ సినిమా.. స్టోరీ లెవల్ నుంచి ఈ ప్రాజెక్టులో ఉన్నాను. ప్రజెంటర్‌గా ఉన్నాను. ఈ సినిమా పాయింట్‌లో ఫన్ ఉంటుంది.

**ట్రైలర్, టీజర్‌లో బిజినెస్ అంటూ ఓ ఆసక్తికరమైన టాపిక్ పెట్టారు ఎందుకని?**

ఆసక్తి, బజ్ పెంచడానికి అలా పెట్టాం. అయితే ఆ బిజినెస్ ఏమిటనేది ఎవరూ ఊహించలేకపోతున్నారు.

**హేభగవాన్ టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?**

సినిమాలో ఫాదర్‌పాత్రపేరు భగవాన్ అందుకే హేభగవాన్..టైటిల్‌పెట్టాం.

**సుహాస్‌కు ఈ సినిమా ఎంత వరకు ప్లస్ అవుతుంది?**

కొంతకాలంనుంచి సుహాస్ ఎదురుచూస్తున్న కమర్షియల్ సక్సెస్ ఈసినిమాతో సాధించబోతున్నాడు. సత్యదేవ్‌తో,శ్రీవిష్ణుతో కూడా సినిమాలు ఉన్నాయి.

**మీరు సినిమాలను మంచి బజ్ తీసుకొచ్చి విడుదల చేస్తున్నారు? మీరు పట్టిందల్లా బంగారం అవుతుంది? ప్రొడ్యూసర్‌గా మీ స్ట్రాటజీ ఏమిటి?**

మోర్‌దెన్ ప్రాపర్‌గా క్రియేటివ్ స్ట్రాటజీస్ట్‌గా అనేది కరెక్ట్ పదం. అన్నీ దగ్గరుండి అన్నీ చూసుకుంటాను. దర్శకుడికి ఎక్కడైనా అనిపించిన దగ్గర సలహా ఇస్తాం. వాళ్లు ఒకే అంటేనే మార్పులు చేశాం. దర్శకుడు హ్యాపీ అయితే సినిమా బాగుంటుందనేది నా నమ్మకం. మొత్తం వాళ్ల అనుమతి మేరకే జరుగుతుంది.

**మీరు చెప్పిన మార్పులకు దర్శకులు ఎలా కన్విన్స్ అవుతున్నారు?**

క్రియేటివి ఫ్రీడమ్ దర్శకులకే. కన్విన్సింగ్‌గా చెప్పినట్లయితే వాళ్లు కూడా ఒప్పుకుంటారు. లేదా మాకు ముందు ఉన్న సక్సెస్‌లను కావొచ్చు. అయితే దర్శకుడికే పూర్తి ఫ్రీడమ్ ఇవ్వాలి. కంటెంట్‌లో బలం ఉంటేనే మనం కూడా ఏమైనా చేయగలం.

**ఇప్పుడు చిన్న సినిమాల నిర్మాణం బాగా తగ్గిందనుకోవచ్చా?**

లిటిల్ హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయ్ తరువాత చిన్న సినిమాలు పెరిగాయి. ఇటీవల ఛాంబర్‌లో ఒక నెలలోనే 300 సినిమాల టైటిల్స్ రిజిష్టర్ అయ్యాయి. ఓటీటీ బిజినెస్‌లు కావడం లేదని ఓ క్లారిటీ వచ్చింది. అయితే కేవలం ఓటీటీ కోసం కూడా చేసే సినిమాలు పెరిగాయి.

**మీరు భవిష్యత్‌లో దర్శకత్వం చేస్తారా?**

దర్శకత్వంచేయను. నిర్మాతగా మంచి చిత్రాలు అందించాలనేది నా లక్ష్య ్యం.

**బన్నీ వాసు గారితో మీ అనుబంధం?**

బన్నీ వాసుగారు నాకు బ్రదర్‌లాంటి వాడు. ఆయనతో మొదట్నుంచీ కలిసి ట్రావెల్ అవుతున్నాం. ఆయన ఒకే చేసిన నేను ఒకే చేసినట్లే..

**శివాజీ సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని థియేటర్‌లో విడుదల చేస్తున్నారా?**

మార్చి 6న ఆ చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. ఈ చిత్రానికి సంబంధించి డిస్ట్రిబ్యూటర్‌గా సినిమాను విడుదల చేస్తున్నాను.

తెర



# 'విష్ణు విన్యాసం' నుంచి 'మొదలే మొదలే' సాంగ్ రిలీజ్

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు విష్ణు విన్యాసం అనే యూనిక్ ప్రాజెక్ట్‌తో అలరించబోతున్నారు. నూతన దర్శకుడు యదునాథ్ మారుతి రావు ఈ చిత్రానికి దర్శకత్వం. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు నిర్మించిన ఈ చిత్రాన్ని హేమ, షాలిని సమర్పిస్తున్నారు, సుబ్రహ్మణ్యం నాయుడు జి, రామచారి ఎం సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ గ్లింప్స్, ఫస్ట్ సింగిల్ దేఖో విష్ణు విన్యాసంకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ సెకండ్ సింగిల్ మొదలే మొదలే సాంగ్ రిలీజ్ చేశారు. సంగీత దర్శకుడు రధన్ ఈ సాంగ్ ని బ్యూటీఫుల్ లవ్ మెలోడీగా కంపోజ్ చేశారు. రామజోగయ్య శాస్త్రి రాసిన సాహిత్యం లవ్ ఫీలింగ్‌ని అందంగా ప్రజెంట్ చేసింది. మధుశ్రీ, నరేశ్ అయ్యర్ వోకల్స్ మరింత మెలోడీని యాడ్ చేశాయి. ఈ సాంగ్‌లో శ్రీవిష్ణు, నయన సారిక కెమిస్ట్రీ లవ్లీగా ఆకట్టుకుంది. వాలెంటైన్‌డేకి పర్ఫెక్ట్‌గా నిలిచే ఈ సాంగ్ ఇన్‌స్టంట్ హిట్‌గా అలరిస్తోంది. ఈ చిత్రంలో సత్య, బ్రహ్మాజీ, ప్రవీణ్, మురళీశర్మ, శ్రీకాంత్ అయ్యంగార్, సతనయం రాజేష్, శ్రీనివాస్ వడ్లమాని, గోపరాజు రమణ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# 'అమరావతికి ఆహ్వానం' సక్సెస్ సెలబ్రేషన్స్

శివ కంఠంనేని, ధన్య బాలకృష్ణ, ఎస్తేర్, సుప్రిత, హరీష్ ప్రధాన పాత్రల్లో నటించిన 'అమరావతికి ఆహ్వానం' సినిమా ఫిబ్రవరి13న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రాన్ని డైరెక్టర్ జీవీకే తెరకెక్కించారు. ప్రముఖ నిర్మాత ముప్పా వెంకయ్య చౌదరి గారి నిర్మాణ సారథ్యంలో జి. రాంబాబు యాదవ్ సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బేనర్‌పై కేఎస్ శంకర్‌రావు, ఆర్ వెంకటేశ్వర రావు నిర్మించారు. 'అమరావతికి ఆహ్వానం'కు ప్రేక్షకుల నుంచి సూపర్ హిట్ టాక్ వస్తున్న నేపథ్యంలో ఈ సినిమా సక్సెస్ మీట్‌ను



మూవీ టీమ్ కేక్ కట్ చేసి, బాణాసంచా పేల్చి సంతోషంగా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో హీరోయిన్ ఎస్తేర్ మాట్లాడుతూ మా అమరావతికి ఆహ్వానం సినిమా గురించి ఇన్ని రోజులు మేము చెబుతూ వచ్చాం. ఈరోజు మా సినిమా రిలీజైంది. ప్రేక్షకుల మధ్య కూర్చుని సినిమా చూశాం. చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. హీరోయిన్ ధన్య బాలకృష్ణ మాట్లాడుతూ 'అమరావతికి ఆహ్వానం' సినిమాకు ప్రతి ఒక్కరూ తమ పూర్తి ఎఫర్ట్స్ పెట్టారు. సినిమాలో నేను చాలా బాగా కనిపించానంటూ ప్రశంసలు వస్తున్నాయి. డైరెక్టర్ జీవీకే మాట్లాడుతూ మా 'అమరావతికి ఆహ్వానం' సినిమాకు ప్రతి ఒక్కరి దగ్గర నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. మేము ఊహించినదాని కంటే బాగా రెస్పాన్స్ ఉంది. మా మూవీని సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. హీరో శివ కంఠంనేని మాట్లాడుతూ సినిమాకు వస్తున్న రెస్పాన్స్ తో మేమంతా పాజిటివ్ వైబ్‌లో ఉన్నాం. ఈ వైబ్ ఇలాగే కొనసాగాలి. అన్ని సెంటర్స్ నుంచి మంచి ఫీడ్ బ్యాక్ ఉంది.

# 'సోల్ ట్రిప్' టాక్ షో పెద్ద సక్సెస్ అవ్వాలి:
## -ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో శ్రీకాంత్

రిజ్వాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్, పి.యు.ఎన్.వర్మ సమర్పణలో గండభేరుండ ఆర్ట్స్ బ్యానర్ మీద విజయ్ దాట్ల తెరకెక్కించిన ట్రావెల్ అడ్వెంచరస్ టాక్ షో"సోల్ ట్రిప్. త్వరలోనే ఈ టాక్ షో మొదటి సీజన్ స్ట్రీమింగ్ కాబోతోంది. జగపతి బాబు, శ్రీకాంత్, కమెడియన్ అలీ వంటి ఆర్టిస్టులని ప్రకృతితో మమేకం చేస్తూ విజయ్ దాట్ల ప్రత్యేకంగా ముచ్చట్లు పెట్టారు. ఈ ఇంటర్వ్యూలకు సంబంధించిన ఆరు ఎపిసోడ్స్‌ని ప్రస్తుతం ఫినిష్ చేశారు. ఈ క్రమంలో 'సోల్ ట్రిప్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ మాట్లాడుతూ.. నాకు ట్రావెలింగ్ అంటే చాలా ఇష్టం. నాకు ఎప్పుడు టైం దొరికినా ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌తో కలిసి ట్రిప్‌కు వెళ్తుంటాను. వేరే ఊరికి వెళ్లి అక్కడి కల్చర్‌కు తగ్గట్టుగా బతకడం అనే ఈ కాన్సెప్ట్ నాకు చాలా నచ్చింది. శ్యామలా దేవీ మాట్లాడుతూ.. 'సోల్ ట్రిప్' నాకు ఎంతో సహజంగా అనిపించింది. నటుడు అలీ మాట్లాడుతూ.. 'సోల్ ట్రిప్' కోసం విజయ్ మీద నిర్మాతలు చాలా నమ్మకంతో ఉన్నారు. విజయ్ దాట్ల మాట్లాడుతూ.. "మనం ప్రకృతితో మమేకం అయినప్పుడు ఎంతో నేర్చుకుంటాం. సతీష్ వేగేశ్న మాట్లాడుతూ.. ప్రకృతిలో ఇంటర్వ్యూ చేయడం, ప్రకృతితో మమేకం అయ్యే ఇలాంటి కాన్సెప్ట్‌ను తీసుకు వచ్చిన విజయ్‌కి హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. పి.యు.ఎన్.వర్మ మాట్లాడుతూ.."సోల్ ట్రిప్ అనే పేరులోనే ఓ వైబ్ ఉంది. పాటలు, ట్రైలర్ చూసిన తరువాత అందరూ ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యారు.



## రమణమూర్తి లేని లోటు తీర్చలేనిది



కంచిలి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:
కంచిలి మండలం మఖరాంపురం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గ్రామ పెద్ద, వ్యాపారవేత్త, సర్పంచ్ తమరాల శోభన్‌బాబు తండ్రి తమరాల రమణమూర్తి లేని లోటు తీర్చలేనిదని పలువురు పేర్కొన్నారు. శనివారం ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా పలువురు నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సీతారామ్మూర్తి ఈ చుట్టుపక్కల ప్రాంతాల్లో అందరికీ సుపరిచిత వ్యక్తి అని ఎవరికి ఎటువంటి ఇబ్బందులు ఉన్నా దాని ముందు సహాయంగా తనవంతుగా సహాయాన్ని అందజేసే వారని అన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీకి వెన్నుముక లాంటి వ్యక్తి అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రికి ముస్తాబవుతున్న 'శివసన్నది' ఆలయం



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని కాపుగోదాయవలస శివ సన్నిధిలో శ్రీ ద్వాదశ జ్యోతి ర్లింగ సమేత శివకోటి శివలింగ ఆలయం ఆదివారం జరగనున్న శివరాత్రి ప్రత్యేక పూజలకు సిద్ధమవు తుంది. మానస సరోవర మహా కైలాస సందర్శకులు అయిన కుత్తుమ శివ ప్రసాద్ ఈ ఆలయం నిర్మిం చారు. 12వ వార్షికోత్సవం, అలాగే మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా వేద పండితులు గ్రామ పురోహితులు సుసరాపు గున్నుబాబు ఆధ్వర్యంలో ఉద యం 6గంటలకు శివునికి విశేష పూజలు జరగనున్నాయి. ఈ పర్వదినం రోజున మహా మహన్యా సపూర్వక రుద్రాభిషేకం, రుద్ర హోమం, లింగాభరణం లక్ష వత్తులతో ఏక దీపం వెలిగించనున్నారు. ఈ పర్వదినం సందర్భంగా భజన కార్యక్రమం, సంస్కృతిక కార్య క్రమాలు జరగనున్నాయి.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు రూ.61 లక్షలు నిధులు విడుదల



ఆమదాలవలస, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త)
మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పలు పాఠశాలలో ప్రహరీ గోడలు లేనందున విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఉపాధ్యాయులు తమ దృష్టికి తేవడం జరిగిందని తెలిపారు. మండలంలో ఏడు పనులు గాను రూ 61.25 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఈ నిధులు ఆయా పాఠశాలలో ప్రహరీ గోడలు నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని, రానున్న విద్య సంవత్సరానికి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు.

## ఏపీ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే 'కూన'



ఆమదాలవలస, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త)
సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశం శనివారం విజయవాడలో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో సాఫ్ట్‌బాల్ క్రీడాభివృద్ధికి అసోసియేషన్ తీసుకుంటున్న చర్యలను అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాబోయే రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీల నిర్వహణ, క్రీడాకారులకు మెరుగైన శిక్షణ సదుపాయాలు, కోచ్‌ల అభివృద్ధి కార్యక్రమాలు వంటి అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. జిల్లా వారీగా క్రీడా శిబిరాలు నిర్వహించి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నామని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, జిల్లాల ప్రతినిధులు, క్రీడా నిర్వాహకులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి రహదారులే కీలకం

### నియోజకవర్గ టీడీపీ మాజీ ఇన్‌చార్జ్ నిమ్మక పాండురంగ



వీరఘట్టం, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):
గ్రామాలు అభివృద్ధి చెందాలంటే రహదారుల నిర్మాణమే కీలకమని, ఆ దిశలోనే కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని నియోజకవర్గ టీడీపీ మాజీ ఇన్‌చార్జ్, తోటపల్లి ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ అన్నారు. శనివారం మండలంలోని కుంబిడి ఇచ్చాపురంలోని ఎండల మల్లికార్జున స్వామి ఆలయానికి వెళ్లే రహదారి కోసం శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పాండురంగ సోదరుడు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఈ రహదారి నిర్మాణం కోసం 40 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. ఈ ప్రాంతంలో ఎంతో పేరుగాంచిన ఈ ఆలయ నిర్మాణానికి వెళ్లేందుకు ఎంతో సౌకర్యవంతంగా రహదారి పనులను చేపట్టాలని ఆయన సూచించారు. కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఈ క్రమంలోనే చాలా గ్రామాలకు కొత్తగా సిసి రోడ్లను, బిటి రోడ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన గుర్తు చేశారు. ప్రతి గ్రామానికి, అలాగే ప్రతి గిరిజన గ్రామానికి కూడా సరైన రహదారి ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఇందుకు నాయకులు చిత్తశుద్ధితో ముందుకు వెళ్ళాలన్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిడ్డిక గౌరునాయుడు ఫీల్డ్ అసిస్టెంట్ కొంట్రిక మురళి, రౌతు కృష్ణ స్వామి, జనసేన నాయకులు కొంట్రిక బాలకృష్ణ బిడ్డిక వినోద్ కొండ గొర్లె మహేష్, మండంగి రాజు, గణపతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సాధనకై ఐక్యంగా ఉద్యమించాలి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):
మండలం కొండపేట లిఫ్ట్ మరమ్మత్తులు చేసి సాగునీటి సాధనకై ఐక్యంగా ఉద్యమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, సిఐటి యు జిల్లా కార్యదర్శి హనుమంతు ఈశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం కోటబొమ్మాళి మండలం జగన్నాధపురంలో కొండపేట లిఫ్ట్ మరమ్మతులు చేసి నీరు ఇవ్వాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరుతూ జగన్నాధ పురంలో లిఫ్ట్ పరిధిలోని గ్రామాలతో భారీ ఊరేగింపు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడు పంచాయితీల్లో 22 గ్రామాల పరిధిలో 2500 ఎకరాలు సాగునీటికి ఉద్దేశించబడిందని అన్నారు. నాసిరకం పనులు వలన 2019లో ప్రారంభించిన లిఫ్ట్ 2020 నాటికే మరమత్తులకి గురై మూల పడిందని అన్నారు, దీంతో పరిసర గ్రామాల ప్రజలకు నీరు అందక పంటలు పండక రైతాంగం తీవ్ర నష్టానికి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు గారు ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వెంటనే లిఫ్ట్ మరమ్మతులు చేసి నీరందిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ నేటికీ రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఎటువంటి మరమ్మతులకు నోచుకోలేదని విమర్శించారు. దీంతో రైతాంగం ఆర్థికంగా, ఆరోగ్యపరంగా తీవ్రమైన నష్టానికి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొండపేట లిఫ్ట్ సాధనకై కమిటీ ఆధ్వర్యంలో ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి భగాతి వాసు, కొండపేట లిఫ్ట్ జలసాధన కమిటీ నాయకులు రెడ్డి లక్ష్మణరావు, సనపల నారాయణరావు, గుంట అప్పన్న, రొక్కం తులసిరావు, బాబాల మురళీకృష్ణ, సనపల కుజన, దుప్పల సిమ్మయ్య, గుంట కనపయ్య, గుంట అప్పలరాజు, గుంట లక్ష్మణరావు, సనపల నాగేశ్వరరావు, సనపల లంబోధర్, పాగోటి తయాయ్య, వాన ఢిల్లేశ్వరరావు, యాళ్ల భాస్కరరావు, తర అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థుల కోసం గృహ సంపర్కము



పాతపట్నం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:
పదవ తరగతి పరీక్షలు సమీపిస్తుండంతో విద్యార్థుల అభివృద్ధి కోసం స్థానిక పి.ఎం.శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సనపల వైకుంఠరావు నేతృత్వంలో ఉపాధ్యాయుల బృందాలుగా ఏర్పడి గృహ సంపర్కము అనే కార్యక్రమాన్ని చేపడుతున్నారు. సాయంత్రం వేళ విద్యార్థుల గృహాలను సందర్శించి విద్యార్థుల చదువు గూర్చి తల్లిదండ్రులను అడిగి తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తిడ్డిమి, సుందరాడ గ్రామాలకు ఉపాధ్యాయులు వెళ్లి విద్యార్థులకు పరీక్ష ప్రిపరేషన్ కోసం ప్రత్యేకంగా సలహాలు, సూచనలు చేశారు. పిల్లల ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లు గూర్చి తల్లిదండ్రులకు తెలియజేస్తూ ఎలా చదువుతున్నారో పర్యవేక్షణ చేశారు. పిల్లలు తొందరగా నిదురపోవాలని, వేకువ జామునే లేచి చదివితే జ్ఞాపకశక్తి వృద్ధి చెందుతుందని సూచించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున పిల్లల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వెనుకబడిన సబ్జెక్టులపై అధిక శ్రద్ధ నిలుపుతూ, తెలిసిన సబ్జెక్టులపై మరింత ఆసక్తి పెంచుకొని చదివితే మంచి ఫలితాలు వస్తాయని తెలియజేశారు. అలాగే తల్లిదండ్రులకు పలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం వల్ల పిల్లలలో నూతన ఉత్సాహం కనిపిస్తుందని మరియు తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. రోజుకొక గ్రామాన్ని సందర్శిస్తున్నామని, ఉపాధ్యాయులు గ్రూపులుగా ఏర్పడి ఒక్కొక్క గ్రూపు నలుగురు ఉపాధ్యాయులను కేటాయించి వారికి ఒక్కొక్క గ్రామము దత్తత తీసుకోవడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు వైకుంఠరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అప్పారావు, విజయ్ కుమార్, గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రశేఖర స్వామి స్పటిక లింగం ప్రథమ వార్షికోత్సవం



పాతపట్నం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:
స్థానిక జగన్నాథ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న చంద్రశేఖర స్వామి స్పటిక శివ లింగం ప్రథమ వార్షికోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు. పురోహితులు పసన్న కుమార్ పండా, రవీంద్ర కుమార్ పండా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో పరిసర ప్రాంతాల నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మండల సమావేశంలో ప్రోటోకాల్ రగడ

### వైఎస్సార్ సీపీ, టీడీపీ సభ్యుల మధ్య తోపులాట



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త
మండల సర్వసభ్య సాధారణ సమావేశంలో ప్రోటోకాల్ రగడ చోటు చేసుకుంది. ఎంపీపీ బోర పుష్ప అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం రసాభాసాగా మారింది. సమావేశం జరుగుతుండడగా ఐసీడీఎస్‌పై జరిగిన సమీక్ష సమయంలో మండపల్లిలో అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించినప్పుడు స్థానిక సర్పంచ్‌ను ఎంపీటీసీని ఎందుకు ఆహ్వానించలేదని, ప్రోటోకాల్ ఎందుకు పాటించలేదని, ప్రజాప్రతినిధులంటే కేవలం గౌరవ సభ్యులేనా అని గౌరవాన్ని కాపాడరా అంటూ ఈదుపురంసర్పంచ్ నర్తు వరప్రసాద్ ప్రశ్నించారు. ఈ విషయం సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ప్రోటోకాల్ పాటించారని సమాధానం ఇచ్చారు. అనంతరం హౌసింగ్‌పై సమీక్ష నిర్వహిస్తుండగా ఏఈ ప్రసాద్‌ను సర్పంచ్ నర్తు ప్రసాద్ నిలదీశారు. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇళ్ల నిర్మాణానికి 4లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని ప్రస్తుతం బిల్లులు కూడా చెల్లించడం లేదని నిలదీశారు. ఇదే విషయమై సభలో ఉన్న పీఏసీఎస్ అధ్యక్షుడు పెదిని బాబ్జీ కలుగజేసుకుని ప్రభుత్వం ఎక్కడా 4లక్షలు చెల్లిస్తామని చెప్పలేదని సమాధానం చెప్పగా గతంలో మేనిఫెస్టో డిలీట్ చేసినట్లు సూపర్ సిక్స్ హామీలు డిలీట్ చేశారా అంటూ సర్పంచ్ ప్రసాద్ ఎద్దేవా చేశారు. ఇదే విషయమై పెదిని బాబ్జీ సమాధానం ఇస్తుండగా గౌరవ సభ్యులు ఆహ్వానితులు మాత్రమేనని సమాధానం చెప్పే అధికారం లేదని ప్రశ్నించగా ఎదురుదాడికి దిగారు. సభా వేదికపై కూర్చునే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించగా సర్పంచ్‌తో వాగ్వివాదానికి దిగడంతో ఇరువురు మధ్య ఘర్షణ వాతావరణం చెలరేగింది. మరో ప్రత్యేక ఆహ్వానితుడు మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు మాట్లాడుతుండగా మోహనరావుకు కూడా మాట్లాడే అర్హత లేదని బాబ్జి చెప్పడంతో వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డితో పాటు ఒక్కసారిగా పోడియంపైకి దూసుకు వచ్చారు. దీంతో ఇరువురు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుని ఘర్షణ వాతావరణం నెలకొంది. తేలుకుంచి ఎంపీటీసీ మేరుగు సూర్యనారాయణరెడ్డి, ఎంపీడీఓ ప్రభాకరరావు, ఇతర సభ్యులు, అధికారులు కలుగజేసుకుని ఇరువర్గాలను శాంతింపజేశారు. తమకు విలువలేని చోట సమావేశంలో ఉండడం అనవసరమని వైఎస్సార్ సీపీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు నిరసనగా వాకౌట్ చేశారు. ఎంపీపీ బోర పుష్ప కూడా వారితో పాటు వాకౌట్ చేయడంతో సమావేశం అర్ధాంతరంగా ముగిసింది. వచ్చే నెలలో సర్పంచ్‌లకు పదవికాలం ముగుస్తుండడంతో సర్పంచ్‌లకు ఇదే చివరి సమావేశం కావడం గమనార్హం. ఇదిలా ఉండగా భిర్లంగి ఎంపీటీసీ దక్కత ఏకాంబరిదేవి, ఎంపీపీ బోర పుష్ప తీరును ఖండించారు. సభ్యులు ఆందోళన చేస్తే అధ్యక్షత వహించిన వ్యక్తి సభను గౌరవించాలి గాని సభాధ్యక్షురాలు కూడా వాకౌట్ చేయడం సభా మర్యాద కాదని ఖండించారు.

## శ్రీనీలమణి దుర్గా అమ్మవారి ఆలయానికి రెండు అల్యూమినియం స్తంభాలు విరాళం



పాతపట్నం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:
ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం, పాతపట్నంలో వెలసియున్న శ్రీ నీలమణి దుర్గా అమ్మవారి దేవస్థాన ఆవరణలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. భక్తులకు సౌకర్యార్థం సాగుతున్న ఈ పనుల్లో దాతలు తమ వంతు సహాయాన్ని అందిస్తున్నారు. మండలంలోని సరాళి గ్రామానికి చెందిన యజ్జల నరసయ్య ఆలయ ఆవరణలో లైటింగ్ ఏర్పాటు నిమిత్తం 20 వేల రూపాయల ఖర్చుతో రెండు అల్యూమినియం స్తంభాలను తయారు చేయించి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ అక్కంద్ర సన్యాసిరావు మాట్లాడుతూ దాతలకు మరియు వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు సైలాడ సతీష్, శాసనపురి మధుబాబు, శ్యామలరావు, గోపీ, ఆలయ సిబ్బంది కే.సుదర్శనరావు, తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



పాతపట్నం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:
విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని శనివారం పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఎమ్మెల్యేను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీశ్రీశ్రీ కాశీ విశ్వేశ్వర శివరాత్రి మహోత్సవాలు



సీతంపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త
శ్రీ శ్రీశ్రీ కాశీ విశ్వేశ్వర శివరాత్రి మహోత్సవాలు ఆదివారం నుంచి ఐదు రోజులపాటు ఘనంగా నిర్వహించడానికి ఆలయ నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున దర్శనానికి రానుండడంతో వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండడానికి ఏర్పాట్లు చేస్తూ ఆలయ విద్యుత్ దీపాలంకరణతో రూపుదిద్దారు.

## అరుణోదయలో మెరిసిన ఆణిముత్యాలు




పాతపట్నం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:
విజయవాడలో అత్యంత ప్రతిష్టాత్మకంగా విశ్వం ఎడ్యుకేషన్ (ఏఐ) అకాడమీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్స్ కాంపిటీషన్ శనివారం నిర్వహించారు. ఈ పోటీల్లో పాతపట్నం మండలంలోని కొరసవాడ అరుణోదయ స్కూల్ 1వ తరగతి చదువుతున్న విద్యార్థి సత్యవరపు కులదీప్ స్టేట్ థర్డ్ ర్యాంక్ మరియు 5వ తరగతి చదువుతున్న విద్యార్థి ప్రశాంత్ సాహు స్టేట్ ఐదవ ర్యాంక్ సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ విజయ కుమార్ ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. అరుణోదయ పాఠశాల విద్యార్థులు సాధించిన ఈ ఘనత ఎంతో గర్వకారణంగా ఉందని ఆయన అన్నారు. అలాగే స్కూల్ చరిత్రలో మరొక గర్వకారమైన పేజీని నమోదు చేసిందని, కేవలం 1 నిమిషం 13 సెకండ్లలో 50 కఠిన లెక్కలను పూర్తి చేసి తన అసాధారణ ప్రతిభను చాటారని, ఇది సాధారణ విజయం కాదని, విద్యార్థుల కృషి, పట్టుదల, క్రమశిక్షణ మరియు ఉపాధ్యాయుల బోధన, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఇందుకు నిదర్శనమన్నారు. చిన్న వయసులోనే ఇంతటి ప్రతిభ కనబరిచిన కులదీప్ మరియు ప్రశాంత్ లు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఇటువంటి గొప్ప విజయాలను భవిష్యత్తులో ఇంకా తీసుకుని రాగలమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థుల్లో ఉన్నటువంటి ప్రతిభను వెలికితీయడమే తమ విద్యాసంస్థ యొక్క ముఖ్య లక్ష్యమని వారు పేర్కొన్నారు.

## ఇంటిపన్ను చెల్లింపు రసీదు అందించటంలో జాప్యం ఎందుకు?




కోటబొమ్మాళి, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):
గ్రామాల్లో ప్రజలు గ్రామ కార్యదర్శులకు చెల్లిస్తున్న ఇంటి పన్నుకు సంబంధించిన రసీదు ఇవ్వటంలో ఎందుకు అలస్యం చేస్తున్నారని శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్ ఆధ్వర్యంలో జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశంలో సభ్యులు సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ప్రస్తుతం మండలంలో జరుగుతున్న ఇంటి పన్ను వసూళ్లల్లో సంబంధిత కార్యదర్శులు ప్రజల వద్ద డబ్బులు తీసుకొని రసీదు ఇవ్వటం లేదని ప్రజలు మా వద్ద వాపోతున్నారని సభ్యులు అడుగగా ప్రస్తుతం మొబైల్ యాప్ ద్వారా ఇంటి పన్ను వసూళ్లు చేయటం జరుగుతుందని రసీదు ఇవ్వటానికి రెండు రోజులు సమయం పడుతుందని, ఎవరైతే ఇంటి పన్ను చెల్లిస్తారో ఆ మొబైల్‌కు టెక్ట్స్ మెసేజ్ వస్తుందని ఎంపీడీవో ఫణీంద్రకుమార్ తెలిపారు. అయితే చెల్లించిన వారికి మెసేజ్ కూడా రావటం లేదని సభ్యులు తెలుపగా కార్యదర్శులతో మాట్లాడుతానని ఆయన తెలిపారు. తర్లిపేట కొండపేటపై విశ్వవిద్యాలయం, వేదపాఠశాల, వెంకటేశ్వర ఆలయం నిర్మించి ఈ ప్రాంతమంతా ఆధ్యాత్మిక క్షేత్రం తీర్చి దిద్దుతారని 2017లో అప్పటి ప్రభుత్వం చిన్నజీయర్ స్వామికి తక్కువ ధరకు అప్పజెప్పారని, అయితే 10 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి పనులు స్వామిజీ ప్రారంభించలేదని, ఆయన వద్ద నుంచి ఆ స్థలం తిరిగి స్వాధీనం చేసుకోవటానికి తీర్మాణం చేయాలని జీయన్నపేట ఎంపీటీసీ నంబాళ రాజశేఖర్ సభ ముందుకు తీసుకువచ్చారు. ఎంపీపీ రోణంకి ఉమా స్పందించి దీనిపై అధికారులు విచారణ జరిపి ఎలాంటి పనులు నిర్వహించకపోతే తీర్మాణం చేద్దామని అమె తెలిపారు. అలాగే పలు శాఖల సమస్యలపై అధికారులను సభ్యులు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారామక్రిష్ణ, మండల పరిషత్ ఏవో నారాయణరావు, ఉపాధిహామీ ఏపీవో జి.హరిప్రసాద్, వెలుగు ఏపీవో సూర్యనారాయణ, అరఅండ్‌బి జేఈ హరనాధరావు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## బీసీల రాజ్యాధికారణే ధ్యేయం



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త
రాష్ట్రంలో బీసీలకు రాజ్యాధికారణే భారత చైతన్య యువజన పార్టీ ధ్యేయమని నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బడ్డి మురళీ అన్నారు. బెల్లుపడ రోడ్డులో పార్టీ కార్యాలయంలో బీసీ గర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బోడే రామచంద్రయాదవ్ సారధ్యంలో ఈ నెల 22న గుంటూరు మంగళగిరిలో బీసీ గర్జన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 85 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలు రాజ్యాంగ పదవులకు దూరంగా ఉన్నారని, 70 ఏళ్లలో 17సార్లు అగ్రవర్ణాలే ముఖ్యమంత్రులుగా చేశారని అన్నారు. విద్య, ఉద్యోగం, సామాజిక, ఆర్థిక, రాజకీయాల్లో హక్కుల సాధన కోసం పోరాటం చేస్తున్నట్లు చెప్పారు. బీసీలకు ఫీజు రీయంబర్స్‌మెంట్ కూడా చెల్లించడం లేదని అన్నారు. రాజ్యాంగంలోని పలు ఆర్టికల్‌లను అమలు చేయడం లేదని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ అదేశిస్తే పోటీ చేస్తామని చెప్పారు.

## మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫోన్ చేసి మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):
ప్రముఖ శైవ దేవాలయాలైన ఎండల మల్లికార్జున స్వామి, ఉమా రుద్ర కోటేశ్వర స్వామి, మహేంద్ర తనయ ప్రముఖ దేవాలయాల్లో మహా శివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆయన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డిలతో ఫోన్ ద్వారా మాట్లాడి ఏర్పాట్లపై ఆరా తీశారు. దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన జలుమూరు మండలం శ్రీముఖలింగంలో ఫిబ్రవరి 15 నుంచి 18 వరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారని పేర్కొన్న మంత్రి, వారందరికీ సంతృప్తికరమైన దర్శనం కల్పించాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వంశధార నదిలో పుణ్యస్నానాలు ఆచరించే సమయంలో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని ఆదేశించారు. తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతుల్లో ఎక్కడా అంతరాయం కలగకూడదని కలెక్టర్‌కు స్పష్టం చేశారు. అలాగే భద్రతా పరంగా దేవాలయ పరిసరాల్లో నిరంతరం సీసీ కెమెరాల నిఘా ఉండాలని, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీకి సూచించారు. ముఖ్యంగా చక్రతీర్థ స్నానాల సమయంలో భక్తుల రక్షణ కోసం గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణతో మహాశివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను కోరారు.

## స్వర్ణాంధ్రకు దిక్సూచి ఈ బడ్జెట్-ప్రజల ఆశల ప్రతిబింబం కొల్ల అప్పలనాయుడు



శ్రీకాకుళం-ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ రాష్ట్ర పునర్నిర్మాణానికి పక్కా ప్రణాళిక అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొల్ల అప్పల నాయుడు కొనియాడారు. శనివారం అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 3,32,205 కోట్ల భారీ బడ్జెట్‌పై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. చీకటి నుంచి వెలుగులోకి గత ప్రభుత్వం మిగిల్చిన 9.74 లక్షల కోట్ల అప్పుల భారాన్ని అధిగమించి,కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపింది.ఇది కేవలం పద్దుల ప్రకటన కాదు. "అగాధం నుంచి ఆకాశం వైపు రాష్ట్రం వేస్తున్న ధైర్యవంతమైన ముందడుగు" అని ఆయన పేర్కొన్నారు. ఇదే కాకుండా అనేక సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కావడమే కాకుండా మౌలిక సదుపాయాలు కల్పన జరిగి సంపద సృష్టించబడతుంది అన్నారు.కోట్లాది మంది జీవితాల్లో ఒక మార్పు,అలాగే 2047 విజన్ డాక్ మెంట్ అన్నారు.మాటలతో కాకుండా చేతలతో ప్రగతి కోసం ఎర్పాటు చేసిన బడ్జెట్ ఇది.ఈరోజు రాష్ట్ర భవిష్యత్ స్పష్టమైన దశ దిశ చూపే విధంగా ఈరోజు బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది.ప్రజలు ఆశలు ఆంక్షలు అనుగుణంగా బడ్జెట్ రూపకల్పన జరిగింది అన్నారు.ప్రజల జీవితాలలో నిజమైన మార్పు తీసుకొచ్చి ప్రజలను అభివృద్ధి పదము లోకి తీసుకు పోవడానికి ఈరోజు 2026-2027 బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం జరిగింది అన్నారు.బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి దిశగా వ్యవసాయం,సాగు నీరు,వైద్యం,టూరిజం,శిశు సంక్షేమ అభివృద్ధి చేసే దిశగా ఈ బడ్జెట్ రూపుదిద్దడం జరిగింది అన్నారు.ఎస్సీ,ఎస్టీ మైనారిటీ వర్గాలకు పెద్ద పీట వేయడం జరిగింది అని అన్ని వర్గాల సమాన అభివృద్ధి లక్ష్యం గా దాదాపు 3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది అన్నారు.

### బడ్జెట్ ముఖ్యాంశాలు విశ్లేషణ...

మహిళా సాధికారత.. 'తల్లికి వందనం'పథకానికి 9,668 కోట్ల కేటాయించడం ద్వారా రాష్ట్రంలోని ప్రతి తల్లికి ప్రభుత్వం అండగా నిలిచింది. రైతు సంక్షేమం.. 'అన్నదాత సుఖీభవ'కు 6,600 కోట్లు కేటాయించడం రైతు పక్షపాతి ప్రభుత్వాన్ని ప్రతిబింబిస్తోంది. సామాజిక న్యాయం.. బిసి సంక్షేమానికి 23,650 కోట్లు, సామాజిక సంక్షేమానికి 11,118 కోట్లు కేటాయించడం ద్వారా అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టమైంది. అభివృద్ధి వికేంద్రీకరణ.. అమరావతికి 6,000 కోట్లు, విశాఖ ఆర్థిక ప్రాంతానికి 28,000 కోట్లు, రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు 30,000 కోట్లు కేటాయించడం రాష్ట్ర ప్రాంతీయ సమతుల్యతకు నిదర్శనం. యువతకు ఊతం.. పాఠశాల విద్యకు 32,308 కోట్లు,స్కిల్ డెవలప్‌మెంట్‌కు 1,232 కోట్లు కేటాయించడం యువత భవిష్యత్తుకు బలమైన పునాది. ఇలా ప్రతి రంగానికి తగిన విధంగా నిధులు కేటాయించబడ్డ ఈ బడ్జెట్ కు,విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, యువనేత నారా లోకేష్‌కి, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కి ప్రత్యేకంగా రాష్ట్ర ప్రజల తరపున కొల్ల అప్పలనాయుడు ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీ విజేత పల్నాడు టీమ్



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త
సంతబొమ్మాళి మండలం గొదలాం గ్రామంలో గత మూడు రోజులు గా జరుగుతున్న రాష్ట్ర స్థాయి ఆహ్వానిత కబడ్డీ పోటీలలో చివరకు పల్నాడు టీమ్ విజేత గా నిలిచింది. నందమ్మ ఉత్సవాలు సందర్భంగా జరిగిన ఈ పోటీలలో శనివారం సెమీ ఫైనల్‌లో రెండు టీమ్‌ల మధ్య హోరా హోరి పోటీ జరిగింది. ఈ పోటీలలో పల్నాడు టీమ్ ప్రథమ స్థానంలో నిలవగా, గుంటూరు టీమ్ రెండో స్థానంలోనూ, మూడో స్థానంలో కృష్ణ జట్టు నిలిచింది. ఈ టోర్నమెంట్‌లో నిర్వాహకులు విజేతలకు నగదు బహుమతితో పాటు షీల్డ్‌లు అందజేశారు.

## వాటర్ డ్రమ్ములతో వాహన చోదకులకు ఇబ్బందులు

రాజాం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త
రాజాం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న శ్రీనివాస కాలనీ, వీధిలో ప్రధాన రోడ్లపై వాటర్ డ్రమ్ములు పెట్టడంతో అటుగా వెళ్లే ద్విచక్ర వాహనాల, ఆటోలు రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విధంగా వీధిలో ఉన్న ఉన్న ప్రతి ఒక్కరూ వాళ్ల ఇంటి ముందు ముందు ప్రధాన రోడ్లపై నీటి డ్రమ్ములు పెట్టడంతో వీధిలోనికి వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు.ఈ కాలనీ ఆనుకొని కూరాకుల వీధి ఉండడంతో ఆ వీధిలో వెళ్లడానికి చాలా అవస్థలు పడవలసి వస్తుందని చెప్పారు. తక్షణమే మున్సిపాలిటీ అధికారులు స్పందించి వీధిలో ఉన్న నీటి డ్రమ్ముల లేకుండా చేయాలని స్థానికులు కోరుతున్నారు.






# సచిన్ శివతాండవం

*2003 వన్డే ప్రపంచకప్*
*సరిగ్గా శివరాత్రి రోజే*
*దాయాది పాకిస్థాన్‌తో మ్యాచ్*
*మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్*
*టీమిండియా ముందు 274 రన్స్ టార్గెట్*

టీమిండియాలోనూ, భారత్‌లోనూ ఒకటే టెన్షన్. కారణం అంతకుముందు నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా మ్యాచ్‌ల్లో విఫలమైన టిమిండియా బ్యాటింగ్. మరో కారణం ఎదురుగా వకార్ యూనిస్, వసీం అక్రమ్, షోయబ్ అక్తర్, రజాక్‌లతో కూడిన భీకర పేస్ దళం.

వీరేంద్ర సెహ్వాగ్‌తో కలిసి క్రీజ్‌లోకి వచ్చిన మాస్టర్ బ్లాస్టర్ పిచ్‌పై శివతాండవం చేశాడు. రెండో ఓవర్ నుంచి పాక్ బౌలర్లకు చుక్కలు చూపాడు. అక్తర్ తొలిఓవర్లోనే థర్డ్ మ్యాన్ దిశగా భారీ సిక్స్‌తో ఆరంభించిన సచిన్ తాండవం అలా అలా కొనసాగింది. ఆఓవర్లో మరో రెండు బౌండరీలు మొత్తం 18 రన్స్ వచ్చాయి. బీరాలు పలికిన రావల్పిండి ఎక్స్‌ప్రెస్ అక్తర్.. సచిన్ దెబ్బకు బీరుపోయాడు.

53 పరుగులకే సెహ్వాగ్, గంగూలీ వికెట్లను కోల్పయినా సచిన్ తగ్గలేదు. శివుడే ఆవహించాడా అన్న తీరుగా పాక్ బౌలర్లపై తాండవ నృత్యం చేశాడు. 75 బంతుల్లోనే 12 ఫోర్లు, ఒసిక్స్‌తో 98రన్స్ సాధించాడు. బ్యాటింగ్ మాస్ట్రో ఇచ్చిన ధైర్యంతో ద్రావిడ్, యువరాజ్ కూడా ధాటిగా ఆడి మరో 5ఓవర్లు ఉండగానే దాయాదిపై విక్టరీ అందించారు.

## సరిహద్దు వేడి పిచ్ పైకి.. భారత్-పాక్ క్రికెట్ సంగ్రామం

# కోట్లాది హృదయాల ధడక్! ధడక్!!

*భారత్-పాక్ మ్యాచ్ అంటే ఇరు దేశాల్లోనూ ఓ ఉత్కంఠ*
*ఆపరేషన్ సింధూర్ తర్వాత ఓ రకమైన ఉద్విగ్న వాతావరణం*
*షేక్‌హ్యాండ్స్ ఇచ్చుకోవడం కూడా మానేసిన భారత్-పాక్ ఆటగాళ్లు*
*సంబంధంలేని బంగ్లా వివాదంలో తలదూర్చి పాక్ మరింత ఆజ్యం*
*మొదట భారత్‌తో ఆడేది లేదని పాకిస్థాన్ మొండిపట్టు*
*ఐసీసీ ఒత్తిడితో వెనక్కి తగ్గడంతో మ్యాచ్ మరింత ఉత్కంఠ*

**కొలంబో:** ఎట్టకేలకు టోర్నీ ఆఫ్ ది మ్యాచ్‌కు రూట్ క్లియర్ అయింది. చిరకాల ప్రత్యర్థులు భారత్, పాక్ జట్లు కొలంబో వేదికగా ఆదివారం మ్యాచ్ ఆడబోతున్నాయి. అసలు ఈ మ్యాచ్ జరుగుతుందా? లేదా? అన్న ఎపిసోడ్‌తో మ్యాచ్‌కు మరింత హైప్ వచ్చింది. ఈ మ్యాచ్ కోసం భారత్, పాకిస్థాన్ దేశాల్లోని కోట్లాది మంది ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. తమ జట్టే గెలవాలని ఇరు దేశాల అభిమానులు బలంగా కోరుకుంటుండడంతో ఆటగాళ్లలోనూ ఒత్తిడి నెలకొంది. రెండేసి విజయాలతో ఉన్న భారత్, పాకిస్థాన్ జట్లు ఈ మ్యాచ్ కు రెడీ అయ్యాయి. 2003 శివరాత్రి నాటి ఫలితమే ఇపుడూ పునరావృతం కావాలని భారత అభిమానులు ఆశిస్తున్నారు.

ఇప్పటికే ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించి సూర్యసేన మంచి ఊపులో ఉంది. అదే జోరును దాయాది జట్టుపై కూడా కొనసాగించాలని భావిస్తోంది. రెండు మ్యాచ్‌లు కూడా అమెరికా, నమీబియావంటి క్రికెట్ కూనలపై కావడంతో ఇపుడు టీమిండియా అసలుసిసలు పరీక్ష ఎదుర్కోబోతోంది.

### వచ్చేస్తున్న విధ్వంసకర ఓపెనర్

నమీబియాతో మ్యాచ్‌కు దూరమైన విధ్వంసకర ఓపెనర్ అభిషేక్.. హైవోల్టేజ్ మ్యాచ్‌కు అందుబాటులోకి రావడం టీమిండియా అభిమానులకు శుభవార్తే. భారత బ్యాటింగ్ మరింత బలోపేతం కానుంది. శాంమ్సన్‌ను పక్కనపెట్టే అవకాశం ఉంది. ఇషాన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, అక్షర్‌లతో భారత్ బ్యాటింగ్ పటిష్టంగా ఉంది. ఇటీవలికాలంలో ఈ ఆటగాళ్లందరూ చక్కగా రాణిస్తూ భారత్‌కు అద్భుతవిజయాలు అందిస్తున్నారు.

### ఫ్లయింగ్ స్టార్ట్ అదరాల్సిందే...

తొలి బంతినుంచే ఎదురుదాడికి దిగే అభిషేక్ శర్మకు ఇషాన్ కిషన్ కూడా తోడై భారత్‌కు ఫ్లయింగ్ స్టార్ట్ అందిస్తున్నారు. ముఖ్యంగా ఇషాన్ కిషన్.. న్యూజిలాండ్ సిరీస్ నుంచి సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. నమీబియాపై కూడా మెరుపులు మెరిపించాడు. ఇద్దరూ పాకిస్థాన్‌పై జోరు చూపితే భారీ స్కోరు ఖాయం. తరువాత వచ్చే హైదరాబాదీ లయన్ తిలక్ వర్మ చక్కని స్కోర్లు సాధిస్తున్నాడు. ఇక కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. చక్కని ఫామ్‌లోకి వచ్చాడు. అమెరికాపై భారత్




ఇన్నింగ్స్‌ను ఒంటిచేత్తే నిలబెట్టాడు. ఇక ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, అక్షర్ పటేల్ బ్యాటింగ్‌లో మెరుపు మెరిపించగలవారే. నమీబియాపై లాగే పాక్‌పై విరుచుకుపడడానికి హార్దిక్ ఎదురుచూస్తున్నాడు. బ్యాటింగ్ మరింత పటిష్టంగా ఉండాలనుకుంటే రింకూ సింగ్‌ను తుది జట్టులో కొనసాగించే అవకాశం ఉంటుంది. అమెరికాపై మ్యాచ్‌లో లాగా నిర్లక్ష్యం చూపకుండా పాక్‌తో మ్యాచ్‌లో అప్రమత్తతతో ఆడితే భారత బ్యాటింగ్‌కు తిరుగుండదు.

### వికెట్ల వేటలో...

భారత బౌలింగ్ డిపార్ట్‌మెంట్ కూడా పాకిస్థాన్‌ను కట్టడి చేసే స్థాయిలోనే ఉంది. అర్షదీప్ సింగ్ స్థానంలో హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ తుది జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. అమెరికా మ్యాచ్‌లో మూడు వికెట్లు తీసి సత్తా చాటాడు. పేస్ త్రయం యార్కర్ కింగ్ జస్‌ప్రీత్ బుమ్రా- సిరాజ్- హార్దిక్ పాండ్య కాంబినేషన్ చక్కగా వర్కవుట్ అవుతోంది. ఇక ఏస్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి తోడుగా అక్షర్ పటేల్ మిడిల్ ఓవర్లలో వికెట్లు తీస్తూ ప్రత్యర్థి జట్లను హడలెత్తిసున్నారు. పాక్‌పై చక్కని ట్రాక్ రికార్డు ఉన్న కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులోకి తీసుకుంటే ఎవరిని పక్కన పెడతారన్నది ఆసక్తిగా మారింది.

### దాయాదిని లైట్ తీసుకోలేం..

సల్మాన్ అఘా కెప్టెన్సీలోని పాకిస్థాన్ జట్టును తక్కువ అంచనా వేయలేం. ముఖ్యంగా భారత్‌పై మ్యాచ్ అంటే గెలవాలన్న కసితో పాక్ ఆటగాళ్లు ఆడాలనుకోవడమే ఆ జట్టు బలం. అయితే ఐసీసీ టోర్నీల్లో భారత్‌పై వారికి ఉన్న బ్యాడ్ రికార్డే మైనస్. పాకిస్థాన్ జట్టు ఇటు బ్యాటింగ్‌లో, అటు బౌలింగ్‌లో పటిష్టంగానే ఉంది. ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్... అమెరికాపై 73 పరుగులు సాధించి ఫామ్‌లోకి వచ్చాడు. మరో ఓపెనర్ సయిమ్ అయూబ్ చక్కని స్కోర్లు చేయడంలో విఫలమవుతున్నాడు. ఆ తర్వాత వచ్చే సల్మాన్ ఆఘా, బాబర్ ఆజమ్, నవాజ్, ఫహీమ్ అశ్రమ్ బ్యాటింగ్‌లో రాణిస్తే దాయదికి తిరుగుండదు. బౌలింగ్‌లో షహీన్ అఫ్రిది తురుపుముక్కగా ఉన్నాడు. భారత్‌పై అతనికి చక్కని రికార్డు ఉండడం కూడా కలిసి వచ్చే అంశం. విభిన్న బౌలర్ ఉస్మాన్ తారిక్‌పై అందరి దృష్టి కేంద్రీకృతమైంది. అబ్రార్ ఆహ్మద్, అయూబ్, షాదాబ్ ఖాన్... భారత్ బ్యాటింగ్‌ను ఎంతవరకు కట్టడి చేస్తారన్న అంశంపైనే పాక్ గెలుపు ఆధారపడి ఉంది.

### తొంగిచూస్తున్న వరుణుడు

కొలంబోలోని ప్రేమదాస స్టేడియం వేదికగా జరగనున్న హైటెన్షన్ మ్యాచ్‌కు వరుణుడు కూడా తొంగి చూస్తున్నాడు. కొలంబోలో ఆదివారం వర్షం కురిసే అవకాశం 90 శాతం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఒకవేళ మ్యాచ్ రద్దయితే పరిస్థితి ఏంటి? ఇది గ్రూప్ స్టేజ్ మ్యాచ్ కావడంతో రిజర్వ్ డే ఉండదు. మరో రోజు మ్యాచ్ నిర్వహించే అవకాశం ఉండదు. ఓవర్లు తగ్గించి అయినా ఆడించేందుకు అంపైర్లు ప్రయత్నిస్తారు. సాధ్యంకాకపోతే ఇరు జట్లకు చెరో పాయింట్ లభిస్తుంది.

**జట్ల అంచనా : భారత జట్టు:** ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, రింకూసింగ్/సిరాజ్, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా

**పాకిస్థాన్ జట్టు:** షాహిబ్జాదా ఫర్హాన్, సయిమ్ అయూబ్, సల్మాన్ ఆఘా(కెప్టెన్), బాబర్ ఆజమ్, షాదాబ్ ఖాన్, ఉస్మాన్ ఖాన్/ఫకర్ జమాన్, మహ్మద్ నవాజ్, ఫహీం అశ్రఫ్, షాహీన్ అఫ్రిది, ఉస్మాన్ తారీక్, అబ్రార్ అహ్మద్




## సూపర్-8కి గట్టెక్కిన ఇంగ్లండ్

**న్యూఢిల్లీ:** టీ20 ప్రపంచకప్‌లో ఇంగండ్ మళ్లీ పుంజుకుంది. వెస్టిండీస్ చేతిలో కంగుతిన్న బ్రూక్ సేన శనివారం జరిగిన ఉత్కంఠ పోరులో స్కాట్లాండ్‌పై విజయంతో సూపర్ 8 రేసులోకి దూసుకొచ్చింది. హిట్టర్లతో నిండిన ఇంగ్లండ్‌ను స్కాట్లాండ్ బౌలర్లు బెంబేలెత్తించి సవాల్ విసిరారు. ప్రధాన ఆటగాళ్లు విఫలమైనా టామ్ బ్యాంటన్(63 నాటౌట్) సమయోచితంగా ఆడాడు. 19వ ఓవర్లో విల్ జాక్స్ (16 నాటౌట్) 4, 6 బాదడంతో 5 వికెట్ల తేడాతో గెలిచింది. స్కాట్లాండ్ సైతం రెండుసార్లు ఛాంపియన్ ఇంగ్లండ్‌కు షాకిచ్చేలా కనిపించింది. కానీ, టామ్ బ్యాంటన్(63 నాటౌట్) ఒంటరి సైనికుడులా పోరాడి జట్టుకు ఓటమి తప్పించాడు. 153పరుగుల ఛేదనలో తొలి ఓవర్లోనే మెక్‌ముల్లెన్(123).. డేంజరస్ ఓపెనర్ ఫిల్ సాల్ట్(2)ను ఔట్ చేసి ఇంగ్లండ్‌కు షాకిచ్చాడు. రెండో ఓవర్లో జోస్ బట్లర్(3) సైతం డగౌట్ చేరగా, బ్యాంటన్, జాకబ్ బెథెల్(32) మూడోవికెట్‌కు 66పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఇంగ్లండ్‌ను గెలుపు దిశగా నడిపిస్తున్న ఈ ద్వయాన్ని డేవిడ్‌సన్ విడదీశాడు. బెథెల్ ఔటయ్యాక హ్యారీ బ్రూక్(4), సామ్ కరన్(28) సాయంతో బ్యాంటన్ పోరాడి స్కాట్లాండ్ ఆశలపై నీళ్లు చల్లాడు. 17 బంతుల్లో 15 పరుగులు అవసరమైన దశలో విల్ జాక్స్(16 నాటౌట్) ధనాధన్ ఓడించడం గ్లండ్ ఓటమిని తప్పించుకుంది. అంతకుముందు ఆదిల్ రషీద్(3/36) స్పిన్ ధాటికి స్కాట్లాండ్ బ్యాటర్లు చేతులెత్తేశారు. మైఖేల్ జోన్స్(33), రిచీ బెరింగ్టన్(49)ల మెరుపులతో ఆ జట్టు152 పరుగులు చేయగలిగింది. ఇంగ్లండ్ బౌలర్లలో ఆర్చర్(2/24), లియాం డాసన్(2/34)లు రెండేసీ వికెట్లతో రాణించారు.

## నిత్య, స్నేహిత్ రికార్డు విజయాలు మానవ్-ఠక్కర్, మనుష్-దియా నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్ స్టార్ కంటెండర్ చెన్నై 2026లో భారత్ ప్లేయర్లు సురవాజ్జుల స్నేహిత్, నిత్య మణి రికార్డు స్థాయిలో భారీ విజయాలు నమోదు చేసి పురుషుల, మహిళల సింగిల్స్ ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోగా, మానవ్-ఠక్కర్, మనుష్ షా-దియా చితాలే ఓటమితో నిష్క్రమించారు. స్నేహిత్ మొదట 0-2 తేడాతో పోరాడి మ్యాచ్‌ను నిర్ణయాత్మక రౌండ్‌లోకి తీసుకున్నాడు. మూడవ మ్యాచ్ పాయింట్‌ను 52 నిమిషాల్లో 3-2 (9-11, 15-17, 11-4, 11-6, 18-16) తేడాతో గెలుచుకుని టాప్ సీడ్ ఓహ్ జున్‌సంగ్‌తో రౌండ్ ఆఫ్ 16 పోరుకు సిద్ధమయ్యాడు. ప్రపంచ 481వ ర్యాంకర్ నిత్యా, రెండో రౌండ్ పోరులో 14వ సీడ్ ఆస్ట్రేలియాకు చెందిన జీని 3-2 (10-12, 12-10, 8-11, 11-7, 11-7) తేడాతో ఓడించింది. నాల్గవ సీడ్ చైనీస్ తైపీకి చెందిన చెంగ్ ఐచింగ్‌ను 3-1 (11-9, 11-5, 11-13, 11-5) తేడాతో ఐహికా ముఖర్జీని ఓడించింది. పురుషుల ప్రీక్వార్టర్స్‌కు 10వ సీడ్ జి. సత్యన్, 15వ సీడ్ మనుష్ షా కూడా చేరుకున్నారు. సత్యన్ కొరియా రిపబ్లిక్‌కు చెందిన లిమ్ జోంగ్‌హూన్‌ను 3-1 (11-7, 9-11, 11-9, 13-11) తేడాతో ఓడించగా, మనుష్ మరో కొరియాకు చెందిన పార్క్ గ్యుహ్యోన్‌ను 11-6, 11-7, 11-9 తేడాతో ఓడించాడు. ఇక పయాస్-సిండ్రెలా దాస్ 3-1 తేడాతో మనుష్-దియా చిటాలేలను ఓడించి మిక్స్‌డ్ డబుల్స్ సెమీఫైనల్‌కు చేరుకున్నారు.

## ఒమన్‌పై ఐర్లాండ్ ఘనవిజయం

**న్యూఢిల్లీ:** టీ20 వరల్డ్ కప్‌లో రెండు వరుస ఓటముల తర్వాత ఐర్లాండ్ అద్భుతమైన కమ్‌బ్యాక్ ఇచ్చింది. ఒమన్‌పై జరిగిన మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయింది. కొలంబో వేదికగా శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో ఐర్లాండ్ బ్యాటర్లు, బౌలర్లు సమిష్టిగా రాణించి 96 పరుగుల భారీ విజయాన్ని నమోదు చేశారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఐర్లాండ్‌కు ఒమన్ బౌలర్లు ఏమాత్రం అడ్డుకట్ట వేయలేకపోయారు. ప్రారంభం నుంచే ఐర్లాండ్ బ్యాటర్లు ధాటిగా ఆడారు. కెప్టెన్ లోర్కాన్ టక్కర్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును ముందుండి నడిపించాడు. టక్కర్ సెంచరీ మిస్ చేసుకున్నప్పటికీ (94) నాటౌట్‌గా భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. అతనికి తోడు గెరెత్ డెలానీ (56) అద్భుత అర్ధ శతకంతో అలరించగా, ఇన్నింగ్స్ చివరలో జార్జ్ డాక్రెల్ విధ్వంసం సృష్టించడంతో ఐర్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 235 పరుగుల భారీ స్కోరు చేసింది. ఐర్లాండ్ సాధించిన ఈ స్కోరు వారి టీ20 అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలోనే అత్యధిక స్కోరుగా రికార్డులకు ఎక్కింది. ఒమన్ బౌలర్లలో షకీల్ అహ్మద్ 3 వికెట్లు తీసినప్పటికీ భారీగా పరుగులు సమర్పించుకోవాల్సి వచ్చింది. ఇక 236 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఒమన్‌కు ఆరంభం ఆశాజనకంగా ఉన్నా అది ఎక్కువ సేపు నిలవలేదు. ఓపెనర్ అమీర్ కలీమ్(50), హమ్మద్ మీర్జా(46) పోరాడినప్పటికీ మిగిలిన బ్యాటర్లు చేతులెత్తేశారు. ఐర్లాండ్ పేసర్ జోషువా లిటిల్ 3 వికెట్లు పడగొట్టి ఒమన్ పతనాన్ని శాసించగా, మాథ్యూ హంఫ్రీస్, బారీ మెకార్తీ చెరో 2 వికెట్లతో రాణించారు.

## టాప్ 40 టెక్ సిఇఒలతో ప్రధాని మోడీ భేటీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** కృత్రిమమేధ ప్రభావసదస్సు 2026ను ప్రారంభించనున్న ప్రధానిమోడీ సదస్సులో పాల్గొంటున్న 40 మంది టెక్నాలజీ ఎగ్జిక్యూటివ్‌లతో భేటీ కానున్నారు. ఈనెల 19వ తేదీ ఈ భేటీ ఉంటుందని అంచనా. మోడీ ప్రభుత్వం ఇప్పటికే ఎఐ సదస్సుద్వారా 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఉంది. మైక్రోసాఫ్ట్, అమెజాన్, గూగుల్ సంస్థలు సమిష్టిగా ఇప్పటికే 67.5 బిలియన్ డాలర్లు ఎఐడేటా సెంటర్ మౌలికవనరులపై పెట్టుబడులు పెడతామని చెపుతున్నారు. మొత్తం 100కిపైగా టాప్ గ్లోబల్ టెకసంస్థలు, 800 మందికిపైగా భాగస్వామ్య కంపెనీలు, ప్రభుత్వ అధికారులు విఐపిలు ఎందరో హాజరుకానున్నారు. వారంతా గతంలో ఇచ్చిన హామీలకు మించి పెట్టుబడుల హామీ ఇస్తారని చెపుతున్నారు. మేజర్‌గ్లోబల్‌కంపెనీలు నెట్‌ఫ్లిక్స్, జూమ్, అమెజాన్ వంటివికూడా ఈ చర్చల్లో పాల్గొంటాయి. కేవలం ఎన్వీడియా సంస్థ సిఇఒ హుంఆగ్‌జెనెసన్‌మాత్రం హాజరుకావడంలేదని ప్రకటించారు. అయితే ఉన్నతస్థాయి ప్రతినిధిని పంపిస్తారని చెపుతున్నారు. ప్రధానమంత్రి సిఇఒలమధ్య జరిగే కీలక చర్చల్లో పెట్టుబడులు, వాణిజ్యం, ఎఐ అమలుద్వారా భారీస్థాయిలో ఉపాధి సృష్టి వంటి వాటిపై ఉంటాయని కేంద్రం చెపుతోంది.




## ఎయిరిండియాకు డిజిసిఎ కోటి జరిమానా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** ఎయిర్‌వర్దీనెస్ అనుమతులు లేకుండా ఎయిరిండియా ఎయిర్‌బస్ విమానం ఎనిమిదిసార్లు పర్యటించడంతో డిజిసిఎ ఎయిర్‌ఇండియాపై ఒక కోటి రూపాయలు జరిమానా విధించింది. ఇలాంటి లోపాలు సంస్థపట్ల ప్రజల్లో నమ్మకం తగ్గిపోతుందని వెల్లడించింది. ఎయిర్‌బస్ ఎ320 ఎనిమిదిసార్లు ఇలాప్రయాణించి విభిన్నరంగాలకు సేవలందించింది. ఢిల్లీ, బెంగళూరు, ముంబయి, హైదరాబాద్‌నగరాలకు గత ఏడాది నవంబరు 24,25 తేదీల్లో ఎలాంటి అనుమతులు క్లియరెన్సులు లేకుండాసేవలు అందించినట్లు డిజిసిఎ గుర్తించింది. ఎయిర్‌వర్దినెస్ రివ్యూ సర్టిఫికేట్ అనేది భద్రత, సెక్యూరిటీలపరంగా విమానాలు నడిపేందుకు ఇచ్చే క్లియరెన్సులుగా భావిస్తారు. అయితే ఎయిరిండియా మాత్రం వెంటనే స్పందించింది. డిజిసిఎ ఉత్తర్వులు అందాయి, 2025లో వెంటనే స్వచ్ఛందంగా ఉపసంహారించుకున్నట్లు తెలిపింది. గుర్తించిన సాంకేతిక లోపాలన్నీ పరిష్కరించామని, డిజిసిఎకు కూడా సమాచారం ఇచ్చామన్నారు. ఈనెల ఐదవ తేదీతో వచ్చిన ఈ రహస్య జరిమానా ఉత్తర్వులు భారతీయ పౌరవిమానయాన అధికారులు, ఎయిరిండియా సిఇఒ క్యాంప్‌బెల్ విల్సన్‌లకు నివేదిక ఇస్తూ ఇలాంటి సంఘటనలవల్ల సంస్థభద్రతపై సందేహాలు పెరుగుతాయని అన్నారు. ఎయిర్‌లైన్స్ 30 రోజుల్లోపు రూ.1 కోటి చెల్లించాలని ఆజాయింట్ డైరెక్టర్ డిజిసిఎ మనీష్‌కుమార్ తెలిపారు.



## స్పెయిన్ స్టార్టప్ ట్రెనెస్‌ను కొనుగోలుచేసిన ఇక్సిగో

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** ఆన్‌లైన్‌ట్రావెల్ పోర్టల్ ఇక్సిగో స్పెయిన్‌లోని రెండో అతిపెద్ద ఆన్‌లైన్‌ట్రైన్ బుకింగ్‌యాప్ ట్రెనెస్‌ను కొనుగోలుచేసింది. ఈ సంస్థలో 60శాతం వాటాను ఆన్‌లైన్‌ట్రెవెల్ సొల్యూషన్స్ ఎస్‌ఎల్‌ను సుమారు రూ.125 కోట్ల వాటాలను దక్కించుకున్నట్లు కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజికి తెలిపింది. అదనంగా ఒపెనీ స్పానిష్ స్టార్టప్ స్క్వాష్‌ను కూడా 45శాతం వాటాలు కొనుగోలుచేసింది. ఈ సంస్థ టెక్నాలజి ఆధారిత పరిష్కారాల సేవలు అందిస్తోంది. ఈ స్టార్టప్‌లో 45శాతం వాటా ఐదు కోట్లుగా ఉంది. గత ఏడాది అక్టోబరులోనే ఇక్సిగో పదిశాతం వాటాల విక్రయంతో రూ.1296 కోట్లు ఆర్జించింది. ప్రొసస్ కంపెనీ కొనుగోలుచేసింది. ఈ కొనుగోలు సింగపూర్ అనుబంధ ఇక్సిగో సంస్థ ద్వారా జరిపింది. మొత్తం డీల్‌మార్చినెలాఖరుకే పూర్తి అవుతుందని వెల్లడించింది. ట్రెనెస్‌లో మిగిలిన వాటా కొనుగోలుకు కూడా ఇక్సిగో హక్కులు కలిగి ఉంది. 2013లో స్థాపించిన ట్రెనెస్ శరవేగంగా వృద్ధితో ఉన్న లాభదాయకత ఫౌండర్ సొంత ఆన్‌లైన్‌ట్రైన్‌టికెట్ ప్లాట్‌ఫామ్‌గా నిలిచింది. స్పెయిన్, దక్షిణి యూరోప్ ప్లాట్‌ఫామ్‌లలో భారీ స్థాయిలోకస్టమర్లను కలిగి ఉంది. అలాగే స్పానిష్, యూరోపియన్‌రైల్ ఆపరేటర్లతో పరస్పర ఒప్పందాలతో నడుస్తోంది. సుమారు 5.5 మిలియన్ యూరోలు అంటే 60 కోట్లు రాబడులు రూ.15 కోట్ల నికరలాభం ఆర్జించింది.

## వారంలో ఎఫ్‌పిఐ పెట్టుబడులు రూ.14,160 కోట్లు

**ముంబయి, ఫిబ్రవరి 14:** విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు భారత్‌మార్కెట్లలో ఈ వారాంతానికి రూ.14,159.82 కోట్లు పెట్టుబడులు పెట్టారు. ఎన్‌ఎస్‌డిఎల్ డేటాను పరిశీలిస్తే ఒక్క మంగళశారంరోజునే 4069 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. సోమవారం కూడా 3094.88 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. గురువారం కూడా 3113.09 కోట్లు రాగా శుక్రవారం, బుధశారాల్లో స్వల్పంగా ఉన్నాయి. 2408.18 కోట్లు, 1473.68 కోట్లుగా ఈ రెండురోజుల్లోని పెట్టుబడులు నిలిచాయి. ఈక్విటీ మార్కెట్లు ఈ పెట్టుబడులతో మరింత దూసుకుపోయాయి. ఎఫ్‌పిఐలు 11,545.81 కోట్లు ఈక్విటీల్లో ఐదురోజుల్లో పెట్టుబడులుపెట్టారు. ఇక డెట్‌మార్కెట్లుకూడా 2896.21కోట్లు పెట్టుబడులు అందుకున్నాయి. ఒక్క శుక్రవారం రోజే 1511.86కోట్లు పెట్టుబడులు వచ్చినట్లు తేలింది. డెబ్ట్ జనరల్, డెట్ వీఆర్ఆర్; డిట్ ఎఫ్ఎఆర్ సెగ్మెంట్లలో ఈ పెట్టుబడులున్నాయి. గురువారం30.58 కోట్లు రాగా బుధవారం 1133.86 కోట్లు, వచ్చాయి. మంగళవారం 435.70 కోట్లు, సోమవారం 448.91 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. ఇక హైబ్రిడ్ స్కీంలలో మాత్రం 1146.75కోట్లు విత్‌డ్రాచేసుకున్నారు. ఒక్క వారం ప్రారంభంలోనే 1012.12కోట్లు విత్‌డ్రా అయ్యాయి అయితే మూచ్యువల్‌ఫండ్ స్కీంలలో మాత్రం 199.95 కోట్లు పెట్టుబడులు వచ్చాయి.





## ఇండామర్ టెక్నిక్ కంపెనీ కొనుగోలుచేసిన అదానీ

**ముంబయి, ఫిబ్రవరి 14:** ఆదానిగ్రూప్ ఇప్పటికే తన ఏరోస్పేస్ కార్యకలాపాలకోసం వివిధ కంపెనీలను కొనుగోలుచేస్తోంది. ఇందామర్ టెక్నిక్స్ కంపెనీని కొనుగోలుచేసి ఎంఆర్ఒ విభాగం, ఎయిర్‌క్రాఫ్ట్ సేవలు అందించేందుకు సిద్ధం అవుతోంది. ఆదాని ఎంటర్‌ప్రైజెస్‌నుంచి అనుబంధంగా ఉన్నహారిజన్ ఏరోసొల్యూషన్స్ కంపెనీ 100శాతం ఐటిపిఎల్ వాటాలను షేర్ పర్చేజ్ ఒప్పందంతో కొనుగోలుచేసింది. వారాంతంలోనే స్టాక్ ఎక్ఛేంజిలకు కూడా తెలియజేసింది. ఐండామర్ టెక్నిక్స్ విలువలు రూ.330 కోట్లుగా ఉన్నాయి. ఈ డీల్‌ను గత ఏడాది ఆగస్టులోనే వెల్లడించారు. ఐటిపిఎల్‌కంపెనీ ప్రైవేటు ఎంఆర్ఒ కంపెనీల్లో లీడింగ్ సంస్థగా నిలుస్తోంది. అధునాతన 30 ఎకరాల వైశాల్యం ఉన్న మిహాన్‌సెజ్ నాగ్‌పూర్‌లో ప్రత్యేక ఫెసిలిటీని ఏర్పాటుచేసుకుంది. హారిజాన్ ఏరో ప్రైవేటురంగ మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ నిర్వహణ సంస్థగా ఉంది. ఈ సంస్థ ఆదాని డిఫెన్స్, ప్రైమ్ ఏరో రెండింటా 50ః50వాటాతో నడుస్తున్నది. ప్రజాయ్‌పటేల్ ఇండామర్ టెక్నిక్స్ డైరెక్టర్‌గా ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ కంపెనీ కొనుగోలును డిజిసిఎ ఆమోదించింది. ఫెడరల్ ఏవియేషన్ కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇతర గ్లోబల్ సివిల్ ఏరో రెగ్యులేటర్లు కూడా తమ సమ్మతి తెలిపాయి. నాగ్‌పూర్ కేంద్రంలో మొత్తం 15 ఎయిర్‌క్రాఫ్ట్ బేలు, పది హ్యాంగార్లమధ్యలోఏర్పాటయ్యాయి. ఆదానిగ్రూప్ ఇండియా ప్రైవేటు ఎయిర్‌ఫోర్టు ఆపరేటర్‌గా నిలిచింది. మొత్తం ఎనిమిది దేశీయ ఎయిర్‌పోర్టులు పర్యవేక్షిస్తోంది. ఇండియా ఎంఆర్ఒ పరిశ్రమ రానున్నరోజుల్లో మరింతగా వృద్ధిలోకి వస్తోంది. మౌలికవనరుల విస్తరణతో మరింతగా భారతీయులు ఎయిర్‌ట్రావెల్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారు.

## ఆర్‌ఎంజడ్‌తో సిగ్నేచర్ గ్లోబల్ జాయింట్ వెంచర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** న్యూఢిల్లీ కేంద్రంగాపనిచేస్తున్న రియల్ ఎస్టేట్‌సంస్థ సిగ్నేచర్‌గ్లోబల్ బెంగళూరు ఆర్‌ఎంజడ్‌తో కలిసి పనిచేసేందుకు ముందుకువచ్చింది. ఇందుకోసం 50శాతం జాయింట్‌వెంచర్ నడుపుతోంది. ఆర్‌ఎంజడ్‌తో కలిసి పనిచేయడంతోపాటు సిగ్నేచర్‌గ్లోబల్ రూ.1283 కోట్లు పెట్టుబడులకు కూడా ముందుకువచ్చిది. సంస్థ వ్యవస్థాపక ఛైర్మన్‌ప్రదీప్ అగర్వాల్‌మాట్లాడుతూ ఆర్‌ఎంజడ్‌తో సంపూర్ణ భాగస్వామ్యంతో 55 లక్షల చదరపు అడుగుల వైశాల్యంలో మిశ్రమ వినియోగ వాణిజ్య ఆస్తులు రూపొందిస్తామని ప్రకటించింది. ఈ అప్రాజెక్టు ఒక్కటే రూ.7500 కోట్లు ప్రణాళికతో ఉంది. మొత్తం మూలధన విలువలు ప్రాజెక్టుపూర్తయేనాటికి సుమారు 14 నుంచి 16 వేలకోట్లవరకూ ఉంటుందని అంచనా. వీటితోపాటే సిగ్నేచర్ బ్రాండెడ్ నివాసిత యూనిట్లను వాణిజ్య కాంప్లెక్స్‌లకు చేరువలోనే నిర్మిస్తోంది. ఈలావాదేవీతోపాటు కంపెనీ గురుగ్రామ్ కామర్సిటీ, మిల్లీనియా రియాల్టర్స్ రెండూ కూడా ఎస్ఎస్‌పిఎ ఒప్పందానికి వచ్చాయి. ఈ ఒప్పందం కింద ఆర్‌ఎంజడ్ 50శాతం వాటాను జిసిఎల్‌లో కొనుగోలుచేస్తుంది. వాటాలకొనుగోళ్లు, లావాదేవీలతో సుమారు 1283 కోట్లమేర నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ ఒప్పందంతో వచ్చే మొత్తాల ద్వారా సిగ్నేచర్‌గ్లోబల్ రుణభారం లేని కంపెనీగా మారుతుందని ప్రకటించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.